# Beyond Safe, Traditional Jobs Lies A Rewarding Career On High Seas



*The global crisis resulting from the blockade of Strait of Hormuz notwithstanding, opportunities in the maritime sector are set to grow beyond sailing jobs alone, say experts.* **Amisha Rajani** *finds out why a maritime career is still considered rewarding*

One of the oldest industries around and widely accepted as the backbone of global trade, the maritime sector is adding newer employment opportunities by the day. This despite the blockade of Strait of Hormuz, which is likely to end soon. The jobs and roles it offers are not only wide-ranging, but also lucrative. To allow students from the state to tap into these opportunities, the Telangana Council for Higher Education (TGCHE) has introduced a new BBA programme in Maritime Technology, Commerce and Management.

The programme is aimed at preparing students for careers in shipping, logistics, port operations, and global trade. Unlike traditional marine engineering courses, which are largely restricted to students from science and mathematics backgrounds, the new programme will also be open to students from commerce and other streams through the state's Degree Online Services Telangana (DOST) admission platform.

**MISSION ADMISSION**

The move comes at a time when students are exploring specialised and industry-oriented courses instead of limiting themselves to popular choices such as computer science or management. Industry experts say the maritime and logistics sectors are expected to create significant employment over the next decade due to rising global trade, infrastructure expansion, and digital transformation.

### OPEN TO NON-MPC STUDENTS

Explaining the vision behind the course, TGCHE chairman Balakista Reddy said the course, designed as a multidisciplinary programme, blends maritime studies with business and technology. "The programme spans three years across six semesters and includes 36 papers focused on logistics, global trade, port management, digital systems, sustainability, and governance."



## Rising demand in maritime sector

Industry experts say the timing of the course is significant because the logistics and shipping industries are witnessing rapid expansion both in India and globally. According to Pushpank Kaushik, CEO & head of business development (Subcontinent, Middle East, & Southeast Asia) at Jassper Shipping, India's logistics market is projected to grow from US$228 billion in 2024 to US$ 429 billion by 2033 due to expansion of infrastructure, and emergence of new trade corridors.

"Fresh graduates entering the maritime logistics sector can expect starting salaries between ₹3 lakh and ₹6 lakh annually, depending on their institution and skill set. As supply chains become technology-driven and globally interconnected, companies need professionals who can manage cargo movement, shipping operations, and international logistics efficiently," he said.

Speaking about costs and preparation required for maritime careers, marine engineer Sandeep Patil said course fees across institutes can vary widely depending on the institution and programme type. "Fees generally range between ₹2 lakh and ₹15 lakh. However, many institutes also offer scholarships, education loans, and assistance."

## CAREER OPPORTUNITIES

### Port & Terminal Operations
- Port operations executive
- Terminal manager
- Cargo handling supervisor

### Shipping & Maritime Companies
- Shipping executive
- Fleet operations manager
- Chartering executive

### Logistics & Supply Chain
- Logistics manager
- Supply chain analyst
- Freight forwarding executive

### Maritime safety & compliance
- Maritime safety officer
- Environmental compliance executive

### Marine insurance & risk management
- Insurance executive
- Risk management analyst



Image: AI

## Sea & shore-based job roles

However, he noted that career opportunities in the maritime industry today extend far beyond sailing jobs alone.

"Graduates can move into ship management, port operations, offshore energy, cruise operations, marine equipment companies, ship repair, technical consultancy, and logistics management. There are also opportunities in ship design and naval architecture for students who develop software skills in tools like AutoCAD, SolidWorks, Rhino, or ANSYS," Ramidi said.

He added that marine surveying — including cargo inspections, damage surveys, and insurance-linked assessments — is another growing career option for maritime graduates.

Apart from commercial shipping and logistics, graduates can also explore opportunities in the Indian Navy, Indian Coast Guard, defence-related engineering services, shipbuilding firms, offshore industries, classification societies, and maritime research organisations.

For many students, experts say the attraction of the sector lies not only in job stability and salaries, but also in the international exposure that maritime careers can offer. Professionals in the field often get opportunities to travel globally, work with advanced technologies, and earn in foreign currencies while contributing to industries that drive global trade and commerce.

TGCHE chairman Reddy said students who pursue higher education or specialised training abroad may also gain exposure to emerging areas such as offshore structures, marine renewable energy, autonomous vessels, ocean engineering, and ship design. "The sector is vast and constantly evolving. Students who combine formal education with practical exposure, communication skills, and continuous learning are likely to find the best opportunities."

## Skills beyond academics

Patil stressed that students entering the maritime field must focus not only on academics, but also on physical fitness, discipline, and communication skills.

"Students should be prepared for demanding work environments and long sea voyages. Choosing institutes approved by the Directorate General of Shipping is very important. Practical training and safety awareness are equally essential in this field," Patil said.

Many graduates eventually begin their careers in the merchant navy, where they undergo onboard training under senior officers.

"This stage allows students to learn machinery operations, ship maintenance, safety systems, and operational procedures while completing their mandatory sea-time training and certification requirements," said Priyatham Ramidi, marine engineering expert.

> Most of Telangana's exports move through major Indian ports, especially Visakhapatnam Port. This creates a natural requirement for professionals who understand shipping, logistics, and international trade systems — **Balakista Reddy** | TGCHE CHAIRMAN

### KEY FEATURES OF TGCHE PROGRAMME
- Industry-oriented curriculum aligned with maritime & logistics sector needs
- Integration of emerging technologies such as artificial intelligence in maritime operations
- Comprehensive coverage of ports, shipping, & logistics
- Focus on maritime law, safety, & environment protection
- Training in shipping finance, insurance, & risk management
- Exposure to global trade & supply chain systems
- Skill-based learning through internships & field projects
- Entrepreneurship development in maritime & logistics



### INTERNATIONAL TRADE & COMMERCE
- Export-import (EXIM) executive
- Trade and documentation specialist

### DIGITAL & TECHNOLOGY ROLES
- Maritime data analyst
- Digital logistics coordinator

### ENTREPRENEURSHIP
- Shipping agencies
- Maritime consultancy services
- Logistics & freight forwarding firms

# MSME institute to tie up with TGCHE for skill development

The National Institute for Micro, Small and Medium Enterprises (ni-msme), under the Ministry of MSME, has proposed a collaborative framework with the Telangana State Council of Higher Education (TGCHE) on Monday, to strengthen higher education and skill development in the State. During a meeting with TGCHE Chairman V. Balakista Reddy, ni-msme Director (School of Enterprise Development) K. Suryaprakash Goud discussed initiatives aimed at enhancing employability and entrepreneurship among students. Mr. Reddy emphasised introducing courses on Technology & Ethics, Applied Artificial Intelligence, startups, governance, and experiential learning with academic credits.

# తెలంగాణ ఉన్నత విద్యా సంస్కరణలపై గవర్నర్ సమీక్ష

## రాష్ట్ర విశ్వ విద్యాలయాలపై సమగ్ర సమావేశాలకు సూచన

## భవిష్యత్తు లక్ష్యాలను వివరించిన రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణా రెడ్డి



విజన్ ఆంధ్ర(20)హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మరియు రాష్ట్ర విశ్వ విద్యాలయాల ఛాన్సలర్ శివ ప్రతాప్ శుక్లా మంగళవారం హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టా రెడ్డితో మిగతా2లో..



# ఉన్నత విద్యా సంస్కరణలపై గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా సమీక్ష

**● గవర్నర్‌తో ఉన్నత విద్యామండలి చైర్మన్ భేటీ**

**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** రాష్ట్ర ఉన్నత విద్యా రంగ బలోపేతానికి, భవిష్యత్ కార్యాచరణపై రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయాల ఛాన్సలర్ శివ్ ప్రతాప్ శుక్లా విస్తృత సమీక్ష నిర్వహించారు. బుధవారం లోక్ భవన్‌లో గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాతో తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాల కిష్టా రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అమలవుతున్న విద్యా సంస్కరణలు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు చర్యలు, డిజిటల్ లెర్నింగ్, పాఠ్య ప్రణాళికల ఆధునీకరణ, పరిశ్రమల అనుసంధానిత కోర్సుల పురోగతిపై గవర్నర్ ఆరా తీశారు. రైజింగ్ తెలంగాణ విజన్-2047, వికసిత భారత్-2047 లక్ష్య సాధన దిశగా తెలంగాణ ఉన్నత విద్యను అభివృద్ధి చేయడంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఉన్నత విద్యామండలి చేపడుతున్న కార్యక్రమాలను గవర్నర్ అభినందించారు. రాష్ట్రంలోని వర్సిటీలు విద్యా ప్రమాణాలు, పరిశోధన సామర్థ్యం, ఆవిష్కరణలు, పరిపాలనా సంస్కరణలు, అంతర్జాతీయ భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేసుకోవాలని సూచించారు. దేశంలోనే తెలంగాణను ప్రముఖ ఉన్నత విద్యా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలన్నారు.



## త్వరలోనే వీసీలతో కీలక సమావేశం

రాష్ట్ర విశ్వవిద్యాలయాలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న విద్యా, పరిపాలనా సమస్యలపై గవర్నర్ చర్చించారు. ఛాన్సలర్ తక్షణ జోక్యం అవసరమైన అంశాలపై సమగ్ర నివేదికను సిద్ధం చేసి సమర్పించాలని ఉన్నత విద్యామండలిని ఆదేశించారు. త్వరలోనే రాష్ట్ర విశ్వవిద్యాలయాల వైస్-చాన్సలర్లు (వీసీలు), ఉన్నత విద్యామండలి అధికారులతో ఒక ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు గవర్నర్ వెల్లడించారు.

# విద్యాప్రమాణాలు పెంచండి

## విశ్వవిద్యాలయాల సమీక్షలో గవర్నర్ శివప్రతాప్ శుక్లా

**నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్**



రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో విద్యా ప్రమాణాలు, పరిశోధన సామర్థ్యం, ఆవిష్కరణలు, పరిపాలనా సంస్కరణలు, విద్యార్థుల ఉపాధి సామర్థ్యం, సంస్థాగత బాధ్యత, అంతర్జాతీయ భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేయాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. బుధవారంనాడిక్కడి లోక్ భవన్‌లో తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డితో కలిసి విశ్వవిద్యాలయాల్లో ప్రమాణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణ ఉన్నత విద్యామండలి, రాష్ట్ర విశ్వవిద్యాలయాలు అమలు చేస్తున్న విద్యా సంస్కరణలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ఉపాధి అవకాశాల పెంపు చర్యలు, డిజిటల్ లెర్నింగ్ కార్యక్రమాలు, పాఠ్య ప్రణాళికల ఆధునీకరణ, ఆవిష్కరణల ప్రోత్సాహం, పరిశ్రమల అనుసంధానిత కోర్సులు తదితర అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. "రైజింగ్ తెలంగాణ విజన్–2047" మరియు "వికసిత భారత్–2047" లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ ఉన్నత విద్యను అభివృద్ధి చేసే దిశగా చర్చలు చేపట్టాలని ఆదేశించారు. విశ్వవిద్యాలయాల ఛాన్సలర్ తక్షణ జోక్యం చేసుకోవాల్సిన అంశాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని కోరారు. విశ్వవిద్యాలయాల విద్యా, పరిపాలనా, మౌలిక వసతులు, అధ్యాపకుల నియామకాలు, పరీక్షల నిర్వహణ, గుర్తింపు (అక్రెడిటేషన్), పరిశోధన, ఆర్థిక వ్యవహారాలు, విద్యార్థి సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు.

# రాష్ట్రాన్ని ఉన్నత విద్యా కేంద్రంగా తీర్చిదిద్దాలి

- గవర్నర్ శివప్రతాప్ శుక్లా
- లోక్ భవన్‌లో గవర్నర్‌తో టీజీసీహెచ్ఈ చైర్మన్ ప్రొ. బాలకిష్టారెడ్డి భేటీ

**దిశ, తెలంగాణ బ్యూరో:**

రాష్ట్ర ఉన్నత విద్యారంగ బలోపేతానికి, భవిష్యత్ కార్యాచరణపై గవర్నర్, విశ్వవిద్యాలయాల చాన్స్‌లర్ శివప్రతాప్ శుక్లా విస్తృత సమీక్ష నిర్వహించారు. బుధవారం హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి గవర్నర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అమలవుతున్న విద్యా సంస్కరణలు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు చర్యలు, డిజిటల్ లెర్నింగ్, పాఠ్య ప్రణాళికల ఆధునీకరణ, పరిశ్రమల అనుసంధానిత కోర్సుల పురోగతిపై గవర్నర్ ఆరా తీశారు. రైజింగ్ తెలంగాణ విజన్-2047, వికసిత భారత్-2047 లక్ష్య సాధన దిశగా తెలంగాణ ఉన్నత విద్యను అభివృద్ధి చేయడంపై చర్చించారు. ఉన్నత విద్యామండలి చేపడుతున్న కార్యక్రమాలను అభినందించిన గవర్నర్.. రాష్ట్రంలోని వర్సిటీలు విద్యా ప్రమాణాలు, పరిశోధన సామర్థ్యం, ఆవిష్కరణలు, పరిపాలనా సంస్కరణలు, అంతర్జాతీయ భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రాన్ని దేశంలోనే ప్రముఖ ఉన్నత విద్యా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలన్నారు.

## త్వరలోనే వీసీలతో కీలక సమావేశం

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న విద్యా, పరిపాలనా సమస్యలపై గవర్నర్ విపులంగా చర్చించారు. చాన్స్‌లర్ తక్షణ జోక్యం అవసరమైన అంశాలపై సమగ్ర నివేదికను సిద్ధం చేసి సమర్పించాలని ఉన్నత విద్యామండలిని ఆదేశించారు. త్వరలోనే రాష్ట్ర విశ్వవిద్యాలయాల వీసీలు, ఉన్నత విద్యామండలి అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష



గవర్నర్‌కు బుక్ అందజేస్తున్న బాలకిష్టారెడ్డి

సమావేశం నిర్వహించనున్నట్లు గవర్నర్ వెల్లడించారు. ఈ సమావేశంలో వర్సిటీల వారీగా మౌలిక వసతులు, అధ్యాపకుల నియామకాలు, పరీక్షల నిర్వహణ, అక్రెడిటేషన్ (గుర్తింపు), ఆర్థిక వ్యవహారాలు, విద్యార్థి సంక్షేమంపై చర్చించి కీలక విధాన నిర్ణయాలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.

తెలుగుప్రభ

# ఉన్నత విద్యావ్యవస్థను తీర్చిదిద్దాలి

**తెలంగాణను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చాలి**

**ఉపాధి, పరిశోధనలపై ఫోకస్ అవసరం**

**విశ్వవిద్యాలయాల సమస్యలపై నివేదిక ఇవ్వండి**

**ఉన్నత విద్యామండలి సమావేశంలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా**



హైదరాబాద్, మే 20 (తెలుగుప్రభ): రాష్ట్రంలో ఉన్నత విద్యావ్యవస్థను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సూచించారు. తెలంగాణను టాప్ ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చేందుకు కృషిచేయాలని కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల విద్యా, పరిపాలనా, పరిశోధన, మౌలిక వసతుల పరిస్థితులపై సమగ్ర సమీక్ష నిర్వహించాలని తెలంగాణ ఉన్నత విద్యామండలి (టీజీసీహెచ్‌ఈ)కి సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డితో గవర్నర్ విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉన్నత విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం, ఉన్నత విద్యా మండలి చేపడుతున్న కార్యక్రమాలపై వివరంగా చర్చించారు. సమావేశంలో విద్యా సంస్కరణలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, విద్యార్థులకు ఉపాధి అవకాశాల పెంపు, డిజిటల్ లెర్నింగ్ విధానాలు, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కోర్సుల రూపకల్పన, పాఠ్య ప్రణాళికల ఆధునీకరణ, ఆవిష్కరణల ప్రోత్సాహం, పరిశోధన విస్తరణ వంటి అంశాలపై ప్రత్యేకంగా చర్చ జరిగింది. తెలంగాణ ఉన్నత విద్యామండలి చేపడుతున్న చర్యలను అభినందించిన గవర్నర్, రాష్ట్ర విశ్వవిద్యాలయాలు విద్యా ప్రమాణాలు పెంపు, పరిశోధన సామర్థ్యాల విస్తరణ, ఆవిష్కరణలకు ప్రోత్సాహం, పరిపాలనా సంస్కరణలు, విద్యార్థుల ఉపాధి సామర్థ్యం, అంతర్జాతీయ భాగస్వామ్యాల పెంపు వంటి అంశాలపై మరింత దృష్టి సారించాలని సూచించారు.

## సమగ్ర కార్యాచరణ అవసరం

తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ ఉన్నత విద్యా కేంద్రంగా నిలబెట్టేందుకు సమగ్ర కార్యాచరణ అవసరమని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్ర విశ్వవిద్యాలయాలు ఎదుర్కొంటున్న విద్యా, పరిపాలనా సమస్యలపై గవర్నర్ చర్చించారు. తక్షణ పరిష్కారం అవసరమైన అంశాలపై పూర్తి స్థాయి నివేదిక సిద్ధం చేసి సమర్పించాలని టీజీసీహెచ్‌ఈ అధికారులను ఆదేశించారు.

ఇక త్వరలోనే రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల వైస్ చాన్సలర్లు, ఉన్నత విద్యామండలి అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు గవర్నర్ వెల్లడించారు. ఆ సమావేశంలో ప్రతి విశ్వవిద్యాలయం వారీగా విద్యా ప్రమాణాలు, అధ్యాపకుల నియామకాలు, మౌలిక వసతులు, పరీక్షల నిర్వహణ, గుర్తింపు (అక్రెడిటేషన్), పరిశోధన, ఆర్థిక వ్యవహారాలు, విద్యార్థి సంక్షేమం వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించి అవసరమైన విధాన నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా టీజీసీహెచ్‌ఈ చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉన్నత విద్యా మండలి గవర్నర్ కార్యాలయం, రాష్ట్ర ప్రభుత్వం, విశ్వవిద్యాలయాలతో సమన్వయంగా పనిచేస్తోందన్నారు. తెలంగాణను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఉన్నత విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

Telangana Today

# Guv pushes for research productivity

CITY BUREAU
Hyderabad

Governor Shiv Pratap Shukla, who is also chancellor of the State universities, emphasised the need for universities to further strengthen academic standards, research productivity, innovation, governance reforms, student employability, institutional accountability, and global collaborations to position Telangana as a leading higher education destination in the country. Governor, who reviewed higher education reforms with TGCHE Chairman Prof V Balakista Reddy here on Wednesday.

During the meeting, the Governor reviewed the various academic reforms, skill development initiatives, employability enhancement programmes, digital learning interventions, curriculum modernisation efforts, innovation ecosystems, and industry-linked programmes being undertaken by TGCHE and the State universities. The Governor said a review meeting with the Vice Chancellors of State universities, along with TGCHE, will be conducted shortly to discuss university-specific academic, administrative, faculty, examination, accreditation, research, financial, and student welfare issues.

TELTEL/2019/78634
epaper : www.kaanukatelugudaily.com
కానుక
KANUKA TELUGU DAILY తెలుగు దినపత్రిక

# ప్రవేశ పరీక్షల్లో పారదర్శకత, పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలనీ ఉన్నత విద్యా మండలికి వినతి..

## - యునైటెడ్ ఓటర్స్ సోషల్ ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ దిలీప్ రావు..



**హైదరాబాద్, కానుక ప్రతినిధి :** తెలంగాణలో నిర్వహించే ప్రవేశ పరీక్షలు పారదర్శకత, జవాబుదారీతనం, పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిస్తారెడ్డికి వినతిపత్రాన్ని అందజేసినట్లు యునైటెడ్ ఓటర్స్ సోషల్ ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ దిలీప్ రావు తెలిపారు. తెలంగాణ ప్రవేశ పరీక్షలు భద్రత, లీకేజీ లేకుండా, విశ్వసనీయతపై తీవ్ర ఆందోళన కలుగుతుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ఈ పరీక్షల సమగ్రత, నిష్పక్షపాతత, పారదర్శకతపై నేరుగా ఆధారపడి ఉందన్నారు. ఇటీవలి కాలంలో నీట్ పేపర్ లీక్ ఉదంతంతో సహా భారతదేశం అనేక పరీక్షలకు సంబంధించిన వివా దాలు, విద్యార్థులు తల్లిదండ్రులలో తెలంగాణ ఆందోళన కలుగుతుందన్నారు. విద్యార్థులకు మానసిక ఒత్తిడి, అనిశ్చితిని సృష్టించాయనీ, . ఇటువంటి సంఘటనలు విద్యా సంస్థలు, పాలనా వ్యవస్థలపై ప్రజల విశ్వాసాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి పరీక్షల భద్రత, ప్రజా జవాబుదారీతనం విషయంలో అత్యున్నత ప్రమాణాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి విజయనాథన్, కార్యదర్శి సాయి పాల్గొన్నారు.

విశాలాంధ్ర

# ప్రవేశ పరీక్షల్లో పారదర్శకత కోసం వినతి

విశాలాంధ్ర-బషీర్ బాగ్: తెలంగాణ లో నిర్వహించే ప్రవేశ పరీక్షలు పారదర్శకత, జవాబుదారీతనం, పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని యునైటెడ్ ఓటర్స్ సోషల్ ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ దిలీప్ రావు కోరారు. సోమవారం కోరుతూ తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి విజయనాథన్, కార్యదర్శి సాయి పాల్గొన్నారు.

19/05/2026 | Hyderabad | Page : 7
Source : https://epaper.visalaandhra.com/

# ప్రవేశ పరీక్షల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలి

**దిశ, రవీంద్ర భారతి :** తెలంగాణలో నిర్వహించే ప్రవేశ పరీక్షలు పారదర్శకత, జవాబుదారీతనం, పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకృష్ణారెడ్డికి సోమవారం వినతిప త్రాన్ని అందజేసినట్లు యునైటెడ్ ఓటర్స్ సోషల్ ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ దిలీప్ రావు తెలిపారు. తెలంగాణ ప్రవేశ పరీక్షలు భద్రత, లీకేజీ లేకుండా, విశ్వసనీయతపై తీవ్ర ఆందోళన కలుగుతుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ఈ ప రీక్షల సమగ్రత, నిష్పక్షపాతత, పారదర్శకతపై నేరుగా ఆధా రపడి ఉందన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి పరీక్షల భద్రత, ప్రజా జవాబుదారీతనం విషయం లో అత్యున్నత ప్రమాణాలను పాటించాలన్నారు. ఈ కార్య క్రమంలో ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి విజయనాథన్, కార్యదర్శి సాయి పాల్గొన్నారు.

దిశ
Tue, 19 May 2026
https://epaper.dishadaily.com/c/79905563

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక
www.samajikatelanganadaily.com

# సామాజిక తెలంగాణ

Circulated to Hyderabad

చీఫ్ ఎడిటర్ పాదిల వెంకటరమణ

మా గళం ప్రజల కోసం



## ప్రవేశ పరీక్షల్లో పారదర్శకత, పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలనీ ఉన్నత విద్యా మండలికి వినతి.

**- యునైటెడ్ ఓటర్స్ సోషల్ ఫౌండేషన్**
**జాతీయ కన్వీనర్ దిలీప్ రావు**




**బషీర్ బాగ్, మే 18 (సామాజిక తెలంగాణ) :**

తెలంగాణ లో నిర్వహించే ప్రవేశ పరీక్షలు పారదర్శకత, జవాబుదారీతనం, పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిస్తారెడ్డికి వినతిపత్రాన్ని అందజేసినట్లు యునైటెడ్ ఓటర్స్ సోషల్ ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ దిలీప్ రావు తెలిపారు. తెలంగాణ ప్రవేశ పరీక్షలు భద్రత, లీకేజీ లేకుండా, విశ్వసనీయతపై తీవ్ర ఆందోళన కలుగుతుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ఈ పరీక్షల సమగ్రత, నిష్పక్షపాతత, పారదర్శకతపై నేరుగా ఆధారపడి ఉందన్నారు. ఇటీవలి కాలంలో నీట్ పేపర్ లీక్ ఉదంతంతో సహా భారతదేశం అనేక పరీక్షలకు సంబంధించిన వివాదాలు, విద్యార్థులు తల్లిదండ్రులలో తెలంగాణ ఆందోళన కలుగుతుందన్నారు. విద్యార్థులకు మానసిక ఒత్తిడి, అనిశ్చితిని సృష్టించాయనీ, . ఇటువంటి సంఘటనలు విద్యా సంస్థలు, పాలనా వ్యవస్థలపై ప్రజల విశ్వాసాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి పరీక్షల భద్రత, ప్రజా జవాబుదారీతనం విషయంలో అత్యున్నత ప్రమాణాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి విజయనాథన్, కార్యదర్శి సాయి పాల్గొన్నారు.

సాక్షి

# ప్రవేశ పరీక్షల్లో భద్రతకు చర్యలు తీసుకోవాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న దిలీప్‌రావు

**హిమాయత్‌నగర్:** తెలంగాణలో నిర్వహించే ప్రవేశ పరీక్షల్లో పారదర్శకత, జవాబుదారీతనం, పటిష్ట మైన భద్రతా చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ.వి. బాలకిష్టారెడ్డికి వినతిపత్రాన్ని అందజేసినట్లు యునైటెడ్ ఓటర్స్ సోషల్ ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ దిలీప్‌రావు తెలిపారు. సోమవారం మాట్లాడుతూ..రాష్ట్రంలో ప్రవేశ పరీక్షల్లో భద్రత, లీక్, విశ్వసనీయతపై తీవ్ర ఆందోళన కలుగుతుందన్నారు. ఇటీవల నీట్ పేపర్ లీక్ ఉదంతంతో దేశంలో అనేక పరీక్షలకు సంబంధించిన వివాదాలతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి విజయనాథన్, కార్యదర్శి సాయి పాల్గొన్నారు.

19/05/2026 | Khairtabad | Page : 9
Source : https://epaper.sakshi.com/

ప్రజా విశ్వంభర
VISHWAMBHARA తెలుగు దినపత్రిక
RNI No:TGTEL/25/A1676
అక్షరం సాక్షిగా...
epaper.vishvambhara.com
19 May 2026 - Page 11

# ప్రవేశ పరీక్షల్లో పారదర్శకతకు చర్యలు తీసుకోవాలి




విశ్వంభర, హైదరాబాద్: తెలంగాణ లో నిర్వహించే ప్రవేశ పరీక్షలు పారదర్శకత, జవాబుదారీతనం, పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డికి వినతిపత్రాన్ని అందజేసినట్లు యునైటెడ్ ఓటర్స్ సోషల్ ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ దిలీప్ రావు తెలిపారు. తెలంగాణ ప్రవేశ పరీక్షలు భద్రత, లీకేజీ లేకుండా, విశ్వసనీయతపై తీవ్ర ఆందోళన కలుగుతుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ఈ పరీక్షల సమగ్రత, నిష్పక్షపాతత, పారదర్శకతపై నేరుగా ఆధారపడి ఉందన్నారు. ఇటీవలి కాలంలో నీట్ పేపర్ లీక్ ఉదంతంతో సహా భారతదేశం అనేక పరీక్షలకు సంబం ధించిన వివాదాలు, విద్యార్థులు తల్లిదం డ్రుల లో తెలంగాణ ఆందోళన కలుగుతుం దన్నారు. విద్యార్థులకు మానసిక ఒత్తిడి, అనిశ్చి తిని సృష్టించాయనీ, ఇటువంటి సంఘటనలు విద్యా సంస్థలు, పాలనా వ్యవస్థలపై ప్రజల విశ్వాసాన్ని తీవ్రంగా దెబ్బతీ స్తాయన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి పరీక్షల భద్రత, ప్రజా జవాబు దారీతనం విష యంలో అత్యున్నత ప్రమాణా లను పాటించా లన్నా రు. కార్యక్రమంలో ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి విజయనాథన్, కార్యదర్శి సాయి పాల్గొన్నారు.

# ఈఏపీ సెట్ ఫలితాల విడుదలకు సన్నాహాలు

- ప్రాథమిక కీ పై 22 అభ్యంతరాలు
- అందులో ఏ ఒక్క అభ్యంతరం సబబుగా లేదని నిర్ధారణ
- పరీక్షను విజవంతంగా జరిపిన కన్వీనర్ విజయకుమార్ రెడ్డిని అభినందించిన సెట్ కమిటీ

**హైదరాబాద్ ,ఆంధ్రప్రభ బ్యూరో:** ఇంజనీరింగ్,అగ్రికల్చర్,ఫార్మసీ ఉమ్మడి ప్రవేశపరీక్ష(ఈఏపీ సెట్) ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేసే అవకాశం ఉంది. ఈ ఏడాది ఈఏపీ సెట్‌ను హైదరాబాద్ జేఎన్టీయూ నిర్వహించిన సంగతి తెలిసిందే.మంగళవారం తో ఈ పరీక్షలు ముగియగా, అదే రోజు సాయంత్రం ప్రవేశ పరీక్ష కన్వీనర్ ప్రొఫెసర్ విజయకుమార్ రెడ్డి ప్రాథమిక కీని ప్రకటించి విద్యార్థులు, అధ్యాపకుల నుంచి ఎటువంటి అభ్యంతరాలున్నా తెలియ పరచాలని కోరారు.ఆన్ లైన్ ద్వారా 22 అభ్యంతరాలు రాగా శుక్రవారం సబ్జెక్ట్ నిపుణుల కమిటీ సమావేశమై వాటిని పరిశీలించింది.పూర్తి పారదర్శకతతో పరీక్ష జరిగిందని ప్రశ్నాపత్రాల్లో ఎటు వంటి తప్పులు దొర్ల లేదని అక్షర దోషాలు లేవని సిలబస్‌కు లోబడే ప్రశాలున్నాయని కితాబిచ్చింది.

సబ్జెక్ట్ నిపుణుల కమిటీ భేటీ తర్వాత జరిగిన ఈఏపీ సెట్ కమిటీ సమావేశం జరిగింది. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జేఎన్టీయూ ఉప కులపతి కృష్ణ కిషోర్ రెడ్డి , ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్, ప్రవేశ పరీక్ష కన్వీనర్ విజయకుమార్ రెడ్డి ఆయా విశ్వవిద్యాలయాలకు చెందిన కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఎటువంటు పొరపాట్లు లేకుండా విజయవంతంగా ఈఏపీ సెట్ ను నిర్వహించిన పరీక్ష కన్వీనర్ విజయకుమార్ రెడ్డిని సెట్ కమిటీ సభ్యులు అభినందించి ప్రశంసలతో ముంచెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమయం తీసుకుని వచ్చే ఒకటి రెండు రోజుల్లో ఫలితాలను ప్రకటించాలని కమిటీ నిర్ణయించింది.

# 'దోస్త్' సీట్ల కేటాయింపు

>> ఫిజికల్ సైన్సెస్‌లో 14,394 మందితోపాటు ఇతరులు 309 మందికి సీట్లు కేటాయించారు. ఇంగ్లీష్ మీడియంలో 54,608 మందికి, తెలుగు మీడియంలో 1,131 మందికి హిందీ మీడియంలో ఏడుగురికి, ఉర్దూ మీడియంలో 396 మందికి, అరబిక్ మీడియంలో ఐదుగురికి సీట్లు కేటాయించారు. సీట్లు పొందిన వారిలో 36,302 మంది బాలికలు ఉండగా, 19,845 మంది బాలురున్నారు. రాష్ట్రంలోని 777 డిగ్రీ కాలేజీల్లో 3,60,709 సీట్లు అందుబాటులో ఉండగా వాటిలో 56,147 సీట్లను కేటాయించారు. రాష్ట్ర వ్యాప్తంగా 79 కాలేజీలకు మొదటి విడతలో సీట్లను కేటాయించ లేదన్నారు. గురుకులాల అధ్వర్యంలో కొనసాగుతున్న 79 కాలేజీలతోపాటు, నాన్ దోస్త్‌లో ఉన్న 60 కాలేజీల్లోనూ దోస్త్ ద్వారా ప్రవేశాలను జరపడం లేదని తెలిపారు. మొదటి విడతలో సీటు పొందిన విద్యార్థులు రూ.500, రూ. 1000 చెల్లించి నేటి(శుక్రవారం) నుంచి ఈ నెల 23 వరకు ఆయా కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుందని దోస్త్ కన్వీనర్ బాలకిష్టారెడ్డి తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కి అర్హులుగా ఉన్న వారు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ సమయంలో ఎటువంటి ఫీజు చెల్లించనవసరం లేదని బాలకిష్టారెడ్డి స్పష్టం చేశారు. నేటి నుంచి ఈ నెల 26 వరకు రెండో విడతలో రిజిస్ట్రేషన్లు, వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించినట్టు తెలిపారు. రెండో విడత సీట్ల కేటాయింపు ఈ నెల 30న చేపడతామని తెలిపారు. ఏఐఈడీపీ కోర్సులను అందిస్తున్న ప్రభుత్వ కాలేజీల్లో 11,580 సీట్లు ఉండగా వాటిలో 1379 మందికి సీట్ల కేటాయింపు చేసినట్టు తెలిపారు. మొత్తం సీట్లలో 11.91 శాతం సీట్లను కేటాయించినట్టు తెలిపారు. ప్రైవేటు కాలేజీల్లో 26,100 సీట్లు ఉండగా వాటిలో 2118 మందికి సీట్లు కేటాయించారు. 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో 290 సీట్లు ఉండగా అందులో 263 సీట్లను కేటాయించినట్టు తెలిపారు. ఈ ఏడాది కొత్తగా ప్రవేశ పెట్టిన కోర్సుల్లో సీట్ల కేటాయింపును రెండో విడతలో చేపట్టనున్నట్టు తెలిపారు. అటానమస్ కాకుండా కొనసా గుతున్న 116 ప్రభుత్వడిగ్రీ కాలేజీల్లో 50,760 సీట్లు ఉండగా.. మొదటి విడతలో 8079 సీట్లను కేటాయించారు. 577 ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో 2,37,540 సీట్లు ఉండగా.. అందులో 16,633 సీట్లను కేటాయించారు.

విజయక్రాంతి
VOICE OF TELANGANA

లని కేటీఆర్ వారికి సూచించారు.

# ఫేజ్–1లో 56,147 సీట్లు భర్తీ

- కామర్స్‌లో 23,214, భౌతిక శాస్త్రంలో 14,394 సీట్లు..
- దోస్త్ ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్‌కు 23వ తేదీ వరకు గడువు
- తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి

హైదరాబాద్, మే 14 (విజయక్రాంతి): దోస్త్ తొలి విడత సీట్లను విద్యార్థులకు కేటాయించారు. 61,543 మంది వెబ్ ఆప్షన్లు పెట్టుకోగా, అందులో 56,147 మంది సీట్లు పొందారు. మాసాబ్ ట్యాంక్‌లోని తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో తొలి విడత సీట్ల వివరాలను విద్యామండలి చైర్మన్ ప్రొ.వి.బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మన్ ప్రొ.మహమ్మూద్, కార్యదర్శి ప్రొ.శ్రీరామ్ వెంకటేశ్ వివరించారు. ఈ సందర్భంగా విద్యామండలి చైర్మన్ ప్రొ.వి.బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ ఫేజ్–1లో 84,610 మంది విద్యార్థులు సీట్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. సీట్లు పొందిన వారిలో అబ్బాయిలు 19,845, అమ్మాయిలు 36,302 మంది ఉన్నారని వెల్లడించారు. అయితే టాప్ 20లో 16 మంది అమ్మాయిలే ఉన్నారని తెలిపారు. వెబ్ ఆప్షన్లు పెట్టుకున్నా సీట్లు పొందని అభ్యర్థులు 5,396 మంది ఉన్నట్లు చెప్పారు. ప్రథమ ప్రాధాన్యత కింద సీట్లు పొందిన వారు 36,634 మంది ఉన్నారని, ఇతరులు 19,513 మంది ఉన్నారని పేర్కొన్నారు.

**కోర్సుల వారీగా సీట్ల కేటాయింపులు**

| | |
|---|---|
| ఆర్ట్స్ | 8415 |
| కామర్స్ | 23,214 |
| జీవ శాస్త్రాలు | 9815 |
| ఫిజికల్ సైన్సెస్ | 14,394 |
| ఇతరులు | 309 |
| మొత్తం | 56,147 |

**మీడియం వారీగా సీట్ల భర్తీ..**

| | |
|---|---|
| ఇంగ్లీష్ | 54,608 |
| తెలుగు | 1,131 |
| ఉర్దూ | 396 |
| హిందీ | 07 |
| అరబిక్ | 05 |

### అత్యధికంగా కామర్స్ వైపే..

విభాగాల వారీగా సీట్ల కేటాయింపులు చూస్తే అత్యధికంగా కామర్స్ కోర్సునే విద్యార్థులు ఎంచుకున్నారన్నారు. సీటు పొందిన విద్యార్థులు శుక్రవారం నుంచి ఈనెల 23వ తేదీ వరకు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని, ఒక వేళ చేయకుంటే వారి సీటు రద్దవుతుందన్నారు.




దోస్త్ సీట్ల జాబితాను విడుదల చేస్తున్న ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మన్ మహమ్మూద్, ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్ తదితరులు

### నేటి నుంచి ఫేజ్ – 2

ఫేజ్ – 2 రిజిస్ట్రేషన్లు శుక్రవారం (నేడు) నుంచి ఈనెల 26వ తేదీ వరకు ఉంటాయని ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి తెలిపారు. సీట్లను ఈనెల 30వ తేదీన కేటాయిస్తామని పేర్కొన్నారు. దోస్త్ పరిధిలోకి రాని కళాశాలల్లో 79 ప్రభుత్వ రెసిడెన్షియల్ కాలేజీలు, 60 ప్రైవేట్ ఉన్నాయని చైర్మన్ తెలిపారు.

### ఒక్క సీటు నిండని కాలేజీలు 79

ఒక్క సీటు నిండని కాలేజీలు 79 ఉండగా, వంద శాతం సీట్లు నిండిన కాలేజీలు ఏడు ఉన్నాయని చైర్మన్ బాలకిష్టారెడ్డి తెలిపారు. కొత్త కోర్సులను ఈసారి ప్రవేశపెడుతున్నామని, ఫేజ్–2 నుంచి అవి అందుబాటులోకి వస్తాయన్నారు. దీనికి అనుగుణంగా వర్సిటీలు నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

# పీజీఈసెట్‌కు 24,550 దరఖాస్తులు

## » 28 నుంచి పరీక్షలు, 19 నుంచి హాల్‌టికెట్ల డౌన్‌లోడ్

హైదరాబాద్ సిటీ, మే 14 (ఆంధ్రజ్యోతి): ఎంటెక్, ఎంఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఇంజనీరింగ్ పీజీ ఉమ్మడి ప్రవేశ పరీక్ష (పీజీఈసెట్)- 2026కు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 24,550 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు కన్వీనర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈనెల 28 నుంచి 31 వరకు మొత్తం ఆరు సెషన్లలో 19 సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 19 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కన్వీనర్ వెల్లడించారు.

# 'దోస్త్' సీట్ల కేటాయింపు

**తొలి విడతలో 56,147 మంది ఎంపిక**

**కామర్స్‌లో అత్యధికంగా**

**23,214 మందికి సీట్లు**

**తెలుగు మీడియంలో 1131 మందికే**

**రెండో విడతకు నేటి నుంచి రిజిస్ట్రేషన్లు**

**దోస్త్ కన్వీనర్ బాలకిష్టారెడ్డి**



గురువారం హైదరాబాద్‌లో సీట్ల వివరాలను వెల్లడిస్తున్న దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తదితరులు

**హైదరాబాద్, ప్రభాతవార్త, మే 14:** డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2026 మొదటి విడతలో 56,147 మందికి సీట్ల కేటాయింపు చేశారు. వారిలో కామర్స్ విద్యార్థులు అత్యధికంగా 23,214 మంది ఉన్నారు. మొత్తం సీట్ల కేటాయింపులో కామర్స్ విద్యార్థులు 45 శాతానికి పైగా ఉన్నారు. సీట్లు పొందిన విద్యార్థులు నేటి(శుక్రవారం) నుంచి ఈ నెల 23 వరకు కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. దోస్త్-2026 మొదటి విడత సీట్ల కేటాయింపు వివరాలను ఉన్నత విద్యా మండలి చైర్మన్, దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి గురువారం ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఎస్‌కె మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్, దోస్త్ అధికారులు వసుంధర, విజయరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిన దోస్త్ చైర్మన్, కళాశాల విద్య కమిషనర్‌తోపాటు కళాశాల విద్య జాయింట్ డైరక్టర్లు ఇతర సీసీఈ ఉన్నతాధికారులు ఎవరూ హాజరు కాలేదు. మొదటి విడత సీట్ల కేటాయింపు సందర్భంగా దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. 84,610 మంది విద్యార్థులు దోస్త్‌లో దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. వారిలో ఫేజ్-1లో 61,543 మంది వెబ్ ఆప్షన్లను ఇవ్వగా.. అందులో 56,147 మందికి మొదటి విడతలో సీట్ల కేటాయింపు చేసినట్టు తెలిపారు. వెబ్ ఆప్షన్లు తక్కువగా ఇచ్చిన విద్యార్థుల్లో 5396 మందికి మొదటి విడతలో సీట్లు కేటాయించలేదన్నారు. మొదటి ఆప్షన్ ఇచ్చిన వారిలో 36,634 మందికి సెకండ్ ఆప్షన్ ఇచ్చిన 19,513 మందికి సీట్ల కేటాయింపు చేశారు. సీట్లు కేటాయింపులో.. ఆర్ట్స్‌లో 8,415మందికి, కామర్స్‌లో 23,214 మందికి, లైఫ్‌సైన్సెస్‌లో 9,815 మందికి,

>>2

Telangana Today

# Girls secure majority degree seats in DOST

## More than 56,000 seats allotted in first phase across 777 colleges

CITY BUREAU
HYDERABAD

Girls dominated the rankings, securing a majority of seats in the first-phase Degree Online Services Telangana (DOST) 2026 seat allotment. While overall 56,147 seats were allotted, 36,302 seats (65 per cent) were secured by girls.

As per the first-phase seat allotment released on Thursday, 16 out of 20 faculty-wise toppers were girls. Except for commerce and management-wise faculty, girls have topped in their respective streams.

As many as 3,60,709 seats in 409 courses offered by 777 colleges were up for grabs in the first phase. For these seats, 84,610 students sought admission, 61,543 exercised web options and 56,147 candidates were allotted.

Telangana Council of Higher Education Chairman Prof V Balakista Reddy said 36,634 students received their seat allotment against the first priority, and 19,513 candidates got their allotment against the second and other priorities. As many as 5,396 students failed to get seat allotment as they could not exercise the required number of web options.

Students' registration and seat allotment have come down in the first phase of admission compared to last year, when 89,572 candidates registered and 60,436 were assigned seats. Candidates who have secured a seat have to self-report online between May 15 and 23, and pay Rs 500 or Rs1,000 via DOST candidate login. Failure to reserve a seat will result in forfeiture of the seat and cancellation of registration on DOST.

Second-phase registrations and web options are scheduled from May 15 to 25, with seat allotment scheduled for May 30. Students were advised to report at respective colleges after third phase allotments. Failure to report at the college between June 20 and 27 will result in the forfeiture of the allotted or self-reported seat.




> **"36,634 students received their seat allotment against the first priority, and 19,513 candidates got their allotment against the second and other priorities**
>
> — **PROF V BALAKISTA REDDY,** Telangana Council of Higher Education Chairman

### Commerce emerges most preferred stream

**HYDERABAD:** The commerce stream continues to be top pick for students in undergraduate education. As per the Degree Online Services Telangana (DOST) 2026 first phase seat allotment details, commerce faculty attracted 23,214 students, the highest among the different facilities. Commerce was followed by physical science, which was opted for by 14,394 students. Similarly, 9,815 students were assigned seats in the life sciences and another 8,415 in the arts faculty. As for medium-wise allotments, 54,608 students chose to join English medium, 1,131 Telugu medium, 396 Urdu medium, seven Hindi medium and five Arabic medium.

## Nizam College becomes top choice

**HYDERABAD:** University and government colleges have emerged as the first choice for the intermediate toppers for their undergraduate education in the State.According to DOST 2026 first phase seat allotment details, majority of the intermediate toppers chose to join Nizam College. For instance, Pabba Srujana, who secured 99.50 per cent and DOST first ranker opted for physical science faculty in Nizam College. Similarly, DOST second ranker Bodapothula Kiran Goud and Bandi Shashikumar choose to join commerce and management and physical science faculties, respectively, at Nizam College. Shaik Sameera, who secured fourth rank, secured a seat in physical science faculty at Veeranari Chakali Ilamma Women's University.


**Pabba Srujana,** DOST Rank – 1


**Bodapothula Kiran Goud,** DOST Rank – 2


**Bandi Shashikumar,** DOST Rank – 3


**Shaik Sameera,** DOST Rank – 4

తెలుగుప్రభ
మన భాష, మన పత్రిక

# కామర్స్ కోర్సులకు క్రేజ్

## దోస్త్ ఫేజ్1లో 56,147 మందికి సీట్ల కేటాయింపు

**ఈనెల 23 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్**

**నేటి నుంచి ఫేజ్ 2 వెబ్ ఆప్షన్లు ప్రారంభం**

**777 కాలేజీల్లో 3.60 లక్షల సీట్లు**

**ఒక్క సీటూ కేటాయించని కళాశాలలు 79**




హైదరాబాద్, మే 14(తెలుగుప్రభ): డిగ్రీ అడ్మిషన్లలో కామర్స్ కోర్సులకు ఫుల్ డిమాండ్ నెలకొంది. దోస్త్ 2026 ఫేజ్ 1 కింద సీట్ల కేటాయింపును తెలంగాణ ఉన్నత విద్యామండలి గురువారం విడుదల చేసింది. ఈ ఏడాది దోస్త్ ఫేజ్1లో మొత్తం 84,610 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు. వీరిలో ఆధార్, మొబైల్ ఓటీపీ ద్వారా 78,556 మంది, దోస్త్ యాప్ ద్వారా 4,685 మంది, మీ సేవ బయోమెట్రిక్ ద్వారా 1,369 మంది ధృవీకరణ పూర్తి చేశారు. 61,543 మంది విద్యార్థులు వెబ్ ఆప్షన్లు నమోదు చేయగా, 56,147 మందికి సీట్లు కేటాయించారు. పరిమిత సంఖ్యలో మాత్రమే వెబ్ ఆప్షన్లు ఇవ్వడంతో 5,396 మంది విద్యార్థులకు సీట్లు రాలేదని అధికారులు వెల్లడించారు. మొత్తం సీట్లు పొందిన వారిలో 36,634 మంది తమ మొదటి ప్రాధాన్యత ప్రకారం సీట్లు పొందగా, 19,513 మంది రెండు, ఇతర ప్రాధాన్యతల ఆధారంగా సీట్లు పొందారు. కోర్సుల వారీగా చూస్తే కామర్స్ కోర్సులకు అధిక ప్రాధాన్యం ఉన్నది. కామర్స్ విభాగంలో 23,214 సీట్లు కేటాయించగా, ఫిజికల్ సైన్సెస్‌లో 14,394, లైఫ్ సైన్సెస్‌లో 9,815, ఆర్ట్స్‌లో 8,415, ఇతర కోర్సుల్లో 309 సీట్లు కేటాయించారు. భాషా మాధ్యమాల పరంగా చూస్తే ఇంగ్లిష్ మీడియంకే విద్యార్థులు మొగ్గు చూపారు. మొత్తం 54,608 మంది ఇంగ్లిష్ మీడియంలో సీట్లు పొందగా, తెలుగు మీడియంలో 1,131, ఉర్దూ మీడియంలో 396, హిందీ మీడియంలో 7, అరబిక్ మీడియంలో 5 సీట్లు మాత్రమే కేటాయించబడ్డాయి. విద్యార్థినుల సంఖ్య ఈసారి అధిక మొత్తంలో నమోదైంది. మొత్తం సీట్లు పొందిన వారిలో 36,302 మంది బాలికలు కాగా, 19,845 మంది మాత్రమే బాలురు ఉన్నారు. దీంతో ఉన్నత విద్యలో బాలికల ప్రవేశాలు పెరుగుతున్న ధోరణి మరోసారి స్పష్టమైంది. దోస్త్ 2026లో రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలను మినహాయించి మొత్తం 777 కళాశాలలు పాల్గొంటున్నాయి. వివిధ విభాగాల్లో 409 కోర్సులు అందుబాటులో ఉండగా, మొత్తం 3,60,709 సీట్లు ఉన్నాయి. ఈసారి విద్యార్థులు మొత్తం 3,35,312 వెబ్ ఆప్షన్లు నమోదు చేశారు. అయితే 79 కళాశాలల్లో ఒక్క సీటూ కేటాయించకపోవడం గమనార్హం.

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

# విద్యారంగం సైతం పరివర్తనకు మినహాయింపు కాదు

- ఎంజీయూలో సిలబస్ సంస్కరణలపై అధ్యాపకులకు అవగాహన



**నవతెలంగాణ-నార్కట్‌పల్లి**

ప్రపంచం ప్రస్తుతం మార్పుల దశలో, విద్యారంగం సైతం పరివర్తనకు మినహాయింపు కాదని ఈ మారుతున్న కాలంలో భారతదేశానికి ఉన్న నిజమైన సంపద, యువత అని, రాబోయే రెండు, మూడు దశాబ్దాలు అపారమైన మానవ వనరులతో భారతదేశానికి స్వర్ణయుగాన్ని అందించే గొప్ప అవకాశమని, సంస్కరణలతోనే సవాళ్లకు పరిష్కారాలు సాధ్యమని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ఆచార్య బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఎంజీయూలో సిలబస్ సంస్కరణలు పై డిగ్రీ అధ్యాపకులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా నాణ్యతను మరింత మెరుగుపరచాలంటే అన్ని భాగస్వామ్య వర్గాలను కలుపుకొని ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఉన్నత విద్యలో సాంకేతికత వినియోగం అత్యంత కీలకమని పేర్కొన్న ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి, డిగ్రీ స్థాయిలో బోధనలో కనీసం 15శాతం నుంచి 20శాతంవరకు టెక్నాలజీని సమన్వయం చేయాలని సూచించారు. విద్యను ఆధునీకరించడంతో పాటు, విద్యార్థులను భవిష్యత్ అవసరాలకు సిద్ధం చేయాలంటే కొత్త పద్ధతులు, డిజిటల్ సాధనాలు, ఆన్‌లైన్ వనరుల వినియోగం పెరగాల్సి ఉందన్నారు.భారతదేశం శాస్త్ర, సాంకేతిక రంగాలలో ప్రగతి సాధించినప్పుడే ప్రపంచ శక్తిగా ఎదుగుతుందని ఆయన అన్నారు. విమానయానం, రక్షణ, వ్యవసాయం, మార్కెటింగ్, విపత్తు నిర్వహణ, సముద్ర పరిశోధన, సముద్ర గర్భ పరిశోధనలు వంటి అనేక కొత్త రంగాల్లో అవకాశాలు వేగంగా విస్తరిస్తున్నాయని వివరించారు. విద్యార్థులు ఈ కొత్త అవకాశాలను గుర్తించి, వాటికి అనుగుణంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

14/05/2026 | NALGONDA | Page : 2
Source : https://epaper.navatelangana.com/

సాక్షి

# సంస్కరణలతో సవాళ్లకు పరిష్కారాలు

నల్లగొండ టూటౌన్ : సంస్కరణలతో సవాళ్లకు పరిష్కారాలు లభిస్తాయని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండలోని ఎంజీ యూనివర్సిటీలో నిర్వహించిన విద్యా వారోత్సవాల్లో ఆయన మాట్లాడారు. విద్యారంగం పరివర్తనకు మినహాయింపు కాదన్నారు. విద్యారంగంలో నాణ్యత, నైపుణ్యం, పరిశోధన, సాంకేతికతల సమన్వయం ద్వారా మాత్రమే సమాజాభివృద్ధి సాధ్యమన్నారు. మారుతున్న కాలంలో భారతదేశానికి ఉన్న నిజమైన సంపద యువత అన్నారు. రాబోయే రోజుల్లో అపారమైన మానవ వనరులతో భారతదేశానికి స్వర్ణయుగాన్ని అందించే గొప్ప అవకాశం యువత చేతుల్లోనే ఉందన్నారు. యువత ప్రతి సమస్యను సవాలుగా తీసుకుంటేనే పరిష్కారాలు లభిస్తాయని సూచించారు. భారతదేశం శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రగతి సాధించినప్పుడే ప్రపంచ శక్తిగా ఎదుగుతుందన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ కొప్పుల అంజిరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.




**మాట్లాడుతున్న తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి**

నమస్తే తెలంగాణ

# అధ్యాపకులు సామర్థ్యాలు పెంచుకోవాలి

రామగిరి, మే 13: 'మారుతున్న కాలానికి అనుగుణంగా సిలబస్‌పై పట్టు సాధించేలా అధ్యాపకులు సామర్థ్యాలను పెంచుకోవాలి. నూతన అంశాలతో బోధన సాగించడంతోనే విద్యార్థుల్లో నైపుణ్యాలు పెరుగుతాయి' అని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి సూచించారు. ఎంజీయూలో బుధవారం వర్సిటీ అనుబంధంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న డిగ్రీ కళాశాలల్లో అధ్యాపకులకు ' సిలబస్ సంస్కరణలు' అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఎంజీయూ వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ కొప్పుల అంజిరెడ్డి పాల్గొన్నారు.



అధ్యాపకులతో చైర్మన్ తదితరులు

14/05/2026 | Nalgonda | Page : 2
Source : https://epaper.ntnews.com/

# ఐసెట్ 2026 పరీక్షలు ప్రశాంతం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** తెలంగాణ ఐసెట్ 2026 తొలి రోజు పరీక్షలు ప్రశాంతంగా,పారదర్శకంగా జరిగాయని కన్వీనర్ ఆచార్య అల్వాల రవి తెలిపారు. ఉదయం సెషన్‌లో ప్రశ్నాపత్రం సెట్ కోడ్ ఏను ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫసర్ బాలకృష్ణారెడ్డి విడుదల చేశారు. ఈసెషన్‌కు 18,783 మంది నమోదు చేసుకోగా 16,965 మంది హాజరయ్యారు. హాజరు శాతం 90.3 నమోదైంది. మధ్యాహ్న సెషన్‌లో సెట్ కోడ్ ఈని వైస్ ఛాన్సలర్ ప్రొఫసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ విడుదల చేశారు. 18,712 మంది నమోదు కాగా 17,122 మంది పరీక్ష రాశారు. హాజరు శాతం 91.5 గా ఉంది. మొత్తం 37,495 మంది విద్యార్థులకు గాను 34,087 మంది హాజరయ్యారు. హాజరు శాతం 90.09గా నమోదైందని కన్వీనర్ తెలిపారు. 69 కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా కట్టుదిట్టమైన భద్రత మధ్య పరీక్షలు సాఫీగా సాగాయని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొఫసర్ ఇటికాల పురుషోత్తం, సెక్రటరీ ప్రొఫసర్ శ్రీరాం వెంకటేష్, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫసర్ కె.అంజిరెడ్డి పాల్గొన్నారు.

www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఈనాడు
epaper.eenadu.net

# సంస్కరణలతో సవాళ్లకు పరిష్కారాలు

నల్గొండ టౌన్, న్యూస్‌టుడే: సంస్కరణలతో సవాళ్లకు పరిష్కారాలు, అవకాశాలు లభిస్తాయని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి అన్నారు. తెలంగాణ విద్యా వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఎంజీయూలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యలో నాణ్యతను పెంచేందుకు అన్ని భాగస్వామ్య వర్గాలను కలుపుకొని ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో అధ్యాపకులు క్రియాశీలకపాత్ర పోషించాలని కోరారు.



ఎంజీయూలో మాట్లాడుతున్న ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి

శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రగతి సాధించినప్పుడే దేశం ప్రపంచశక్తిగా ఎదుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణల వైపు ఆసక్తి చూపేలా వారిని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంజీయూ వీసీ అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ కె. అంజిరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

Date : 14/05/2026 EditionName : TELANGANA( NALGONDA ) PageNo :

సాక్షి

# ప్రశాంతంగా టీజీ ఐసెట్

## 90.09 శాతం మంది హాజరు

**నల్లగొండ టూటౌన్:** ఎంబీఏ, ఎంసీఏలో ప్రవేశాల కోసం మహాత్మాగాంధీ యూనివర్సిటీ నిర్వహించిన టీజీ ఐసెట్ –2026కు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. మహాత్మాగాంధీ యూనివర్సిటీలో ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకృష్ణారెడ్డి ప్రశ్నపత్రం కోడ్‌ను విడుదల చేశారు. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా 69 పరీక్ష కేంద్రాలలో జరిగిన పరీక్షలకు 90.09 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఉదయం జరిగిన పరీక్షలకు 18,783 మంది విద్యార్థులకు 16,965 (90.3 శాతం) మంది, మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 18,712 మంది విద్యార్థులకు 17,122 మంది (91.5 శాతం) హాజరయ్యారు. ఉదయం పరీక్షకు 1,818 మంది, మధ్యాహ్నం పరీక్షకు 1,590 మంది గైర్హాజరైనట్లు టీజీ ఐసెట్ కన్వీనర్ అల్వాల రవి తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గట్టి భద్రతా ఏర్పాట్ల మధ్య తొలిరోజు పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు.

14/05/2026 | Telangana Main | Page : 3
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

# ఐసెట్ ప్రవేశ పరీక్ష ప్రారంభం

నల్గొండ టౌన్, న్యూస్‌టుడే: ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్ ప్రవేశ పరీక్ష బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైంది. ప్రశ్న పత్రాల సెట్‌ను నల్గొండ మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్, ఎంజీయూ వీసీ అల్తాఫ్ హుస్సేన్, ఐసెట్ కన్వీనర్ అల్వాల రవి, రిజిస్ట్రార్ కె.అంజిరెడ్డిలు విడుదల చేశారు. తొలి రోజు 16 రీజినల్ సెంటర్లలోని 69 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన మొదటి సెషన్ పరీక్షకు 16,965 (90.3)శాతం మంది, రెండో సెషన్ పరీక్షకు 17,122 (91.5) శాతం మంది హాజరయ్యారు.

Date : 14/05/2026 EditionName : TELANGANA PageNo :

వార్త

# తెలంగాణ ఐసెట్ 2026 తొలి రోజు పరీక్షలు విజయవంతం

నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 13

తెలంగాణ ఐసెట్ 2026 తొలి రోజు పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించినట్లు కన్వీనర్ ఆచార్య అల్వాల రవి ప్రకటించారు. ఉదయం సెషన్‌లో ప్రశ్నాపత్రం సెట్ కోడ్"ఏ " ను ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ఉన్నత ప్రమాణాలతో అత్యంత పారదర్శకంగా సెట్ నిర్వహణకు చర్యలు తీసుకోవడంతో పాటు సూక్ష్మస్థాయిలో పర్యవేక్షణ సైతం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సెట్ నిర్వహణలో ప్రతి విశ్వవిద్యాలయానికి బాధ్యతలను ఇవ్వడం ద్వారా సామర్థ్యాల పెంపు మరియు భాగస్వామ్యం పెంపొందుతుందన్నారు. తొలి సెషన్‌కు మొత్తం 18,783 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా, 16,965 మంది హాజరయ్యారు. 1,818 మంది గైర్హాజరయ్యారు. దీంతో హాజరు శాతం 90.3 గా నమోదైంది. పరీక్షను మొత్తం 69 కేంద్రాల్లో నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మధ్యాహ్న సెషన్‌లో మొత్తం 18,712 మంది అభ్యర్థులు నమోదు కాగా, 17,122 మంది పరీక్షకు హాజరయ్యారు. 1,590 మంది గైర్హాజరయ్యారు.




ఈ సెషన్‌లో హాజరు శాతం 91.5 గా నమోదైంది. తొలి రోజు 37495 మంది విద్యార్థులకు తాను 34087 (90.09 ) మంది హాజరైనట్లు, 3487 మంది గైర్హాజరైనట్లు కన్వీనర్ తెలిపారు. రెండో ప్రశ్నాపత్రం సెట్ కోడ్"ఈ" ను తెలంగాణ ఐసెట్ 2026 వైస్ చాన్స్‌లర్ మరియు ఛైర్మన్ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఇటికాలా పురుషోత్తం, సెక్రటరీ ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. అంజిరెడ్డి తదితరులు పాల్గొని పరీక్షల నిర్వహణను సమీక్షించారు. తెలంగాణ ఐసెట్ 2026 తొలి రోజు పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ, ప్రశాంత వాతావరణంలో సాఫీగా పూర్తయ్యాయని అధికారులు తెలిపారు.

అనుదినం... జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

# ప్రశాంతంగా ఐసెట్ తొలి రోజు పరీక్షలు

**నవతెలంగాణ-నార్కట్‌పల్లి**

తెలంగాణ ఐసెట్ 2026 తొలి రోజు పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించినట్లు కన్వీనర్ ఆచార్య అల్వాల రవి ప్రకటించారు. ఉదయం సెషన్‌లో ప్రశ్నాపత్రం సెట్ కోడ్ "ఏ " ను ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత ప్రమాణాలతో అత్యంత పారదర్శకంగా సెట్ నిర్వహణకు చర్యలు తీసుకోవడంతో పాటు సూక్ష్మస్థాయిలో పర్యవేక్షణ సైతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తొలి సెషన్‌కు మొత్తం 18,783 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా, 16,965 మంది హాజరయ్యారు. 1,818 మంది గైర్హాజరయ్యారు. దీంతో హాజరు శాతం 90.3శాతం గా నమోదైంది. పరీక్షను మొత్తం 69 కేంద్రాల్లో నిర్వహించినట్లు తెలిపారు. మధ్యాహ్న సెషన్‌లో మొత్తం 18,712 మంది అభ్యర్థులు నమోదు కాగా, 17,122 మంది పరీక్షకు హాజరయ్యారు. 1,590 మంది గైర్హాజరయ్యారు. ఈ సెషన్‌లో హాజరు శాతం 91.శాతం గా నమోదైంది. తొలి రోజు 37495




మంది విద్యార్థులకు గాను 34087 (90.09శాతం) మంది హాజరైనట్లు, 3487 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. రెండో ప్రశ్నాపత్రం సెట్ కోడ్ 'ఈ' ను తెలంగాణ ఐసెట్ 2026 వైస్ చాన్సలర్ ,ఛైర్మన్ ప్రొఫెసర్ ఖాజా ఆల్తాఫ్ హుస్సేన్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్‌ప్రొఫెసర్ ఇటికాలా పురుషోత్తం, సెక్రెటరీ ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. అంజిరెడ్డి తదితరులు పాల్గొని పరీక్షల నిర్వహణను సమీక్షించారు.

14/05/2026 | NALGONDA | Page : 5
Source : https://epaper.navatelangana.com/

# టీజీ ఇఏపీసెట్ పరీక్షలు విజయవంతం

తున్నాయి అని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి తెలిపారు, ఈసందర్భంగా మాట్లాడుతూ సోమవారం నిర్వహించిన ఇంజినీరింగ్ విభాగ పరీక్షలు రెండు సెషన్లలో ప్రశాంతంగా జరిగాయి అని, ఉదయం సెషన్‌లో 35,230మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా, 33,314మంది హాజరై 94.56శాతం హాజరు నమోదైంది, మధ్యాహ్నం సెషన్‌లో 35,295 మంది నమోదు చేసుకోగా 33,099 మంది హాజరై 93.78శాతం హాజరు నమోదైంది, ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పరీక్షలు ఎటువంటి అంతరాయాలు లేకుండా సజావుగా కొనసాగుతున్నాయని తెలిపారు. వ్యవసాయ, ఫార్మసీ మరియు ఇంజినీరింగ్ విభాగాల్లో మొత్తం హాజరు శాతం 92నుంచి 94శాతం మధ్య నమోదైందన్నారు, పరీక్షల నిర్వహణను తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్ట రెడ్డి, జేఎన్ టిహెచ్ యు వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ టి.కిషెన్ కుమార్ రెడ్డి, కన్వీనర్ ప్రొఫెసర్ కె.విజయ కుమార్ రెడ్డి తదితరులు పర్యవేక్షించారు

# టీజీ ఇఏపీసెఈటి పరీక్షలు విజయవంతం

## ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణా రెడ్డి



విజన్ ఆంధ్ర(11) హైదరాబాద్ : రాష్ట్ర ఉన్నత విద్యా మండలి టీజీ సిహెచ్ఇ తరపున జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం నిర్వహిస్తున్న, టీజీ ఇఏపీసి ఈటి ఈఏడాది ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలు విజయ వంతంగా కొనసాగు

మిగతా 2లో..

# EAPCET 2026: 94.33% attendance on day two

Attendance stood at 94.33% in the final session of the Agriculture and Pharmacy stream of EAPCET 2026 held on Tuesday, with 28,667 candidates appearing and 1,724 absent. The session was conducted from 9 a.m. to 12 noon. The three zones in Hyderabad, along with Warangal and Karimnagar districts, recorded the highest candidate allotment for the test. With all three sessions completed, the overall average attendance for the stream stood at 93.38%.

నవభూమి

# ప్రశాంతంగా టీజీ ఈఏపీసెట్

- ముగిసిన అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ పరీక్షలు
- మూడు సెషన్లకు కలిపి 93.38 శాతం హాజరు
- మే 5 ఉదయం సెషన్‌లో అత్యధికంగా 94.33 శాతం నమోదు
- పరీక్షల సరళిని పర్యవేక్షించిన ఉన్నత విద్యామండలి, జేఎన్టీయూహెచ్ అధికారులు
- ఆదిలాబాద్ జోన్‌లో అత్యధికంగా 99 శాతం మంది విద్యార్థుల హాజరు



భూమి శ్రీనివాస్ రెడ్డి, నవభూమి ప్రతినిధి, కూకట్ పల్లి, మే 5: రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలు, ప్రైవేట్ కళాశాలల్లో 2026, 2027 విద్యా సంవత్సరానికి గానూ వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న టీజీ ఈఏపీసెట్ 2026 పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ ఈ పరీక్షలను నిర్వహిస్తోంది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మంగళవారం (మే 5) ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన పరీక్షతో అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగం పరీక్షలు విజయవంతంగా ముగిశాయి.

**పర్యవేక్షించిన ఉన్నతాధికారులు..**

రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన వివిధ కేంద్రాల్లో మంగళవారం ఉదయం జరిగిన కంప్యూటర్ ఆధారిత పరీక్ష ప్రారంభ ప్రక్రియను ఉన్నతాధికారులు స్వయంగా పర్యవేక్షించారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి, జేఎన్టీయూహెచ్ వీసీ, సెట్ చైర్మన్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, జేఎన్టీయూహెచ్ రెక్టార్, సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ కె. విజయ కుమార్ రెడ్డి, ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు, కో కన్వీనర్ ప్రొఫెసర్ బి. బాలు నాయక్, కోఆర్డినేటర్లు ప్రొఫెసర్ కె. శాంతి శ్రీ, జి. ప్రవీణ్ బాబు తదితరులు పరీక్షల సరళిని పరిశీలించారు.

**మూడు సెషన్లకు కలిపి 93.38 శాతం హాజరు..**

మే 4, 5 తేదీల్లో మొత్తం మూడు సెషన్లలో జరిగిన అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ పరీక్షల హాజరు వివరాలను సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ కె. విజయ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ మూడు సెషన్లకు కలిపి రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 90,977 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా.. 84,954 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. మొత్తంగా 6,023 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. మూడు సెషన్లకు కలిపి సగటున 93.38 శాతం హాజరు నమోదైనట్లు అధికారులు స్పష్టం చేశారు. సెషన్ల వారీగా విద్యార్థుల హాజరు వివరాలు ఇలా ఉన్నాయి. మే 4 (ఉదయం షిఫ్ట్):30,333 మంది విద్యార్థులకు గానూ 28,046 మంది, (92.46 శాతం హాజరు). మే 4 (మధ్యాహ్నం షిఫ్ట్):30,253 మంది విద్యార్థులకు గానూ 28,241 మంది (93.35 శాతం హాజరు). మే 5 (ఉదయం షిఫ్ట్): 30,391 మంది విద్యార్థులకు గానూ 28,667 మంది పరీక్ష రాశారు (94.33 శాతం హాజరు). అదే విధంగా మంగళవారం ఉదయం షిఫ్ట్ 1 లో జోన్ల వారీగా నమోదైన హాజరు శాతం పరిశీలించగా.. ఆదిలాబాద్: 99.0 శాతం,మహబూబ్‌నగర్: 97.8 శాతం, నిజామాబాద్: 97.7 శాతం, భద్రాద్రి కొత్తగూడెం: 96.8 శాతం, సిద్దిపేట: 96.0 శాతం, నల్గొండ: 95.4 శాతం, కోదాడ: 95.3శాతం, సంగారెడ్డి: 94.7శాతం, సత్తుపల్లి: 94.శాతం, హైదరాబాద్ 3: 94.4శాతం, హైదరాబాద్ 4 : 94.4శాతం, వరంగల్: 94.4శాతం, కరీంనగర్: 94.2శాతం, హైదరాబాద్ 1 : 94.0శాతం, హైదరాబాద్ 2: 93.6శాతం, ఖమ్మం: 93.5శాతం చొప్పున హాజరైనట్లు అధికారం తెలిపారు

శేరిలింగ
ప్రతినిధి-నవ
ఆక్రమించి వి
చేపడుతుండడం
తున్నదని ప్రజలు
కలుషితమైన మణికొ
ఆహ్లాదకరంగా తీర్చిదిద్దా
"ప్రతిరోజు ఒక వార్డు" కార
మంగళవారం శేరిలింగంపల్లి
సైబరాబాద్ మునిసిపల్ కార్పొ
క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించా
సంఘాల ప్రతినిధులతో కమిష
సమగ్రంగా సమీక్షించారు.
సమస్యలను కమిషనర్ దృష్టి
కలుషితం అవుతున్నదని
పునరుద్ధరణకు ఎస్టీపీని
పార్కులుగా అభివృద్ధి
వర్షపు నీటి కాల
చేయ

**కుత్బుల్లాపూర్ - మే 5: (నవభూమి ప్రతినిధి)** బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నిజాంపేట్ సర్కిల్ లో అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సుమారు 6 ఫర్నిచర్ దుకాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. షాపుల్లో నిల్వ ఉంచిన ఫర్నిచర్ సామగ్రి పూర్తిగా దగ్ధమై లక్షల రూపాయలనష్టంజరిగింది..సమాచారం అందుకున్న వెంటనే 4 అగ్నిమాపక యంత్రాలు సంఘటన స్థలానికి చేరుకుని మంట
తీసుకొచ్చాయి. అగ్ని
స్థానిక పోలీసులు
చర్యలు చేపట్టారు.
షార్ట్ సర్క్యూట్ కా
పోలీసులు అనుమాని
ఇదే ప్రాంతంలో
చోటుచేసుకున్న
ఇలాంటి ఘటన
ఆందోళన కలిగిస్తోం
ఖచ్చితమైన కారణ
దర్యాప్తు చేస్తున్నార
ఎవరికి ఎలాంటి
జరగకపోవడం
మారింది. ప్రమాదా

# ఈఏపీసెట్‌కి 94.33% మంది హాజరు

**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** రాష్ట్రంలో టీజీ ఈఏపీసెట్-2026 ప్రవేశ పరీక్షలు అత్యంత పకడ్బందీగా కొనసాగుతున్నాయి. జేఎన్టీయూ హైదరాబాద్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పరీక్షల్లో భాగంగా, మంగళవారం నిర్వహించిన అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీమ్ పరీక్షకు విద్యార్థులు భారీగా హాజరయ్యారు. మంగళవారం ఉదయం జరిగిన సెషన్‌కు మొత్తం 30,391 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా, వారిలో 28,667 మంది (94.33 శాతం) పరీక్షకు హాజరయ్యారు. కేవలం 1,724 మంది మాత్రమే గైర్హాజరయ్యారు. ఈ నెల 4, 5 తేదీల్లో ఇప్పటివరకు జరిగిన మూడు సెషన్లను కలిపి చూస్తే, మొత్తం 90,977 మంది అభ్యర్థులకు 84,954 మంది పరీక్ష రాశారు. దీనితో మొత్తం సగటు హాజరు 93.38 శాతంగా నమోదైంది. జోన్ల వారీగా పరిశీలిస్తే, ఆదిలాబాద్ జోన్ 99 శాతం హాజరుతో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. మహబూబ్‌నగర్ (97.8శాతం), నిజామాబాద్ (97.7శాతం) జోన్లు ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. పరీక్షల నిర్వహణను ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, జేఎన్టీయూ వీసీ ప్రొఫెసర్ టి.కిషన్ కుమార్ రెడ్డి, ఈఏపీసెట్ కన్వీనర్ డాక్టర్ కె.విజయ కుమార్ రెడ్డి స్వయంగా పర్యవేక్షించారు.

# TG EAPCET-2026: 94.33% candidates appear for agri & pharma stream

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana State Engineering, Agriculture and Pharmacy Common Entrance Test (TG EAPCET-2026), conducted by Jawaharlal Nehru Technological University Hyderabad (JNTUH) on behalf of the Telangana Council of Higher Education (TGCHE), registered an impressive turnout in its Agriculture and Pharmacy (A&P) stream held on Tuesday.

TG EAPCET-2026 Convener Dr. K. Vijaya Kumar Reddy, said that the forenoon session was conducted from 9 am to 12 noon. Of the total 30,391 registered candidates, 28,667 were present, marking a 94.33% attendance rate.

The overall attendance across three sessions held on May 4 and May 5 stood at 93.38%, with 90,977 candidates registered and 84,954 appearing. This reflects a strong participation rate, underscoring the importance of TG EAPCET as a gateway to professional courses in engineering, agriculture, and pharmacy streams across Telangana.

Senior officials including Prof. V. Balakista Reddy (Chairman, TGCHE), Prof. T. Kishen Kumar Reddy (Vice-Chancellor, JNTUH & Chairman, TG EAPCET-2026), and Prof. K. Vijaya Kumar Reddy (Convener, TG EAPCET-2026) were present during the initial configuration drive of the computer-based test, ensuring smooth conduct of the examination.

The zone-wise data reveals notable trends in attendance. Adilabad recorded the highest attendance percentage at 99%, with 99 out of 100 candidates appearing. Nizamabad (97.7%) and Mahabubnagar (97.8%) also reported strong participation. Hyderabad zones, which accounted for the largest candidate volumes, maintained attendance rates between 93.6% and 94.4%. Hyderabad I alone registered 7,783 candidates, of which 7,318 were present. Warangal followed with 3,256 registered candidates and 3,075 present, marking a 94.4% attendance rate.

Other districts such as Karimnagar (94.2%), Khammam (93.5%), and Sangareddy (94.7%) also reported consistent turnout, reflecting balanced participation across urban and rural centres.



# ముగిసిన ఎప్‌సెట్ అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు

- 93.38 శాతం మంది విద్యార్థులు హాజరు

హైదరాబాద్, వెలుగు: టీజీ ఎప్‌సెట్ అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీమ్ విద్యార్థులకు నిర్వహించిన ఎంట్రెన్స్ ఎగ్జామ్స్ మంగళవారంతో ప్రశాంతంగా ముగిశాయి. రెండ్రోజుల పాటు జరిగిన ఈ పరీక్షలకు 93.38శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం 90,977 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, వారిలో 84,954 మంది పరీక్ష రాసినట్టు ఎప్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ కె. విజయకుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షల్లో భాగంగా చివరి రోజైన మంగళవారం 30,391 మందికిగాను 28,667 మంది (94.33%) పరీక్ష రాశారు. 1,724 మంది గైర్హాజరయ్యారు. ఈ ఎగ్జామ్స్‌ను జేఎన్‌టీయూ నుంచి హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి, జేఎన్‌టీయూ వీసీ కిషన్ కుమార్ రెడ్డి, ఎప్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ విజయకుమార్ రెడ్డి తదితరులు పర్యవేక్షించారు. అయితే, ఈ నెల 9 నుంచి11 వరకూ ఇంజినీరింగ్ స్ట్రీమ్‌కు పరీక్షలు జరగనున్నాయి.

# ముగిసిన ఎప్‌సెట్ అగ్రికల్చర్ పరీక్షలు

- **84,954 మంది విద్యార్థుల హాజరు**

ఈనాడు, హైదరాబాద్: ఎప్‌సెట్ అగ్రికల్చర్, ఫార్మా విభాగం పరీక్షలు మంగళవారంతో ముగిశాయి. మొత్తం మూడు షిఫ్టుల్లో జరిగిన పరీక్షలకు 90,977 మంది దరఖాస్తు చేసుకోగా.. 84,954 మంది(93.38%) హాజరయ్యారని కన్వీనర్ ఆచార్య కె.విజయకుమార్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి షేక్‌పేటలోని నారాయణమ్మ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు జరగనున్నాయి.




Telangana Council of Higher Education Chairman Balakista Reddy, along with officials and faculty members with law interns, after awarding certificates to the first batch of 2026 at the council premises in Hyderabad on Thursday.

# TGCHE honours first batch of law interns

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana Council of Higher Education (TGCHE) marked a significant milestone by awarding certificates to the first batch of law interns of 2026. A programme held at the council premises on Thursday was presided over by Balakista Reddy, Chairman of TGCHE, who underscored the importance of the Bar Council of India's mandatory internship programme. Reddy highlighted that internships provide law students with hands-on exposure to real-world legal challenges, enabling them to bridge the gap between academic learning and professional practice. He noted that the programme not only enhances conceptual understanding but also prepares students for placements upon graduation.

During the 21-day internship, students from the College of Law for Women and Islamia College, both affiliated with Osmania University, participated in interactive sessions led by Reddy and his team. Topics ranged from communication skills for future lawyers to the Indian Constitution, intellectual property rights, the impact of globalisation on international law, and the rise of transnational governance.

The interns also presented their assignments and participated in discussions on dispute-resolution mechanisms such as arbitration, mediation, and conciliation, as well as on the evolving relationship between law and technology. Their work reflected the changing dynamics of legal education and the relevance of legal provisions in the 21st century.

Faculty members, including Sriram Venkatesh, Secretary of TGCHE, Rajeshwar Mittapalli, Radhakrishnan, Amruta Ashok from Andhra Mahila Sabha, and Azam Khan, Director of the School of Law at Islamia College, shared their perspectives during the event.

During the ceremony, certificates were distributed, and the interns expressed gratitude to the council for the enriching experience. This initiative underscores the commitment of the state to fostering a highly skilled legal workforce capable of navigating the complex global political economy and modern legal landscapes effectively.




# పుస్తక జ్ఞానంతోపాటు ఇంటర్న్‌షిప్‌లూ కీలకం

- లా స్టూడెంట్లకు టీజీసీహెచ్‌ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డి సూచన

**హైదరాబాద్, వెలుగు:** లా విద్యార్థులు పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, ఇంటర్న్‌షిప్‌ల ద్వారా నిజజీవిత సమస్యలపై అవగాహన పెంచుకోవాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి సూచించారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం.. టీజీసీ హెచ్‌ఈలో 21 రోజుల తప్పనిసరి ఇంటర్న్‌షిప్‌ను విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు గురువారం సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా బాలకిష్ట రెడ్డి మాట్లాడుతూ.. ఇంటర్న్‌షిప్‌లు విద్యార్థులకు క్షేత్రస్థాయిలో వృత్తిపరమైన అనుభవాన్ని అందించడమే కాకుండా, భవిష్యత్తులో మంచి ప్లేస్‌మెంట్‌లు సాధించేందుకు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్, ప్రొఫెసర్ రాజేశ్వర్ మిట్టపల్లి, ఆర్. రాధాకృష్ణన్, ఆంధ్ర మహిళా సభ ప్రతినిధి అమృత అశోక్, ఇస్లామియా లా కాలేజీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆజమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# Internships key to legal training: TGCHE chief

TGCHE Chairman Prof V Balakista Reddy on Thursday underscored the importance of mandatory internships prescribed by the Bar Council of India for law students, stating that they provide crucial exposure to real-world legal issues. He was speaking at an internship certificate distribution programme in Hyderabad.

ఈనాడు బుధవారం మే 6, 2026

# ఇంటర్ ప్రవేశాలు తాత్కాలికంగా నిలిపివేత

- ప్రభుత్వ ఆదేశాల నేపథ్యంలోనే నిర్ణయం!

ఈనాడు, హైదరాబాద్: వచ్చే విద్యా సంవత్సరానికి(2026-27కి) అన్ని రకాల జూనియర్ కళాశాలల్లో ఈనెల 8 నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలు చేపట్టవచ్చని సోమవారం ఇచ్చిన షెడ్యూల్‌ను ఇంటర్‌బోర్డు తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ మేరకు ఇంటర్‌బోర్డు కార్యదర్శి అభిలాష అభినవ్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వచ్చే విద్యా సంవత్సరం కొన్ని సంస్కరణలు చేయాలన్న ప్రతిపాదనలున్నందున ఇంతకుముందు ఇచ్చిన ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. త్వరలో సవరణలతో కూడిన ఆదేశాలు, ప్రవేశాల షెడ్యూల్‌ను వెల్లడిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాల నేపథ్యంలో ప్రవేశాలను నిలిపివేసినట్లు తెలుస్తోంది పాఠశాలల్లో ఇంటర్ వరకు ప్రవేశపెడతాం. క్యూర్ పరిధిలో ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు విద్య అందిస్తాం. కొత్తగా తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నందున వాటిల్లో కూడా ఇంటర్ విద్య ప్రవేశపెడతాం' అని ప్రభుత్వం చెబుతూ వస్తోంది. కొత్తగా ఎకౌంటెన్సీ గ్రూపును కూడా ప్రవేశపెట్టాలని ఇంటర్‌బోర్డు గతంలోనే నిర్ణయించింది. తెలంగాణ విద్యా విధానంలో భాగంగా ఇంటర్ విద్యలో కొన్ని సంస్కరణలను వచ్చే విద్యా సంవత్సరం నుంచే అమలు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. మళ్లీ ప్రభుత్వం నుంచి స్పష్టత వచ్చే వరకు ప్రవేశాల షెడ్యూల్ జారీ చేయకపోవచ్చని తెలుస్తోంది. పాఠశాల విద్యాశాఖలో ఇంటర్ బోర్డును విలీనం చేయాలన్న ప్రతిపాదన కొంతకాలంగా ఉంది. దానిపై కూడా నిర్ణయం తీసుకున్న తర్వాత కొత్త షెడ్యూల్ వెల్లడిస్తారని భావిస్తున్నారు.

## ముగిసిన ఎప్‌సెట్ అగ్రికల్చర్ పరీక్షలు

- 84,954 మంది విద్యార్థుల హాజరు

ఈనాడు, హైదరాబాద్: ఎప్‌సెట్ అగ్రికల్చర్, ఫార్మా విభాగం పరీక్షలు మంగళవారంతో ముగిశాయి. మొత్తం మూడు షిఫ్టుల్లో జరిగిన పరీక్షలకు 90,977 మంది దరఖాస్తు చేసుకోగా.. 84,954 మంది(93.38 %) హాజరయ్యారని కన్వీనర్ ఆచార్య కె.విజయకుమార్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి షేక్‌పేటలోని నారాయణమ్మ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు జరగనున్నాయి.

దిశ
బుధవారం, మే 06, 2026

# ముగిసిన టీజీ ఎప్‌సెట్ పరీక్షలు

- 93.38 హాజరు శాతం నమోదు

**దిశ, తెలంగాణ బ్యూరో :**

రాష్ట్రంలో అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన టీజీ ఎప్‌సెట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. 2026-27 విద్యా సంవత్సరానికి గాను అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీమ్ అభ్యర్థులకు ఈనెల 4, 5 తేదీల్లో మొత్తం మూడు సెషన్లలో పరీక్షలు జరుగగా 93.38 హాజరు శాతం నమోదైనట్లు టీజీ ఎప్‌సెట్ కన్వీనర్ తెలిపారు. మంగళవారం పరీక్షల సరళిని టీజీసీహెచ్ఈ చైర్మన్, జేఎన్టీయూ అధికారులు పర్యవేక్షించారు. మొదటి రోజు ఉదయం సెషన్‌కు 92.46 శాతం, రెండో సెషన్‌కు 93.35 శాతం మంది హాజరుకాగా, రెండో రోజు పరీక్షకు 94.33 శాతం మంది హాజరయ్యారు.

మన తెలంగాణ
బుధవారం 6, మే 2026

# ముగిసిన అగ్రి, ఫార్మా ఎప్‌సెట్ పరీక్షలు

## 9 నుంచి ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు ప్రారంభం

మనతెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలో ఎప్ సెట్ అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగం పరీక్షలు మంగళవారం ముగిశాయి. రెండు రోజుల పాటు జరిగిన పరీక్షలకు 90,977 మంది రిజిష్టర్ చేసుకోగా, 84,954 మంది(93.38 శాతం) హాజరయ్యారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి సోమ, మంగళవారాలు రెండు రోజులు పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి తనిఖీ చేశారు. ఆయా కేంద్రాలలో వసతులను పరిశీలించారు. ఈ నెల 9, 10, 11 తేదీల్లో జరుగనున్న ఇంజినీరింగ్ విభాగానికి పరీక్షలు జరుగన్నాయి.

నవతెలంగాణ
హైదరాబాద్
బుధవారం
6 మే
2026

# ఎప్‌సెట్ కు 93.38 శాతం హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రెండు రోజుల పాటు నిర్వహించిన టీజీ ఎప్‌సెట్ -2026 అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలకు 93.38 శాతం మంది హాజరయ్యారు. సోమవారం రెండు సెషన్లలో, మంగళవారం ఒక సెషన్లో నిర్వహించిన పరీక్షలకు మొత్తం 90,977 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 84,954 మంది పరీక్షలు రాశారు.

# ఇంటర్నల్స్‌లో సున్నా మార్కులు

## జేఎన్‌టీయూలో ఆచార్యుల నిర్లక్ష్యం

## విద్యార్థుల పాలిట శాపం

## ఎవరికివారే తప్పించుకునే యత్నం



హైదరాబాద్ సిటీ, మేస్ (ఆంధ్రజ్యోతి): జేఎన్ టీయూ విద్యార్థులకు యూనివర్సిటీ పరీక్షల విభాగం షాక్‌ల మీద షాకులు ఇస్తోంది. ఇటీవల విడుదల చేసిన ఎంటెక్ ఫలితాలను చూసుకొని ప్రైవేటు కాలేజీల విద్యార్థులే కాదు.. క్యాంపస్‌లోని అనుబంధ కళాశాల విద్యార్థులు కూడా బెంబేలెత్తు తున్నారు. కొంతమంది విద్యార్థులకు ఎక్స్‌టర్నల్ పరీక్షల్లో సింగిల్ డిజిట్ మార్కులు రాగా, మరికొంద రికి ఇంటర్నల్ పరీక్షల్లో జీరో మార్కులు వేయడం విడ్డూరంగా ఉందని విద్యార్థి సంఘాల ప్రతినిధులు వాపోతున్నారు. ఎంసెట్, పీజీఈసెట్‌లలో టాప్ ర్యాంకులు తెచ్చుకున్న అభ్యర్థులకు ఇటువంటి దయనీయమైన పరిస్థితి ఏర్పడడం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### సున్నా మార్కులా?

కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఎంటెక్ చదువు తున్న కొందరు విద్యార్థులకు మొదటి సెమిస్టర్ ఇంటర్నల్ పరీక్షల్లో సున్నా మార్కులు వేయడాన్ని విద్యార్థి సంఘాలు తీవ్రంగా ఆక్షేపిస్తున్నాయి. అన్ని సబ్జెక్టుల్లో ఎక్స్‌లెంట్ (ఏప్లస్), ఔట్‌స్టాండింగ్ (ఓ) గ్రేడ్‌లతో పాసైన విద్యార్థులను ఒకటి లేదా రెండు సబ్జెక్టుల్లో సున్నా మార్కులు వేసి ఫెయిల్ చేయడం పరిపాటిగా మారిందని అంటున్నారు. ఇదేంటని అడిగితే రూ.3వేలు చెల్లించి రీవాల్యుయేషన్ పెట్టు కోమని పరీక్షల విభాగం ఉన్నతాధికారులు ఉచిత సలహా ఇస్తున్నారేగానీ, విద్యార్థుల సమస్యను అర్థం చేసుకొని పరిష్కారం చూపలేదన్న ఆరోపణలు విని పిస్తున్నాయి. బాధిత విద్యార్థులు కొందరు తమ విభాగాధిపతులను కలిస్తే పరీక్షల విభాగాన్ని సంప్రదించమంటుండగా, అక్కడికి వెళితే తమ విభాగానికి సంబంధం లేదని సిబ్బంది చెబుతుండ డంతో వారి గోడు ఆలకించే నాథుడు కరువయ్యారు. విద్యార్థులు తప్పు చేస్తే జరిమానాలు, శిక్షలు వేసే వర్సిటీ యాజమాన్యం, ఆచార్యుల/అధికారుల నిర్లక్ష్యం పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తుండడాన్ని తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు. బాధిత విద్యార్థుల కోసం ప్రత్యేకంగా గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి, తక్షణ పరి ష్కారం చూపాలని వైస్‌చాన్స్‌లర్‌ను కోరుతున్నారు.

# ఇంటర్ ప్రవేశాల ప్రక్రియ నిలుపుదల

- సంస్కరణల అమలు లక్ష్యంగా నిర్ణయం
- 12వ తరగతి వరకు పాఠశాల విద్యలోనే..!
- ఇంటర్‌బోర్డు విలీనం ప్రతిపాదనపైనా చర్చ!

హైదరాబాద్, మే 5(ఆంధ్రజ్యోతి): ఇంటర్ ప్రవే శాల ప్రక్రియకు బ్రేక్ పడింది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, గురుకులాల్లో ఈ నెల 8 నుంచి ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరించా లని, జూన్ 1 నుంచి తరగతులు ప్రారంభించాలని ఇంటర్ విద్య కార్యదర్శి అభిలాష సోమవారం ప్రిన్సి పాళ్లను ఆదేశించారు. 24 గంటల్లోపే వాటిని నిలు పుదల చేస్తూ అభిలాష మంగళవారం మరో ఉత్తర్వు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు వెలువ డేదాక ప్రవేశాలు చేపట్టవద్దని అందులో స్పష్టం చేశారు. ఇంటర్ విద్యలో కొన్ని సంస్కరణలు అమలు చేయాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకు న్నామని పేర్కొన్నారు. తాజా ఉత్తర్వుల నేపథ్యంలో ప్రభుత్వం చేపట్టబోయే సంస్కరణలపై చర్చ నడు స్తోంది. పలుచోట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్యాంపస్‌లోనే జూనియర్ కాలేజీలు కూడా ఉన్నాయి. అలాగే కొత్త విద్యాసంవత్సరంలో రాష్ట్రవ్యా ప్తంగా మరిన్ని తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు ఏర్పాటు కానున్నాయి. ఇందులో నర్సరీ నుంచి 12వ తరగతి వరకు బోధన ఉంటుంది. ఒకే క్యాంపస్‌లో 12వ తరగతి వరకు ఉన్న చోట్ల ప్రవేశాలు ప్రత్యేకంగా నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలిసింది. పాఠశాల విద్య 12వ తరగతి వరకు ఉండాలని జాతీయ విద్యా విధానంలో పొందుపరిచారు. ఇదే విషయాన్ని రాష్ట్ర విద్యా కమిషన్ సైతం ఇటీవలే ప్రభుత్వానికి ప్రతిపాదించింది. పది తర్వాత ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ బోర్డు పరీక్షలు ఉండటంతో విద్యార్థులపై ఒత్తిడి తీవ్రంగా ఉంటోందని, దీనిని తగ్గించేందుకు ఫస్టియర్ బోర్డు పరీక్షలు తొలగించా లని విద్యా కమిషన్ సూచించింది. ఇంటర్ బోర్డును పాఠశాల విద్యలో విలీనం చేయాలని, డిగ్రీలో దోస్త్ తరహాలోనే ఇంటర్లోనూ ఆన్‌లైన్ ప్రవేశాలు చేపట్టే ప్రతిపాదన కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఇందులో కొన్ని సంస్కరణలను మరో నెల రోజుల్లో ప్రారంభం కానున్న కొత్త విద్యా సంవత్సరం నుంచే అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నట్టు తెలిసింది.

# 94.33 శాతం హాజరు

### ముగిసిన ఎప్‌సెట్ పరీక్షలు

హైదరాబాద్ సిటీ, మే4 (ఆంధ్రజ్యోతి): అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కోర్సుల్లో యూజీ ప్రవేశాలకు జేఎన్ టీయూ నిర్వహిస్తున్న ఎప్‌సెట్-2026 పరీక్షలు మంగళ వారం ముగిశాయి. సోమవారం రెండు సెషన్లలో ఈ పరీక్షలు జరగ్గా మంగళవారం ఉదయం సెషన్‌తో పూర్తి చేసినట్లు సెట్ కన్వీనర్ విజయకుమార్ రెడ్డి పేర్కొన్నారు. మూడు సెషన్లలో కలిపి మొత్తం 90,977మంది అభ్యర్థులకు గాను 84,954మంది (93.38శాతం) హాజరైనట్లు ఆయన వెల్లడించారు. మొదటి సెషన్‌లో 92.46శాతం, రెండో సెషన్‌లో



93.5శాతం హాజరు నమోదుగా కాగా, మూడో సెష న్‌లో అత్యధికంగా 94.33శాతం మంది అభ్యర్థులు హాజరు కావడం విశేషం. జోన్ల వారీగా చూస్తే

మిగతా 6వ పేజీలో..

# 94.33 శాతం హాజరు

(5వ పేజీ తరువాయి)

అత్యధికంగా అదిలాబాద్ 99 శాతం, అత్యల్పంగా హైదరాబాద్ 2లో 93.6 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈనెల నెల 20లోగా ఫలి తాలతోపాటు ఫైనల్ కీ కూడా విడుదల చేసే విధంగా ఎప్‌సెట్ అధికా రులు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా ఈనెల 9 నుంచి 11 వరకు ఇంజనీరింగ్ స్ట్రీమ్ పరీక్షలు జరగనున్నాయి.

# విద్యార్థుల ఖాతాల్లో ఎప్పుడు జమ చేస్తారు?

## ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై పూర్తి వివరాలు తెలపండి.. రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

- డీబీటీకి మారినా పాత బకాయిల నుంచి తప్పించుకోలేరు
- జీవో 7లోని నిబంధనపై సస్పెన్షన్ కొనసాగుతుంది
- విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసుకోవడానికి అనుమతిస్తూ ఇచ్చిన ఉత్తర్వులు వెనక్కి తీసుకోబోమని వెల్లడి



హైదరాబాద్, మే 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యార్థుల నుంచి కాలేజీలు నేరుగా ఫీజులు వసూలు చేసుకోవడానికి అనుమతిస్తూ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను వెనక్కి తీసుకోవడానికి హైకోర్టు నిరాకరించింది. కొత్త విద్యాసంవత్సరం నుంచి రీయింబర్స్‌మెంట్ పథకం కింద ఫీజులను నేరుగా విద్యార్థుల ఖాతాలోనే జమ చేయాలని ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో ఎప్పుడు జమ చేస్తారన్న అంశంపై స్పష్టమైన నిర్ణయంతో రావాలని సర్కారుకు హైకోర్టు సూచించింది. ఈ అంశాన్ని వివరిస్తున్న జీవో 7 పేరా 5లోని 12వ నిబంధనపై స్పష్టత ఇవ్వకపోతే కొత్త విద్యా సంవత్సరం నుంచి అడ్మిషన్ల సమయంలోనే కాలేజీలు విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసుకునే అంశంపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టంచేసింది. నేరుగా లబ్ధిదారులకే బదిలీ (డీబీటీ) విధానంలోకి మారినప్పటికీ కాలేజీలకు చెల్లించాల్సిన పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల నుంచి ప్రభుత్వం తప్పించుకోలేదని హైకోర్టు పేర్కొంది. ఏప్రిల్ 29న జారీ చేసిన జీవో 7 పేరా 5లోని 12వ నిబంధనపై ఇప్పటికే విధించిన సస్పెన్షన్ ఉత్తర్వులను కొనసాగిస్తున్నట్లు తెలిపింది. విద్యార్థుల ఖాతాలో నేరుగా ఫీజులు జమ చేసే వరకు వారి నుంచి ఫీజులు వసూలు చేయరాదని జీవో 7లోని 12వ నిబంధన పేర్కొంటోంది. విద్యార్థుల నుంచి నేరుగా ఫీజులు వసూలు చేసుకోవచ్చని హైకోర్టు ఏప్రిల్ 2న ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులకు విరుద్ధంగా జీవో 7లోని 12వ నిబంధన ఉన్నందున న్యాయస్థానం దాన్ని సస్పెండ్ చేసింది. ఆ సస్పెన్షన్ ఉత్తర్వులు తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకూ అమల్లో ఉంటాయని తెలిపింది. అలాగే పాత బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారనే అంశంపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని పలు కాలేజీలు దాఖలు చేసిన పిటిషన్లు సోమవారం జస్టిస్ జువ్వాడి శ్రీదేవి ధర్మాసనం ఎదుట మరోసారి విచారణకు వచ్చాయి. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది రాహుల్ రెడ్డి వాదిస్తూ.. నేరుగా విద్యార్థుల ఖాతాలో ఫీజులు జమ చేసే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని తెలిపారు. అలాగే 2025-26 వరకు ఉన్న పాత బకాయిలను ప్రభుత్వం చెల్లిస్తోందని.. ఈ మేరకు టోకెన్లు సైతం జారీ చేసిందని చెప్పారు. కాలేజీల తరఫున సీనియర్ న్యాయవాది అవినాశ్ దేశాయి వాదిస్తూ.. కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలు చేస్తే తప్ప ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదన్నారు. క్రమం తప్పకుండా బకాయిలు చెల్లించడానికి ప్రభుత్వానికి గడువు నిర్దేశించాలని కోరారు. మరోవైపు ఫీజుల కోసం కాలేజీలు వేధిస్తున్నాయంటూ పలువురు విద్యార్థులు ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. అందరి వాదనలు విన్న ధర్మాసనం.. ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యపై ప్రభుత్వానికి చివరి అవకాశం ఇస్తున్నామని, పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను జూన్ 24కు వాయిదా వేసింది.

# ఎప్‌సెట్ పరీక్షలు ప్రారంభం.. 92 % హాజరు

హైదరాబాద్, మే 4 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రిక
ల్చర్ కాలేజీల్లో యూజీ కోర్సుల్లో ప్రవేశాలకు ఉద్దేశించిన ఎప్‌సెట్
పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. హైదరాబాద్‌లోని
4 కేంద్రాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 16 కేంద్రాల్లో పరీక్షలు
నిర్వహించారు. తొలిరోజు ఉదయం 9-12 గంటల వరకు,
మధ్యాహ్నం 3-6 గంటల వరకు పరీక్షలు జరిగాయి. ఉదయం సెష
న్‌కు 30,333 మందికి విద్యార్థులకు గాను 28,046 మంది
(92.46%), మధ్యాహ్నం సెషన్‌కు 30,253 మందికి 28,241
(93.35%) మంది హాజరయ్యారు. తెలంగాణ ఉన్నత విద్యామండలి
ఛైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ నగరంలోని
పరీక్షా కేంద్రాలకు వెళ్లి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లు వెనక్కి

- సవరణలు చేసి మళ్లీ రాష్ట్రపతికి పంపాలని నిర్ణయం
- స్కిల్స్ వర్సిటీకి అనుబంధంగా ఏటీసీలు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో బోధన, బోధనేతర ఖాళీల భర్తీకి గత ప్రభుత్వ హయాంలో అసెంబ్లీలో ఆమోదం పొంది కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఉమ్మడి నియామకాల బోర్డు-2022 బిల్లును వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు మంత్రివర్గ సమావేశంలో సోమవారం చర్చించింది. 2022 సెప్టెంబరులో అసెంబ్లీలో బిల్లును ఆమోదించి గత ప్రభుత్వం గవర్నర్ ఆమోదానికి పంపింది. దానిపై అప్పటి గవర్నర్ తమిళిసై బిల్లుపై సందేహాలు లేవనెత్తి దాన్ని రాష్ట్రపతి పరిశీలనకు పంపారు. అప్పటినుంచి కేంద్రం వద్దే ఆ బిల్లు పెండింగ్‌లో ఉంది. దానిపై కేంద్ర హోంశాఖ ఇటీవల దిల్లీలో సమావేశం నిర్వహించింది. యూజీసీ నిబంధనలకు భిన్నంగా బిల్లులో కొన్ని అంశాలున్నాయని, వాటిని సవరించుకుంటారా? లేక బిల్లును పూర్తిగా వెనక్కి తీసుకుంటారా? అని కేంద్ర అధికారులు అడగడం.. న్యాయనిపుణుల సలహా తీసుకొని తుది నిర్ణయం చెబుతామని అధికారులు వెల్లడించిన విషయం తెలిసిందే. కేంద్రం నుంచి ఆ బిల్లును విరమించుకోవాలని, తగిన సమయంలో మళ్లీ చట్టాన్ని తెచ్చుకునేందుకు బిల్లులను వెనక్కి రప్పించుకోవాలని న్యాయశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. ఈక్రమంలో కేంద్రం సూచించినట్లుగా యూజీసీ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటిని తొలగించి.. బిల్లులో మార్పులు చేసి తిరిగి రాష్ట్రపతి పరిశీలనకు పంపాలని రాష్ట్ర సర్కారు నిర్ణయించింది.

## విద్యాశాఖ పరిధిలోకి స్కిల్స్ వర్సిటీ..

ఇప్పటివరకు పరిశ్రమలు, వాణిజ్యశాఖ కింద ఉన్న స్కిల్స్ యూనివర్సిటీని విద్యాశాఖ పరిధిలోకి తీసుకురానున్నారు. కార్మిక, ఉపాధి కల్పనశాఖ కింద ఉన్న అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల(ఏటీసీ)ను, ఐటీశాఖ కింద ఉన్న టీ-శాట్‌ను కూడా విద్యాశాఖ పరిధిలోకి తెస్తారు. దీనికి మంత్రివర్గ సమావేశం ఆమోదించింది. అంతేకాకుండా ఏటీసీలు ఇక నుంచి స్కిల్స్ వర్సిటీకి అనుబంధంగా పనిచేస్తాయి.

# తొలిరోజు ఎప్‌సెట్ అగ్రికల్చర్‌కు 92.90% హాజరు

- 12న రెస్పాన్స్ షీట్లు, ప్రాథమిక కీ



ఎప్‌సెట్ రాసేందుకు షేక్‌పేట నారాయణమ్మ కళాశాల వద్ద నిరీక్షిస్తున్న విద్యార్థులు. చిత్రంలో వారి తల్లిదండ్రులు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఎప్‌సెట్ అగ్రికల్చర్-ఫార్మసీ విభాగం పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం, మధ్యాహ్నం జరిగిన రెండు విడతల్లో మొత్తం 60,586 మందికిగాను 56,287 మంది(92.90%) హాజరయ్యారు. జేఎన్‌టీయూహెచ్‌లో ఉదయం ప్రశ్నపత్రాల కోడ్‌ను నిర్ణయించే కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, జేఎన్‌టీయూహెచ్ వైస్‌ఛాన్స్‌లర్ టి.కిషన్‌కుమార్ రెడ్డి, కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి, విద్యామండలి కార్యదర్శి ఆచార్య శ్రీరాం వెంకటేశ్, రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. పరీక్ష పూర్తికాగానే కంప్యూటర్‌పై మార్కులు కనిపించే విధంగా ఈసారి అధికారులు వినూత్న సంస్కరణకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. దీంతో విద్యార్థులు తమకు ఎన్ని మార్కులు వచ్చాయో ఆసక్తిగా చూసుకున్నారు. అగ్రికల్చర్ విభాగం పరీక్షలు బుధవారం ఉదయం, ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు ఈ నెల 11న పూర్తవుతాయని, 12న విద్యార్థుల రెస్పాన్స్ షీట్‌తోపాటు ప్రాథమిక కీని వెబ్‌సైట్‌లో ఉంచుతామని కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి తెలిపారు.

# 'ఫీజుల వసూలు నిలిపివేత'పై మధ్యంతర ఉత్తర్వుల పొడిగింపు



- జూన్ 24లోగా కౌంటరు దాఖలు చేయండి
- ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

ఈనాడు, హైదరాబాద్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగులకు చెల్లించాల్సిన ఫీజులను వారి ఖాతాలో ప్రభుత్వం జమ చేశాక వసూలు చేసుకోవాలని, అంతవరకు అడ్మిషన్ల సమయంలో ఫీజు చెల్లింపునకు ఒత్తిడి తేవద్దన్న ప్రభుత్వ నిబంధనను నిలిపివేస్తూ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు సోమవారం పొడిగించింది. ఫీజు బకాయిల చెల్లింపుతో పాటు కొత్త జీవోలోని నిబంధనపై కౌంటరు దాఖలు చేయడానికి మరికొంత గడువు కావాలన్న ప్రభుత్వ న్యాయవాది అభ్యర్థన నేపథ్యంలో తదుపరి ఉత్తర్వులు జారీ చేసేదాకా ఫీజును విద్యార్థుల ఖాతాలో జమ చేస్తామని, అప్పటిదాకా వారి నుంచి ఫీజు వసూలు చేయరాదన్న జీవో 7లోని నిబంధనను నిలిపివేసింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ నేపథ్యంలో ఫీజులు వసూలు చేయకుండా ప్రభుత్వం జారీచేసిన జీవోలను సవాలు చేస్తూ పలు ప్రైవేటు కాలేజీలు దాఖలు చేసిన పిటిషన్లపై జస్టిస్ జువ్వాడి శ్రీదేవి సోమవారం మరోసారి విచారణ చేపట్టారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది ఎస్.రాహుల్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. జీవోలోని 5వ పేరా 12వ నిబంధనతో పాటు 2025-26వ విద్యాసంవత్సరంతో పాటు ఇప్పటిదాకా చెల్లించాల్సిన బకాయిల వివరాలతో కౌంటరు దాఖలు చేస్తామన్నారు. ఇప్పటికే పలు కాలేజీలకు టోకెన్లు జారీ అయిన మొత్తాలతో పాటు సంబంధిత సంక్షేమశాఖల ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానం కింద చెల్లింపులు కొనసాగుతాయన్నారు. వీటిపై కౌంటర్లు దాఖలు చేయడానికి గడువు కావాలని కోరారు. పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ జీవోలోని 5వ పేరా 12వ నిబంధన ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగులకు సంబంధించిన ఫీజులను డీబీటీ(డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) పద్ధతిన నేరుగా విద్యార్థుల ఖాతాకు ప్రభుత్వం జమ చేస్తుందని, తరువాత విద్యార్థులు టీఏఎఫ్ఆర్సీ నిర్ణయించిన మొత్తాలను ఖాతాల నుంచి చెల్లిస్తారని పేర్కొందన్నారు. దీనివల్ల కాలేజీలు ఫీజులను వసూలు చేసే పరిస్థితి లేదని, ఆ నిబంధనను నిలిపివేస్తూ గత వారం ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగించాలని కోరారు. వాదనలను విన్న న్యాయమూర్తి ప్రస్తుత విద్యాసంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకుని జూన్ 24లోగా కౌంటర్లు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు.

మంగళవారం | హైదరాబాద్
05.05.2026
www.v6velugu.com
వెలుగు

# మొదలైన ఎప్‌సెట్ ఎగ్జామ్స్

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో టీజీ ఎప్ సెట్ ఎగ్జామ్స్ మొదలయ్యాయి. తొలిరోజు సోమవారం అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ స్ట్రీమ్ విద్యార్థులకు పరీక్షలు జరగ్గా.. 93 శాతానికి పైగా హాజరు నమోదైంది. ఫస్ట్ సెషన్ లో 30,333 మందికిగానూ 28,046 (92.46%) మంది పరీక్ష రాశారు. సెకండ్ సెషన్ లో 30,253 మందికి గాను 28,241 (93.35%) మంది హాజరయ్యారని ఎప్ సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ విజయకుమార్ రెడ్డి తెలిపారు. జిల్లాల వారీగా చూస్తే ఆదిలాబాద్ లో అత్యధికంగా 98 శాతం హాజరు నమోదని చెప్పారు. కాగా, పరీక్షల నిర్వహణను హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, జేఎన్టీయూ వీసీ ప్రొఫెసర్ కిషన్ కుమార్ రెడ్డి, ఎప్ సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ కె. విజయ్ కుమార్ రెడ్డి పర్యవేక్షించారు. సీబీటీ ఎగ్జామ్స్ కావడంతో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందుగానే అన్ని ఏర్పాట్లు చేశారు. మంగళవారం కూడా అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాలకు పరీక్షలు కొనసాగనున్నాయి.

# 8 నుంచి ఇంటర్ ఫస్టియర్ అడ్మిషన్లు షురూ

- షెడ్యూల్ విడుదల చేసిన ఇంటర్ బోర్డు
- జూన్ 1 నుంచి క్లాసులు ప్రారంభం
- అడ్మిషన్ల కోసం ఎంట్రెన్స్ టెస్టులు పెడితే చర్యలు
- 'యాంటీ డ్రగ్' అఫిడవిట్ తప్పనిసరి



**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రవ్యాప్తంగా 2026-27 విద్యాసంవత్సరానికి సంబంధించి ఇంటర్ ఫస్టియర్ అడ్మిషన్ల షెడ్యూల్ రిలీజ్ అయ్యింది. ఈనెల 8 నుంచి అడ్మిషన్ల ప్రక్రియ మొదలు కానున్నది. ఈ మేరకు ఇంటర్ బోర్డు సెక్రటరీ అభిలాషా అభినవ్ వివరాలు వెల్లడించారు. సర్కారీ, ప్రైవేట్, ఎయిడెడ్, రెసిడెన్షియల్ సహా అన్ని జూనియర్ కాలేజీలకు ఈ షెడ్యూల్ వర్తిస్తుందని ఆమె స్పష్టం చేశారు. శుక్రవారం నుంచి మే 31 వరకు విద్యార్థులు కాలేజీల్లో దరఖాస్తులు సమర్పించవచ్చు. జూన్ 1 నుంచి ఇంటర్ ఫస్టియర్ క్లాసులు ప్రారంభంకానున్నాయి. అడ్మిషన్ల మొదటి విడత ప్రక్రియ జూన్30 నాటికి పూర్తి చేయాలని బోర్డు ఆదేశించింది. పదో తరగతి విద్యార్థులు ప్రస్తుతానికి ఇంటర్నెట్ మార్కుల మెమోల ద్వారా ప్రొవిజనల్ అడ్మిషన్ తీసుకోవచ్చని, ఆ తర్వాత ఒరిజినల్ సర్టిఫికెట్లు, టీసీలు సమర్పించి సీటు కన్ఫర్మ్ చేసుకోవాలని సూచించింది. పారదర్శకత కోసం కాలేజీ మేనేజ్‌మెంట్లు ప్రతిరోజూ తమ దగ్గర ఉన్న ఖాళీ సీట్లు, భర్తీ అయిన సీట్ల వివరాలను గేటు వద్ద బోర్డుపై ప్రదర్శించాలని పేర్కొంది. విద్యార్థులను ఆకర్షించేందుకు తప్పుడు ప్రకటనలు, గిఫ్టులు ఆశ చూపే కాలేజీలపై నిఘా ఉంచుతామని బోర్డు హెచ్చరించింది. ఎస్సీలకు 15%, ఎస్టీలకు 10%, బీసీలకు 29% సీట్లు కేటాయించాలని, బాలికలకు 33.33% రిజర్వేషన్లు పక్కాగా అమలు చేయాలని ఆదేశించింది.

**ఎంట్రెన్స్ టెస్టులు పెడితే చర్యలు..**

అడ్మిషన్ల ప్రక్రియలో కాలేజీలు ఎలాంటి ప్రవేశ పరీక్షలు నిర్వహించొద్దని ఇంటర్ బోర్డు ప్రకటించింది. కేవలం టెన్త్ లో వచ్చిన జీపీఏ ఆధారంగానే సీట్లు కేటాయించాలని, నిబంధనలు అతిక్రమించినా, టెస్టులు పెట్టినా సదరు కాలేజీల గుర్తింపు రద్దు చేస్తామని బోర్డు హెచ్చరించింది. అడ్మిషన్ సమయంలో విద్యార్థి ఆధార్ నంబర్ ఇవ్వడం తప్పనిసరి చేసింది. ప్రైవేట్ కాలేజీలు ప్రతి సెక్షన్‌కు గరిష్ఠంగా 88 మందినే చేర్చుకోవాలని, అంతకంటే ఎక్కువ మందిని చేర్చుకుంటే జరిమానా తప్పదని చెప్పింది.

**పేరెంట్స్ హామీ ఇవ్వాల్సిందే..**

ఈసారి ఇంటర్ అడ్మిషన్ల ప్రక్రియలో కొన్ని కీలక మార్పులు చేశారు. డ్రగ్స్ రహిత రాష్ట్రం కోసం విద్యార్థులతోపాటు వారి పేరెంట్స్ నుంచి కూడా యాంటీ డ్రగ్ అఫిడవిట్ తీసుకోవాలని ప్రిన్సిపాల్స్ ను అధికారులు ఆదేశించారు. తమ పిల్లలు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటారని, ఒకవేళ వాడితే కాలేజీ తీసుకునే చర్యలకు కట్టుబడి ఉంటామని తల్లిదండ్రులు హామీ ఇవ్వాల్సి ఉంటుంది. దీంతోపాటు జోగినిల పిల్లల అడ్మిషన్లలో తండ్రి పేరుకు బదులు తల్లి పేరును నమోదు చేయాల్సి ఉంటుంది.

ప్రభాత
వెలుగు
మంగళవారం | హైదరాబాద్
05.05.2026
www.v6velugu.com

# ఫీజు బకాయిలెప్పుడు చెల్లిస్తారో చెప్పండి

- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు
- జూన్ 24లోగా కౌంటర్ దాఖలుకు ఆదేశం
- జీవో 7లోని 12 నిబంధనపై స్టే విధిస్తూ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు పొడిగింపు




**హైదరాబాద్, వెలుగు:** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలను ఎప్పటిలోగా చెల్లిస్తారో చెప్పాలని ప్రభుత్వాన్ని హైకోర్టు సోమవారం ప్రశ్నించింది. జూన్ 24లోగా కౌంటర్లు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. డీబీటీ పద్ధతిలో విద్యార్థుల ఖాతాలో నేరుగా ఫీజులు జమచేస్తామని, అప్పటిదాకా విద్యార్థుల నుంచి ఎలాంటి ఫీజులు వసూలు చేయవద్దన్న జీవో 7లోని 12 నిబంధనను నిలిపివేస్తూ గత వారం ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు.. తదుపరి ఉత్తర్వులు జారీ చేసేదాకా కొనసాగుతాయని తేల్చి చెప్పింది. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయకుండా ప్రభుత్వం జారీచేసిన జీవోలను సవాలు చేస్తూ పలు ప్రైవేటు కాలేజీలు దాఖలు చేసిన పిటిషన్లపై జస్టిస్ జువ్వాడి శ్రీదేవి సోమవారం మరోసారి విచారణ చేపట్టారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది ఎస్.రాహుల్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపునకు సంబంధించి కౌంటర్ దాఖలు చేయడానికి మరికొంత గడువు కావాలని కోరారు. ఇప్పటికే పలు కాలేజీలకు టోకెన్లు జారీ అయిన మొత్తాలతో పాటు సంబంధిత సంక్షేమశాఖల ద్వారా ఫీజు రీఎంబర్స్‌మెంట్ విధానం కింద చెల్లింపులు కొనసాగుతాయన్నారు. అంతేగాకుండా ఫీజు మొత్తాన్ని విద్యార్థుల ఖాతాలో నేరుగా జమ చేశాక, వారు కాలేజీలకు చెల్లిస్తారని, అప్పటివరకు చెల్లింపులకు ఒత్తిడి తీసుకురావద్దంటూ జీవో 7లోని 5వ పేరా 12వ నిబంధనపై వివరణ ఇవ్వడానికి సైతం మరికొంత గడువు కావాలన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త నిబంధన కారణంగా ప్రభుత్వం చెల్లించాల్సిన పాత బకాయిలపై ఎలాంటి ప్రభావం ఉండదని, ఆ బాధ్యతను విస్మరించబోమని స్పష్టం చేశారు. పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ జీవోలోని 5వ పేరా 12వ నిబంధన ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగులకు సంబంధించిన ఫీజులను డీబీటీ(డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) పద్ధతిలో నేరుగా విద్యార్థుల ఖాతాకు ప్రభుత్వం జమ చేస్తుందని, తర్వాత విద్యార్థులు టీఏఎఫ్ఆర్‌సీ నిర్ణయించిన మొత్తాలను ఖాతాల నుంచి చెల్లిస్తారని పేర్కొందన్నారు. దీనివల్ల కాలేజీలు ఫీజులను వసూలు చేసే పరిస్థితి ఉండదని, ఈ ఉత్తర్వులను నిలిపివేస్తూ గత వారం ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగించాలని కోరారు. వాదనలను విన్న న్యాయమూర్తి ప్రస్తుత విద్యాసంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకుని జూన్ 24లోగా కౌంటర్లు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు. అంతేగాకుండా తదుపరి ఉత్తర్వులు జారీ చేసేదాకా జీవోలోని నిబంధనపై ఉన్న మధ్యంతర ఉత్తర్వులు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

మంగళవారం । 5 । మే । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# ఫీజు బకాయిలు ఎప్పటిలోగా చెల్లిస్తారు?

## రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు



### జీవోలోని క్లాజ్ 12పై మధ్యంతర ఉత్తర్వుల పొడిగింపు

సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్ కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఎప్పటిలోగా చెల్లిస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. జూలై నుంచి కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో కౌంటర్ దాఖలుకు ఇదే చివరి అవకాశమని స్పష్టం చేసింది. తదుపరి విచారణ జూన్ 24కు వాయిదా వేసింది. అప్పటివరకు గత నెల 29న సర్కార్ విడుదల చేసిన జీవోలోని క్లాజ్ 12ను తాత్కాలికంగా నిలిపివేస్తూ గతంలో న్యాయస్థానం ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది. రాష్ట్ర ప్రభుత్వం గత నెల 29న జారీ చేసిన జీవోని ఓ క్లాజ్‌ను సవాల్ చేస్తూ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు హైకోర్టును ఆశ్రయించాయి. విద్యార్థుల నుంచే ఫీజులు వసూలు చేసుకోవాలంటూ న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వులకు ఈ క్లాజ్ విరుద్ధమని పేర్కొన్నాయి. ఈ క్లాజ్ ప్రకారం.. ప్రవేశ సమయంలో ట్యూషన్ సహా ఇతర ఫీజుల కోసం విద్యార్థులను కాలేజీలు ఒత్తిడి చేయడానికి వీలులేదు. ఈ పిటిషన్‌పై జస్టిస్ జువ్వాడి శ్రీదేవి ధర్మాసనం సోమవారం మరోసారి విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరఫున స్పెషల్ జీపీ రాహుల్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసేందుకు మరికొంత సమయం కావాలని కోరారు. గత ఫీజులకు సంబంధించి బకాయిలు ఆమోదం పొందాయని, కొన్ని టోకెన్లు కూడా జారీ చేశామని తెలిపారు. కాలేజీల తరఫు న్యాయవాదులు జోక్యం చేసుకుంటూ.. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో కౌంటర్ దాఖలుకు చివరి గడువు ఇవ్వాలని కోరారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. గత విచారణ సందర్భంగా అవకాశం ఇచ్చినా ప్రభుత్వం కౌంటర్ వేయలేదని, అయినా ప్రభుత్వ న్యాయవాది విజ్ఞప్తి మేరకు మరోసారి అవకాశం ఇస్తున్నామని చెప్పారు.

# TG EAPCET begins on high note with strong turnout

## Over 92% attendance marks smooth start across Telangana

HANS NEWS SERVICE
HYDERABAD



Candidates line up for verification before entering the examination centre for the TG EAPCET-2026 online test in Hyderabad on Monday **Photo: Adula Krishna**

THE Telangana State Engineering, Agriculture and Pharmacy Common Entrance Test, conducted by JNTU Hyderabad on behalf of the Telangana Council of Higher Education, commenced smoothly with impressive participation across the state on Monday.

Over 60,000 candidates registered across two sessions on May 4, 2026. The Agriculture and Pharmacy stream examinations were held in two sessions, with the forenoon session from 9 am to 12 noon and the afternoon session from 3 pm to 6 pm.

Of the 30,333 candidates registered for the morning session, 28,046 appeared, resulting in an attendance rate of 92.46 per cent. In the afternoon, 30,253 candidates were registered, with 28,241 present, resulting in a slightly higher attendance of 93.35 per cent.

Balakista Reddy, Chairman of TGCHE, Kishen Kumar Reddy, Vice-Chancellor of JNTUH, and Vijaya Kumar Reddy, Convener of the test, supervised the initial configuration drive of the computer-based test. Zone-wise data revealed Hyderabad as the largest _examination hub, with Hyderabad-I alone accounting for nearly 7,730 candidates in the morning session.

Attendance percentages across Hyderabad zones ranged between 90 per cent and 94 per cent, reflecting strong participation despite the scale. In contrast, smaller centres such as Mahabubnagar and Siddipet recorded the highest attendance rates at 96.4 per cent and 96 per cent respectively.

Other districts reported encouraging figures, including Karimnagar at 94 per cent and Nizamabad at 95.5 per cent. Even in smaller centres like Kodad and Nalgonda, attendance remained consistently above 92 per cent.

The overall turnout shows aspirants are taking the gateway to professional courses seriously. With the first day concluding successfully, officials expressed confidence in maintaining the same level of discipline and participation in the upcoming sessions across all designated centres.

నమస్తే తెలంగాణ
హైదరాబాద్, మంగళవారం 5 మే 2026

# కరెంట్ కట్.. నిలిచిన ఎప్‌సెట్!

- తొలిరోజే ఓ సెంటర్‌లో విద్యుత్తు అంతరాయం
- 20 నిమిషాల అదనపు సమయంతో పరీక్ష
- మధ్యస్తంగా ప్రశ్నలు.. కాస్త కఠినంగా ఫిజిక్స్
- 4,299మంది గైర్హాజరు.. నేడు ఒకే షిఫ్ట్‌లో ఎగ్జామ్స్

హైదరాబాద్, మే 4 (నమస్తే తెలంగాణ): ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీఎప్‌సెట్ సోమవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు నిర్వహించారు. పరీక్షల తొలిరోజే కరెంట్ కట్ కావడంతో ఓ సెంటర్‌లో పరీక్షకు అంతరాయం కలిగింది. విద్యార్థుల నుంచి అందిన సమాచారం మేరకు కరీంనగర్ జిల్లాలోని శ్రీచైతన్య ఇంజినీరింగ్ కాలేజీ సెంటర్‌లో మొదటి సెషన్‌లో 20 నిమిషాలపాటు కరెంట్ కట్ అయ్యింది. దీంతో పరీక్ష నిలిచిపోయింది. ల్యాబ్‌కు సరఫరా అయ్యే విద్యుత్తు వైర్ తెగిపోయినట్టు గుర్తించి మరమ్మతులు చేసి సరఫరాను పునరుద్ధరించారు. 20 నిమిషాలు అదనపు సమయమిచ్చి పరీక్ష కొనసాగించారు. మంగళవారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఒక సెషన్‌తో అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం పరీక్షలు ముగుస్తాయి. ఇంజినీరింగ్ విభాగానికి ఈ నెల 9,10,11 తేదీల్లో పరీక్షలు జరుగనున్నాయి.

### మధ్యస్తంగా ప్రశ్నలు..

సోమవారం ప్రారంభమైన పరీక్షల్లో అడిగిన ప్రశ్నలు మధ్యస్తంగా ఉన్నట్టు విద్యార్థులు తెలిపారు. సోమవారం ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో అగ్రికల్చర్, ఫార్మసీ(ఏఎం) విభాగానికి పరీక్షలు నిర్వహించారు. మొదటి సెషన్‌లో జీవశాస్త్రం, రసాయనశాస్త్రం ప్రశ్నలు మధ్యస్తంగా ఉండగా, ఫిజిక్స్ ప్రశ్నలు కాస్త కఠినంగా ఉన్నట్టు విద్యార్థులు చెప్పారు. రెండో సెషన్‌లో జీవశాస్త్రం, రసాయనశాస్త్రం ప్రశ్నలు మధ్యస్తంగా ఉండగా, ఫిజిక్స్ మధ్యస్తం నుంచి కఠినంగా ఉన్నట్టు అభిప్రాయపడ్డారు.

### 4,299 మంది డుమ్మా..

ఎప్‌సెట్ పరీక్షలకు తొలిరోజు 4,299 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. ఉదయం 2,287, మధ్యాహ్నం 2,012 మంది చొప్పున డుమ్మా కొట్టారు. ఉదయం 92.46శాతం, మధ్యాహ్నం 93.35శాతం అభ్యర్థులు హాజరయ్యారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి, కార్యదర్శి శ్రీరాంవెంకటేశ్ హైదరాబాద్‌లోని పలు సెంటర్లను పరిశీలించారు. జేఎన్టీయూ వీసీ ప్రొఫెసర్ కిషన్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కే వెంకటేశ్వర్‌రావు, ఎప్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ కే విజయ్‌కుమార్‌రెడ్డి, కో కన్వీనర్ ప్రొఫెసర్ బాలూనాయక్ తదితరులు పరీక్షల నిర్వహణను పర్యవేక్షించారు.

### తొలిసారి మార్కులు డిస్‌ప్లే..

ఎప్‌సెట్ పరీక్షల్లో ఈసారి కొత్తగా మార్కుల డిస్‌ప్లే విధానాన్ని ప్రవేశపెట్టారు. పరీక్ష ముగిసిన వెంటనే సబ్జెక్టుల వారీగా మార్కులు తెరపై డిస్‌ప్లే అయ్యాయి. ఓ విద్యార్థి తనకు 130 మార్కులు వచ్చినట్టు చెప్పగా, మరో విద్యార్థి తనకు 128 మార్కులు వచ్చినట్టు చెప్పారు. అయితే ఇవి ప్రాథమిక కీ ఆధారంగా ఇచ్చిన మార్కులు మాత్రమే. వీటి ద్వారా విద్యార్థులు ఓ అంచనాకు రానుండగా, ఫైనల్ కీ ప్రకారమే తుది ఫలితాలు ప్రకటిస్తారు.

మన తెలంగాణ
మంగళవారం 5, మే 2026

# ఎప్‌సెట్‌కు తొలిరోజు 93 శాతం హాజరు



**మనతెలంగాణ/హైదరాబాద్ :** రాష్ట్రంలో ఇఎపి సెట్ ఆన్‌లైన్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి తొలి రోజు జరిగిన పరీక్షలు సజావుగా జరిగాయి. రెండు సెషన్లలో పరీక్షలు జరుగగా, ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు ఒక సెషన్, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 వరకు మరో సెషన్ నిర్వహించారు. మొదటి సెషన్‌కు 30,333 మంది విద్యార్థులకు గాను 28,046 మంది(92.46 శాతం) హాజరు కాగా, రెండో సెషన్‌కు 30,253 మందికి గాను 28,241 మంది విద్యార్థులు(93.36 శాతం) హాజరయ్యారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి సోమవారం పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి తనిఖీ చేశారు.

మన తెలంగాణ
సోమవారం 4, మే 2026

# నేటి నుంచి ఎప్‌సెట్ పరీక్షలు

- నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ
- పరీక్షా సమయానికి గంటన్నర
- ముందు నుంచే కేంద్రంలోకి అనుమతి

**మనతెలంగాణ/హైదరాబాద్:** రాష్ట్రంలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఇఎపిసెట్ పరీక్షలు సోమవారం(మే 4) నుంచి ప్రారంభం కానున్నాయి. సోమ, మంగళవారాలో(మే 4,5) తేదీలలో అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి, మే 9, 10, 11 తేదీల్లో జరుగనున్న ఇంజనీరింగ్ విభాగానికి ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు జరుగన్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 వరకు రోజుకు రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించనున్నారు. మే 4,5 తేదీలలో జరుగనున్న అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి జరుగనున్న ఇఎపిసెట్ పరీక్షలకు 106 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. గురువారం జరిగే ఉదయం సెషన్‌కు 30,333 మంది విద్యార్థులు హాజరుకానుండగా, మధ్యాహ్నం సెషన్‌కు 30,253 మంది, శుక్రవారం జరిగే ఉదయం సెషన్‌కు 30,372 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు టిజిఇఎపిసెట్ కన్వీనర్ కె.విజయకుమార్‌రెడ్డి తెలిపారు. పరీక్షా కేంద్రాలలో ఇన్విజిలేటర్లు ఆయా పరీక్ష ప్రశ్నలకు సంబంధించిన సందేహాలు నివృత్తి చేయకూడదని అన్నారు. పరీక్షా కేంద్రంలో హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌కు సంబంధించి ఏదైనా సమస్య తలెత్తితే మాత్రమే విద్యార్థులు ఇన్విజిలేటర్లకు తెలియజేయాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. ఆన్‌లైన్ పరీక్షల నేపథ్యంలో పరీక్షా కేంద్రాలలో విద్యుత్ అంతరాయం లేకుండా తగిన చర్యలు చేపట్టారు. విద్యార్థులు తమ వెంట హాల్ టికెట్, ఒరిజినల్ ఫోటో ఐడీ ప్రూఫ్, బాల్ పాయింట్ పెన్‌ను తప్పనిసరిగా తెచ్చుకోవాలి. మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులపై పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు. కంప్యూటర్ లేదా సాఫ్ట్‌వేర్ సమస్యలు వస్తే ఇన్విజిలేటర్‌కు వెంటనే తెలపాలని, అదనపు సమయం కేటాయిస్తారు. ఈసారి పరీక్ష ముగియగానే స్క్రీన్‌పై మార్కులు కనిపించే విధానం అమలు చేస్తున్నారు.

## రోజుకు రెండు సెషన్లలో పరీక్షలు

రోజుకు రెండు సెషన్ల చొప్పున ఎప్‌సెట్ పరీక్షలు నిర్వహిస్తారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రెండో సెషన్ ఉంటుంది. పరీక్షా సమయానికి గంటన్నర ముందు అంటే ఉదయం 7.30 గంటల నుంచి, మధ్యాహ్నం సెషన్‌కు 1.30 గంటల నుంచి పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు. కనీసం 20 నిమిషాల ముందే కేంద్రానికి చేరుకోవాలని విద్యార్థులకు కన్వీనర్ విజయ కుమార్‌రెడ్డి సూచించారు. విద్యార్థుల వివరాల పరిశీలనకు 20 నిమిషాల సమయం పడుతుందని, విద్యార్థులు సకాలంలో కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులు ఉదయం సెషన్‌కు 9 గంటల వరకు రిపోర్టింగ్ చేయాలి. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించమని స్పష్టం చేశారు.

సోమవారం | హైదరాబాద్
04.05.2026
www.v6velugu.com

ప్రభాత
వెలుగు

# నేటి నుంచి ఎప్‌సెట్

○ **నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ**

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో టీజీ ఎప్‌సెట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్స్ సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. మొదటి రెండ్రోజు లు అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగాలకు సంబంధించిన పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలకు నిమిషం నిబంధన అమలు చేయ నున్నారు. ఈ ఎగ్జామ్స్‌కు మొత్తం 90,958 మంది అటెండ్ కానుండగా, వారి కోసం 106 సెంటర్లను ఏర్పాటు చేసినట్టు ఎప్‌సెట్ కన్వీ నర్ ప్రొఫెసర్ విజయకుమార్ రెడ్డి చెప్పారు. తొలిరోజు రెండు సెషన్లు.. రెండో రోజు ఒకే సెషన్‌లో పరీక్ష ఉంటుందని తెలిపారు. సోమవారం మార్నింగ్ సెషన్‌లో 30,333 మంది, ఆఫ్టర్ నూన్ సెషన్‌లో 30,253 మంది ఎగ్జామ్ రాయనుండగా, మంగళవా రం మార్నింగ్ సెషన్‌లో 30,372 మంది రాస్తారని పేర్కొన్నారు. పరీక్షలకు అటెండ్ అయ్యే విద్యార్థులను నిర్ణీత టైమ్‌కు గంటన్నర ముందే అనుమతిస్తామన్నారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్‌తో పాటు ఒక ఒరిజినల్ ఐడీ కార్డు తీసుకురావాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే స్క్రీన్‌పై ప్రైమరీ కీకి అనుగుణంగా మార్కులతో పాటు ర్యాంకును డిస్ ప్లే చేయనున్నామని వెల్లడించారు.





# ఓయూ, మహిళా వర్సిటీల్లో ముసలం

**టీచింగ్, నాన్‌టీచింగ్ ఉద్యోగులు ఎక్కడివారక్కడే.!**

**ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్న ఉస్మానియా వర్సిటీ**

**అభిప్రాయ సేకరణ లేకపోవడంపై అభ్యంతరాలు**

హైదరాబాద్ సిటీ, మే2 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా యూనివర్సిటీతో పాటు వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో ముసలం నెలకొన్నది. టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులు ప్రస్తుతం ఎక్కడ పని చేస్తున్నారో. అక్కడి ఉద్యోగులుగా నిర్ణయించడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఎలాంటి అభిప్రాయాలూ తీసుకోకుండా, ఏ యే వర్సిటీల పరిధిలో కొనసాగుతారనే కనీసం ఆప్షన్ కూడా ఇవ్వకుండా.. మహిళా వర్సిటీకి పరిమితం చేస్తూ ఏకపక్షంగా ఓయూ నిర్ణయం తీసుకోవడంపై ఉద్యోగులు మండిపడుతున్నారు. ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న టీచింగ్, కాంట్రాక్ట్ టీచింగ్, నాన్ టీచింగ్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరిస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో టీచింగ్ అధ్యాపకుల్లో ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా కొనసాగుతున్న వారు వర్సిటీ క్యాంపస్‌తో పాటు అనుబంధంగా ఉన్న నిజాం కాలేజీ, సికింద్రాబాద్ పీజీ కాలేజీ, సైఫాబాద్ పీజీ కాలేజీతో పాటు కోఠి ఉమెన్స్ కాలేజీల్లో బోధించేవారు. కోఠి ఉమెన్స్ కాలేజీ ఐదేళ్ల క్రితం మహిళా వర్సిటీగా ఏర్పడినా.. టీచింగ్ ఫ్యాకల్టీ మాత్రం ఓయూకు చెందినవారే ఉన్నారు. వారికి ఉస్మానియా వర్సిటీ నుంచే జీతభత్యాలు అందుతున్నాయి.

## టీచింగ్, నాన్‌టీచింగ్ ఉద్యోగులు ఎక్కడివారక్కడే.!

తాజాగా ఉస్మానియా వర్సిటీ, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీలో పనిచేసే టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులంతా ఎక్కడి వారు అక్కడే అనే విధంగా నిర్ణయించారు. బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం వంద కోట్లు మహిళా వర్సిటీకి కేటాయించడంతో అక్కడి నుంచే వేతనాలు పొందాలని ఓయూ నిర్ణయించింది. వీరనారి చాకలి ఐలమ్మ వర్సిటీలో పనిచేసే టీచింగ్ రెగ్యులర్, కాంట్రాక్ట్ ఉద్యోగులతో పాటు నాన్ టీచింగ్ సిబ్బందికి ఉస్మానియా వర్సిటీతో ఉన్న అనుబంధం తాజాగా తెగిపోయింది.

## అభిప్రాయ సేకరణ లేకపోవడంపై..

మహిళా వర్సిటీలో పనిచేస్తున్న సిబ్బందికి ఉస్మానియా వర్సిటీతో ఎన్నో ఏళ్ల అనుబంధమున్నది. ఓయూ ద్వారా నియామకం అయి ఎన్నో ఏళ్ల నుంచి పనిచేస్తున్నారు. అయితే, మహిళా వర్సిటీలో పనిచేసే అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్లు భవిష్యత్తులో ఓయూ పరిధిలో మరిన్ని బాధ్యతలు చేపట్టేందుకు అవకాశాలుంటాయి. ఆయా విభాగాలకు అధిపతులు కావాలని భావించిన వారికి నిరాశ ఎదురయితే మహిళా వర్సిటీలో అవకాశం దొరుకుతుందని భావించారు. ఇకముందు అలా

మిగతా 6వ పేజీలో..

## ఓయూ, మహిళా వర్సిటీల్లో ముసలం

(5వ పేజీ తరువాయి)

అవకాశముండదు. మహిళా వర్సిటీలో పనిచేసే టీచింగ్ ఫ్యాకల్టీకి వివిధ కాలేజీలకు ప్రిన్సిపాల్‌గా పని చేసే అవకాశాలుండవు. ఇలా ఎన్నో సమస్యలు టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులకు ఎదురుకానున్నాయి. వారి అవకాశాలకు ఓయూ తీసుకున్న నిర్ణయం గండికొట్టింది. ఎలాంటి ఆప్షన్ ఇవ్వకుండా.. అభిప్రాయాలను సేకరించకుండా ఏకపక్షంగా ఎలా నిర్ణయిస్తారంటూ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగుల నుంచి అభిప్రాయ సేకరించిన తర్వాతే పర్మినెంట్ చేసేలా చర్యలు చేపట్టాలని, అప్పటి వరకు ఓయూ తీసుకున్న నిర్ణయాలను రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## స్పోర్ట్స్ సైన్స్ కోర్సులు ప్రవేశపెట్టండి

● స్పోర్ట్స్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): వచ్చే విద్యా సంవత్సరంలో క్రీడా సంబంధిత కొత్త కోర్సులను ప్రవేశపెట్టాలని స్పోర్ట్స్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ కోరింది. శనివారం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ వి.బాలకిష్టా రెడ్డికి స్పోర్ట్స్ స్టూడెంట్స్ ఫెడరేషన్ బృందం వినతిపత్రం సమర్పించింది. ఆధునిక క్రీడారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా స్పోర్ట్స్ సైన్స్, మేనేజ్‌మెంట్, న్యూట్రిషన్ సంబంధిత కోర్సులను వ్యాయామ విద్యా కోర్సులు ప్రవేశపెట్టాలని కోరారు. అలానే సీపీజీఈటీలో 2 శాతం స్పోర్ట్స్ కోటాను అమలు చేయాలని లేఖలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు వెంకటేష్, రాజేష్, నాగరాజు, ప్రభుకిరణ్, వెంకన్న పాల్గొన్నారు.

# ఎప్‌సెట్ అగ్రికల్చర్‌కు సీనియర్ విద్యార్థుల పోటీ

- 25 శాతం మంది 2020-2025 మధ్య ఇంటర్ పాసైన వారే
- వారిలో అధిక శాతం నీట్ అభ్యర్థులే
- రేపటి నుంచి పరీక్షలు.. పూర్తికాగానే కంప్యూటర్‌పై మార్కులు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఎప్‌సెట్ అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం పరీక్షలకు గతంలో ఇంటర్మీడియట్ పాసై.. మెడికల్ సీట్లే లక్ష్యంగా సన్నద్ధమవుతున్న వారు భారీ సంఖ్యలో పోటీపడుతున్నారు. ఈనెల 4 నుంచి పరీక్షలు ప్రారంభమవుతుండగా.. ఈసారి మొత్తం 90,958 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో సీనియర్ విద్యార్థులు 22,999 మంది ఉండటం గమనార్హం. అంటే 25 శాతానికిపైగా సీనియర్లే ఉన్నారు. నీట్‌కు దీన్ని నమూనా పరీక్షగా భావించి.. దరఖాస్తు చేసుకుంటున్నారు. కాకపోతే ఈసారి నీట్ ఒక రోజు ముందుగా జరుగుతున్నందున వారి హాజరు శాతం కొంత తగ్గవచ్చని భావిస్తున్నారు. సీనియర్లలో అత్యధికంగా 2025, 2024లో ఇంటర్ పాసైన వారే ఉన్నారు. అంటే ఎంబీబీఎస్ సీటు లక్ష్యంగా ఇంటర్ పూర్తయిన తర్వాత ఎక్కువ మంది రెండేళ్లపాటు వేచి చూస్తున్నారని స్పష్టమవుతోంది. ఆ తర్వాత ఆ సీటు రాకుంటే నీట్ ద్వారా ఏది వస్తే దాంట్లో చేరటం లేదా ఎప్‌సెట్ అగ్రికల్చర్ ర్యాంకుతో బీఎస్సీ అగ్రికల్చర్, బీఫార్మసీ తదితర కోర్సుల్లో సీట్లు పొందుతున్నారు.

## గంటున్నర ముందుగా అనుమతి...

ఈనెల 4న ఉదయం(9 నుంచి 12 గంటల వరకు), మధ్యాహ్నం(3 నుంచి 6 వరకు), 5న ఉదయం షిఫ్ట్‌లో పరీక్షలు జరుగుతాయి. మొత్తం 90,958 మంది కోసం 106 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం పరీక్షకు 7.30 గంటలు, మధ్యాహ్నం పరీక్షకు 1.30 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. పరీక్ష ప్రారంభమయ్యాక ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించరు. ఏదైనా సమస్యతో కంప్యూటర్ పనిచేయకపోతే... ఇన్విజిలేటర్‌కు చెప్పాలి. సమస్య వెంటనే పరిష్కరించలేకపోతే మరో కంప్యూటర్‌పై పరీక్ష రాయడానికి అనుమతిస్తారు. కోల్పోయిన సమయాన్ని ఇస్తారు.

## వెంటనే మార్కులు.. వెబ్‌సైట్‌లో ర్యాంకు

ఈసారి పరీక్ష పూర్తి కాగానే.. ప్రాథమిక కీ ఆధారంగా ఎన్ని మార్కులు వస్తాయో కంప్యూటర్‌పై ప్రత్యక్షమవుతుందని ఎప్‌సెట్ కన్వీనర్ ఆచార్య కె. విజయకుమార్‌రెడ్డి చెప్పారు. ఆ మార్కులకు 2024, 2025లో ఎంత ర్యాంకు వచ్చిందో(ఉదాహరణకు 30 వేల నుంచి 40 వేల మధ్యలో) తెలుసుకోవచ్చని, ఆ వివరాలను ఎప్‌సెట్ వెబ్‌సైట్లో ఉంచినట్లు ఆయన తెలిపారు.

**సీనియర్ విద్యార్థుల దరఖాస్తులు ఇలా..**

| ఇంటర్ పాసైన సంవత్సరం | దరఖాస్తు చేసిన వారు |
|---|---|
| 2025 | 14,653 |
| 2024 | 4,980 |
| 2023 | 2,194 |
| 2022 | 728 |
| 2021 | 318 |
| 2020 | 126 |
| మొత్తం | 22,999 |

మన తెలంగాణ
ఆదివారం 3, మే 2026

# రేపటి నుంచి ఎప్‌సెట్

- గురు, శుక్రవారాలలో అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి పరీక్షలు
- సమయానికి గంటన్నర ముందు నుంచే పరీక్ష కేంద్రంలోకి అనుమతి
- రోజుకు రెండు సెషన్లలో పరీక్షలు, నిమిషం నిబంధనలు అమలు
- ఉ. 9 గంటలకు, మ.3 గంటల వరకు విద్యార్థులు రిపోర్టింగ్ చేయాలి
- ఆ తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉండదు

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఇఎపిసెట్ పరీక్షలు సోమవారం (మే4) నుంచి ప్రారంభం కానున్నాయి. సోమ, మంగళవారాలో(మే 4,5) తేదీలలో అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి, మే 9, 10, 11 తేదీల్లో జరుగనున్న ఇంజనీరింగ్ విభాగానికి ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు జరుగన్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 వరకు రోజుకు రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించనున్నారు. మే 4,5 తేదీలలో జరుగనున్న అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి జరుగనున్న ఇఎపిసెట్ పరీక్షలకు 106 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. గురువారం జరిగే ఉదయం సెషన్‌కు 30,333 మంది విద్యార్థులు హాజరుకానుండగా, మధ్యాహ్నం సెషన్‌ఎకు 30,253 మంది, శుక్రవారం జరిగే ఉదయం సెషన్‌కు 30,372 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు టిజిఇఎపిసెట్ కన్వీనర్ కె.విజయకుమార్‌రెడ్డి తెలిపారు.పరీక్షా కేంద్రాలలో ఇన్విజిలేటర్లు ఆయా పరీక్ష ప్రశ్నలకు సంబంధించిన సందేహాలు నివృత్తి చేయకూడదని అన్నారు. పరీక్షా కేంద్రంలో హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌కు సంబంధించి ఏదైనా సమస్య తలెత్తితే మాత్రమే విద్యార్థులు ఇన్విజిలేటర్లకు తెలియజేయాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. ఆన్‌లైన్ పరీక్షల నేపథ్యంలో పరీక్షా కేంద్రాలలో విద్యుత్ అంతరాయం లేకుండా తగిన చర్యలు చేపట్టారు. కనీసం 20 నిమిషాల ముందే కేంద్రానికి చేరుకోవాలని విద్యార్థులకు కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి సూచించారు. విద్యార్థుల వివరాల పరిశీలనకు 20 నిమిషాల సమయం పడుతుందని, కాబట్టి విద్యార్థులు సకాలం లో కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులు ఉదయం సెషన్‌కు 9 గంటల వరకు రిపోర్టింగ్ చేయాలి. ఆ తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించమని స్పష్టం చేశారు. విద్యార్థులు తమ వెంట హాల్ టికెట్‌తోపాటు ఒక ఫొటో గుర్తింపు కార్డు తీసుకువెళ్లాలి. పరీక్షా కేంద్రాల్లోకి వాటర్ బాటిళ్లు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లకు అ నుమతి ఉండదు. పరీక్షా కేంద్రాలలోనే విద్యార్థులు మంచినీళ్లు అందుబా టులో ఉంచుతారు. విద్యార్థులు హాల్ టికెట్‌తో పాటు బ్లూ లేదా బ్లాక్ పాయింట్ పెన్‌తో ఆన్‌లైన్ దరఖాస్తు ఫారం తీసుకెళ్లాలి.

## పరీక్ష పూర్తయిన వెంటనే మార్కులు డిస్‌ప్లే

ఎప్‌సెట్‌లో ఈసారి నూతన విధానం ప్రవేశపెట్టనున్నారు. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సిబిటి) విధానంలో నిర్వహించే ఈ ప్రవేశ పరీక్షలో పరీక్ష పూర్తయిన వెంటనే విద్యార్థుల మార్కులు తెలుసుకునే విధానం అమలు చేయనున్నారు. పరీక్ష పూర్తయిన వెంటనే అప్పటికప్పుడే తాత్కాలిక ర్యాంకులు వెల్లడి కానున్నాయి.

నమస్తే తెలంగాణ

హైదరాబాద్, ఆదివారం 3 మే 2026

# రేపటి నుంచి ఎప్‌సెట్

- పరీక్ష ముగియగానే తెరపై మార్కులు
- నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ
- ఎప్‌సెట్ కన్వీనర్ విజయ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 2 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఎప్‌సెట్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయని ఎప్‌సెట్ కన్వీనర్ విజయ్‌కుమార్‌రెడ్డి శనివారం తెలిపారు. తొలి విడుతలో 4,5 తేదీల్లో పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు. మూడ్రోజులపాటు విరామం తర్వాత మళ్లీ 9,10,11 తేదీల్లో ఇంజినీరింగ్ విభాగానికి పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

అభ్యర్థులకు సూచనలు :-

- ఎప్‌సెట్ పరీక్షలకు నిమిషం ఆలస్యమైనా అనుమతించరు. పరీక్షకు రెండు గంటల ముందు నుంచే విద్యార్థులను సెంటర్లల్లోని అనుమతిస్తారు. ఉదయం 9, మధ్యాహ్నం 3 గంటల తర్వాత వచ్చిన వారిని అనుమతించరు.
- ఇక ఒకసారి సెంటర్లోకి ప్రవేశించిన తర్వాత పరీక్ష ముగిసే వరకు బయటికి రావడానికి వీల్లేదు.
- విద్యార్థులు హాల్‌టికెట్, ఒరిజినల్ గుర్తింపు కార్డు (జిరాక్స్ కాదు), బ్లూ, బ్లాక్ కలర్ పెన్ మాత్రమే వెంట తీసుకెళ్లాలి.
- క్యాలిక్యులేటర్లు, లాగ్‌బుక్స్, పేజర్లు, సెల్‌ఫోన్లు, గడియారాలు, ఇతర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్, వ్యక్తిగత వస్తువులను అనుమతించరు.
- పరీక్ష సమయంలో కంప్యూటర్ చెడిపోతే, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ సమస్యలు తలెత్తితే మరో కంప్యూటర్‌ను సమకూర్చుతారు.
- బయోమెట్రిక్ హాజరు నమోదు కోసం విద్యార్థులు చేతులకు మెహందీ, టాటూస్, ఇంక్ వంటి వాటిని వేసుకోవద్దు.

## పకడ్బందీగా ఏర్పాట్లు చేశాం

ఎప్‌సెట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశాం. ఒక్కో సెంటర్ వద్ద ఆరుగురు కానిస్టేబుళ్లతో బందోబస్తు ఉంచాం. విద్యుత్తు అంతరాయం తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. అన్నిశాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటున్నాం. ఆర్టీసీ కూడా అదనపు బస్సులు నడుపుతున్నది. విద్యార్థులు సకాలంలో సెంటర్లకు చేరుకోవడం ఉత్తమం. వీలైతే ముందుగానే సెంటర్లకెళ్లి చూసుకోవడం ఉత్తమం.

-వీ బాలకిష్టారెడ్డి
(ఉన్నత విద్యామండలి చైర్మన్)

ప్రభాత
వెలుగు
ఆదివారం | హైదరాబాద్
03.05.2026
www.v6velugu.com

# రేపటి నుంచే టీజీ ఎప్‌సెట్

- అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 106 సెంటర్లు ఏర్పాటు
- పరీక్ష రాయనున్న 90,958 మంది విద్యార్థులు
- నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ
- గంటన్నర ముందే పరీక్షా కేంద్రంలోకి అనుమతి



**హైదరాబాద్, వెలుగు:**

టీజీ ఎప్ సెట్ అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాల ప్రవేశ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. జేఎన్టీయూహెచ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 106 సెంటర్లను ఏర్పాట్లు చేశారు. ఈనెల 4న రెండు సెషన్స్, 5న ఉదయం సెషన్ లో పరీక్షలు జరగనున్నాయి. ఈ పరీక్షలకు మొత్తం 90,958 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు ఎప్ సెట్ కన్వీనర్ డాక్టర్ కె.విజయకుమార్ రెడ్డి తెలిపారు.

**నిమిషం నిబంధన అమల్లోకి..**

పరీక్షల నిర్వహణ విషయంలో అధికారులు కఠినంగా వ్యవహరించనున్నారు. ఉదయం 9 గంటలకు పరీక్ష రాసేవారిని 7:30 గంటల నుంచి, మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమయ్యే సెషన్ వారిని 1:30 గంటల నుంచే హాల్లోకి అనుమతిస్తారు. నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించేది లేదని అధికారులు స్పష్టం చేశారు. పరీక్ష ముగిసేవరకు అభ్యర్థులను బయటకు పంపబోమని తెలిపారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్‌తోపాటు ఏదైనా ఒక ఒరిజినల్ ఐడీ కార్డు (ఆధార్, ఓటర్ ఐడీ, పాన్ కార్డ్ మొదలైనవి), బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ మాత్రమే వెంట తెచ్చుకోవాలి. మొబైల్ ఫోన్లు, కాలిక్యులేటర్లు, డిజిటల్ వాచీలు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించమని, అభ్యర్థులు కచ్చితంగా నిబంధనలు పాటించాలని అధికారులు సూచించారు.

**స్క్రీన్‌పైనే మార్కులు..**

పరీక్ష పూర్తికాగానే విద్యార్థులు తమ మార్కులు తెలుసుకునే అవకాశాన్ని ఈసారి నుంచి అధికారులు కల్పించారు. పరీక్ష ముగిసిన వెంటనే అభ్యర్థులు సాధించిన మార్కులు కంప్యూటర్ స్క్రీన్‌పైనే కనిపిస్తాయి. అయితే, తుది ర్యాంకులను మాత్రం నార్మలైజేషన్ ప్రక్రియ ద్వారా నిర్ణయించి కేటాయిస్తారు. కంప్యూటర్ సిస్టమ్స్ లో ఏదైనా సాంకేతిక సమస్య వస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు.

ఆదివారం | 3 | మే | 2026
హైదరాబాద్ | www.sakshi.com

# నిమిషం లేటైనా నో ఎంట్రీ

**4, 5 తేదీల్లో అగ్రి, ఫార్మా సెట్**

- 9 నుంచి 11 వరకు ఇంజనీరింగ్ పరీక్ష
- ఏర్పాట్లు పూర్తి: ఈఏపీసెట్ కన్వీనర్ కె.విజయకుమార్‌రెడ్డి



సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కాలేజీల్లో ప్రవేశానికి నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్ష (ఈఏపీసెట్) సోమవారం నుంచి ప్రారంభం కానుంది. దీనిని ఈ నెల 11వ తేదీ వరకూ రోజుకు రెండు సెషన్లలో నిర్వహిస్తారు. ఈ నెల 4, 5 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ సెట్ ఉంటుంది. 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకూ ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ ఒక సెషన్, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు మరో సెషన్ ఉంటుంది. ఇప్పటికే విద్యార్థులంతా హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఈఏపీసెట్‌కు రాష్ట్రవ్యాప్తంగా 3,01,194 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఇంజనీరింగ్ సెట్‌కు 2,10,308 మంది, అగ్రికల్చర్, ఫార్మసీకి 90,569 మంది దరఖాస్తు చేసుకున్నారు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్టు సెట్ కన్వీనర్ డాక్టర్ కె.విజయకుమార్ రెడ్డి తెలిపారు.

## విద్యార్థులకు కీలక సూచనలు

- ఉమ్మడి ప్రవేశ పరీక్షను దృష్టిలో ఉంచుకుని అధికారులు కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు. ఉదయం సెషన్‌లో పరీక్ష ఉన్న వాళ్లు 7.30 గంటలకు, సాయంత్రం సెషన్‌లో పరీక్ష ఉంటే మధ్యాహ్నం 1.30 గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి. నిర్ణీత సమయానికి

మిగతా 2వ పేజీలో ▶

# నిమిషం లేటైనా నో ఎంట్రీ

▶ మొదటి పేజీ తరువాయి

ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతించరు.

- పరీక్ష కేంద్రంలోకి ప్రవేశించే విద్యార్థులకు బయో మెట్రిక్ పరీక్ష ఉంటుంది. కుడిచేతి బొటన వేలి ముద్ర తీసుకుంటారు. దీంతో పాటు ఫొటో కూడా పరిశీలిస్తారు.
- చేతులకు మెహిందీ, టాటూస్, ఇంక్ ముద్రలు ఉంటే పరీక్ష కేంద్రానికి అనుమతించరు. బ్లాక్ లేదా బ్లూ పెన్, హాల్ టికెట్, గుర్తింపు కార్డును మాత్రమే పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు. బయోమెట్రిక్‌ను దృష్టిలో ఉంచుకుని చేతులు శుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.
- క్యాలిక్యులేటర్, మేథమెటికల్, లాగ్ టేబుల్స్, సెల్‌ఫోన్లు, చేతి గడియారాలు సహా ఎలాంటి ఎలక్ట్రానిక్స్ వస్తువులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించరు.

THE NEW INDIAN EXPRESS
TELANGANA
HYDERABAD
FRIDAY 01.05.2026

## Internships key to legal training: TGCHE chief

TGCHE Chairman Prof V Balakista Reddy on Thursday underscored the importance of mandatory internships prescribed by the Bar Council of India for law students, stating that they provide crucial exposure to real-world legal issues. He was speaking at an internship certificate distribution programme in Hyderabad.




Telangana Council of Higher Education Chairman Balakista Reddy, along with officials and faculty members with law interns, after awarding certificates to the first batch of 2026 at the council premises in Hyderabad on Thursday.

# TGCHE honours first batch of law interns

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana Council of Higher Education (TGCHE) marked a significant milestone by awarding certificates to the first batch of law interns of 2026. A programme held at the council premises on Thursday was presided over by Balakista Reddy, Chairman of TGCHE, who underscored the importance of the Bar Council of India's mandatory internship programme. Reddy highlighted that internships provide law students with hands-on exposure to real-world legal challenges, enabling them to bridge the gap between academic learning and professional practice. He noted that the programme not only enhances conceptual understanding but also prepares students for placements upon graduation.

During the 21-day internship, students from the College of Law for Women and Islamia College, both affiliated with Osmania University, participated in interactive sessions led by Reddy and his team. Topics ranged from communication skills for future lawyers to the Indian Constitution, intellectual property rights, the impact of globalisation on international law, and the rise of transnational governance.

The interns also presented their assignments and participated in discussions on dispute-resolution mechanisms such as arbitration, mediation, and conciliation, as well as on the evolving relationship between law and technology. Their work reflected the changing dynamics of legal education and the relevance of legal provisions in the 21st century.

Faculty members, including Sriram Venkatesh, Secretary of TGCHE, Rajeshwar Mittapalli, Radhakrishnan, Amruta Ashok from Andhra Mahila Sabha, and Azam Khan, Director of the School of Law at Islamia College, shared their perspectives during the event.

During the ceremony, certificates were distributed, and the interns expressed gratitude to the council for the enriching experience. This initiative underscores the commitment of the state to fostering a highly skilled legal workforce capable of navigating the complex global political economy and modern legal landscapes effectively.

మన తెలంగాణ
శుక్రవారం 1, మే 2026

# లా ఇంటర్న్‌లకు సర్టిఫికెట్ల ప్రదానం




మనతెలంగాణ/హైదరాబాద్ : ఇంటర్న్‌షిప్‌ల ద్వారా విద్యార్థులు వాస్తవ జీవిత సమస్యలపై అనుభవాన్ని పొందుతారని ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలిలో ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన లా విద్యార్థులకు గురువారం చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి కార్యదర్శి శ్రీరామ్ వెంకటేష్, రాజేశ్వర్ మిట్టపల్లి, ఆర్. రాధాకృష్ణన్, ఆంధ్ర మహిళా సభ న్యాయ విభాగానికి చెందిన అమృత అశోక్, ఇస్లామియా కళాశాల న్యాయ విభాగ డైరెక్టర్ అజమ్ ఖాన్ పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ,బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్దేశించిన తప్పనిసరి ఇంటర్న్‌షిప్ ప్రాముఖ్యతను వివరించారు. తమ విద్యా కార్యక్రమంలో ప్లేస్‌మెంట్‌కు సిద్ధమవుతున్న సమయంలో ఇంటర్న్‌షిప్ అవసరాన్ని అవగాహన చేసుకునేలా ఈ కార్యక్రమం ఉపయోగపడిందని అన్నారు. ఈ ఇంటర్న్‌లకు చైర్మన్, ఆయన బృందం నిర్వహించిన వివిధ ఇంటరాక్టివ్ సెషన్లలో కమ్యూనికేషన్ నైపుణ్యాలు, భారత రాజ్యాంగం, గ్లోబల్ రాజకీయ ఆర్థిక వ్యవస్థ అంతర్జాతీయ న్యాయంపై ప్రభావం, మేధో సంపత్తి హక్కుల ప్రాధాన్యం, భారత విదేశాంగ విధానం, దేశీయ, అంతర్జాతీయ చట్టాల సంబంధం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న ఆంధ్ర మహిళా సభ మహిళా న్యాయ కళాశాల, ఇస్లామియా కళాశాలల విద్యార్థులు 21 రోజుల తప్పనిసరి ఇంటర్న్‌షిప్‌ను ఉన్నత విద్యామండలిలో విజయవంతంగా పూర్తి చేశారు.

వార్త, హైదరాబాద్, శుక్రవారం 1, మే 2026

### ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన

# లా విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం

హైదరాబాద్, ప్రభాతవార్త, ఏప్రిల్ 30

ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన లా విద్యార్థులకు ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి సర్టిఫికెట్ల ప్రదానం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో గురువారం చైర్మన్ ఇంటర్న్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ బాలకిష్టరెడ్డి మాట్లాడుతూ.. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్దేశించిన తప్పనిసరి ఇంటర్న్‌షిప్ ప్రాముఖ్యతను వివరించారు. ఇంటర్న్‌షిప్‌ల ద్వారా విద్యార్థులు వాస్తవ జీవిత సమస్యలపై అనుభవాన్ని పొందగలరని పేర్కొన్నారు. ప్లేస్‌మెంట్‌కు సిద్ధమవుతున్న సమయంలో ఇంటర్న్‌షిప్ అవసరాన్ని అవగాహన చేసుకునేలా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. ఇంటర్న్‌లకు నిర్వహించిన వివిధ ఇంటరాక్టివ్ సెషన్లలో కమ్యూనికేషన్ నైపుణ్యాలు, భారతరాజ్యాంగం, గ్లోబల్ రాజకీయ ఆర్థిక వ్యవస్థ అంతర్జాతీయ న్యాయంపై ప్రభావం, మేధో సంపత్తి హక్కుల ప్రాధాన్యం, భారత విదేశాంగ విధానం, దేశీయ,అంతర్జాతీయ చట్టాల సంబంధం, గ్లోబలైజేషన్ నేపథ్యంలో ట్రాన్స్‌నేషనల్ గవర్నెన్స్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న ఆంధ్ర మహిళా సభ మహిళా న్యాయ కళాశాల, ఇస్లామియా కళాశాలల విద్యార్థులు 21 రోజుల తప్పనిసరి ఇంటర్న్‌షిప్‌ను ఉన్నత విద్యా మండలిలో విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ఈ కాలంలో వారు వివిధ సెషన్లకు హాజరుకావడంతోపాటు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ వివాద పరిష్కారం, ఆర్బిట్రేషన్, మధ్యవర్తిత్వం, సమన్వయం, లా అండ్ టెక్నాలజీ, న్యాయ విద్యలో మారుతున్న ధోరణులు, 21వ శతాబ్దంలో చట్టపరమైన నిబంధనలు వంటి అంశాలపై ప్రెజెంటేషన్లుచేసి అసైన్‌మెంట్‌లు సమర్పించారని బాలకిష్టారెడ్డి తెలిపారు. ఇంటర్న్‌లు తమ అనుభవాలను ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డితో పంచుకొని, తమకు ఈ అవకాశాన్ని కల్పించిన ఉన్నత విద్యా మండలికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, ప్రొఫెసర్ రాజేశ్వర్ మిట్టపల్లి, ఆర్.రాధాకృష్ణన్, ఆంధ్ర మహిళా సభ న్యాయవిభాగానికి చెందిన అమృత అశోక్, ఇస్లామియా కళాశాల న్యాయ విభాగ డైరెక్టర్ ప్రొఫెసర్ అజిమ్ ఖాన్ పాల్గొన్నారు.

### ఓయు పరిధిలో డిగ్రీలో

# 10 వేల సీట్లకు కోత!

**ప్రైవేటు కాలేజీల తనిఖీల్లో అధికారుల చర్యలు**

హైదరాబాద్, ప్రభాతవార్త, ఏప్రిల్ 30

రానున్న 2026-27 విద్యా సంవత్సరంలో ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కాలేజీ ల్లో 10వేల సీట్లు తగ్గనున్నాయి. సీట్లు తగ్గడంతోపాటు కొన్ని ప్రైవేటు కాలేజీల్లో సెక్షన్లను తగ్గించడమే కాకుండా.. మరికొన్ని కాలేజీల్లో కోర్సులకు సైతం 1ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు కోత విధించారు. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో దోస్త్-2026 అడ్మిషన్ల నేపథ్యంలో అనుబంధ గుర్తింపును ఇవ్వడం కోసం యూనివర్సిటీ అధికారులు సుమారు నెలరోజులపాటు ఫిజికల్ తనిఖీలను నిర్వహించారు. 6 కమిటీలు తనిఖీలను నిర్వహించినట్లు యూనివర్సిటీ అధికారులు తెలిపారు. 2025-26లో యూనివర్సిటీ పరిధిలో 418 కాలేజీలకు అనుబంద గుర్తింపు ఇచ్చారు. గత నాలుగేళ్లుగా ఫిజికల్‌గా తనిఖీలు నిర్వహించకపోయినప్పటికీ అనుబంధ గుర్తింపును ఇస్తూ వస్తున్నారు. కరోనా తరువాత నుంచి ఫిజికల్ తనిఖీలను చేపట్టడంలేదు. నెల రోజులుగా 270 కాలేజీల తనిఖీలు పూర్తి చేశారు. వీటికంటే ముందు మరో 70 కాలేజీలను డిగ్రీ, పీజీ కోర్సుల నేపథ్యంలో తనిఖీలను నిర్వహించారు. నాన్ దోస్త్ కాలేజీలను ప్రస్తుతం తనిఖీలు చేయలేదని.. త్వరలోనే వాటి తనిఖీలను పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు. రానున్న 2026-27 విద్యా సంవత్సరానికి ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో 330 ప్రైవేటు డిగ్రీ కాలేజీలకు యూనివర్సిటీ అనుబంధ గుర్తింపుఇచ్చినట్లు అధికారులు తెలిపారు. కాలేజీల తనిఖీల్లో భాగంగా కాలేజీల్లో ఉన్న సౌకర్యాలు, బోధన సిబ్బంది కొరత కారణంగా కొన్ని కాలేజీలకు కొన్ని సెక్షన్లను తగ్గించగా.. కొన్ని కాలేజీలకు కోర్సులను తగ్గించినట్లు తెలిపారు. గత ఏడాది కంటే ఈ ఏడాది డిగ్రీ సీట్లలో 10వేల సీట్లు తగ్గే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

సాక్షి హైదరాబాద్ | శుక్రవారం | మే | 1 | 2026 |

# విద్యార్థుల నుంచి ఫీజు వసూలు చేసుకోవచ్చు

**ఇంజనీరింగ్ కాలేజీలకు హైకోర్టు అనుమతి**

**ఫీజు రీయింబర్స్‌మెంట్ జీవోలోని నిబంధన అమలు నిలిపివేత**

**తదుపరి విచారణ 4వ తేదీకి వాయిదా**

సాక్షి, హైదరాబాద్: వచ్చే విద్యా సంవత్సరానికి ఇంజనీరింగ్ విద్యార్థుల నుంచే ఫీజులు వసూలు చేసుకునేందుకు అడ్డంకిగా ఉన్న తాజా జీవోలోని నిబంధనను హైకోర్టు నిలిపివేసింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో నిమిత్తం లేకుండా 2026–27 సంవత్సరానికి విద్యార్థుల నుంచే ఫీజులు వసూలు చేసుకునేందుకు న్యాయస్థానం ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలకు అనుమతి ఇచ్చింది. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ చేసిన తర్వాత తిరిగి విద్యార్థులకు చెల్లించాలని ఆదేశించింది. ఏళ్లుగా వేలాది కోట్ల రూపాయలు బకాయి ఉండటంతో జీతాలు కూడా ఇవ్వలేకపోతున్నామంటూ కాలేజీలు చేసుకున్న విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం గతంలో ఉత్తర్వులు జారీ చేసింది. అయితే.. ఈ నేపథ్యంలోనే మూడు రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్స్‌పై ఓ జీవో జారీ చేసింది. ఆ జీవోలోని క్లాజ్ 12 ప్రకారం.. ప్రవేశ సమయంలో ట్యూషన్ సహా ఇతర ఫీజుల కోసం విద్యార్థులను కాలేజీలు ఒత్తిడి చేయవద్దని ఆదేశించింది. దీంతో ఈ నిబంధన గత నెల హైకోర్టు ఇచ్చిన తీర్పునకు విరుద్ధమంటూ కాలేజీలు మరోసారి ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. ఈ పిటిషన్‌పై జస్టిస్ జువ్వాడి శ్రీదేవి ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది.

**బకాయిలపై స్పష్టత లేదు..**

కాలేజీల తరఫున సీనియర్ న్యాయవాదులు ఎల్.రవిచందర్, అవినాశ్ దేశాయ్, తరుణ్ జీ రెడ్డి వాదనలు వినిపిస్తూ.. విద్యార్థుల నుంచి నేరుగా ఫీజు వసూలుకు జీవో అడ్డుగా మారిందని తెలిపారు. ఒక్కో కాలేజీకి రూ.వందల కోట్ల బకాయిలున్నట్లు ప్రభుత్వం కూడా అంగీకరిస్తోందని, కానీ ఎప్పటి వరకు ఆ మొత్తాలను విడుదల చేస్తారో మాత్రం స్పష్టత ఇవ్వడం లేదని కోర్టు దృష్టికి తెచ్చారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. ఫీజులు వసూలు చేయకుండా నిరోధించే ప్రభుత్వ ఉత్తర్వులోని నిబంధన అమలును నిలిపివేస్తూ విచారణను సోమవారానికి వాయిదా వేశారు.

ప్రభాత
వెలుగు
శుక్రవారం | హైదరాబాద్
01.05.2026
www.v6velugu.com

# సర్కారు ఫీజు రీయింబర్స్ జీవోపై హైకోర్టు స్టే

- స్టూడెంట్ల నుంచి ఫీజు వసూలు చేయెుద్దన్న నిబంధన నిలిపివేత
- అది ఇటీవలి హైకోర్టు ఉత్తర్వులకు విరుద్ధంగా ఉందన్న బెంచ్

**హైదరాబాద్, వెలుగు:** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, దివ్యాంగ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోపై హైకోర్టు గురువారం స్టే విధించింది. విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజులను వారి ఖాతాలో ప్రభుత్వం జమ చేశాకే వసూలు చేసుకోవాలని, అంతవరకు అడ్మిషన్ల సమయంలో ఫీజు చెల్లించాలని విద్యార్థులను అడగరాదన్న నిబంధన అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం బుధవారం జారీ చేసిన జీవో 7లోని 5వ పేరా 12వ నిబంధనను పరిశీలిస్తే.. అది ఇటీవల ఇదే హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులకు విరుద్ధంగా ఉందని, ఇది కోర్టు ధిక్కరణేనని వ్యాఖ్యానించింది. ఫీజు రీయింబర్స్ మెంట్ కు సంబంధించిన ఫీజులు వసూలు చేయకుండా ప్రభుత్వం జారీ చేసిన జీవోలను సవాలు చేస్తూ పలు ప్రైవేటు కాలేజీలు ఇదివరకే హైకోర్టును ఆశ్రయించాయి. వీటిపై విచారించిన హైకోర్టు విద్యార్థుల నుంచి ఫీజు వసూలు చేసుకోవడానికి అనుమతిస్తూ ఏప్రిల్ 2న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పిటిషన్లపై జస్టిస్ జువ్వాడి శ్రీదేవి గురువారం మరోసారి విచారణ చేపట్టారు. పిటిషనర్ల తరపు సీనియర్ న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. గత ఉత్తర్వుల ప్రకారం కౌంటర్లు దాఖలు చేయకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపు గడువు గురించి చెప్పకుండా ప్రభుత్వం తాజాగా ఈ నెల 29న జీవో 7 జారీ చేసిందన్నారు. ఈ జీవో ప్రకారం విద్యార్థుల నుంచి నేరుగా ఫీజు వసూలు చేయడానికి అవకాశం లేకుండా పోయిందన్నారు. అంతేగాకుండా ఏప్రిల్ 2న ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులకు ఇది విరుద్ధంగా ఉందన్నారు. జీవోలోని 5వ పేరా 12వ నిబంధన ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగులకు సంబంధించిన ఫీజులను డీబీటీ (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్) పద్ధతిన నేరుగా విద్యార్థుల ఖాతాకు ప్రభుత్వం జమ చేస్తుందని, ఆ తరువాత విద్యార్థులు టీఏఎఫ్ఆర్‌సీ నిర్ణయించిన మొత్తాలను ఖాతాల నుంచి చెల్లిస్తారని పేర్కొందన్నారు. ఈ నిబంధన వల్ల కాలేజీలు ఫీజులను వసూలు చేసే పరిస్థితి లేదని, ఆ నిబంధనను నిలిపివేయాలన్నారు.

**విచారణ 4వ తేదీకి వాయిదా..**

ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ప్రభుత్వం జీవోను ఏప్రిల్ 29న విడుదల చేసినట్లు ఉదయం తెలిసిందన్నారు. పిటిషనర్లు చెబుతున్న నిబంధన గత మధ్యంతర ఉత్తర్వులకు విరుద్ధంగా ఉందని అంగీకరించారు. దీనిపై వివరణ తెలుసుకుని చెప్పడానికి సోమవారం వరకు గడువు కావాలని కోరారు. అంతేగాకుండా కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపు గడువు, ఏయే కాలేజీలకు టోకెన్లు జారీ అయ్యాయి, తదితర వివరాలతో కౌంటర్లు దాఖలు చేయడానికి గడువు అడిగారు. ఇరుపక్షాల వాదనలను విన్న జడ్జి.. ప్రభుత్వం జారీ చేసిన జీవోలోని నిబంధన అమలును మే 4 వరకు నిలిపివేస్తూ, అదే తేదీకి విచారణను వాయిదా వేశారు.

హైదరాబాద్ ● శుక్రవారం 1 మే 2026 ఆంధ్రజ్యోతి

### ఫీజు రీయింబర్స్ చేయరు..

# వసూలు వద్దంటారు!

## ప్రభుత్వ జీవోపై హైకోర్టు అసంతృప్తి

**గతంలో న్యాయస్థానం జారీ చేసిన ఉత్తర్వులకు విరుద్ధంగా ఉన్నట్లు వెల్లడి**

**కోర్టు ధిక్కరణ కిందకొస్తుందని హెచ్చరిక.. ప్రైవేటు కాలేజీల పిటిషన్లపై విచారణ**

**జీవోపై తాత్కాలిక స్టే.. తదుపరి విచారణ 4కు వాయిదా**



హైదరాబాద్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల ఖాతాల్లో రీయింబర్స్‌మెంట్ మొత్తం జమ చేసిన తర్వాతే వారి నుంచి ఫీజులు వసూలు చేయాలని, అడ్మిషన్ల సమయంలో ఫీజుల కోసం ఒత్తిడి తీసుకురావద్దంటూ ప్రైవేటు కాలేజీలకు సంబంధించి ప్రభుత్వం వెలువరించిన జీవోను హైకోర్టు తప్పుబట్టింది. ఈ అంశంపై తాము ఏప్రిల్ 2వ తేదీన జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులకు ఈ జీవో విరుద్ధంగా ఉందని స్పష్టం చేసింది. ఇది కోర్టు ధిక్కరణ కిందికి వస్తుందని హెచ్చరించింది. ప్రభుత్వం జారీ చేసిన జీవోను

మిగతా 10వ పేజీలో...

### ఫీజు రీయింబర్స్ చేయరు..

## వసూలు వద్దంటారు!

(మొదటిపేజీ తరువాయి)

సవాల్ చేస్తూ పలు ప్రైవేటు కాలేజీలు దాఖలు చేసిన పిటిషన్లపై జస్టిస్ జువ్వాడి శ్రీదేవి గురువారం విచారణ జరిపారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు అవినాశ్ దేశాయ్, ఎల్. రవిచందర్ వాదనలు వినిపించారు. ఫీజు వసూలుకు అవకాశం కల్పిస్తూ హైకోర్టు ఏప్రిల్ 2న ఇచ్చిన ఆదేశాల మీద కౌంటర్లు దాఖలు చేయకుండా, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపు గడువు గురించి చెప్పకుండా ప్రభుత్వం బుధవారం జీవో 7 జారీ చేసిందన్నారు. దీంట్లోని 12వ నిబంధన ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగ విద్యార్థులకు సంబంధించిన ఫీజులను ప్రభుత్వం ఆయా విద్యార్థుల ఖాతాలకు బదిలీ చేస్తుందని, ఆ తర్వాత టీఏఎస్ఆర్‌సీ నిర్ణయించిన మొత్తం ప్రకారం విద్యార్థులు కాలేజీకి ఫీజు చెల్లిస్తారని తెలిపారు. ఈ నిబంధన వల్ల ఫీజులను వసూలు చేసుకునే అవకాశం కాలేజీలకు లేకుండా పోయిందని, ఈ నిబంధనను నిలిపివేయాలని కోరారు. ప్రభుత్వం తరఫున న్యాయవాది ఎస్. రాహుల్ రెడ్డి వాదనలు వినిపిస్తూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపు గడువు, కాలేజీలకు టోకెన్ల జారీ తదితర వివరాలతో కౌంటర్లు దాఖలు చేయడానికి సోమవారం వరకు గడువు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. ప్రభుత్వం జారీ చేసిన తాజా జీవోలోని నిబంధన.. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులకు విరుద్ధంగా ఉందన్నారు. దీనిని కోర్టు ధిక్కరణగా పరిగణించాల్సి వస్తుందన్నారు. సదరు నిబంధనను మే 4వ తేదీ వరకు నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణను కూడా అదే తేదీకి వాయిదా వేశారు.

ఒవైసీ విద్యాసంస్థల నిర్మాణాలపై

# దశాబ్దాలుగా ఏం చేస్తున్నారు?

- అక్రమ కట్టడాల తొలగింపులో వివక్ష ఎందుకు?
- బాధ్యులైన అధికారులపై నివేదిక సమర్పించండి
- విద్యార్థులను ప్రభుత్వ విద్యాసంస్థల్లోకి సర్దుబాటు చేయండి
- రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం



ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్ పరిధిలోని సల్కం చెరువులో బారిస్టర్ ఫాతిమా ఒవైసీ ఎడ్యుకేషనల్ సంస్థ సహా దశాబ్దాల కాలం నుంచి పలు నిర్మాణాలు చేపడుతున్నా ఏం చేస్తున్నారని అధికారులను హైకోర్టు గురువారం నిలదీసింది. 2005 నుంచి నిర్మాణాలు కొనసాగుతుండగా అధికారులెవరూ వాటికి సరైన అనుమతులున్నాయో లేదో కూడా కనీస పరిశీలించి చర్యలు తీసుకోకపోవడాన్ని తప్పుబట్టింది. చెరువులు, రోడ్లు, ఫుట్‌పాత్‌లు, రైల్వేలైన్‌లకు అడ్డుగా ఉన్న నిర్మాణాలను కూల్చివేయాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పినా ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించింది. అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నామంటున్న హైడ్రాకు.. ఈ విషయంలో వివక్ష ఎందుకని నిలదీసింది. అనుమతులున్నాయో లేదో కూడా ఎందుకు ధ్రువీకరించుకోలేదని, వాటిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ నిర్మాణాలకు బాధ్యులైన అందరు అధికారులు, చివరికి పదవీ విరమణ చేసినా విచారించి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేయాల్సి ఉంటుందని హెచ్చరించింది. అక్రమ నిర్మాణాలను పట్టించుకోకుండా తప్పు చేసిన అధికారులందరినీ గుర్తించి నివేదిక సమర్పించాలంటూ రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపాలిటీ, పాఠశాల విద్యాశాఖల ముఖ్యకార్యదర్శులకు ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం ఒవైసీ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు ఎవరైనా వెళ్లిపోవాలనుకుంటే వారికి సహకరించాలని ఒవైసీ యాజమాన్యానికి, అలాంటి విద్యార్థులకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో సీట్లు కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

## అనుమతులున్నాయో లేదో కూడా చెప్పలేదు..

సల్కం చెరువును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన ఒవైసీ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోకపోవడాన్ని సవాలు చేస్తూ ఓ న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్ గురువారం విచారణ చేపట్టారు. గత ఉత్తర్వుల ప్రకారం చెరువు ప్రాంతాన్ని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సంయుక్త సర్వే నిర్వహించి నివేదిక సమర్పించాలన్న ఆదేశాల అమలుపై ప్రశ్నించారు. హెచ్ఎండీఏ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. సల్కం చెరువు ప్రాంతాన్ని సందర్శించి సమగ్ర నివేదికను సమర్పించాలని లేక్ ప్రొటెక్షన్ కమిటీ ఛైర్మన్‌కు ఆదేశాలు జారీ చేశామని, నివేదిక అందిన తరువాత ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌ను నిర్ధారిస్తూ తుది నోటిఫికేషన్ జారీ చేస్తామని, దీనికి రెండు నెలల గడువు కావాలని కోరారు. జీహెచ్ఎంసీ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. సంయుక్త సర్వే నిమిత్తం రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులను కేటాయించాలని కోరుతూ కలెక్టర్‌కు లేఖ రాశామని తెలిపారు. నివేదిక అందిన వెంటనే లేక్ ప్రొటెక్షన్ కమిటీ ఛైర్మన్‌కు అందజేస్తామనగా.. న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ 2005 నుంచి నిర్మాణాలు జరుగుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. 2014లో ఈఈ సంతకం చేసిన మ్యాప్‌ను పరిశీలిస్తే చెరువులో వివాదాస్పద నిర్మాణాలున్నట్లు తెలుస్తోందన్నారు. 2012 నాటి శాటిలైట్ మ్యాప్‌ను పరిశీలిస్తే గడ్డిమైదానాలు కనిపిస్తున్నాయని, చెరువు మధ్యలో బీడు భూమి కనిపిస్తోందన్నారు. అక్రమ నిర్మాణాలు 2026 నాటికి ప్రతిబింబించాయన్నారు. ఈ నిర్మాణాల ప్రారంభం నుంచి పూర్తయ్యేలోగా వీటికి అనుమతులున్నాయో లేదో కూడా ఏ అధికారీ పరిశీలించి చర్యలు తీసుకోలేదని తెలుస్తోందన్నారు. ఏప్రిల్ 13న ఈ కోర్టు జారీ చేసిన ఆదేశాలతోనే అధికారులు కదిలారని గుర్తుచేశారు. ప్రస్తుత వాదనల్లో కూడా ఒవైసీ కాలేజీలకు అనుమతులున్నాయో లేదో ప్రభుత్వ న్యాయవాదులెవరూ చెప్పడం లేదన్నారు. ఇన్నేళ్లుగా ఇలాంటి నిర్మాణాలు కొనసాగుతున్నా చర్యలు తీసుకోకుండా తప్పు చేసిన అధికారులను గుర్తించి నివేదిక సమర్పించాలని ప్రభుత్వ శాఖలను ఆదేశించారు. విద్యార్థులను తరలించడానికి చర్యలు తీసుకోవాలనగా.. ఒవైసీ సంస్థల తరఫు న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేస్తూ పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేస్తామని, విద్యార్థులకు ఉచితంగా తామే అవకాశం కల్పిస్తామన్నారు. దీనిపై న్యాయమూర్తి మాటుగా స్పందిస్తూ.. ప్రభుత్వ విద్యాసంస్థలు కూడా ఉచితంగానే అవకాశం కల్పిస్తాయని, ఎవరైనా విద్యార్థులు బయటికి వెళ్లాలనుకుంటే సహకరించాలని ఆదేశించారు. అలాంటి విద్యార్థులకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో అవకాశం కల్పించాలని విద్యాశాఖను ఆదేశిస్తూ విచారణను జులై 3కు వాయిదా వేశారు.

# విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో బోధన ఫీజులు

**ప్రవేశాల సమయంలో ఫీజులు అడగొద్దు ● ఎస్సీ సంక్షేమశాఖ ఉత్తర్వులు**

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో బోధన ఫీజులు, ఉపకార వేతనాల మంజూరులో ప్రభుత్వం కీలక సంస్కరణలు చేసింది. 2026-27 నుంచి కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రత్యక్ష నగదు బదిలీ పథకం కింద విద్యార్థుల వ్యక్తిగత ఆధార్ ఆధారిత బ్యాంకు ఖాతాల్లో ఈ ఫీజులు జమ చేయనుంది. ఇప్పటికే ఎస్సీ విద్యార్థులకు ఈ విధానం కింద 2024-25 నుంచి ఫీజులు చెల్లిస్తోంది. ఇదే తరహాలో ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈబీసీ, దివ్యాంగుల విద్యార్థులకు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఏటా నవీకరణ కోసం దరఖాస్తు చేయాల్సిన అవసరం లేకుండా విద్యార్థుల మార్కులు, ప్రగతి ఆధారంగా ఆటోమేటిక్ రెన్యూవల్ విధానాన్ని ప్రవేశపెట్టింది. తద్వారా ఏటా దరఖాస్తు కోసం విద్యార్థులపై పడుతున్న ఆర్థిక భారం తప్పనుంది. ఈ మేరకు ఎస్సీ సంక్షేమశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ ఉత్తర్వులిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఆరు నెలలుగా కసరత్తు చేస్తున్న సంక్షేమశాఖలు 2026-27 విద్యాసంవత్సరం నుంచి అమలు చేసేందుకు వీలుగా ప్రతిపాదనలు సిద్ధం చేశాయి. ఎస్సీల బోధన ఫీజుల్లో 75 శాతం వాటా భరిస్తున్న కేంద్రం ఈ సంస్కరణలను ఇటీవల అంగీకరించింది.

### బకాయిలను ప్రభుత్వం చెల్లిస్తుంది

ప్రత్యక్ష నగదు బదిలీ వ్యవస్థకు మారినందున కళాశాలలు విద్యార్థుల నుంచి ప్రవేశాల సమయంలో ట్యూషన్, ఇతర ఫీజులు అడగకూడదని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. విద్యార్థుల బ్యాంకు ఖాతాలో జమైన తరువాత ఫీజులు చెల్లిస్తారు. 2025-26 వరకు ఉన్న బకాయిలకు సంబంధించి ఇప్పటికే టోకెన్లు జారీ అయ్యాయని, వీటిని ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు. కొత్త నిబంధనల ప్రకారం ఉపకార వేతనాలు మంజూరు చేసేందుకు ఈ-పాస్, ఐఎఫ్ఎంఐఎస్, పీఎంఎస్ పోర్టల్‌లో అవసరమైన మార్పులు చేయాలి.

## ఫీజు అడగొద్దన్న నిబంధన నిలిపివేత

**● తాజా జీవోపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు**

ఈనాడు, హైదరాబాద్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, దివ్యాంగులకు చెల్లించాల్సిన ఫీజులను వారి ఖాతాలో ప్రభుత్వం నేరుగా జమ చేశాక వసూలు చేసుకోవాలని, అంతవరకు అడ్మిషన్ల సమయంలో ఫీజు చెల్లింపునకు ఒత్తిడి తీసుకురావద్దన్న ప్రభుత్వ నిబంధనను హైకోర్టు గురువారం తప్పుపట్టింది. "ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి గడువు నేపథ్యంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో 7లోని 5వ పేరా 12వ నిబంధనను పరిశీలిస్తే ఇటీవల ఇదే హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులకు విరుద్ధంగా ఉంది. దీన్ని కోర్టు ధిక్కరణగా పరిగణించాల్సి ఉంటుంది" అని పేర్కొంది. ఫీజులు వసూలు చేయకుండా ఉండేలా ప్రభుత్వం జారీ చేసిన జీవోలను సవాలు చేస్తూ పలు ప్రైవేటు కాలేజీలు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. వాటిపై విచారించిన హైకోర్టు విద్యార్థుల నుంచి ఫీజు వసూలు చేసుకోవడానికి అనుమతిస్తూ ఏప్రిల్ 2న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పిటిషన్లపై జస్టిస్ జువ్వాడి శ్రీదేవి గురువారం మరోసారి విచారణ చేపట్టారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ప్రభుత్వం జీవోను 29న విడుదల చేసినట్లు ఉదయం తెలిసిందన్నారు. దీనిపై వివరణ తెలుసుకుని చెప్పడానికి సోమవారం వరకు గడువు కావాలని కోరగా.. మే 4వ తేదీ వరకు నిలిపివేస్తున్నట్లు న్యాయమూర్తి మధ్యంతర ఉత్తర్వులిస్తూ.. విచారణను వాయిదా వేశారు.

## 8 వేల డిగ్రీ సీట్లకు కోత

ఈనాడు, హైదరాబాద్: కనీస సౌకర్యాలు లేకుండా నడుపుతున్న ప్రైవేట్ డిగ్రీ కళాశాలలకు ఉస్మానియా విశ్వవిద్యాలయం షాక్ ఇచ్చింది. ఆ వర్సిటీ తన పరిధిలో ఈ సారి ఎనిమిది వేల డిగ్రీ సీట్లకు కోత పెట్టింది. నిబంధనలు పాటించని, వసతులు లేని 10 కళాశాలలకు అనుమతి నిరాకరించింది. నిబంధనల ప్రకారం ప్రతి మూడేళ్లకు ఒకసారి నిపుణుల కమిటీ స్వయంగా కళాశాలలను తనిఖీ చేయాలి. కానీ, 2019 తర్వాత అలా జరగలేదు. ఒకసారి మాత్రం ఆన్‌లైన్‌లో నిర్వహించారు. ఈ సారి డీన్, జాయింట్ డైరెక్టర్, సబ్జెక్టు నిపుణుడితో కూడిన బృందాలు ఓయూ పరిధిలో కళాశాలల తనిఖీలు నిర్వహిస్తున్నాయి. వర్సిటీ పరిధిలోని హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డితోపాటు ఉమ్మడి మెదక్ జిల్లాలో మొత్తం డిగ్రీ సీట్లు 1.98 లక్షలుండగా.. 'దోస్త్' కళాశాలల్లో 1.54 లక్షలున్నాయి. తనిఖీల నేపథ్యంలో ఇప్పుడు దోస్త్ కళాశాలల్లో సీట్ల సంఖ్య 1,45,964కు తగ్గింది. అంటే 8,036 సీట్లు తగ్గాయి.

దోస్త్ వెబ్ ఆప్షన్లు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. గురువారం వరకు 47,036 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా.. వారిలో 38,700 మంది ఫీజు చెల్లించారు. అందులోనూ 27,480 మంది దరఖాస్తులను నింపారని.. తొలిరోజు 3,804 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారని ఉన్నత విద్యామండలి ఛైర్మన్, దోస్త్ కన్వీనర్ బాలకిష్టారెడ్డి తెలిపారు.

శుక్రవారం | హైదరాబాద్
01.05.2026
www.v6velugu.com
వెలుగు

### ఫీజు రీయింబర్స్‌మెంట్

# ఇక స్టూడెంట్ల అకౌంట్లకే

## వచ్చే విద్యా సంవత్సరం నుంచి కొత్త విధానం

- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- ఇప్పటికే ఎస్సీ స్టూడెంట్లకు అమలు
- ఇక ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ, దివ్యాంగ విద్యార్థులకూ వర్తింపు
- అడ్మిషన్ల టైంలో ఫీజుల కోసం వేధించొద్దని కాలేజీలకు ఆదేశం



**హైదరాబాద్, వెలుగు:** విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ అందజేతలో రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఇప్పటి వరకు కాలేజీల అకౌంట్లలో జమ అవుతున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు.. ఇకపై నేరుగా విద్యార్థుల బ్యాంక్ ఖాతాల్లో జమ కానున్నాయి. వచ్చే విద్యాసంవత్సరం (2026-27) నుంచి ఈ కొత్త విధానం అమల్లోకి రానున్నది.

మిగతా 2లో

# ..ఇక స్టూడెంట్ల అకౌంట్లకే

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే ఎస్సీ విద్యార్థులకు దీన్ని అమలు చేస్తుండగా, ఇక నుంచి ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ, దివ్యాంగ విద్యార్థులందరికీ డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) పద్ధతిలో ఫండ్స్ రిలీజ్ కానున్నాయి. ఈ మేరకు తాజాగా వెల్ఫేర్ స్పెషల్ సీఎస్ సబ్యసాచి ఘోష్ ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్రంలో స్కాలర్ షిప్‌లు, ఫీజు రీయింబర్స్ మెంట్ స్కీమ్ కింద మొత్తం 12.4 లక్షల మంది అప్లై చేస్తుంటారు. వీరికి ఏటా రూ.2,500 కోట్ల వరకూ అవసరం అవుతుంది. అయితే, ఇప్పటివరకూ టీజీపీఎస్సీ నిర్ణయించిన ఫీజులను వివిధ కేటగిరిల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ రూపంలో ప్రభుత్వం కాలేజీల ఖాతాల్లో జమ చేస్తున్నది. అయితే, కేంద్ర ప్రభుత్వం గైడ్ లైన్స్‌కు అనుగుణంగా 2024 సెప్టెంబర్ నుంచే ఎస్సీ విద్యార్థుల మొత్తాన్ని నేరుగా ఆయా విద్యార్థుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తోంది. అయితే, ఇదే విధానాన్ని 2026-27నుంచి అన్ని శాఖల్లోనూ అమలు చేయాలని సర్కారు నిర్ణయించింది. అయితే, ప్రస్తుతం చదువుతున్న వారు, 2025-26 విద్యా సంవత్సరం వరకు అడ్మిషన్ పొందిన విద్యార్థులకు పాత పద్ధతిలోనే కాలేజీలకే నిధులు చెల్లిస్తారు. పాత బకాయిల విషయంలో ఎలాంటి గందరగోళం లేదని, ప్రస్తుతం ఉన్న వ్యవస్థే కొనసాగుతుందని ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది.

**అడ్మిషన్ల సమయంలో ఫీజులు వసూలు చేయొద్దు..**

ఫీజు రీయింబర్స్‌మెంట్ నేరుగా విద్యార్థుల అకౌంట్లోకి వస్తుంది కనుక, అడ్మిషన్ల సమయంలో కాలేజీలు విద్యార్థులను ఫీజు చెల్లించాలని వేధించకూడదని



సర్కారు స్పష్టం చేసింది. ప్రభుత్వం విద్యార్థుల అకౌంట్లో నిధులు జమ చేసిన తర్వాత, విద్యార్థులే ఆ ఫీజును కాలేజీకి చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ ప్రభుత్వం డబ్బులు వేయకపోతే, ఆ బాధ్యత ప్రభుత్వం మీదనే ఉంటుందని, విద్యార్థులను అడ్మిషన్ల దగ్గర ఆపకూడదని నిబంధన విధించారు.

**ఆధార్ కీలకం..**

కొత్త విధానం ప్రకారం స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందాలంటే విద్యార్థులకు ఆధార్ గుర్తింపు తప్పనిసరి. విద్యార్థి పేరు మీద ఉన్న ఆధార్ సీడెడ్ బ్యాంక్ ఖాతాకే ప్రభుత్వం నిధులను సర్దుబాటు చేస్తుంది. రిజిస్ట్రేషన్ సమయంలో విద్యార్థులు తమ ఆధార్ వివరాలను ఈకేవైసీ ద్వారా ధృవీకరించుకోవాలి. టెన్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డులోని వివరాల్లో ఏవైనా తేడాలుంటే వెంటనే సరిచేసుకోవాలని సర్కారు సూచించింది. విద్యార్థులు ఈ పాస్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకునేటప్పుడు బయోమెట్రిక్ అథెంటికేషన్ పూర్తి చేయడం తప్పనిసరి చేసింది. కేవలం ఆధార్ లింక్ అయిన బ్యాంక్ అకౌంట్ వివరాలను మాత్రమే ఇవ్వాలని సర్కారు స్పష్టం చేసింది.

**అటెండెన్స్ ఉంటేనే ఫీజులు..**

స్టూడెంట్ల చదువుపై పర్యవేక్షణ పెంచేందుకు ప్రభుత్వం 'పెర్ఫార్మెన్స్ అండ్ ప్రోగ్రెస్' మాడ్యూల్‌ను తీసుకొస్తోంది. ప్రతి కాలేజీలో ఆధార్ ఆధారిత హాజరు విధానాన్ని అమల్లోకి తెస్తారు. ఈ హాజరు డేటాను నేరుగా ఈ పాస్ పోర్టల్‌కు లింక్ చేస్తారు. విద్యార్థులు క్లాసుల హాజరు శాతం, వారి అకడమిక్ ప్రోగ్రెస్ ఆధారంగానే స్కాలర్‌షిప్ నిధులను విడతల వారీగా విడుదల చేస్తారు. ఇందుకోసం ప్రతి కాలేజీలో ఒక 'నోడల్ ఆఫీసర్'ను నియమించి, విద్యార్థులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియలో సాయం చేయాలని సర్కారు ఆదేశించింది.

**ఇక డిజిటల్ వెరిఫికేషన్..**

వెరిఫికేషన్ ప్రక్రియను సులభతరం చేసేందుకు 'డిజిటల్ వెరిఫికేషన్'కు ప్రాధాన్యత ఇస్తున్నారు. విద్యార్థులు ఇకపై సర్టిఫికెట్ల ఫిజికల్ కాపీలను కాలేజీల్లో సమర్పించాల్సిన అవసరం లేదు. యూనివర్సిటీలు, విద్యా సంస్థల డేటాను ఏపీఐ ద్వారా నేరుగా ఈ పాస్ వెబ్‌సైట్ పొందుపరుస్తుంది. కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలు కూడా ఆధార్‌తో అనుసంధానమై ఉన్నందున ఆన్‌లైన్ వెరిఫికేషన్ సులభతరం కానుంది. ఈ కొత్త మార్పులపై జిల్లా కలెక్టర్లు, సంక్షేమ అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించాలని సర్కారు ఆదేశించింది.

శుక్రవారం । 1 । మే । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# విద్యార్థి ఖాతాకే ఫీజు!



## 'రీయింబర్స్‌మెంట్'లో కీలక మార్పు

- ఇప్పటివరకు కాలేజీల ఖాతాల్లో డబ్బు జమ చేస్తున్న ప్రభుత్వం
- ఇకపై అర్హులైన విద్యార్థులకు డీబీటీ పద్ధతిలో ఫీజు మొత్తం చెల్లింపు
- తమ బ్యాంకు ఖాతాల్లోకి వచ్చిన డబ్బును కాలేజీలకు విద్యార్థులు చెల్లించేలా నిబంధన
- ఆధార్ ఆధారిత హాజరు వ్యవస్థ తప్పనిసరిగా అమలు
- మార్గదర్శకాలతో ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- 2026-27 విద్యా సంవత్సరం నుంచి కొత్త విధానం
- పేదలు ఉన్నత చదువులకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన వైఎస్

సాక్షి, హైదరాబాద్: పోస్టు మెట్రిక్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంలో కీలక మార్పు చోటు చేసుకుంది. ఇప్పటివరకు కాలేజీల బ్యాంకు ఖాతాల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని జమ చేస్తున్న ప్రభుత్వం.. ఇకపై ఆధార్ పేమెంట్ బ్రిడ్జ్ సిస్టమ్(ఏపీబీఎస్) ద్వారా నేరుగా విద్యార్థి వ్యక్తిగత బ్యాంకు ఖాతాకే డీబీటీ (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్) విధానంలో ఫీజు మొత్తాన్ని బదిలీ చేయనుంది. వాస్తవానికి 2024–25 విద్యా సంవత్సరం నుంచే ఎస్సీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేర డీబీటీ పద్ధతిలోనే ఫీజును చెల్లిస్తుండగా..తాజాగా ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీ, వికలాంగ విద్యార్థులకు కూడా డీబీటీ పద్ధతిలోనే ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయనుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ ఉత్తర్వులు (జీఓఎంఎస నం.7) జారీ చేశారు. కొత్త విధానాన్ని 2026–27 విద్యా సంవత్సరం నుంచి అమలు

మిగతా 3వ పేజీలో ▶

### ఆటోమేటిక్ రెన్యువల్..

- ఆధార్ లింక్ చేసిన విద్యార్థి బ్యాంక్ ఖాతాకే స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తం ఏపీబీఎస్ ద్వారా డీబీటీ పద్ధతిలో జమ చేయాలి.
- దరఖాస్తు సమయంలో ఆధార్ వివరాలు ఈకేవైసీ ద్వారా ధ్రువీకరించాలి. ఏదైనా లోపం ఉంటే విద్యార్థి సరిచేయాలి.
- ఈపాస్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ కోసం బయోమెట్రిక్ ధ్రువీకరణ తప్పనిసరి. ఆధార్ లింక్ చేసిన బ్యాంక్ ఖాతా మాత్రమే సమర్పించాలి.
- బ్యాంక్ ఖాతా వివరాలు ఎన్‌పీసీఐ ద్వారా ధ్రువీకరించాలి. లోపాలుంటే వెంటనే సరిచేయాలి.
- కులం, ఆదాయం, నివాస ధ్రువపత్రాలు మీసేవ ద్వారా ఆధార్‌తో లింక్ చేయాలి.
- రెన్యువల్ అప్లికేషన్లు ఆటోమేటిక్‌గా కొనసాగుతాయి. కాలేజీలు ధ్రువీకరించి జిల్లా అధికారులకు పంపాలి.

## విద్యార్థుల నుంచి ఫీజు వసూలు చేసుకోవచ్చు

ఇంజనీరింగ్ కాలేజీలకు హైకోర్టు అనుమతి

3లో

మొదటి పేజీ తరువాయి

చేస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థి ఖాతాకే ఫీజు!

### పేద విద్యార్థులకు వైఎస్ భరోసా..

పేదరికం కారణంగా విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం కాకూడదనే ఉద్దేశంతో 2008లో అప్పటి సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టారు. అయితే విద్యార్థికి ఇచ్చే మొత్తాన్ని కాలేజీ బ్యాంకు ఖాతాలో జమ చేసేలా అప్పట్లో అధికారులు మార్గదర్శకాలు జారీ చేశారు. తద్వారా కాలేజీ యాజమాన్యాల నుంచి విద్యార్థులపై ఎలాంటి ఒత్తిడి పడకుండా చూడాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా ఈ నిబంధన విధించారు. అంతేకాకుండా ఫీజుల విషయంలో కాలేజీల యాజమాన్యాలు ప్రభుత్వ అజమాయిషీలో ఉంటాయని భావించారు.

### విద్యార్థి ఖాతాలోనే వేయాలన్న కేంద్రం

కాలక్రమంలో కేంద్ర ప్రభుత్వం ఈ నిబంధనను తొలగించాలని, విద్యార్థి ఖాతాలోనే ఫీజును జమ చేయాలని సూచించింది. అప్పుడే తమ వాటా నిధులు వాటా విడుదల చేస్తామనే మెలిక పెట్టింది. కానీ గత ప్రభుత్వం ఈ నిబంధనకు ఒప్పుకోలేదు. దీంతో దాదాపు 4 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన గ్రాంట్ నిలిచిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వ వాటాను వినియోగించుకోవాలనే ఉద్దేశంతో తొలుత ఎస్సీ విద్యార్థులకు డీబీటీ పద్ధతిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయాలనే నిర్ణయం తీసుకుంది. మరోవైపు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం పలు కాలేజీలు హైకోర్టును ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం కింద ఇచ్చే మొత్తాన్ని నేరుగా విద్యార్థులకే ఇచ్చేలా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మార్గదర్శకాలు విడుదల చేసింది.

### ప్రతి కాలేజీలో ప్రత్యేక నోడల్ అధికారి

- విద్యార్థుల ప్రోగ్రెస్ ట్రాకింగ్ కోసం ఈపాస్‌లో ప్రత్యేక మాడ్యూల్ రూపొందించాలి.
- స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం కోసం ప్రతి కాలేజీలో ఒక నోడల్ అధికారిని నియమించాలి.
- ఆధార్ ఆధారిత హాజరు వ్యవస్థను తప్పనిసరిగా అమలు చేయాలి.
- ఆన్‌లైన్ దరఖాస్తు తర్వాత విద్యార్థులు హార్డ్ కాపీలు ఇవ్వాల్సిన అవసరం లేదు. డాక్యుమెంట్లు డిజిటల్‌గా అప్‌లోడ్ చేయాలి.

### ఫీజుల చెల్లింపుపై అస్పష్టత

ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం నిబంధనల్లో మార్పులతో ఇకపై విద్యార్థి తాను చదువుతున్న కోర్సు ఫీజును నేరుగా చెల్లించాల్సి ఉంటుంది. డీబీటీ పద్ధతిలో విద్యార్థి ఖాతాకు ఫీజు మొత్తం జమ అయిన తర్వాత.. ఆ మొత్తాన్ని కాలేజీలో చెల్లించాలని ప్రభుత్వం సూచించింది. అయితే ఈ విషయంలో కాలేజీల యాజమాన్యాలు ఎలాంటి ఒత్తిడి చేయొద్దని స్పష్టం చేసింది. అయితే ఫీజు డబ్బులను ప్రభుత్వం ఎప్పటిలోగా విద్యార్థి ఖాతాకు జమ చేస్తుందో అనే అంశంపై స్పష్టత లేదు. వాస్తవానికి కోర్సు ప్రారంభ సమయంలోనే కాలేజీలు ఫీజులు వసూలు చేస్తున్నాయి. ప్రభుత్వం నుంచి ఫీజు అందిన తర్వాత చెల్లిస్తానంటే యాజమాన్యం అనుమతించే పరిస్థితి ఉంటుందా? అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. తాజా మార్పులు విద్యార్థిని గురి చేస్తాయా అనే ఆందోళన వ్యక్తమవుతోంది.

### బకాయిల చెల్లింపు పాత విధానంలోనే..

- జిల్లా సంక్షేమ అధికారి డిజిటల్ వెరిఫికేషన్ తర్వాత స్కాలర్‌షిప్ మంజూరు చేస్తారు.
- డీబీటీ అమలు కారణంగా అడ్మిషన్ సమయంలో కాలేజీలు ఫీజులు డిమాండ్ చేయకూడదు. విద్యార్థి డీబీటీ పద్ధతిలో వచ్చిన డబ్బుతో ఫీజు చెల్లించాలి.
- ఈ మార్గదర్శకాలు 2026–27 విద్యా సంవత్సరం నుంచి కొత్తగా అడ్మిషన్ పొందిన వారికి వర్తిస్తాయి.
- 2025–26 వరకు ఉన్న బకాయిలు పాత విధానంలోనే చెల్లిస్తారు.
- సంబంధిత సంక్షేమ శాఖల కమిషనర్లు, ఇతర ఉన్నతాధికారులు ఈపాస్, ఐఎఫ్‌ఎంఐఎస్, పీఎఫ్ఎంఎస్ వ్యవస్థల్లో అవసరమైన మార్పులు చేయాలి.

మన తెలంగాణ
ఆదివారం 31, మే 2026
www.manatelangana.news




# ఎడ్‌సెట్‌లో 96.95 శాతం ఉత్తీర్ణత

● ఫలితాలు విడుదల చేసిన ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

మన తెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలో బ్యాచ్‌లర్ ఆఫ్ ఎడ్యుకేషన్(బి.ఇడి) కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన టిజి ఎడ్‌సెట్‌లో 28,446 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బి.ఇడి కోర్సుల్లో ప్రవేశాలకు ఈనెల 12వ తేదీన ఆన్‌లైన్ విధానంలో నిర్వహించిన ఎడ్‌సెట్ పరీక్షకు 35,600 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 29,342 మంది హాజరయ్యారు. అందులో 28,446 మంది(96.95 శాతం) ఉత్తీర్ణత సాధించారు. కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కె.ప్రతాప్‌రెడ్డి, ఎడ్‌సెట్ కన్వీనర్ బి.వెంకట్రామిరెడ్డిలతో కలిసి రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి శనివారం ఎడ్‌సెట్ 2026 ఫలితాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్లు ఇటికాల పురుషోత్తం, ఎస్‌కె మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఏడాది 196 బి.ఇడి కాలేజీల్లో సుమారు 17,350 సీట్లు అందుబాటులో ఉండగా, అందులో 13,278 సీట్లు కన్వీనర్ కోటా కింద ఉన్నాయన్నారు. గత ఏడాది 7,469 బి.ఇడి సీట్ల భర్తీ అయ్యాయని చెప్పారు.

## టాప్ టెన్ ర్యాంకర్లు వీరే..

1. బానోతు అజిత్ సాయి కృష్ణ (భద్రాచలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా)
2. పోతుగంటి తరుణ్‌కుమార్ (సూర్యాపేట)
3. నిరటి ఉదయ్‌కుమార్‌రెడ్డి (మహబూబ్‌నగర్)
4. గర్రెపెల్లి శరత్ చంద్ర (బోయిన్‌పల్లి)
5. రుద్రాంగి ప్రణయ్ (డిచ్‌పల్లి, నిజామాబాద్)
6. యడవల్లి వెంకట సాయికృష్ణ చరణ్‌సాయి (పిడుగురాళ్ల, ఏపి)
7. అల్లాడి ఆదర్శ్ కృష్ణ (వనస్థలిపురం)
8. అడ్డుల శ్రీకృష్ణ రెడ్డి (హస్తినాపురం, రంగారెడ్డి)
9. మహ్మద్ ఒమర్‌ముజాహిద్ (మహబూబ్‌నగర్)
10. పర్వంది అభిరామ చారు దత్త (గజ్వేల్)

# రెండో విడతలో 52వేల డిగ్రీ సీట్ల కేటాయింపు

మన తెలంగాణ/హైదరాబాద్: డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్, తెలంగాణ(దోస్త్) రెండో విడత కౌన్సెలింగ్‌లో 52,302 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించారు. రెండో విడతలో సీట్లు పొందిన వారిలో 31,445 మంది విద్యార్థులు మొదటి ప్రాధాన్యత ద్వారా సీట్లు పొందగా, 20,857 మంది రెండో ప్రాధాన్యత ద్వారా సీట్లు పొందారు. ఈ మేరకు శనివారం దోస్త్ రెండో విడత సీట్ల కేటాయింపు వివరాలను ఉన్నత విద్యామండలి చైర్మన్, దోస్త్ కన్వీనర్ వి.బాలకిష్టారెడ్డి వెల్లడించారు. దోస్త్ ద్వారా డిగ్రీ సీట్లు పొందిన విద్యార్థులు తప్పనిసరిగా జూన్ 5 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. లేనిపక్షంలో కేటాయించిన సీటు రద్దవుతుంది. మొదటి విడతలో సీటు పొంది ఆన్‌లైన్ రిపోర్టింగ్ చేసిన విద్యార్థి రెండో విడతలో సవరించిన వెబ్ ఆప్షన్ల ద్వారా మళ్లీ సీటు పొందితే కూడా ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. రెండో విడతలో సీటు పొందితే మొదటి విడతలో కేటాయించిన సీటును కోల్పోతారు. మే31 నుంచే మూడో విడత కౌన్సెలింగ్ ప్రారంభం కానుండగా వెబ్ ఆప్షన్లకు జూన్ 16 వరకు అవకాశం కల్పించారు. 20న మూడో విడత సీట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు.

నవతెలంగాణ
ఆదివారం 31 మే 2026




# ఎడ్ సెట్ 2026 ఫలితాలు విడుదల

## 96.95 శాతం ఉత్తీర్ణత

## మొదటి ర్యాంకర్ బానోత్ అజిత్ సాయి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ఎడ్‌సెట్ ఫలితాలు (టీజీ ఎడ్ సెట్ 2026s) విడుదలయ్యాయి. శనివారం హైదరాబాద్ లో ఉన్నత విద్యా మండలి చైర్మెన్ బాలకిష్టారెడ్డి, కాకతీయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి ఈ ఫలితాలను వెల్లడించారు. ఎడ్‌సెట్ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 35,600 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 29,342 మంది హాజరయ్యారు. వీరిలో 28,446 మంది (96.95 శాతం) అభ్యర్థులు 17లో

# ఎడ్ సెట్ 2026 ఫలితాలు విడుదల

(మొదటిపేజీ తరువాయి)

అర్హత సాధించారు. కొత్తగూడెంకు చెందిన 124.651311 మార్కులతో బానోత్ అజిత్ సాయి ఎడ్‌సెట్‌లో మొదటి ర్యాంకు సాధించారు. మొదటి 10 ర్యాంకులను అబ్బాయిలే కైవసం చేసుకున్నారు. ఫలితాల్లో పురుషుల ఉత్తీర్ణత శాతం 98.85 శాతం (హాజరైన 4,858 మందిలో 4,802 మంది క్వాలిఫై) కాగా, మహిళలు 96.57 శాతం (హాజరైన 24,482 మందిలో 23,642 మంది క్వాలిఫై) ఉత్తీర్ణత సాధించారు. అలాగే పరీక్షకు హాజరైన ఇద్దరు ట్రాన్స్‌జెండర్లు కూడా క్వాలిఫై అయ్యారు.

ఎస్సీ, ఎస్టీ క్యాటగిరీలో పురుషులు, మహిళలతో పాటు బీసీ-సీ క్యాటగిరీలో పురుషులు వంద శాతం ఉత్తీర్ణులయ్యారు. మైనారిటీల్లో సిక్కులు, ఇతర మైనారిటీలు వంద శాతం ఉత్తీర్ణులయ్యారు. స్థానికుల్లో (తెలంగాణ రాష్ట్రం నుంచి) 96.93 శాతం ఉత్తీర్ణులు కాగా, అన్ రిజర్వ్‌డ్ క్యాటగిరీలో 97.90 శాతం అర్హత సాధించారు. మే 12న రాష్ట్రవ్యాప్తంగా 16 ప్రాంతీయ కేంద్రాల పరిధిలోని 59 పరీక్షా కేంద్రాల్లో ఆన్‌లైన్ విధానంలో రెండు సెషన్లలో ఈ ప్రవేశ పరీక్ష జరిగింది. ఫిబ్రవరి 20న ఈ పరీక్ష నోటిఫికేషన్ విడుదలవగా మే 15న ప్రిలిమినరీ కీని అందుబాటులో ఉంచి మే 17 వరకు అభ్యంతరాలను స్వీకరించారు. అనంతరం నిపుణుల కమిటీ ఆమోదంతో ఫైనల్ కీ ఆధారంగా శనివారం తుది ఫలితాలను విడుదల చేశారు. అభ్యర్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ ద్వారా చూసుకోవచ్చని అధికారులు తెలిపారు.

ఆంధ్రజ్యోతి
హైదరాబాద్ • ఆదివారం 31 మే 2026

# ఎడ్‌సెట్ ఫలితాలు విడుదల

- 96.95% ఉత్తీర్ణత.. అమ్మాయిల్లో 23,642 మంది అర్హత
- భద్రాద్రి కొత్తగూడెం వాసికి స్టేట్ ఫస్ట్ ర్యాంకు

హైదరాబాద్/కేయూ క్యాంపస్, మే 30(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఎడ్‌సెట్-2026 ఫలితాలను శనివారం ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. బాలకిష్టారెడ్డి విడుదల చేశారు. అబ్బాయిల్లో 4802 మంది, అమ్మాయిల్లో 23,642 మంది అర్హత సాధించారు. మొత్తంగా 96.95 మంది ఉత్తీర్ణత సాధించారు. కొత్తగూడెం జిల్లా ఆదర్శనగర్‌కాలనీకి చెందిన బానోతు అజిత్ సాయి కృష్ణ 124.65 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించారు. సూర్యాపేట శ్రీనివాసనగర్ కాలనీకి చెందిన పోతుగంటి తరుణ్‌కుమార్ 122.81 రెండో ర్యాంకు, మహబుబ్‌నగర్ జిల్లా క్రిష్టియన్‌పల్లి అయోధ్య నగర్‌కాలనీకి చెందిన నీరటి ఉదయ్‌కుమార్‌రెడ్డి 122 మార్కులతో మూడో ర్యాంకు సాధించారు. ఈ కార్యక్రమంలో ఎడ్‌సెట్-2026_చైర్మన్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి, కన్వీనర్ ప్రొఫెసర్ బైరు వెంకట్రామ్‌రెడ్డి పాల్గొన్నారు. కాగా, ఓపెన్ ఇంటర్, పదో తరగతి ఫలితాలు శనివారం విడుదల అయ్యాయి. ఓపెన్‌టెన్త్ పరీక్షలకు 36,863మంది హాజ రు కాగా.. 26,542 మంది ఉత్తీర్ణుల య్యారు. ఇంటర్ పరీక్షలను 54,679 మంది రాయగా.. 37,562 మంది పాస య్యారు. టెన్త్‌లో 72%, ఇంటర్‌లో 68.70% ఉత్తీర్ణత సాధించారు. ఫలితాలను [illegible] సైట్‌లో చూసుకోవచ్చు.

ఆదివారం | హైదరాబాద్
31.05.2026
www.v6velugu.com
ప్రభాత
వెలుగు



# టీజీ ఎడ్‌సెట్‌లో 96.95% క్వాలిఫై

- ఫలితాలు రిలీజ్ చేసిన టీజీసీహెచ్ఈ చైర్మన్

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని బీఈడీ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన టీజీ ఎడ్‌సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. పరీక్ష రాసిన వారిలో 96.95% మంది క్వాలిఫై అయ్యారు. శనివారం హైదరాబాద్‌లో కేయూ వీసీ ప్రతాప్ రెడ్డితో కలిసి టీజీసీహెచ్ఈ చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి ఫలితాలను రిలీజ్ చేశారు. ఎడ్‌సెట్‌కు 35,600 మంది రిజిస్టర్ చేసుకోగా, 29,342 మంది పరీక్షకు హాజరయ్యారు. దీనిలో 28,446 మంది క్వాలిఫై అయ్యారు. అయితే, పరీక్ష రాసిన 24.482 మంది మహిళల్లో 23,642 మంది (96.57%) క్వాలిఫై అయ్యారు. అబ్బాయిలు 4,858 మంది పరీక్ష రాయగా, 4,802 మంది (98.85%) అర్హత సాధించారు. ఇద్దరు ట్రాన్స్‌జెండర్లు పరీక్షకు హాజరుకాగా, ఇద్దరూ పాసయ్యారు. ఎస్టీ కేటగిరీలో పరీక్ష రాసిన 3,364 మంది, ఎస్సీ కేటగిరీలో రాసిన 5,709 మంది క్వాలిఫై అయ్యారు. ఓసీ విభాగంలో 2,829 మంది హాజరుకాగా 2,744 మంది (96.99%), పీహెచ్ కేటగిరీలో మొత్తం 246 మంది పీహెచ్ అభ్యర్థులు పరీక్ష రాయగా, 229 మంది (93.1%) అర్హత సాధించారు. ఈ సందర్భంగా బాలకిష్టారెడ్డి, ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... గతేడాది రాష్ట్రంలో 196 బీఈడీ కాలేజీలు ఉండగా, 17,300 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ ఏడాది ఇంకా వర్సిటీ తనిఖీలు పూర్తి కాలేదని చెప్పారు. మరో రెండు వారాల్లో అడ్మిషన్ రిలీజ్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ వైస్ చైర్మన్లు పురుషోత్తం, మహమూద్, కౌన్సిల్ సెక్రటరీ శ్రీరామ్ వెంకటేశ్, ఎడ్‌సెట్ కన్వీనర్ వెంకటరామిరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దోస్త్ ఫేజ్-2లో 52,302 మందికి సీట్లు

- జూన్ 5 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్‌కు గడువు
- తక్కువ వెబ్ ఆప్షన్లు ఇచ్చిన 8,137 మందికి సీట్లు అలాట్ కాలే
- నేటి నుంచి మూడో విడత రిజిస్ట్రేషన్లు



**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం చేపట్టిన దోస్త్ రెండో విడత సీట్ల కేటాయింపు ప్రక్రియ ముగిసింది. మొత్తం 52,302 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించారు. ఇందులో మొదటి విడతలో సీటు వచ్చి, మెరుగైన ఆప్షన్ల కోసం వెళ్లిన వారు 7,737 మంది ఉండగా.. నేరుగా ఫేజ్-2లో సీటు పొందిన వారు 44,565 మంది ఉన్నారు. సీట్లు పొందిన అభ్యర్థుల రిజిస్టర్డ్ మొబైల్ నంబర్లకు ఎస్ఎంఎస్ పంపామని, వెబ్‌సైట్ లోనూ వివరాలు చూసుకోవచ్చని హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్, దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తెలిపారు. తక్కువ వెబ్ ఆప్షన్లు ఇచ్చిన 8,137 మందికి సీట్లు అలాట్ కాలేదు. అయితే, సీట్లు పొందిన వారిలో ఫస్ట్ ఆప్షన్‌కు సంబంధించిన వారే 31,445 మంది ఉన్నారు.

**రీయింబర్స్‌మెంట్‌కు అర్హత లేకుంటే ఫీజు**

సీట్లు పొందిన విద్యార్థులు జూన్ 5వ తేదీ లోపు ఆన్‌లైన్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని కన్వీనర్ తెలిపారు. సర్కారు, వర్సిటీ డిగ్రీ కాలేజీల్లో సీటు వచ్చి, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హత ఉన్న విద్యార్థులు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ప్రైవేట్ కాలేజీల్లో సీటు వచ్చి, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హత ఉన్న విద్యార్థులు రూ.500 ఫీజు, ప్రభుత్వ, వర్సిటీ, ప్రైవేట్ కాలేజీల్లో సీటు వచ్చి, రీయింబర్స్‌మెంట్‌కు అర్హత లేనివారు రూ.1,000 ఫీజు ఆన్‌లైన్‌లో చెల్లించాలని సూచించారు. గడువులోగా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయకుంటే సీటు రద్దవుతుందని పేర్కొన్నారు.

**జూన్16 వరకు ఫేజ్–3**

డిగ్రీ ప్రవేశాలకు సంబంధించి దోస్త్ మూడో విడత రిజిస్ట్రేషన్లు, వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ఆదివారం నుంచి ప్రారంభమై జూన్ 16 వరకు కొనసాగనుంది. ఆప్షన్లు ఇచ్చిన విద్యార్థులకు 20న సీట్ల అలాట్‌మెంట్ ఉంటుంది. మూడు విడతల్లో సీట్లు పొందిన విద్యార్థులందరూ 20 నుంచి 27 మధ్య తమకు కేటాయించిన కాలేజీలకు వెళ్లి నేరుగా రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. లేదంటే ఆన్‌లైన్‌లో రిపోర్ట్ చేసిన సీటు కూడా రద్దవుతుంది.

**కోర్సుల వారీగా సీట్ల కేటాయింపు వివరాలు..**

కామర్స్‌లో 21,431, ఫిజికల్ సైన్సెస్‌లో 15,245, లైఫ్ సైన్సెస్‌లో 9,664, ఆర్ట్స్‌లో 5,955, ఇతర కోర్సుల్లో ఏడుగురికి.. మొత్తం 52,302 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించారు.

నమస్తే తెలంగాణ

హైదరాబాద్, ఆదివారం 31 మే 2026

# టాపర్లంతా అబ్బాయిలే!

**ఎడ్‌సెట్ ఫలితాల విడుదల ● తొలి పది ర్యాంకులు వారివే ● ఈ ఏడాది 96.95% ఉత్తీర్ణత**

హైదరాబాద్, మే 30 (నమస్తే తెలంగాణ): రెండేండ్ల బీఈడీ కోర్సులో ప్రవేశాలకు నిర్వహించిన టీజీ ఎడ్‌సెట్ ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. ఈసారి ఫలితాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకున్నది. ఎడ్‌సెట్‌లో తొలి పది ర్యాంకులు అబ్బాయిలే దక్కించుకున్నారు. టాప్ -10 ర్యాంకులు ప్రకటించగా, మొత్తం ర్యాంకులు అబ్బాయిలే దక్కించుకోవడం గమనార్హం. ప్రతిసారి అమ్మాయిల హవా సాగుతుండగా, ఈసారి మొత్తం ర్యాంకులు అబ్బాయిలే కైవసం చేసుకున్నారు. ఈసారి 96.95% ఉత్తీర్ణత నమోదయ్యింది. ర్యాంకర్ల పరంగానే కాకుండా, ఫలితాల్లోనూ అబ్బాయిలే సత్తాచాటారు. అబ్బాయిలు 98.85% క్వాలిఫై కాగా, అమ్మాయిలు 96.57% క్వాలిఫై అయ్యారు. మాసబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో మండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి, కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి ఫలితాలు విడుదల చేశారు. ర్యాంకర్ల వివరాలు మీడియాకు వెల్లడించారు.

| ఫలితాల వివరాలు | అబ్బాయిలు | అమ్మాయిలు | ట్రాన్స్‌జెండర్లు | మొత్తం |
|---|---|---|---|---|
| దరఖాస్తు చేసుకున్నవారు | 6,155 | 29,441 | 4 | 35,600 |
| పరీక్షకు హాజరైన వారు | 4,858 | 24,482 | 2 | 29,342 |
| క్వాలిఫై అయిన వారు | 4,802 | 23,642 | 2 | 28,446 |
| క్వాలిఫై అయిన వారి శాతం | 98.85 | 96.57 | 100 | 96.95 |

**టాప్ - 10 ర్యాంకర్లు వీరే..**

| ర్యాంకు | పేరు | జిల్లా |
|---|---|---|
| 1 | బానోతు అజిత్ సాయికృష్ణ | భద్రాద్రి కొత్తగూడెం |
| 2 | పోతుగంటి తరుణ్‌కుమార్ | సూర్యాపేట |
| 3 | నీరటి ఉదయ్‌కుమార్‌రెడ్డి | మహబూబ్‌నగర్ |
| 4 | గర్రెపల్లి శరత్‌చందర్ | హైదరాబాద్ |
| 5 | రుద్రంగి ప్రణయ్ | నిజామాబాద్ |
| 6 | వైపీఎస్ చరణ్‌సాయి | పల్నాడు (ఏపీ) |
| 7 | అల్లాడి ఆదర్శ్‌క్రిష్ణ | హైదరాబాద్ |
| 8 | ఏ శ్రీకృష్ణారెడ్డి | రంగారెడ్డి |
| 9 | ఎండీ ఉమర్ ముజాహిద్ | మహబూబ్‌నగర్ |
| 10 | పీ అభిరామ చారుదత్త | సిద్దిపేట |

# డిగ్రీలో మరో 52వేల మందికి సీట్లు

హైదరాబాద్, మే 30 (నమస్తే తెలంగాణ): డిగ్రీ ఫస్ట్ ఇయర్‌లో మరో 52,302 సీట్లు భర్తీ అయ్యాయి. మొదటి విడతలో 39,101 సీట్లు భర్తీ కాగా, రెండో విడతలో 52వేల సీట్లు నిండాయి. డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) రెండో విడత సీట్లను శనివారం కేటాయించారు. రెండో విడతలో 60,439 మంది వెబ్ ఆప్షన్లు ఎంచుకోగా, 52వేల మందికి పైగా సీట్లు దక్కించుకున్నట్టు దోస్త్ కన్వీనర్, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన తెలిపారు. వెబ్ ఆప్షన్లు ఎంచుకున్నా 8,137 మంది విద్యార్థులు సీట్లు దక్కించుకోలేదని తెలిపారు. వీరు తక్కువ వెబ్ ఆప్షన్లు ఎంచుకున్నందున సీట్లు దక్కించుకోలేకపోయారని వెల్లడించారు. సీట్లు పొందిన వారు జూన్ 5లోపు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సూచించారు.

ఈనాడు
ఆదివారం మే 31, 2026

# ఆర్జీయూకేటీలో 84% సీట్లు అమ్మాయిలకే

బాసర(ముథోల్), న్యూస్‌టుడే: బాసర, మహబూబ్‌నగర్ ఆర్జీయూకేటీలలోని మొత్తం సీట్లలో 84 శాతానికిపైగా అమ్మాయిలే దక్కించుకున్నారు. ఆ విశ్వవిద్యాలయంలో ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సులో భాగంగా పీయూసీ మొదటి సంవత్సరంలో చేరేందుకు పదోతరగతి మార్కుల ఆధారంగా ఎంపికైన విద్యార్థుల ప్రాథమిక జాబితాను శనివారం విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ గోవర్ధన్, ఓఎస్‌డీ మురళీదర్శన్‌లు సిబ్బందితో కలిసి విడుదల చేశారు. ఆర్మీ, ఎన్‌సీసీ, క్రీడా, దివ్యాంగులు కోటా మినహా ఆర్జీయూకేటీలలో 1,691(బాసర 1,510, మహబూబ్‌నగర్ 181) సీట్లకు ఎంపికైన వారి జాబితాను వెల్లడించారు. ఆర్మీ, ఎన్‌సీసీ, క్రీడా, దివ్యాంగులు తదితర ప్రత్యేక కేటగిరీ విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తయిందని, ఎంపికైన వారి జాబితాను త్వరలో ప్రకటిస్తామని చెప్పారు. ప్రాథమికంగా ఎంపికైన వారికి బాసర ఆర్జీయూకేటీ ప్రాంగణంలో జూన్ 5, 6, 8 తేదీల్లో తొలి విడత కౌన్సెలింగ్ ఉంటుందన్నారు. 1,691 సీట్లలో అమ్మాయిలు 1,431(84.6 శాతం) అబ్బాయిలు 260 మంది (15.4 శాతం) ఉన్నారు. మొత్తం సీట్లలో 85 శాతం ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారికే దక్కాయి.



ఎంపికైన విద్యార్థుల జాబితాను విడుదల చేస్తున్న ఇన్‌ఛార్జి వీసీ గోవర్ధన్, ఓఎస్‌డీ మురళీదర్శన్

- సంగారెడ్డి నుంచి 312, జగిత్యాల 126, కామారెడ్డి 99, సిద్దిపేట 99, నిజామాబాద్ 91 సీట్ల చొప్పున ఐదు జిల్లాల విద్యార్థులు 727 సీట్లు దక్కించుకున్నారు. కుమురం భీం జిల్లాకు రెండు సీట్లు రావడంతో చివరి స్థానంలో నిలిచింది. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు పదో తరగతిలో వచ్చిన మార్కులకు వెనుకబడిన సూచీలో భాగంగా 24 మార్కులు కలిపారు.

# అబ్బాయిలకే తొలి 10 ర్యాంకులు

- **ఉత్తీర్ణుల్లో 81.11 శాతం అమ్మాయిలే**
- **ఎడ్‌సెట్ ఫలితాలు విడుదల**

ఈనాడు, హైదరాబాద్: బీఈడీ ప్రవేశ పరీక్ష ఎడ్‌సెట్‌లో తొలి 10 ర్యాంకులను అబ్బాయిలు కైవసం చేసుకున్నారు. 29,342 మంది పరీక్ష రాయగా... 28,446 మంది (96.95 శాతం) ఉత్తీర్ణులయ్యారు. వీరిలో అమ్మాయిలు 81.11 శాతం ఉండడం విశేషం (దరఖాస్తు చేసిన వారిలో నలుగురు ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. వారిలో ఇద్దరు పరీక్ష రాసి ఉత్తీర్ణులయ్యారు). ఎడ్‌సెట్ ఫలితాలను శనివారం రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఛైర్మన్ వి.బాలకిష్టారెడ్డి, కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ కె.ప్రతాప్‌రెడ్డి, సెట్ కన్వీనర్ బి.వెంకట్రామ్‌రెడ్డి తదితరులు విడుదల చేశారు. రాష్ట్రంలో గతేడాది 196 బీఈడీ కళాశాలల్లో కన్వీనర్, బి కేటగిరీ కలిపి 17,850 సీట్లున్నాయని బాలకిష్టారెడ్డి చెప్పారు. ఈసారి ఇంకా తనిఖీలు పూర్తికాలేదని, త్వరలోనే కళాశాలలు, సీట్ల వివరాలను వెల్లడిస్తామని ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుతం అన్ని కళాశాలల్లో మౌలిక వసతులకు కొరత లేదని, అధ్యాపకుల సమస్యే ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాలతో... ముఖ గుర్తింపు హాజరు (ఎఫ్‌ఆర్‌ఎస్) అమలుకు సమాయత్తం అవుతున్నామన్నారు.



ఎడ్‌సెట్ సీడీ పాస్‌వర్డ్ విడుదల చేస్తున్న బాలకిష్టారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మహమూద్, వెంకట్రామ్‌రెడ్డి

కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షులు కె.పురుషోత్తం, ఎస్‌కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, ఇతర అధికారులు రామకృష్ణ, కరుణాకర్‌రెడ్డి, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

**మొదటి ఐదు ర్యాంకర్లు...**

| ర్యాంకు | మార్కులు | అభ్యర్థి | సొంతూరు |
|---|---|---|---|
| 1 | 124.65 | బానోతు అజిత్ సాయికృష్ణ | భద్రాచలం |
| 2 | 122.81 | పోతుగంటి తరుణ్‌కుమార్ | సూర్యాపేట |
| 3 | 122.58 | నీరటి ఉదయ్‌కుమార్‌రెడ్డి | మహబూబ్‌నగర్ |
| 4 | 122.15 | గర్రెపల్లి శరత్‌చంద్ర | బోయినపల్లి, హైదరాబాద్ |
| 5 | 122.01 | రుద్రంగి ప్రణవ్ | డిచ్‌పల్లి, నిజామాబాద్ |

SUNDAY 31 MAY 2026 | THE HANS INDIA | HYDERABAD

# TG EDCET 2026 RESULTS DECLARED

## 28,446 candidates qualify for BEd admissions

HANS NEWS SERVICE
HYDERABAD

THE TG Ed.CET 2026 results were officially released on Saturday by Prof. V. Balakista Reddy, Chairman of the Telangana Council of Higher Education (TGCHE), along with Prof. K. Pratap Reddy, Chairman of TG Ed.CET 2026 and the Vice Chancellor of Kakatiya University.

The entrance test, conducted by Kakatiya University, Warangal, for admission into B.Ed programmes across Telangana. The exam notification was issued on February 20, 2026, and online registrations were accepted from February 23 to April 22, with a late fee window open until April 27. Candidates were allowed to make corrections to their applications between May 2 and 4, and hall tickets were available for download from May 9.

The Computer Based Test (CBT) was held on May 12 in two sessions—10 AM to 12 PM and 2 PM to 4 PM—across 59 test centres in 16 regional locations. The preliminary answer key was released on May 15, and objections were accepted until May 17. The final results were processed using the approved final key and cleared by the Ed.CET 2026 Committee as per schedule. A total of 35,600 candidates registered, of whom 29,342 appeared for the exam. Of these, 28,446 candidates qualified, marking an overall qualification rate of 96.95%. The gender wise breakup shows: Male: 6,155 registered, 4,858 appeared, 4,802 qualified (98.85%); Female: 29,441 registered, 24,482 appeared, 23,642 qualified (96.57%); and Transgender: 4 registered, 2 appeared, 2 qualified (100%).

The results were announced in the presence of senior officials, including TGCHE Vice Chairmen Prof. Purushotham and Prof. S.K. Mohammed, and Council's Secretary Prof. Sriram Venkatesh, and Prof. V. Ramchandram was present during the announcement.

The Convener, Prof. Byru Venkatram Reddy, stated that the results were released exactly on time, ensuring transparency and efficiency in the evaluation process.

ఆదివారం । 31 । మే । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# ట్రిపుల్ ఐటీ తొలి విడత ఎంపిక జాబితా విడుదల

**బాసర, మహబూబ్‌నగర్ క్యాంపస్‌లకు 1,691 మంది సెలెక్ట్**

**జూన్ 5, 6, 8 తేదీల్లో కౌన్సెలింగ్**



మొదటి జాబితా విడుదల చేస్తున్న ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్, ఓఎస్డీ మురళీదర్శన్, అధికారులు

బాసర: నిర్మల్ జిల్లా బాసర రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ)లో 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్ ప్రవేశాల తొలి విడత ఎంపిక జాబితాను శనివారం విడుదల చేసింది. విశ్వవిద్యాలయ పరిపాలనా భవనంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఇన్‌చార్జి వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎ.గోవర్ధన్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి తొలి విడత ఎంపిక జాబితాను విడుదల చేశారు. తొలి విడతలో 1,691 మందిని ఎంపిక చేశారు. ఎంపికైనవారిలో 73 శాతం బాలికలు ఉండగా, బాలురు 27 శాతం ఎంపికయ్యారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 85 శాతం, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు 15 శాతం సీట్లు కేటాయించారు. డిప్రైవేషన్ స్కోర్ ప్రయోజనం పొందిన విద్యార్థులు 24 మంది 79.3 శాతం ఎంపికలో ఉన్నారు. జిల్లాల వారీగా ఎంపికైన విద్యార్థుల సంఖ్యను పరిశీలించినప్పుడు సంగారెడ్డి జిల్లా 312 మందితో అగ్రస్థానంలో నిలిచింది. తదుపరి స్థానాల్లో జగిత్యాల (126), కామారెడ్డి (99), సిద్దిపేట (99), నిజామాబాద్ (91) ఉన్నాయి. ఈ ఏడాది బాసర, మహబూబ్‌నగర్ క్యాంపస్‌లలోను మొత్తం 31,896 దరఖాస్తులు వచ్చాయి. గతేడాదితో పోలిస్తే దరఖాస్తుల సంఖ్య 60.47 శాతం పెరిగింది. ఎంపికైన విద్యార్థుల్లో అత్యధికంగా 594 మార్కులు సాధించిన ఒక విద్యార్థి ఉన్నారు. బాసర క్యాంపస్‌లో ఓపెన్ కేటగిరిలో 589 కటాఫ్‌గా నిర్ణయించారు. మహబూబ్‌నగర్ క్యాంపస్‌లో ఓపెన్ కేటగిరీ బాలికల కటాఫ్ 585, బాలురు కటాఫ్ 586గా పేర్కొన్నారు. తొలి విడత కౌన్సెలింగ్ జూన్ 5, 6, 8 తేదీల్లో బాసర క్యాంపస్‌లో నిర్వహించనున్నట్లు గోవర్ధన్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులు తమ కాల్ లెటర్‌లో పేర్కొన్న తేదీ, సమయం ప్రకారం ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు. కౌన్సెలింగ్‌కు హాజరుకాకపోతే ప్రవేశ అవకాశాన్ని కోల్పోతారని స్పష్టం చేశారు.

# టీజీ ఎడ్‌సెట్-2026 ఫలితాలు విడుదల



సాక్షి, హైదరాబాద్: టీజీఎడ్‌సెట్–2026 ఫలితాలను తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి, కాకతీయ యూనివర్సిటీ వీసీ కె.ప్రతాప్‌రెడ్డి శనివారం విడుదల చేశారు. ఈనెల 2 నుంచి 4వ తేదీల్లో ఎడ్‌సెట్ పరీక్షను కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) పద్ధతిలో నిర్వహించారు. మొత్తం 35,600 మంది అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోగా.. 29,342 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. వీరిలో 28,446 మంది అర్హత సాధించారు. 96.95 శాతం అభ్యర్థులు అర్హత సాధించారు. పురుషులు 98.85 శాతం, మహిళలు 96.57 శాతం, ట్రాన్స్‌జెండర్లు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు.

# దోస్త్ రెండో విడత సీట్ల కేటాయింపు పూర్తి

**నేటి నుంచి జూన్ 16 వరకు మూడో విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ**

సాక్షి, హైదరాబాద్: డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి దోస్త్–2026 రెండో విడత సీట్ల కేటాయింపు పూర్తయింది. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి, కళాశాల విద్యా కమిషనర్ ఎ.దేవసేన శనివారం దోస్త్ సీట్ల కేటాయింపు వివరాలను వెల్లడించారు. ఫేజ్–2లో 60,439 అభ్యర్థులు ఆప్షన్లు ఇవ్వగా.. 52,302 మంది సీట్లు పొందారు. 8,137 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించలేదు. తాజాగా సీట్లు పొందిన వారిలో 31,445 మంది విద్యార్థులు మొదటి ప్రాధాన్యత సీట్లు సాధించుకోగా, 20,857 మంది రెండు, ఇతర ప్రాధాన్యత సీట్లు పొందారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈనెల 31వ తేదీ నుంచి జూన్ 5వ తేదీ వరకు ఆన్‌లైన్ పద్ధతిలో సెల్ఫ్ రిపోర్టింగ్ చేసి, సీటు రిజర్వ్ చేసుకోవాలని అధికారులు సూచించారు. ఆదివారం నుంచి జూన్ 16వ తేదీ వరకు మూడో విడత రిజిస్ట్రేషన్లు ప్రారంభం కానున్నాయి. మూడో విడత సీట్ల కేటాయింపు జూన్ 20వ తేదీన జరుపుతామని అధికారులు వివరించారు.

నవతెలంగాణ

శనివారం 30 మే 2026

# ఈసెట్ లో 93.60 శాతం అర్హత

## వారంలో కౌన్సెలింగ్ షెడ్యూల్ జారీ

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

బీఈ, బీటెక్, బీ ఫార్మసీ కోర్సుల్లో నేరుగా ద్వితీయ సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నిర్వహించే ఈ సెట్-2026 ఫలితాలను శుక్రవారం విడుదల చేశారు. పరీక్షకు హాజరైన వారిలో 93.60 శాతం మంది అర్హత సాధించారు. ఈ సెట్ ఫలితాలను శుక్రవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం. కుమార్ ఫలితాలను విడుదల చేశారు. వారం రోజుల్లో అడ్మిషన్లకు సంబంధించిన కౌన్సెలింగ్ షెడ్యూల్ ను జారీ చేయనున్నారు.

పరీక్షకు హాజరైన వారిలో 16,726 మంది(93.60శాతం) మంది విద్యార్థులు అర్హత సాధించారు. ఈ సందర్భంగా బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ గత ఏడాది జూలై 23న క్లాసులను ప్రారంభించామని కానీ ఈ ఏడాది అంతకంటే ముందుగానే జూలై మొదటి వారంలోనే క్లాసులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గతేడాది 179 కాలేజీల్లో 21,200 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 10,899 సీట్లు భర్తీ అయ్యాయని తెలిపారు. ఈ ఏడాది కూడా గత ఏడాదిలాగానే 179 కాలేజీల్లో 21,200 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జూన్ మొదటి వారంలో కౌన్సెలింగ్ షెడ్యూల్ ను జారీ చేయనున్నట్టు తెలిపారు. ఫీజు రీయింబర్స్ మెంట్ కు సంబంధించి గతేడాది ఎలాంటి నిబంధనలు ఉన్నాయో ఈ ఏడాది కూడా అవే నిబంధనలతో కౌన్సెలింగ్ ను నిర్వహించనున్నట్టు తెలిపారు. ఓయూ అధికారులు మాట్లాడుతూ పార్ట్ టైమ్ ఇంజనీరింగ్ కోర్సులు (ఈవెనింగ్ కాలేజెస్) చేరడం కోసం వారం రోజుల్లో నోటిఫికేషన్ ను జారీ చేయనున్నట్టు తెలిపారు. 11 ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో పార్ట్ టైం ఇంజనీరింగ్ కోర్సులను అందిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మెన్లు ప్రొఫెసర్ ఈ పురుషోత్తం, ప్రొఫెసర్ ఎస్ఎస్ మహమూద్, మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, ఈ సెట్-2026 కన్వీనర్ ప్రొఫెసర్ వంశీధర్ పాల్గొన్నారు.

www.manatelangana.news
మన తెలంగాణ
శనివారం 30, మే 2026




# ఇసెట్‌లో 16,726 మంది ఉత్తీర్ణత

### ఫలితాలు విడుదల చేసిన చైర్మన్ బాలకిష్టారెడ్డి

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులకు లాటరల్ ఎంట్రీ ద్వారా బి.టెక్‌లో ప్రవేశాల కోసం నిర్వహించిన టిజిఇసెట్ 2026 ఫలితాలు విడుదలయ్యాయి. ఈ నెల 15న జరిగిన ఇసెట్ పరీక్షకు మొత్తం 18,626 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 17,870 మంది హాజరయ్యారు. అందులో16,726 మంది (93.60 శాతం) విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ మేరకు టిజిఇసెట్ ఫలితాలను శుక్రవారం ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కుమార్ మొలుగరం, ఇసెట్ కన్వీనర్ పి.చంద్రశేఖర్‌తో చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్లు ఇటికాల పురుషోత్తం, మహమూద్ అలీ, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు. పాలిటెక్నిక్, బిఎస్‌సి (గణితం) పూర్తిచేసిన విద్యార్థులకు ఇసెట్ ర్యాంకుల ఆధారంగా బి.టెక్ కోర్సుల్లో ల్యాటరల్ ఎంట్రీ (రెండో సంవత్సరంలో) ప్రవేశాలు కల్పిస్తారు.

ఇసెట్‌లో అత్యధికంగా సిఎస్‌ఇలో 5552 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, ఇసిఇలో 4,225, ఇఇఇలో 3,006, సివిల్ ఇంజనీరింగ్‌లో 1,883, మెకానికల్ ఇంజనీరింగ్‌లో 1,624 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా చైర్మన్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ గత ఏడాది 179 కాలేజీల్లో 21,200 సీట్లు అందుబాటులో ఉండగా, 10,899 సీట్లు భర్తీ అయ్యాయయని అన్నారు. త్వరలో ఇసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ ప్రకటించనున్నట్లు వెల్లడించారు.

### ట్యాప్ ర్యాంకర్లు వీరే

టిజిఇసెట్ 2026లో కెమికల్ ఇంజనీరింగ్‌లో రూపాని నరేంద్ర ప్రథమ ర్యాంకు సాధించారు. సివిల్ ఇంజనీరింగ్‌లో కండ్లపెలి సంతోష్, సిఎస్‌ఇలో గవ్రై అస్మిత, ఇసిఇలో ఆకుల విష్ణుమూర్తి, ఇఇఇలో కడెల బన్నీ, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటల్ ఇంజనీరింగ్‌లో పి.గుణసాయి గణేష్, మెకానికల్ ఇంజనీరింగ్‌లో కుప్పిలి నిఖిల్ కుమార్, మెటలర్జికల్ ఇంజనీరింగ్‌లో ఎదునూరి పునీత్, మైనింగ్ ఇంజనీరింగ్‌లో సామల మహేష్, బిఎస్‌సి(గణితం)లో నసివిల్లి షణ్ముఖ్, ఫార్మసీలో సిద్ర రుహి ప్రథమ ర్యాంకు పొందారు.

మన తెలంగాణ
శనివారం 30, మే 2026

# నేడు ఎడ్‌సెట్ ఫలితాలు

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్(బి.ఇడి) కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన టిజిఎడ్‌సెట్ 2026 ఫలితాలు శనివారం విడుదల కానున్నాయి. ఉన్నత విద్యామండలి కార్యాలయంలో మధ్యాహ్నం 12.30 గంటలకు చైర్మన్ బాలకిష్టారెడ్డి ఎడ్‌సెట్ ఫలితాలను విడుదల చేస్తారని కన్వీనర్ బి.వెంకట్రాం రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12న రాష్ట్రవ్యాప్తంగా రెండు సెషన్‌లలో ఆన్‌లైన్ విధానంలో నిర్వహించిన ఎడ్‌సెట్ పరీక్షకు 29,342 మంది విద్యార్థులు హాజరయ్యారు.

# టిజి పిజిఇసెట్ పరీక్షలు ప్రారంభం

మనతెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలో ఎం.టెక్, ఎం.ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే పిజి ఇంజనీరింగ్ సెట్(టిఎస్ పిజిఇసెట్) పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, బయోటెక్నాలజీ అండ్ మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సులకు ప్రవేశ పరీక్ష జరిగింది. ఈ సెషన్‌కు 3,539 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 3,084 మంది(87.14 శాతం) హాజరయ్యారని కన్వీనర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగిన రెండో సెషన్‌లో జరిగిన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పరీక్షకు 10,045 మందికిగాను 8,972 మంది(89.32 శాతం) హాజరయ్యారని పేర్కొన్నారు. పిజిఇసెట్ పరీక్షలు జూన్ 1వ తేదీతో ముగియనున్నాయి.

నమస్తే తెలంగాణ
హైదరాబాద్, శనివారం 30 మే 2026

# ఈసెట్‌లో 93.60% పాస్

- ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల
- 95.02శాతంతో సత్తాచాటిన అమ్మాయిలు
- జూలై 1 నుంచి క్లాసులు షురూ

హైదరాబాద్, మే 29 (నమస్తే తెలంగాణ) : బీటెక్ సెకండియర్‌లో ప్రవేశాలు కల్పించేందుకు నిర్వహించిన టీజీ ఈసెట్-2026 ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. మాసాబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో మండలి చైర్మన్ ప్రొఫెసర్ వుడిత్యాల బాలకిష్టారెడ్డి, ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం కుమార్ ఫలితాలు విడుదల చేశారు. ఈ ఏడాది 93.60% విద్యార్థులు క్వాలిఫై అయ్యారు. ఈసెట్ పరీక్షను ఈ నెల 15న నిర్వహించారు. ఈ సారి 18,626 మంది దరఖాస్తు చేసుకోగా, 17,870 మంది పరీక్షకు హాజరుకాగా, 16,726 మంది క్వాలిఫై అయ్యారు. ఈసెట్‌లో ఎప్పటిలాగే అమ్మాయిలు సత్తాచాటారు. అమ్మాయిలు 95.02% క్వాలిఫై కాగా, అబ్బాయిలు 92.67% క్వాలిఫై అయ్యారు. పాలిటెక్నిక్, బీఎస్సీ(గణితం) కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులకు ఈసెట్ ర్యాంకు ఆధారంగా బీటెక్ రెండో సంవత్సరంలో(ల్యాటరల్ ఎంట్రీ) ప్రవేశాలు కల్పిస్తారు. సీట్ల భర్తీ కౌన్సెలింగ్ జూన్‌లో ప్రారంభంకానున్నది. జూలై 1 నుంచి క్లాసులు ప్రారంభమవుతాయి. రాష్ట్రంలోని 179 ఇంజినీరింగ్ కాలేజీల్లో పలు బ్రాంచీల్లో మొత్తం 21,200 వేల సీట్లున్నాయి. 2025లో 10,899(50% సీట్లు) భర్తీ అయ్యాయి. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం, ఎస్కే మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, ఈసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. మొత్తం 11 విభాగాలకు పరీక్షలు నిర్వహించగా, టాపర్లు, ఫలితాల వివరాలిలా ఉన్నాయి.

## ఫలితాల వివరాలు..

| | అబ్బాయిలు | అమ్మాయిలు | మొత్తం |
|---|---|---|---|
| రిజిస్ట్రేషన్ చేసుకున్నవారు | 11,296 | 7,330 | 18,626 |
| హాజరైన వారు | 10,816 | 7,054 | 17,870 |
| క్వాలిఫై అయినవారు | 10,023 | 6,703 | 16,726 |
| క్వాలిఫై శాతం | 92.67 | 95.02 | 93.60 |

## ప్రధాన బ్రాంచీల్లో టాపర్లు వీరే..

| బ్రాంచి | టాపర్ పేరు | జిల్లా |
|---|---|---|
| సీఎస్ఈ | జీ అస్మిత | కుమ్రం భీం ఆసిఫాబాద్ |
| ఈసీఈ | ఏ విష్ణుమూర్తి | మహబూబాబాద్ |
| ఈఈఈ | కే బన్ని | హనుమకొండ |
| మెకానికల్ | కే నిఖిల్‌కుమార్ | శ్రీకాకుళం (ఏపీ) |
| బీఎస్సీ గణితం | ఎస్ షణ్ముఖ్ | మేడ్చల్, మల్కాజిగిరి |
| ఈఐఈ | పీ గుణసాయి గణేశ్ | మేడ్చల్, మల్కాజిగిరి |
| ఫార్మసీ | ఎస్ రుహి | నిజామాబాద్ |
| మైనింగ్ | ఎస్ మహేశ్ | పెద్దపల్లి |
| సివిల్ ఇంజినీరింగ్ | కే సంతోష్ | జగిత్యాల |
| కెమికల్ ఇంజినీరింగ్ | ఆర్ నరేంద్ర | నల్లగొండ |
| మెటలర్జీ | ఈ పునీత్ | రంగారెడ్డి |

### నేడు ఎడ్‌సెట్ ఫలితాల విడుదల

హైదరాబాద్, మే 29 (నమస్తే తెలంగాణ) : రెండేండ్ల బీఈడీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన టీజీ ఎడ్‌సెట్ ఫలితాలు శనివారం విడుదల కానున్నాయి. మాసబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఉదయం 12:30గంటలకు ఈ ఫలితాలు విడుదల చేయనున్నారు. ఎడ్‌సెట్ పరీక్షను ఈ నెల 12న నిర్వహించగా, 84% మంది పరీక్షకు హాజరయ్యారు.

### పీజీఈసెట్ పరీక్షలు షురూ

హైదరాబాద్, మే 29 (నమస్తే తెలంగాణ) : ఎంఈ, ఎంటెక్, ఎం ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించేందుకు నిర్వహించే పీజీఈసెట్ పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించారు. ఉదయం .14%, మధ్యాహ్నం 89.32% మంది అభ్యర్థులు పరీక్షలు రాశారు. జూన్ 1 వరకు ఈ ీక్షలు నిర్వహిస్తారు.

# ఈసెట్‌లో 16,726 మంది పాస్




ఫలితాల సీడీని విడుదల చేస్తున్న బాలకిష్టారెడ్డి, కుమార్. చిత్రంలో కామాక్షిప్రసాద్, వెంకటేశ్, పురుషోత్తం, మహమూద్, చంద్రశేఖర్

ఈనాడు, హైదరాబాద్: పాలిటెక్నిక్ డిప్లొమా, బీఎస్సీ (గణితం) చదివిన విద్యార్థులు లేటరల్ ఎంట్రీ ద్వారా బీటెక్, బీఫార్మసీ రెండో ఏడాదిలో చేరేందుకు నిర్వహించిన ఈసెట్‌లో 93.60 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 18,626 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 17,870 మంది పరీక్షలు రాశారు. అందులో 16,726 మంది కనీస మార్కులు సాధించి కన్వీనర్ కోటా కింద సీట్లు పొందేందుకు అర్హత సాధించారు. శుక్రవారం రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఛైర్మన్ వి.బాలకిష్టారెడ్డి, ఓయూ వైస్ ఛాన్స్‌లర్ ఎం.కుమార్, కన్వీనర్ చంద్రశేఖర్ తదితరులు ఈసెట్ ఫలితాలను విడుదల చేశారు. మొత్తం 11 విభాగాల్లో పరీక్షలు నిర్వహించగా.. అత్యధికంగా సీఎస్ఈకి 5,770 మంది, ఆ తర్వాత ఈసీఈకి 4521 మంది హాజరయ్యారు. బీఎస్సీ గణితం నుంచి 18 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో తొమ్మిది మంది పరీక్ష రాశారు. 200 మార్కుల పరీక్షలో కనీసం 50 మార్కులొస్తే పాసైనట్లు లెక్క. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ.. ఈసెట్ ప్రవేశాల కౌన్సెలింగ్ ఖరారుకు వారంలో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ సారి జులై మొదటి వారంలోనే బీటెక్/బీఫార్మసీ రెండో ఏడాది తరగతులు మొదలవుతాయని చెప్పారు. కార్యక్రమంలో విద్యామండలి ఉపాధ్యక్షులు ఇటిక్యాల పురుషోత్తం, మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, జేఎన్‌టీయూహెచ్ అకడమిక్ ప్లానింగ్ డైరెక్టర్ కామాక్షిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రధాన విభాగాల్లో ప్రథమ ర్యాంకర్ల వివరాలు..**

| బ్రాంచి | అభ్యర్థి పేరు | సొంతూరు |
|---|---|---|
| సీఎస్ఈ | జి.అస్మిత | ఆసిఫాబాద్ |
| ఈసీఈ | ఆకుల విష్ణుమూర్తి | దంతాలపల్లి, మహబూబాబాద్ జిల్లా |
| ఈఈఈ | కడిదెల బన్నీ | ఖిలా వరంగల్, హనుమకొండ |
| సివిల్ | కండ్లపల్లి సంతోష్ | రాయికల్, జగిత్యాల జిల్లా |
| మెకానికల్ | కుప్పిలి నిఖిల్‌కుమార్ | పలాస, ఏపీ |
| మైనింగ్ | సామల మహేశ్ | కమాన్‌పూర్, పెద్దపల్లి జిల్లా |

# 'సాయంత్రం బీటెక్'కు వారంలో నోటిఫికేషన్

## ఓయూ వీసీ కుమార్ వెల్లడి

ఈనాడు, హైదరాబాద్: పాలిటెక్నిక్ పూర్తయిన విద్యార్థులు 'సాయంత్రం బీటెక్ కోర్సులు' (పార్ట్ టైమ్) చదువుకునేందుకు వారంలో నోటిఫికేషన్ వెలువడనుంది. ఈ విషయంపై ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఉస్మానియా వర్సిటీ వీసీ ఆచార్య ఎం.కుమార్ శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో 12 ప్రైవేట్ కళాశాలల్లో సాయంత్రం బీటెక్ కోర్సులను నడుపుకొనేందుకు ప్రభుత్వం మార్చిలో జీఓ జారీ చేసిందని.. ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించి సీట్లను భర్తీ చేస్తామన్నారు. పాలిటెక్నిక్ పూర్తయిన వారు రెండేళ్ల అనుభవం తర్వాత ప్రవేశ పరీక్ష రాసి నేరుగా బీటెక్ లేదా బీఫార్మసీ రెండో ఏడాదిలో చేరవచ్చని తెలిపారు. ప్రైవేట్ కళాశాలలతో పాటు ఓయూ ఇంజినీరింగ్ కాలేజీలో కూడా పార్ట్‌టైమ్ బీటెక్ కోర్సుల్లో సీట్లను భర్తీ చేస్తామని చెప్పారు. ఓయూ, మహిళా వర్సిటీల మధ్య ఉద్యోగుల విభజన ఎందుకు ఆలస్యమవుతోందన్న దానిపై స్పందిస్తూ.. నిపుణుల కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పించిందని, జీఓ వస్తే ఆ మార్గదర్శకాల ప్రకారం విభజన చేస్తామన్నారు.

## నేడు ఎడ్‌సెట్, డీఈఈసెట్ ఫలితాలు

ఎడ్‌సెట్, డీఈఈసెట్, ఓపెన్ స్కూల్(టాస్) పది, ఇంటర్ ఫలితాలు శనివారం విడుదల కానున్నాయి. ఫలితాలను ఉదయం 11.30 గంటలకు www.telanganaopenschool.org వెబ్‌సైట్‌లో ఉంచుతామని డైరెక్టర్ శ్రీహరి చెప్పారు. డీఈఈసెట్ ఫలితాలు కూడా ఉదయం 11 గంటల ప్రాంతంలో విడుదల కావొచ్చని.. విద్యాశాఖ వర్గాలు తెలిపాయి.

# రేపటి నుంచి టీజీ పీఈసెట్

కరీంనగర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: వ్యాయామ విద్య(రెండు సంవత్సరాల బీపీఈడీ, డీపీఈడీ)లో ప్రవేశాలకు నిర్వహించనున్న ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష(టీజీ పీఈసెట్-2026)ను మే 31 నుంచి నిర్వహించనున్నట్లు సెట్ ఛైర్మన్, శాతవాహన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ యు.ఉమేశ్‌కుమార్, సెట్ కన్వీనర్ రాజేశ్‌కుమార్ శుక్రవారం పేర్కొన్నారు. మొత్తం 3,305 మంది దరఖాస్తు చేసుకోగా బీపీఈడీకి 2,342, డీపీఈడీకి 963 మంది ఉన్నారు. పరీక్ష మే 31 నుంచి జూన్ 3 వరకు ఉదయం 6.30 గంటల నుంచి శాతవాహన వర్సిటీ క్రీడా మైదానంలో నిర్వహించనున్నారు.

శారీరక సామర్థ్య పరీక్షలు: పురుషుల విభాగంలో 100, 800 మీ. పరుగు పందెం, షాట్‌పుట్, లాంగ్‌జంప్, మహిళా విభాగంలో 100, 400 మీ. పరుగు పందెం, షాట్‌పుట్, లాంగ్‌జంప్, హైజంప్ ఉంటాయి.

నైపుణ్య పరీక్షలు(పురుషులు, మహిళలు): బాల్ బ్యాడ్మింటన్, బాస్కెట్ బాల్, క్రికెట్, ఫుట్‌బాల్, హాకీ, కబడ్డీ, ఖోఖో, లాన్ టెన్నిస్, షటిల్ బ్యాడ్మింటన్, వాలీబాల్ పోటీలుంటాయి. జూన్ 6న ఫలితాలు వెల్లడిస్తారు.

శనివారం । 30 । మే । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# ఈసెట్‌లో 93.60 శాతం ఉత్తీర్ణత

## 95.02 శాతంతో సత్తాచాటిన అమ్మాయిలు



| | అబ్బాయిలు | అమ్మాయిలు | మొత్తం |
|---|---|---|---|
| రిజిస్ట్రేషన్ చేసుకున్నవారు | 11,296 | 7,330 | 18,626 |
| హాజరైన వారు | 10,816 | 7,054 | 17,870 |
| క్వాలిఫై అయినవారు | 10,023 | 6,703 | 16,726 |
| క్వాలిఫై శాతం | 92.67 | 95.02 | 93.60 |

**ప్రధాన బ్రాంచీల్లో టాపర్లు వీరే..**

| బ్రాంచి | టాపర్‌పేరు | జిల్లా |
|---|---|---|
| సీఎస్ఈ | జి.అస్మిత | కుమ్రంభీం ఆసిఫాబాద్ |
| ఈసీఈ | ఎ.విష్ణుమూర్తి | మహబూబాబాద్ |
| ఈఈఈ | కె.బన్ని | హనుమకొండ |
| మెకానికల్ | కె.నిఖిల్‌కుమార్ | శ్రీకాకుళం (ఏపీ) |
| బీఎస్సీ గణితం | ఎస్.షణ్ముఖ్ | మేడ్చల్, మల్కాజిగిరి |
| ఈఐఈ | పి.గుణసాయి గణేశ్ | మేడ్చల్, మల్కాజిగిరి |
| ఫార్మసీ | ఎస్.రూహి | నిజామాబాద్ |
| మైనింగ్ | ఎస్.మహేశ్ | పెద్దపల్లి |
| సివిల్ | కె.సంతోష్ | జగిత్యాల |
| కెమికల్ | ఆర్.నరేంద్ర | నల్లగొండ |
| మెటలార్జీ | ఈ.పునీత్ | రంగారెడ్డి |

సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్ డిగ్రీ రెండో సంవత్సరంలో ప్రవేశాలు కల్పించేందుకు నిర్వహించిన టీజీఈసెట్-2026 ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం.కుమార్ ఫలితాలను విడుదల చేశారు. ఈ ఏడాది 93.60 శాతం విద్యార్థులు క్వాలిఫై అయ్యారు. ఈనెల 15న జరిగిన ఈసెట్ పరీక్షకు 18,626 మంది దరఖాస్తు చేసుకోగా, 17,870 మంది పరీక్షకు హాజరయ్యారు. ఇందులో 16,726 మంది అర్హత సాధించారు. తాజా ఫలితాల్లో అమ్మాయిలు సత్తాచాటారు. బాలికలు 95.02 శాతం అర్హత సాధించగా, బాలురు 92.67 శాతం అర్హత సాధించారు. ఈసెట్ కౌన్సెలింగ్ వచ్చే నెలలో ప్రారంభం కానుంది. జూలై 1 నుంచి క్లాసులు ప్రారంభమవుతాయి. రాష్ట్రంలోని 179 ఇంజనీరింగ్ కాలేజీల్లో పలు బ్రాంచీల్లో మొత్తం 21,200 సీట్లున్నాయి. కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్లు ఇటికాల పురుషోత్తం, ఎస్కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, ఈసెట్ కన్వీనర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### గంగాభవానీకి స్టేట్ 3వ ర్యాంక్



**ఇల్లంతకుంట (మానకొండూర్):** చదువుకు పెళ్లి.. పిల్లలు అడ్డుకాదని నిరూపించింది రాజన్నసిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన కొయ్యడ గంగాభవానీ. శుక్రవారం ప్రకటించిన టీజీ ఈసెట్ ఫలితాల్లో బీ ఫార్మసీ విభాగంలో రాష్ట్రస్థాయి 3వ ర్యాంక్ సాధించింది. కొయ్యడ వెంకటేశ్వర్లు, స్వప్న దంపతుల కూతురు గంగాభవానీ వివాహం 2020లో ఉదయ్‌తో జరిగింది. గంగాభవానీకి ఒక కొడుకు జన్మించాడు. అయినా చదువు ఆపలేదు. భర్త ఉదయ్‌తో కలిసి బెంగళూరులో ఉంటున్నారు. అక్కడే డీ-ఫార్మసీ చదివారు. ఇటీవల ప్రకటించిన టీజీ ఈసెట్‌లో ప్రవేశ పరీక్ష ఫలితాల్లో బీఫార్మసీలో 3వ ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా గంగాభవానీ మాట్లాడుతూ తన భర్త, అత్తమామల్ల సహకారంతోనే చదువును కొనసాగిస్తున్నానని తెలిపారు.

## నేడు ఎడ్‌సెట్ ఫలితాలు

సాక్షి, హైదరాబాద్: రెండేళ్ల బీఈడీ కోర్సులో ప్రవేశాలకు నిర్వహించిన టీజీఎడ్‌సెట్-2026 ఫలితాలు శనివారం విడుదల కానున్నాయి. మాసాబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఉదయం 12:30 గంటలకు ఈ ఫలితాలను విడుదల చేయనున్నారు. ఎడ్‌సెట్ పరీక్షను ఈనెల 12న నిర్వహించగా, 84 శాతం అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు.

## పీజీఈసెట్ పరీక్షలు షురూ

సాక్షి, హైదరాబాద్: ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించేందుకు నిర్వహించే పీజీఈసెట్ పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్షలను నిర్వహించారు. ఉదయం 87.14 శాతం, మధ్యాహ్నం 89.32 శాతం అభ్యర్థులు పరీక్షలు రాశారు. జూన్ 1 వరకు పరీక్షలు జరుగుతాయి.

## 'కామన్ బోర్డ్' ద్వారానే నియామకాలు

### ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీపై సర్కార్ నిర్ణయం!

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీని కేంద్రీకృతంగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులు చాలా వరకు ఖాళీగా ఉన్నాయి. వాటిని కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేసి కొనసాగిస్తున్నారు. శాశ్వత ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు లేకపోవడంతో వర్సిటీల్లో విద్యా వ్యవస్థ కుంటుపడుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే వర్సిటీల వారీగా ఈ పోస్టుల భర్తీకి దిలోదకాలు ఇచ్చి.. కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేశారు. దీని ద్వారా పోస్టులను భర్తీ చేయడం వల్ల అవినీతి ఆరోపణలకు ఆస్కారం ఉండదన్న అభిప్రాయం వ్యక్తం అయింది. అయితే దీనిపై కేంద్ర ప్రభుత్వం అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ప్రస్తుత ప్రభుత్వం కూడా కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు విధానమే సరైందన్న భావనతో అదే విధానాన్ని కొనసాగించాలన్న నిర్ణయానికి వచ్చింది. దీనిపై కేంద్రానికి నివేదించినట్టు ఉన్నతస్థాయి వర్గాలు వెల్లడించాయి. ఉన్నత విద్యామండలి చైర్మన్ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డుకు చైర్మన్‌గా వ్యవహరిస్తే.. అన్ని వర్సిటీల వీసీలు సభ్యులుగా ఉంటారని తెలిసింది. కేంద్రం నుంచి కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డుకు సానుకూలత వ్యక్తం అయితే వెంటనే ఈ పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

ప్రభాత
వెలుగు
శనివారం | హైదరాబాద్
30.05.2026
www.v6velugu.com

## తొలిరోజు టీజీ పీజీఈసెట్‌కు 88 శాతం హాజరు

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మసీ తదితర కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే టీజీ పీజీఈసెట్ శుక్రవారం ప్రారంభమైంది. తొలిరోజు 88 శాతం మంది హాజరయ్యారు. కాగా, మార్నింగ్ సెషల్‌లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, బయోటెక్నాలజీ, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాలకు పరీక్షలు జరిగాయి. మొత్తం 3,539 మంది విద్యార్థులకు గానూ 3,084 మంది(87.14 శాతం) అటెండ్ అయ్యారు. మధ్యాహ్నం సెషన్ లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం అభ్యర్థులకు నిర్వహించిన పరీక్షను 10,045 మందికి గానూ 8,972 మంది(89.32 శాతం) రాశారు. హైదరాబాద్, వరంగల్ సెంటర్లలో పరీక్షలు సజావుగా జరిగాయని పీజీఈసెట్ కన్వీనర్ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. పరీక్షలను టీజీసీహెచ్ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డి, జేఎన్టీయూ వీసీ కిషన్ కుమార్ రెడ్డి, రెక్టార్ ప్రొఫెసర్ కె.విజయకుమార్ రెడ్డి తదితరులు పర్యవేక్షించారు.

## టీజీ ఈసెట్‌లో 93.60 శాతం క్వాలిఫై

- ఫలితాలు విడుదల చేసిన టీజీసీహెచ్ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డి



**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని ఇంజినీరింగ్, ఫార్మసీ కాలేజీల్లో లాటరల్ ఎంట్రీ ద్వారా రెండో ఏడాది ప్రవేశాలకు నిర్వహించిన టీజీఈసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. హైదరాబాద్‌లో శుక్రవారం హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్ ఫలితాలను రిలీజ్ చేశారు. ఈ ఏడాది ఈసెట్‌లో 93.60 శాతం మంది అభ్యర్థులు క్వాలిఫై అయినట్టు ప్రకటించారు. మొత్తం 17,870 మంది అభ్యర్థులకుగానూ 16,726 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఈసారి పాస్‌పర్సంటేజీలో అమ్మాయిలదే పైచేయి. పరీక్షకు హాజరైన వారిలో 95.02 శాతం మంది అమ్మాయిలు క్వాలిఫై అవ్వగా, అబ్బాయిలు 92.67 శాతం మంది అర్హత సాధించారు. సీఎస్ఈ బ్రాంచీలో అత్యధికంగా 5,770 మంది రిజిస్టర్ చేసుకోగా.. 5,552 మంది (96.22%) క్వాలిఫై అయ్యారు. ఈసీఈలో 4,521 మందికి గానూ 4,225 మంది, ఈఈఈలో 3,471 మందికి 3,006 మంది, సివిల్ లో 1,980 మందికి 1,883 మంది, మెకానికల్ ఇంజినీరింగ్ లో 1,562 మందికి 1,524 మంది అర్హత సాధించారు. ఎస్సీఎస్టీలు వందశాతం క్వాలిఫై కాగా, ఓసీలు 93.17%, బీసీ సీలో 94.19%, బీసీ బీలో 92.44 %, బీసీడీలో 90.13 మంది క్వాలిఫై అయ్యారు. అభ్యర్థులు తమ ర్యాంక్ కార్డులను వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

**జూన్ ఫస్ట్ వీక్‌లో అడ్మిషన్ షెడ్యూల్..**

జూన్ మొదటి వారంలో అడ్మిషన్ల కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేస్తామని ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తెలిపారు. జులై రెండో వారం నుంచి ఇంజినీరింగ్ తరగతులు ప్రారంభించేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. గతేడాది ఉన్న ఫీజుల విధానమే ప్రస్తుతం కొనసాగిస్తామన్నారు. గతేడాది 179 కాలేజీల్లో 21,200 సీట్లు అందుబాటులో ఉన్నాయని.. ఈ ఏడాది కూడా అవే సీట్లు ఉండే అవకాశం ఉందన్నారు. కౌన్సిల్ వైస్ చైర్మన్లు ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం, మహమూద్, సెక్రటరీ శ్రీరామ్ వెంకటేశ్, ఈసెట్ కన్వీనర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

SATURDAY 30 MAY 2026 | THE HANS INDIA | HYDERABAD

# TGCHE, Centurion University eye academic collaboration

HANS NEWS SERVICE
HYDERABAD



A delegation from Centurion University, Andhra Pradesh, visited the Telangana Council of Higher Education on Thursday and held discussions with V Balakista Reddy, Chairman of TGCHE, on strengthening skill-based education and collaborative academic initiatives.

The delegation comprised Associate Dean D Sri Veda, Faculty Member Poulami Sil, and Ashish Modi, Project Manager at the Centurion School of Smart Agriculture, Vizianagaram. They presented an overview of the university's extensive work in skilling, industry-led research, and specialised employability-focused programs, highlighting their successful model of integrating practical training directly into higher education.

During the meeting, the team elaborated on the Centurion Skill Development Hub, describing it as an institutional platform that blends academic learning with hands-on training. They explained that the hub actively promotes soft skills, entrepreneurship, and professional development, particularly for youth in rural regions.

Their programs are closely aligned with the NSQF and NCrF frameworks, ensuring industry relevance and strict adherence to national standards. The delegation also emphasised the university's outreach centres in remote areas, which focus on preparing rural youth and local communities for job readiness and placements.

They highlighted production-oriented, industry-sponsored labs on campus, designed to provide experiential learning and real-time exposure to industry practices. The visit was primarily aimed at understanding the reforms initiated by TGCHE, especially the council's proposed skill-based programs and curriculum revisions under the leadership of Balakista Reddy.

The Centurion University team expressed appreciation for the council's initiatives and conveyed their interest in exploring future collaboration opportunities in areas of mutual academic and skill-development priorities to integrate industry-aligned training into higher education frameworks.

THE NEW INDIAN EXPRESS
TELANGANA
HYDERABAD
SATURDAY 30.05.2026

## 93.6% candidates clear TGECET 2026

Hyderabad : Results of the Telangana Engineering Common Entrance Test (TGECET) 2026 were released on Friday, with 93.6% of candidates qualifying in the examination. The results were declared by TGCHE Chairman Prof V Balakista Reddy, along with Osmania University Vice-Chancellor Prof M Kumar and TGECET 2026 convener Prof P Chandra Shekhar. Prof Balakista Reddy said an admission counselling notification would be issued in the first week of June.

Telangana Today
Saturday
May 30, 2026
HYDERABAD

# 93.6% candidates qualify TG ECET

CITY BUREAU
Hyderabad

The Telangana Engineering Common Entrance Test (TG ECET) 2026 results were declared here on Friday, with 93.60 per cent of candidates qualifying in the examination. A total of 17,870 candidates appeared for the entrance test in 11 streams and 16,726 candidates, accounting for 93.60 per cent, qualified.

The results were declared by TGCHE Chairman Prof. V Balakista Reddy along with Osmania University Vice Chancellor Prof. M Kumar and TG ECET 2026 convener Prof. P Chandra Shekhar, and have been made available on the website https://ecet.tgche.ac.in.

Toppers in the respective streams were Rupani Narendra of Nalgonda (Chemical Engineering), Kandlapelli Santosh of Jagtial (Civil Engineering), Gavuthre Asmitha of Komurum Bheem Asifabad (CSE), Akula Vishnu Murthy of Mahabubabad (ECE), Kadidela Bunny of Hanamkonda (EEE), P Guna Sai Ganesh of Medchal (EIE) and Kuppili Nikhil Kumar of Andhra Pradesh (Mechanical Engineering).

Edunuri Puneeth of Ranga Reddy district (Metallurgical Engineering), Samala Mahesh of Peddapalli (Mining Engineering), Sasivilli Shanumkh of Medchal (BSc Mathematics) and Sidra Ruhee of Nizamabad (Pharmacy) have also secured first rank in their respective streams.

Prof. Balakista Reddy said an admission counselling notification would be issued in the first week of June and the enrolment process would be completed by the end of June, with classes commencing in the first week of July.

A total of 10,899 out of 21,200 seats in 179 colleges were filled during the academic year 2025-26. A similar number of seats are expected to be available for the academic year 2026-27.

ప్రభాత
వెలుగు
శుక్రవారం | హైదరాబాద్
29.05.2026
www.v6velugu.com

# ఇంజినీరింగ్ సీట్లకు బేరం

- ఎప్‌సెట్ ఫలితాలు రాగానే ప్రైవేట్ కాలేజీల దందా షురూ
- అడ్మిషన్ షెడ్యూల్ రాకముందే బీ కేటగిరీ సీట్ల అమ్మకాలు
- టాప్ కాలేజీల్లో రూ.10 నుంచి 20 లక్షల వరకు డొనేషన్లు
- లక్షలు వసూలు చేస్తున్నా.. రిసిప్టులు కరువు



**హైదరాబాద్, వెలుగు:**

రాష్ట్రంలో ఇటు టీజీ ఎప్ సెట్ ఫలితాలు విడుదలయ్యాయో లేదో.. అటు ఇంజినీరింగ్ కాలేజీల్లో సీట్ల బేరసారాలు మొదలయ్యాయి. సర్కారు ఇంకా కౌన్సెలింగ్ షెడ్యూల్ ప్రకటించకముందే, ప్రైవేటు కాలేజీలు మేనేజ్మెంట్ కోటా సీట్ల అమ్మకాలను యథేచ్ఛగా కొనసాగిస్తున్నాయి. సర్కారు హెచ్చరికలను బేఖాతరు చేస్తూ, పేరెంట్స్ నుంచి లక్షల రూపాయల డొనేషన్లు వసూలు చేస్తున్నాయి. ఈ అక్రమ వసూళ్లపై విద్యాశాఖ, టీజీసీహెచ్ ఈ, యూనివర్సిటీ అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి.

**లక్ష సీట్లు అందుబాటులో..**

రాష్ట్రంలో 155 ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలు ఉండగా, దాదాపు లక్ష సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇందులో 70 శాతం కన్వీనర్ కోటా, 30 శాతం మేనేజ్మెంట్ (బీ కేటగిరీ) సీట్లు ఉంటాయి. నిబంధనల ప్రకారం.. బీ కేటగిరి అడ్మిషన్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల చేశాకే మేనేజ్మెంట్ కోటా సీట్లను భర్తీ చేయాలి. కానీ, ఆ నిబంధనలకు అర్థం లేకుండా పోయింది. ప్రస్తుతం టాప్ కాలేజీల్లో సీటు కావాలంటే ఏకంగా రూ. 10 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు డిమాండ్ చేస్తున్నారు. రెండో శ్రేణి కాలేజీలు రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు వసూలు చేస్తుండగా, రూరల్ ప్రాంతాల్లోని కొన్ని చిన్న కాలేజీలు రూ. లక్ష నుంచి రెండు లక్షలకే సీట్లు ఇచ్చేందుకు రెడీ అవుతున్నాయి.

**రిసిప్టులు ఇవ్వట్లే..**

కాలేజీలు విద్యార్థుల దగ్గర భారీగా డొనేషన్లు వసూలు చేస్తున్నా, ఎక్కడా ఎలాంటి రిసిప్టులు ఇవ్వడం లేదు. రికార్డుల్లోకి రాకుండా నల్లధనంగా ఈ మొత్తాన్ని దండుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యాశాఖ అధికారులు గానీ, యూనివర్సిటీ అధికారులు గానీ అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. అధికారుల నిర్లక్ష్యమే కాలేజీ యాజమాన్యాలకు వరంగా మారి, ఇష్టానుసారంగా దోపిడీకి పాల్పడుతున్నాయి. విద్యార్థి సంఘాలు, ఓయూ జేఏసీ నేతలు ఫిర్యాదులు చేస్తున్న పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి.

**సర్కార్ వద్దే ఆన్ లైన్ ప్రతిపాదన**

ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల దందాపై గతంలోనే సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. నిబంధనలకు విరుద్ధంగా లక్షల్లో ఫీజులు వసూలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే.. మెడికల్ సీట్ల కేటాయింపు మాదిరిగానే, ఇంజినీరింగ్ మేనేజ్మెంట్ కోటా సీట్లను కూడా ఆన్ లైన్ కౌన్సెలింగ్ ద్వారానే భర్తీ చేయాలని హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. కానీ ఆ ప్రతిపాదనల ఫైల్ ఎక్కడ ఉందో, ఎందుకు పెండింగ్‌లో ఉందో తెలియని పరిస్థితి. సర్కార్ నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో.. కాలేజీలు తమ దందాను మరింత ముమ్మరం చేశాయి.

**పేరెంట్స్‌లో ఆందోళన..**

పేరెంట్స్ ఆశలు, నమ్మకాన్ని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలు సొమ్ము చేసుకుంటున్నాయి. తక్కువ ర్యాంకు వచ్చిన విద్యార్థులే లక్ష్యంగా భారీగా ఫీజులు పెంచేశాయి. తొందరపడకపోతే సీట్లు దొరకవనే భయాన్ని ఏజెంట్లు, సిబ్బంది ద్వారా ప్రచారం చేస్తూ.. కాలేజీలు సీట్ల అమ్మకానికి తెరలేపాయి. దీనిలో ప్రజాప్రతినిధుల కాలేజీలూ మినహాయింపు లేకపోవడం గమనార్హం. ఫస్ట్ ఫేజ్ ఇంజినీరింగ్ అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయ్యాకే.. బీ కేటగిరి సీట్ల అడ్మిషన్లకు విద్యాశాఖ షెడ్యూల్ రిలీజ్ చేస్తారు. కానీ, అసలు ఏ కౌన్సెలింగ్ షెడ్యూల్ ప్రకటించకముందే మేనేజ్మెంట్ కోటా సీట్ల అమ్మకాలను ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని పేరెంట్స్ కోరుతున్నారు. పారదర్శకత కోసం ఆన్ లైన్ అడ్మిషన్ల ప్రక్రియను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

శుక్రవారం । 29 । మే । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# 30న ఎడ్‌సెట్ ఫలితాలు

కేయూ క్యాంపస్: తెలంగాణరాష్ట్రంలో బీఈడీ కళాశాలల్లో ఈ విద్యాసంవత్సరం (2026-2027) ప్రవేశాలకుగాను ఈ నెల 12న నిర్వహించిన టీజీ ఎడ్‌సెట్- 2026 ఫలితాలను ఈ నెల 30న విడుదల చేయనున్నట్లు టీజీఎడ్‌సెట్ కన్వీనర్, కాకతీయ యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగం ప్రొఫెసర్ బి.వెంకట్రామ్‌రెడ్డి గురువారం తెలిపారు. ఈ నెల 17న ప్రైమరీ కీని విడుదల చేసి అభ్యంతరాలు స్వీకరించారు. 30న ఫైనల్‌కీతో పాటు ఫలితాలను హైదరాబాద్‌లోని రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో మధ్యాహ్నం 12 గంటలకు విడుదల చేస్తారని వెంకట్రామ్‌రెడ్డి పేర్కొన్నారు. వెంటనే టీజీఎడ్‌సెట్ వెబ్‌సైట్ హెచ్‌టీటీపీఎస్://ఎడ్‌సెట్.టీజీసీహెచ్ఈ.ఏసీ.ఇన్‌లో అందుబాటులో ఉంచుతామని తెలిపారు.

## 'జోసా'లో 9 కొత్త విద్యాసంస్థలు

**● వాటిలో రెండు కేంద్రీయ వర్సిటీలు**

ఈనాడు, హైదరాబాద్: దేశవ్యాప్తంగా ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు తదితర వాటిల్లో ప్రవేశానికి సంయుక్తంగా నిర్వహించే జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ (జోసా) కౌన్సెలింగ్‌లో ఈసారి కొత్తగా తొమ్మిది జాతీయ విద్యాసంస్థలు చేరనున్నాయి. ఆ విద్యాసంస్థల్లోని బీటెక్ సీట్లను 2026-27 విద్యా సంవత్సరానికి జేఈఈ మెయిన్ ర్యాంకు ఆధారంగా జోసా ద్వారా భర్తీ చేస్తారు. గతేడాది జోసాలో 128 విద్యాసంస్థలుండగా... ఈసారి వాటి సంఖ్య 137కు చేరుకోనుంది. కొత్త వాటిల్లో కర్ణాటక సెంట్రల్ వర్సిటీ (కలబురగి), పంజాబ్ సెంట్రల్ వర్సిటీలున్నాయి. ఇప్పటివరకు ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ తదితర సాంకేతిక విద్యపై శిక్షణకే పరిమితమైన భోపాల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ (ఎన్ఐటీటీటీఆర్) కూడా చేరింది. అందులో బీటెక్ సీట్లను జోసా కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేస్తారు. అలాగే ప్రభుత్వ డీమ్డ్ వర్సిటీగా ఉంటూ... దేశవ్యాప్తంగా 12 ప్రాంగణాల్లో ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఈఎల్ఐటీ) ఈసారి జోసాలో చేరింది. కొత్తగా అగర్తల, ఐజ్వాల్, ఇంఫాల్, కాలికట్, కోహిమా, శ్రీనగర్‌లో ఉన్న క్యాంపస్‌లు కూడా కౌన్సెలింగ్‌లో చేరనున్నాయి. వాటిల్లో సీట్ల వివరాలు జూన్ 2న వెల్లడించే అవకాశం ఉంది. తెలంగాణ విద్యార్థులకు కర్ణాటక సెంట్రల్ వర్సిటీ, ఏపీ విద్యార్థులకు కాలికట్ (కోళికోడ్) నైలిట్ క్యాంపస్ దగ్గరగా ఉంటాయి. జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు జూన్ 1వ తేదీన వెల్లడవుతాయి. ఆ మరుసటి రోజు నుంచి జోసా కౌన్సెలింగ్ మొదలై... జులై 24 వరకు జరుగుతుంది. ఆ కౌన్సెలింగ్ చివరి విడత తర్వాత ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు, స్పా, జీఎఫ్‌టీఐల్లో మిగిలిన సీట్లకు సెంట్రల్ సీట్ అలకేషన్ బోర్డు (సీశాబ్) కౌన్సెలింగ్ నిర్వహిస్తుంది. ఆ కౌన్సెలింగ్ జులై 22వ తేదీ నుంచి ప్రారంభమై... ఆగస్టు 18తో ముగుస్తుంది.

## నేడే ఈసెట్ ఫలితాలు

ఈనాడు, హైదరాబాద్: ఈసెట్ ఫలితాలు శుక్రవారం మధ్యాహ్నం 3.30 గంటలకు విడుదల కానున్నాయి. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, ఓయూ వీసీ ఎం.కుమార్ తదితరులు ఫలితాలు విడుదల చేస్తారని కన్వీనర్ చంద్రశేఖర్ తెలిపారు. పాలిటెక్నిక్, బీఎస్సీ విద్యార్థులు లేటరల్ ఎంట్రీ ద్వారా బీటెక్ రెండో ఏడాదిలో చేరేందుకు ఈ నెల 15న ఈసెట్ నిర్వహించారు. దాదాపు 17,870 మంది పరీక్ష రాశారు. ఫలితాలను www.ecet.thche.ac.in, www.eenadu.net, www.eenadupratibha.net వెబ్‌సైట్ల ద్వారా తెలుసుకోవచ్చు.

## నేటి నుంచి 'పీజీఈసెట్'

ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంఆర్క్ కోర్సుల్లో చేరేందుకు పీజీఈసెట్ ఆన్‌లైన్ పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఇవి జూన్ 1 వరకు జరుగుతాయని కన్వీనర్ ఆచార్య కె.వెంకటేశ్వర్‌రావు తెలిపారు.

Telangana Today

Friday
May 29, 2026
HYDERABAD

HYDERABAD

# TG ECET results today

TGCHE Chairman Prof V Balakista Reddy, along with Osmania University Vice Chancellor Prof M Kumar, will release TG ECET 2026 results on Friday at 3.30 pm. The results can be viewed on https://ecet.tgche.ac.in. The ECET is conducted for diploma and BSc degree holders for lateral entry admissions to second-year UG engineering and pharmacy programmes.

మన తెలంగాణ
శుక్రవారం 29, మే 2026

# 'దోస్త్' మూడో విడతలో కొత్త కోర్సులు!

## త్వరలో మోక్షం లభించే అవకాశం

మన తెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలో ఉన్నత విద్యామండలి రూపకల్పన చేసిన 39 కొత్త డిగ్రీ కోర్సులను దోస్త్ మూడో విడత కౌన్సెలింగ్‌లో అందుబాటులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. డిగ్రీ ప్రవేశాల కోసం నిర్వహించే దోస్త్ కౌన్సెలింగ్‌లో భాగంగా ఇప్పటికే మొదటి విడత సీట్ల కేటాయింపు పూర్తి కాగా,రెండో విడత కౌన్సెలింగ్‌లో భాగంగా వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ ఈ నెల 26వ తేదీతో ముగిసింది. మూడో విడత కౌన్సెలింగ్ ఈనెల 31 నుంచి ప్రారంభం కానుండగా, వెబ్ ఆప్షన్ల నమోదు చేసుకునేందుకు ఈ నెల జూన్ 16 వరకు గడువు ఉంది. అయితే అప్పటి వరకు కూడా కొత్త కోర్సులకు విద్యాశాఖ నుంచి అనుమతి లభిస్తుందని ఉన్నత విద్యామండలి భావిస్తోంది. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించే విధంగా డిగ్రీ కోర్సులను రూపొందించడంతోపాటు ఆచరణాత్మక విద్యకు ఎక్కువ ప్రాధాన్యం ఉండేలా విధానంపై ఉన్నత విద్యామండలి కొత్త కోర్సులకు రూపకల్పన చేసింది. కాగా, కొత్త కోర్సులకు యూనివర్సిటీల అనుమతులు లేవు అని, అఖిల భారత సాంకేతిక విద్యామండలి(ఏఐసీటీఈ) అనుమతులు అవసరమైన కోర్సులకు అనుమతులు రాలేదని విద్యాశాఖ చెబుతుండగా, తాము కొత్తగా తీసుకువచ్చిన అన్ని కోర్సులకు అన్ని అనుమతులు ఉన్నాయని ఉన్నత విద్యామండలి స్పష్టం చేసింది. ఈ కోర్సులకు సంబంధించి ఉన్నత విద్యామండలి ఛైర్మన్ వి.బాలకిష్టారెడ్డి ఇప్పటికే ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, సిఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రిని, సిఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డిని కలిసి వివరించారు. ఆయా యూనివర్సిటీలు ఆమోదించినా, వాటిని దోస్త్ పోర్టల్‌లో చేర్చకపోవడంతో విద్యామండలి, కళాశాల విద్యాశాఖ మధ్య వివాదం తలెత్తింది. కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన మాత్రం కొత్త కోర్సుల సిలబస్‌ను వర్సిటీలు ఆమోదించలేదని చెబుతుండగా.. దోస్త్ రెండో విడత సమయంలోనే వాటిని వర్సిటీలు ఆమోదించాయని, అయినా ఆ కోర్సులను వాటిని దోస్త్‌లో చేర్చలేదని ఛైర్మన్ బాలకిష్టారెడ్డి చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కొత్త కోర్సుల విషయాన్ని త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని ఉన్నతాధికారులు ఛైర్మన్‌కు చెప్పినట్లు తెలిసింది.ఈ కోర్సులకు ఆమోదం లభించిన వెంటనే కొత్త కోర్సులను దోస్త్ పోర్టల్‌లో పొందుపరచనున్నారు. ఈనెల 31 నుంచి దోస్త్ మూడో విడత కౌన్సెలింగ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో అప్పటివరకు ఈ కోర్సులను అందుబాటులోకి తీసుకువచ్చేలా ఉన్నత విద్యామండలి ఛైర్మన్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

## ఇంజనీరింగ్ డిమాండ్ కోర్సులు డిగ్రీలోనే

ఇంజనీరింగ్‌లో ఉండే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, డాటా సైన్స్, మల్టీమీడియా అండ్ యానిమేషన్, డిజిటల్ ఫోరెన్సిక్ అండ్ సైబర్ సెక్యూరిటీ,కంప్యూటర్ సైన్స్, రోబోటిక్స్, స్టాటిస్టిక్స్ వంటి డిమాండ్ కోర్సులకు డిగ్రీలోనే అందుబాటులోకి తీసుకువచ్చేలా ఉన్నత విద్యామండలి కొత్త కోర్సులకు రూపకల్పన చేసింది. ఇందులో భాగంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లు, ఆయా వర్సిటీల బిఒఎస్‌లు, సబ్జెక్టు నిపుణులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించి మారుతున్న పరిశ్రమ అవసరాలు, యువత ఆకాంక్షలకు అనుగుణంగా 39 కొత్త కోర్సులను రూపకల్పన చేశారు. ఈ కోర్సులకు అన్ని వర్సిటీల నుంచి బిఒఎస్ ఛైర్మన్లను ఆహ్వానించి సిలబస్ కూడా రూపొందించింది. సుమారు ఆరు నెలలు తీవ్ర కసరత్తు చేసి రూపకల్పన చేసిన 39 డిగ్రీ కోర్సులు దోస్త్ ఆన్‌లైన్ పోర్టల్‌లో ఇప్పటివరకు పొందుపరచలేని పరిస్థితి రావడం ఉన్నత విద్యామండలి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. కాగా, మూడో విడత దోస్త్ కౌన్సెలింగ్‌లో ఈ కొత్త కోర్సులు అందుబాటులోకి వస్తాయని ఉన్నత విద్యామండలి ఆశాభావం వ్యక్తం చేసింది.

నమస్తే తెలంగాణ

హైదరాబాద్, శుక్రవారం 29 మే 2026

# నేడు టీజీ ఈసెట్ ఫలితాలు

హైదరాబాద్, మే 28 (నమస్తే తెలంగాణ) : డిప్లొమా, బీఎస్సీ గణితం కోర్సులు పూర్తిచేసిన వారికి బీటెక్ రెండో సంవత్సరంలో ప్రవేశాలు కల్పించేందుకు నిర్వహించే టీజీ ఈసెట్ ఫలితాలు శుక్రవారం విడుదలకానున్నాయి. మధ్యాహ్నం 3:30 గంటలకు ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి, ఉస్మానియా వీసీ ప్రొఫెసర్ ఎం కుమార్ ఫలితాలను విడుదల చేయనున్నట్టు ఈసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ పీ చంద్రశేఖర్ తెలిపారు. ఈ నెల 15న నిర్వహించిన ఈసెట్ పరీక్షకు 18,626 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 17,870 (95.94శాతం)హాజరయ్యారు.

గురువారం । 28 । మే । 2020
హైదరాబాద్ । www.sakshi.com

# కొత్త కోర్సులతో దోస్త్ కట్‌పై లోకాయుక్త సీరియస్

సాక్షి ఎఫెక్ట్

సాక్షి, హైదరాబాద్ : 'కొత్త కోర్సులతో దోస్త్ కట్' శీర్షికతో 'సాక్షి' దినపత్రికలో బుధవారం వచ్చిన కథనంపై తెలంగాణ లోకాయుక్త స్పందించింది. వార్తను సుమోటోగా స్వీకరించింది. కాలేజియేట్ కమిషనర్, ఉన్నత విద్యా మండలి చైర్మన్‌కు నోటీసులు జారీ చేసింది. వార్తలోని అంశాలకు సంబంధించి వాస్తవాలను వివరించేందుకు అవసరమైన ఆధారాలతో లోకాయుక్త ముందు హాజరవ్వాలని ఆదేశించింది. రాష్ట్రంలోని వేలాది మంది విద్యార్థులకు ఉపాధికి మార్గం వేసే పలు కొత్త కోర్సులను ఉన్నత విద్యా మండలి ప్రతిపాదించింది. వీటిపై యూనివర్సిటీల స్థాయిలో విస్తృతంగా చర్చ జరిగింది. భారీగా పబ్లిసిటీ ఇవ్వడంతో విద్యార్థులు కూడా పెద్ద ఎత్తున ఆసక్తి చూపుతున్నారు. దాదాపు 260 కాలేజీలు ఈ కోర్సులను ప్రవేశపెట్టేందుకు ఆసక్తి చూపాయి. కోర్సులను దోస్త్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ కూడా చేశాయి. ఈ నేపథ్యంలో ఉన్నత విద్యా మండలి, కాలేజియేట్ కమిషనరేట్ మధ్య నెలకొన్న వివాదంతో కోర్సులను దోస్త్ వెబ్‌లో అప్షన్లు పెట్టేందుకు వీలు లేకుండా కాలేజియేట్ కమిషనరేట్ చక్రం తిప్పింది. ఈ వివాదంపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఇంజనీరింగ్‌లో రూ. లక్షలు వెచ్చించి చదువుకునే ఈ కోర్సులను డిగ్రీలో అతి తక్కువ ఖర్చుతో చేసేలా ఉన్నత విద్యా మండలి రూపొందించడం ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు రుచించలేదని తెలిసింది. వారి ప్రోద్బలంతోనే కొంతమంది అధికారులు దోస్త్‌లోకి రాకుండా అడ్డుకున్నారనే అంశాలను 'సాక్షి' ప్రచురించడం సంచలనం రేపింది. దీన్ని లోకాయుక్త సీరియస్‌గా తీసుకుంది.

# ఇంజినీరింగ్ అంటే.. కంప్యూటర్ సైన్సే కాదు

"ఇంజినీరింగ్ అంటే కంప్యూటర్ సైన్స్ మాత్రమే కాదు.. సీఎస్సీ పూర్తయ్యేలోపు క్యాంపస్ ఇంటర్వ్యూలు, సాఫ్ట్‌వేర్ సంస్థల్లో ఉద్యోగాలు వస్తాయని విద్యార్థులు, తల్లిదండ్రులు కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్‌కు ప్రాధాన్యం ఇస్తున్నారు. వాస్తవానికి సివిల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ కోర్సులు పూర్తిచేసిన వెంటనే మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగాలూ లభిస్తున్నాయి. కెమికల్ ఇంజినీరింగ్, మెటలర్జీతోపాటు అనుబంధంగా విండ్ ఎనర్జీ, ట్రాన్స్‌ఫార్మర్ మేనేజ్‌మెంట్, బయో ఇంజినీరింగ్ వంటి వాటిలోనూ ఉపాధి అవకాశాలున్నాయి. ఎప్‌సెట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి జేఎన్‌టీయూలో జూన్ రెండోవారంలో నిర్వహించనున్న అవగాహన సదస్సులో తెలిపే కీలకాంశాలివి."

- ఈనాడు, హైదరాబాద్

- ఎప్‌సెట్ ర్యాంకర్లు, తల్లిదండ్రుల ఆలోచన మారాలి
- త్వరలో జేఎన్‌టీయూలో అవగాహన సదస్సు



**కృత్రిమ మేధతో కలకలం..** కృత్రిమమేధ వచ్చాక కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ పూర్తి చేసినా.. ఉద్యోగాలు దొరకవన్న ప్రచారం పెరుగుతోంది. కంప్యూటర్ సైన్స్‌తోపాటు కృత్రిమమేధ సబ్జెక్టును ఎంచుకునేందుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో కోర్సులపై ఆరా తీస్తున్నారు. కోర్సు పూర్తయ్యేసరికి క్యాంపస్ ఇంటర్వ్యూలు రాకపోతే ఎలా అనే ఆందోళనలో ఉన్నారు. కృత్రిమ మేధకు సంబంధించిన సమస్త సమాచారాన్ని, భవిష్యత్తులో ఏఐ కారణంగా వచ్చే మార్పులను ఇంజినీరింగ్ నిపుణులు వివరించనున్నారు.

**రాష్ట్రంలో 160 కళాశాలలు..** రాష్ట్రవ్యాప్తంగా 160 ఇంజినీరింగ్ కళాశాలలు ఉన్నాయి. 1.10 లక్షల మంది విద్యార్థులు వివిధ కోర్సుల్లో ప్రవేశం పొందుతున్నారు. ఇంజినీరింగ్ కౌన్సెలింగ్‌కు ముందే ఎప్‌సెట్‌లో వచ్చిన ర్యాంక్ ఆధారంగా ఏ కళాశాలలో చేరాలనుకుంటున్నారు. ఇంటికి దగ్గరగా ఉంటుందని ఒకటికి రెండుసార్లు ఆలోచించి నిర్ణయం తీసుకునేందుకు వీలుగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు నిపుణులు వివరించనున్నారు. దీంతో పాటు చదువుకుంటున్నప్పుడే పరిశోధనలపై ఆసక్తి ప్రదర్శించే విద్యార్థులను, వినూత్నంగా ఆలోచించే వారిని ప్రోత్సహించేందుకు జేఎన్‌టీయూ క్యాంపస్‌తో సహా ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో విద్యార్థులతో అంకుర సంస్థలను ప్రారంభించేందుకు తగిన వేదికలు ఉన్నాయని తెలియజేయనున్నారు. కృత్రిమమేధతో ఉద్యోగాలు పోతాయన్నది భ్రమ మాత్రమేనని వారికి సోదాహరణంగా వివరించనున్నారు.

### ప్రధాన కోర్సులతో ఉపాధికి ఊతం

- ప్రొ.వి.బాలకిష్టారెడ్డి, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్



సివిల్ ఇంజినీరింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ వంటి ప్రధాన కోర్సులు నిత్యనూతనం. ఎప్పుడూ ఉపాధి అవకాశాలుంటాయి. రాష్ట్రంలో భారీగా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు రానున్నాయి. ఫ్యూచర్‌సిటీలో బహుళజాతి సంస్థలు, పరిశ్రమలు రానున్నాయి. కంప్యూటర్ సైన్స్ కృత్రిమ మేధ చదువుకున్నవారికే ఉపాధి అవకాశాలనేది అపోహ. అపోహలు తొలగేలా త్వరలో అవగాహన కల్పిస్తాం.

## తేలని డిగ్రీ కొత్త కోర్సుల పంచాయితీ

సీఎం ప్రత్యేక కార్యదర్శితో విద్యామండలి ఛైర్మన్ భేటీ

ఈనాడు, హైదరాబాద్: డిగ్రీ కొత్త కోర్సుల అనుమతుల వివాదం కొనసాగుతూనే ఉంది. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి ఇప్పటికే ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రిని కలిసి వివరించగా.. బుధవారం సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి.. ఛైర్మన్‌ను సచివాలయానికి పిలిచి సమస్య గురించి తెలుసుకున్నారు. డిగ్రీలో దాదాపు 10 కొత్త కోర్సులను రూపొందించగా.. ఆయా వర్సిటీలు ఆమోదించినా, వాటిని దోస్త్ పోర్టల్‌లో చేర్చకపోవడంతో విద్యామండలి, కళాశాల విద్యాశాఖ మధ్య వివాదం తలెత్తింది. కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన మాత్రం కొత్త కోర్సుల సిలబస్‌ను వర్సిటీలు ఆమోదించలేదని చెబుతుండగా.. దోస్త్ రెండో విడత సమయంలో వాటిని ఆమోదించాయని, అయినా వాటిని దోస్త్‌లో చేర్చలేదని బాలకిష్టారెడ్డి వాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికారులతో తాను మాట్లాడతానని, సమస్య పరిష్కరిస్తామని అజిత్‌రెడ్డి చెప్పినట్లు సమాచారం. ఆయన విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది.

## దోస్త్ రెండో విడతకు 46,640 మంది దరఖాస్తు

ఈనాడు, హైదరాబాద్: దోస్త్ రెండో విడతలో కొత్తగా 46,640 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 26వ తేదీతో వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ముగిసింది. తొలి విడతలో సీట్లు పొందిన వారు మెరుగైన కళాశాలలు, కోర్సుల కోసం ప్రయత్నిస్తారు. ఈ క్రమంలో వారితోపాటు రెండో విడతలో దరఖాస్తు చేసిన వారు కలిపి మొత్తం 60,441 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చుకున్నారు. తొలి విడతలో 56,147 మందికి సీట్లు దక్కగా వారిలో 39,101 మంది మాత్రమే ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేశారు.

నమస్తే తెలంగాణ

హైదరాబాద్, గురువారం 28 మే 2026

# నేటి నుంచి పీజీఈసెట్ ఎగ్జామ్స్

హైదరాబాద్, మే 27 (నమస్తే తెలంగాణ) : ఎంఈ, ఎంటెక్, ఎం ఫార్మసీ వంటి కోర్సుల్లో ప్రవేశాలు కల్పించేందుకు నిర్వహించే తెలంగాణ పీజీఈసెట్ పరీక్షలు ఈ నెల 29 నుంచి ప్రారంభంకానున్నాయి. శుక్రవారం ప్రారంభమైన పరీక్షలు జూన్ 1వ తేదీతో ముగుస్తాయి. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లల్లో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ పద్ధతిలో ఈ పరీక్షలు ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. మొత్తం 19 సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహించనుండగా, 26,085 మంది అభ్యర్థులు ఈ పరీక్షలు రాసేందుకు దరఖాస్తు చేసుకున్నారు. హైదరాబాద్‌లో 24, వరంగల్‌లో 7 సెంటర్లు ఏర్పాటు చేసినట్టు పీజీఈసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ కే వెంకటేశ్వర్‌రావు తెలిపారు.

# డిగ్రీ ఫస్టియర్‌లో చేరింది 39వేల మందే

- మొత్తం సీట్లల్లో భర్తీ అయ్యింది 10% మాత్రమే
- 90% సీట్లు ఖాళీ.. రెండో విడతకు స్పందన అంతంతే

హైదరాబాద్, మే 27 (నమస్తే తెలంగాణ) : డిగ్రీ ఫస్టియర్‌లో ఇప్పటి వరకు కేవలం 39,101 మంది విద్యార్థులు మాత్రమే చేరారు. ఈ విద్యార్థులు మాత్రమే ఆన్‌లైన్‌లో సీట్లు కన్ఫర్మ్‌చేశారు. డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్) మొదటి విడత సీట్లను ఈ నెల 14న కేటాయించారు. మొదటి విడతలో 56,147 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించగా, కేవలం 39,101 మంది విద్యార్థులు మాత్రమే సెల్ఫ్ రిపోర్ట్ చేశారు. అంటే 17,046 మంది విద్యార్థులు సీట్లు దక్కించుకున్నా వదులుకున్నారు. దీంతో ఈ 17వేల సీట్లు ఖాళీ అయినట్టే లెక్క. దోస్త్ రెండో విడత ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతున్నది. రెండో విడతలో 46,504 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 45,337 మంది దరఖాస్తులు పూరించారు. మొదటి విడతలో సీటు వచ్చిన వారితోపాటు, రెండో విడత దరఖాస్తు చేసుకున్న వారు కలిపితే 60,441 మంది విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఎంచుకున్నారు. మొదటి విడతలో సీట్లు వచ్చినవారు సంతృప్తికరంగా లేకపోవడంతో రెండో విడత కౌన్సెలింగ్‌లో పాల్గొన్నారు. వెబ్ ఆప్షన్ల గడువు ఈ నెల 26న ముగిసింది. ఈ నెల 30న రెండో విడత సీట్లు కేటాయిస్తారు. డిగ్రీ ఫస్టియర్‌లో మొత్తం 3,60,709 సీట్లుంటే దోస్త్ మొదటి విడతలో కేవలం 39,101 సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. అంటే 3,21,608 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఈసారి డిగ్రీ ఫస్టియర్‌లో కేవలం 10% సీట్లు మాత్రమే భర్తీకాగా, 90% సీట్లు ఖాళీగా ఉన్నాయి. రెండో విడతలో 50వేల లోపు విద్యార్థులు మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఏటా రెండు లక్షల సీట్లు నిండుతుండగా, ఈ సారి రెండు లక్షల మార్కును దాటేనా.. అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# బీబీఏ, బీసీఏ కోర్సులకు ఎంట్రెన్స్!

హైదరాబాద్, మే 27 (నమస్తే తెలంగాణ) : బీబీఏ, బీసీఏ కోర్సులకు ప్రత్యేకంగా ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ప్రత్యేకంగా ఎంట్రెన్స్ నిర్వహించి ఈ కోర్సుల్లోని సీట్లు భర్తీచేయనున్నారు. ఈ విద్యాసంవత్సరంలో కాకుండా.. వచ్చే విద్యాసంవత్సరంలో ప్రవేశ పరీక్ష నిర్వహించాలని అధికారులు భావిస్తున్నారు. బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్(బీబీఏ), బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్(బీసీఏ), బ్యాచిలర్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్(బీఎంఎస్) కోర్సులను కొన్ని డిగ్రీ కాలేజీల్లో నిర్వహిస్తున్నారు. ఇవి కన్వెన్షనల్ డిగ్రీ కోర్సులు కావడంతో ఇన్నాళ్లు ఇంటర్ మెరిట్ ఆధారంగా దోస్త్ ద్వారా ఈ సీట్లను భర్తీచేస్తున్నారు. ఈ మూడు కోర్సులకు ఇంతవరకు వర్సిటీలు అనుమతులిచ్చేవి.. కానీ తమ నుంచి అనుమతి పొందాలని అఖిల భారత సాంకేతిక విద్యామండలి(ఏఐసీటీఈ) 2025లో వెల్లడించింది. ఏఐసీటీఈ అనుమతి పొందే విషయంలో మూడేండ్ల సడలింపును రాష్ట్రం కోరింది. ఈ విద్యాసంవత్సరంతో ఈ గడువు ముగియనున్నది. మహారాష్ట్ర ఇప్పటికే రాష్ట్రస్థాయిలో ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నది. ఇదే తరహాలో 2027-28 విద్యాసంవత్సరం నుంచి ఈ మూడు కోర్సుల్లోని సీట్ల భర్తీకి ప్రత్యేకంగా ప్రవేశ పరీక్ష నిర్వహించాలని అధికారులు భావిస్తున్నారు. డిగ్రీ ఇంజినీరింగ్ కాలేజీల్లోని సీట్లను ఎంట్రెన్స్‌తో భర్తీచేసే ఆలోచనలో ఉన్నారు.

మన తెలంగాణ
గురువారం 28, మే 2026

# రేపటి నుంచి పిజిఇసెట్ పరీక్షలు

## హాజరుకానున్న 26 వేల మంది విద్యార్థులు

మన తెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో ఎం.టెక్, ఎం.ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే పిజి ఇంజనీరింగ్ సెట్(టిజి పిజిఇసెట్) పరీక్షలు శుక్రవారం (మే 29) నుంచి ప్రారంభం కానున్నాయి. జూన్ 1 వరకు రోజుకు రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించనున్నట్లు టిజి పిజిఇసెట్ కన్వీనర్ కె. వెంకటేశ్వరరావు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 26,085 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పరీక్ష సమయానికి గంటన్నర ముందు ఉదయం 8.30 గంటలకు, మధ్యాహ్నం 12:30 గంటలకు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తామని కన్వీనర్ తెలిపారు.

THE HINDU
Telangana
Tuesday, May 26, 2026
HYDERABAD

# MSME institute to tie up with TGCHE for skill development

The National Institute for Micro, Small and Medium Enterprises (ni-msme), under the Ministry of MSME, has proposed a collaborative framework with the Telangana State Council of Higher Education (TGCHE) on Monday, to strengthen higher education and skill development in the State. During a meeting with TGCHE Chairman V. Balakista Reddy, ni-msme Director (School of Enterprise Development) K. Suryaprakash Goud discussed initiatives aimed at enhancing employability and entrepreneurship among students. Mr. Reddy emphasised introducing courses on Technology & Ethics, Applied Artificial Intelligence, startups, governance, and experiential learning with academic credits.

ఈనాడు
ఆదివారం మే 24, 2026

## ఆర్‌జీయూకేటీకీ గవర్నరే ఛాన్సలర్

### వర్సిటీ చట్ట సవరణకు సర్కారు నిర్ణయం

ఈనాడు, హైదరాబాద్: బాసరలోని రాజీవ్‌గాంధీ సాంకేతిక విజ్ఞాన విశ్వవిద్యాలయానికి (ఆర్‌జీయూకేటీ) కూడా రాష్ట్రంలోని మిగిలిన వర్సిటీల మాదిరిగానే గవర్నర్‌నే ఛాన్సలర్‌గా నియమించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం 2008 నాటి వర్సిటీ చట్టాన్ని సవరించనుంది. అందుకు అసెంబ్లీలో ఆమోదం పొందాల్సి ఉండగా.. బిల్లు ముసాయిదాను విద్యాశాఖ రూపొందించింది. దీనిపై మంత్రిమండలి సమావేశంలో చర్చించారు. అయితే మరికొన్ని మార్పులు, చేర్పులు చేసి మళ్లీ బిల్లు ముసాయిదాను ప్రవేశపెట్టాలని క్యాబినెట్ సూచించింది. వచ్చే సమావేశం నాటికి మంత్రిమండలి సూచనల మేరకు మార్పు చేసి బిల్లు ముసాయిదాను విద్యాశాఖ సమర్పించనుంది. గవర్నరే ఛాన్సలర్‌గా వ్యవహరించినప్పుడు సెర్చ్ కమిటీ ద్వారా ప్రభుత్వం సిఫారసు చేసిన వారిని వీసీగా నియమిస్తారు. ఆయనే విశ్వవిద్యాలయానికి పూర్తికాల అధికారిగా ఉంటారు. తర్వాత మిగిలిన అన్ని వర్సిటీల మాదిరిగానే రిజిస్ట్రార్ పోస్ట్ సృష్టిస్తారు.

## తెలంగాణ వర్సిటీకి 87 పోస్టులు

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ వర్సిటీలో గత విద్యా సంవత్సరం(2025-26) ప్రారంభమైన ఇంజినీరింగ్ కళాశాలకు 87 పోస్టులు మంజూరయ్యాయి. వాటిల్లో 54 బోధన, 33 బోధనేతర పోస్టులు ఉన్నాయి.

## డిగ్రీలో కొత్త కోర్సులకు బ్రేక్

- వర్సిటీల అనుమతులు లేవంటున్న విద్యాశాఖ

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో డిగ్రీలో కొత్త కోర్సులు ఈసారి లేనట్లేనా?.. పరిస్థితిని గమనిస్తే అదే విషయం స్పష్టమవుతోంది. దోస్త్ రెండో విడత వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ఈ నెల 26వ తేదీతో ముగుస్తున్నా.. ఇప్పటివరకు కొత్త కోర్సులను దోస్త్‌లో చేర్చకపోవడం గమనార్హం. చివరి విడత వెబ్ ఆప్షన్లు జూన్ 16వ తేదీతో ముగుస్తాయి. డిమాండ్ అధికంగా ఉండే కోర్సులకు రూపకల్పన చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి తరచూ సూచిస్తున్న నేపథ్యంలో ఆరు నెలలుగా ఉన్నత విద్యామండలి తీవ్ర కసరత్తు చేసింది. ఏవియేషన్, డిఫెన్స్, సైబర్ టెక్నాలజీ, మారిటైమ్, టూరిజం అండ్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ తదితర పలు కోర్సులను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. అన్ని వర్సిటీల నుంచి బీఓఎస్ ఛైర్మన్లను ఆహ్వానించి సిలబస్ కూడా రూపొందించింది. అయితే దోస్త్‌కు సంబంధించి కీలక నిర్ణయాలు ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్ (పీఎంయూ) పీఎంయూ సమావేశంలోనే తీసుకుంటామని విద్యాశాఖ చెబుతోంది. కొత్త కోర్సులకు ఆయా వర్సిటీల అనుమతులు లేవని, ఇప్పటివరకు మూడుసార్లు పీఎంయూ సమావేశాలు జరిగినా వాటిని సమర్పించలేదని కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన చెబుతున్నారు. వర్సిటీల్లో ఆయా విభాగాల బీఓఎస్ కాకుండా స్టాండింగ్ కమిటీ ఆఫ్ అకడమిక్ సెనేట్‌ల ఆమోదం, ఏఐసీటీఈ అనుమతులు కూడా ఉండాలని ఆమె స్పష్టం చేశారు.

## బోధన ఫీజులు.. ఎప్పటికప్పుడు చెల్లింపులు

- ప్రతినెలా రూ.200 కోట్లు విడుదల
- త్వరలో విధివిధానాలు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ, దివ్యాంగ విద్యార్థులకు బోధన ఫీజులు, ఉపకారవేతనాల చెల్లింపుల్లో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించిన బిల్లులు మరుసటి ఆర్థిక సంవత్సరంలో ఇస్తే... 2026-27 నుంచి ఫీజులు ఆ ఏడాది ముగిసే లోగానే చెల్లించనుంది. దీనికోసం ప్రతి నెలా రూ.200కోట్లు వెచ్చించనుంది. త్వరలోనే విధివిధానాలు జారీ చేయనుంది. ఇప్పటికే సంక్షేమశాఖలన్నీ కలిసి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేయగా.. రెండు, మూడు రోజుల్లో ఆర్థికశాఖ, సీఎం ఆమోదం అనంతరం అమల్లోకి రానున్నాయి. ముందుగా దరఖాస్తు చేసిన విద్యార్థులకే నిధుల విడుదలలో ప్రభుత్వం తొలి ప్రాధాన్యం కల్పించనుంది. ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన వెంటనే విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి. వచ్చినవి వచ్చినట్లు జిల్లా సంక్షేమాధికారులు ఆమోదిస్తారు. ఆ వెంటనే విద్యార్థులందరికీ ఫీజుల చెల్లింపులు జరుగుతాయి.

సాక్షి
హైదరాబాద్, ఆదివారం, 24, మే, 2026

# సమ్మక్క, సారక్క వర్సిటీలో కొత్తకోర్సులు

- 2026–27 విద్యా సంవత్సరం నుంచి అమల్లోకి




సాక్షి, హైదరాబాద్: 2026–27 విద్యా సంవత్సరం నుంచి పలు కొత్త కోర్సులను ప్రారంభిస్తున్నట్టు సమ్మక్క, సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ప్రకటించింది. ఐఐటీ హైదరాబాద్, టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టీఐఎస్ఎస్) వంటి ప్రముఖ విద్యాసంస్థల సహకారంతో వీటిని చేపడుతున్నట్టు ములుగులోని ఈ వర్సిటీ డీన్ ఆఫ్ అకడమిక్స్ జి.రాం రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

**కోర్సులు, అర్హతలు ఇలా..**

- ఐఐటీ హైదరాబాద్ సహకారంతో బీటెక్– కంప్యూటర్ సైన్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సు. దీనికి ఇంటర్మీడియెట్ ఎంపీసీలో కనీసం 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత
- బీఎస్సీ (హానర్స్)– కంప్యూటర్ సైన్స్ అండ్ డేటా అనలిటిక్స్. అర్హత: ఇంటర్మీడియెట్ ఎంపీసీలో కనీసం 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత
- బీఎస్సీ (హానర్స్)– మేథమెటిక్స్ అండ్ కంప్యూటింగ్. అర్హత: ఇంటర్మీడియెట్ ఎంఈసీ లేదా ఎంపీసీలో కనీసం 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత

**టీఐఎస్ఎస్ సహకారంతో..**

- ఎంఏ– పబ్లిక్ పాలసీ, గవర్నెన్స్ (డెవలప్‌మెంటల్ స్టడీస్). అర్హత: ఏదైనా డిగ్రీలో కనీసం 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత.

**ఇప్పటికే కొనసాగుతున్న కోర్సులు...**

- బీఎస్సీ (హానర్స్)– .ఇంగ్లిష్. అర్హత: ఇంటర్మీడియెట్ ఏదైనా గ్రూప్‌లో కనీసం 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత
- బీఎస్సీ (హానర్స్)– ఎకనమిక్స్. అర్హత: ఇంటర్మీడియెట్ ఏదైనా గ్రూప్‌లో కనీసం 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత

పై కోర్సుల్లో అడ్మిషన్, ఇతర వివరాల కోసం 7382437384, 9347809918 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు. admissions@ssctu.ac.in వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

ఆంధ్రజ్యోతి

# జేఈఈ-నీట్ విలీనం?

## కేంద్రానికి హైలెవల్ కమిటీ సిఫారసు.. పేపర్ తయారీలో థర్డ్‌పార్టీ పాత్ర నిలుపుదల: ఎన్‌టీఏ

» ఫీజు తిరిగి చెల్లింపు ప్రారంభం

» అందుబాటులోకి ప్రత్యేక పోర్టల్



న్యూఢిల్లీ, మే 23: వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే నీట్ పేపర్ లీకైన వ్యవహారం తీవ్ర దుమారం రేపడంతో ఈ పరీక్ష నిర్వహణలో సంస్కరణలు తీసుకువచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం తీవ్ర కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో ఇస్రో మాజీ చీఫ్ కె. రాధాకృష్ణన్ నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీని నియమించింది. తాజాగా ఈ కమిటీ కొన్ని సిఫారసులను చేసినట్టు జాతీయ మీడియా పేర్కొంది. వీటి ప్రకారం.. ఇంజనీరింగ్, మెడికల్ కోర్సుల్లో ప్రవేశాలకు ప్రస్తుతం విడివిడిగా నిర్వహిస్తున్న జేఈఈ, నీట్‌లను ఇక నుంచి విలీనం చేసి.. ఒకే జాతీయ ప్రవేశ పరీక్షా విధానాన్ని తీసుకువచ్చే అంశంపై కేంద్రం దృష్టిసారించింది. అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల ప్రవేశానికి సంబంధించి ఒకే ప్రవేశ పరీక్ష విధానం తీసుకువచ్చే అంశంపై చర్చలు జరుగుతున్నాయని పార్లమెంటరీ స్థాయీ సంఘానికి అధికారులు సమాచారం ఇచ్చారు. రాధాకృష్ణన్ కమిటీ సిఫారసుల మేరకు ఈ విధానంపై చర్చలు జరుపుతున్నట్టు తెలిసింది. ఎన్‌టీఏ నిర్వహించే పరీక్షల సంస్కరణల నేపథ్యంలో 'అండర్ గ్రాడ్యుయేట్ ప్రవేశాల కోసం పరీక్షల సమన్వయం, ఏకీకరణ' అనే ఆలోచనను ఈ కమిటీ పేర్కొంది. దీని ప్రకారం.. జేఈఈ, నీట్‌లను ఒకే బోర్డు ఎగ్జామినేషన్ తరహాలో నిర్వహించే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్టు అధికారులు తెలిపారు. అయితే.. ఇంజనీరింగ్‌లో చేరేవారికి గణితం, వైద్య విద్యలో చేరాలనుకునేవారికి జీవశాస్త్రం వంటి సబ్జెక్టులను ప్రత్యేక విభాగాలుగా కొనసాగించనున్నారు. కాగా, కామన్ ప్రవేశ పరీక్ష ప్రతిపాదనను పార్లమెంటరీ స్థాయీ సంఘంలోని చాలా మంది సభ్యులు సమర్థించారు. అలాగే, భవిష్యత్తులో నీట్ అభ్యర్థులకు అర్హతలను కఠినతరం చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రవేశ పరీక్ష రాసేందుకు అలాగే అభ్యర్థుల వయసుకు పరిమితులు విధించాలనే సిఫారసులపైనా కమిటీ చర్చించింది. ఈ సందర్భంగా ప్రవేశ పరీక్షల్లో తీసుకురావాలని భావిస్తున్న సంస్కరణలను ఎన్‌టీఏ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్, ఉన్నత విద్య కార్యదర్శి వినీత్ జోషిలు స్థాయీ సంఘానికి వివరించారు. కంప్యూటర్ ఆధారిత పరీక్షా విధానంపైనా చర్చించారు. మరోవైపు.. ప్రశ్న పత్రాల రూపకల్పనపై బయటి వ్యక్తుల సేవలను వినియోగించుకోరాదని, థర్డ్ పార్టీ ఏజెన్సీలను నిలుపుదల చేయాలని నిర్ణయించినట్టు ఎన్‌టీఏ అధికారులు తెలిపారు. కాగా.. స్థాయీ సంఘం చర్చలు ఫలవంతంగా సాగుతున్నాయని కమిటీ చైర్మన్ దిగ్విజయ్ సింగ్ తెలిపారు.

### ఫీజు తిరిగి చెల్లింపునకు పోర్టల్

నీట్ పేపర్ లీకైన నేపథ్యంలో అభ్యర్థులు కట్టిన ప్రవేశ పరీక్ష ఫీజును ఎన్‌టీఏ తిరిగి చెల్లిస్తామని ప్రకటించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం దీనికి సంబంధించి ఫీజును తిరిగి చెల్లించేందుకు వీలుగా ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించింది. అభ్యర్థులు తమ వివరాలను నమోదు చేసి.. 'రిఫండ్' లింక్‌పై క్లిక్ చేయాలని, అనంతరం.. బ్యాంకు అకౌంట్ వివరాలను నమోదు చేయడం ద్వారా ఫీజును తిరిగి పొందవచ్చని అధికారులు వివరించారు. ఒకసారి వివరాలు నమోదు చేసిన తర్వాత.. వాటిని మార్చేందుకు అవకాశం ఉండదని తెలిపారు. ఫీజు రీఫండ్ సదుపాయం ఈ నెల 27 వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. కాగా, వచ్చే నెలలో నిర్వహించే నీట్ పునః పరీక్షకు ఎలాంటి రుసుములు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

## నీట్ అడ్మిషన్ మానిటరింగ్ పోర్టల్ తిరిగి ప్రారంభం

హైదరాబాద్, మే 23 (ఆంధ్రజ్యోతి): దేశంలోని అన్ని వైద్య కళాశాలలు, పీజీ వైద్య విద్యా సంస్థలకు జాతీయ వైద్య కమిషన్(ఎన్ఎంసీ) కీలక ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థుల ప్రవేశాల వివరాల నమోదుకు సంబంధించిన నీట్ అడ్మిషన్ మానిటరింగ్ పోర్టల్‌ను తిరిగి అందుబాటులోకి తెచ్చినట్టు ప్రకటించింది. అంతేకాక, 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పీజీ అడ్మిషన్ల వివరాలను జూన్ 8వ తేదీ లోపు అన్ని విద్యాసంస్థలు అడ్మిషన్ మానిటరింగ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చెయ్యాలని స్పష్టం చేసింది. నిజానికి 2025-26కు సంబంధించి పీజీ అడ్మిషన్ల వివరాలను అప్‌లోడ్ చేయడానికి గత నెల 15 వరకు గడువు ఇచ్చారు. కానీ చివరి రోజున ఎదురైన సాంకేతిక లోపాల వల్ల చాలా కళాశాలలు తమ సమాచారాన్ని అప్‌లోడ్ చెయ్యలేకపోయాయి.

## సమ్మక్క-సారక్క వర్సిటీలో కొత్త కోర్సులు

హైదరాబాద్, మే 23 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా కేంద్రంలోని సమ్మక్క-సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం 2026-27 విద్యా సంవత్సరంలో కొత్త కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తోంది. ఐఐటీ హైదరాబాద్, టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్(టిస్) సహకారంతో ఈ కోర్సులను అందిస్తోంది. బీటెక్ (కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్), బీఎస్సీ(హానర్స్-కంప్యూటర్ సైన్స్ అండ్ డేటా అనలిటిక్స్)లో ప్రవేశానికి ఇంటర్ ఎంపీసీలో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత కలిగి ఉండాలని, అదే బీఎస్సీ(హానర్స్- మ్యాథమెటిక్స్ అండ్ కంప్యూటింగ్)లో ప్రవేశానికి ఇంటర్‌లో ఎంఈసీ లేదా ఎంపీసీలో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని వర్సిటీ పేర్కొంది. ఎంఏ(పబ్లిక్ పాలసీ-గవర్నెన్స్-డెవలప్‌మెంట్ స్టడీస్)లో ఏదేని డిగ్రీలో కనీసం 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలని సూచించింది. ఇప్పటికే ఉన్న బీఎస్సీ(హానర్స్/ఎకనామిక్స్)లో ప్రవేశానికి ఇంటర్‌లో ఏదేని గ్రూప్‌లో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన వారు అర్హులని వర్సిటీ పేర్కొంది. మరిన్ని వివరాలకు 73824 37384(వినీత్), 93478 09918(సాయి) ఫోన్ నంబర్లలో లేదా www.ss-ctu.ac.in అనే వెబ్‌సైట్‌లో లేదా admissions@ssctu.ac.in ఈ మెయిల్ ద్వారా సంప్రదించవచ్చు.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, శనివారం 23 మే 2026

## నేడు పాలిసెట్, ఎల్‌పీ సెట్ ఫలితాలు

హైదరాబాద్, మే 22 (నమస్తే తెలంగాణ): డిప్లొమా ఇన్ ఇంజినీరింగ్ (పాలిటెక్నిక్) కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన టీజీ పాలిసెట్, ఐటీఐ కోర్సులు పూర్తిచేసిన వారికి పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించేందుకు నిర్వహించిన ఎల్‌పీ సెట్ ఫలితాలు శనివారం 11:30 గంటలకు విడుదలకానున్నాయి.

## పీఈసెట్ హాల్ టికెట్ల విడుదల

హైదరాబాద్, మే 22 (నమస్తే తెలంగాణ): బీపీఈడీ, యూజీ డీపీఈడీ కోర్సుల్లోని సీట్ల భర్తీకి నిర్వహించే తెలంగాణ ఫిజికల్ ఎడ్యుకేషన్ సెట్ హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. ఈ హాల్‌టికెట్లను https://pecet.tgche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించి డౌన్‌లోడ్ చేసుకోవాలని కన్వీనర్ ప్రొఫెసర్ రాజేష్‌కుమార్ తెలిపారు.

ఆంధ్రజ్యోతి
హైదరాబాద్ • శనివారం 23 మే 2026

## పీఈ సెట్ హాల్‌టికెట్ల విడుదల

బ్యాచ్‌లర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (బీపీఈడీ)తో పాటు పలు కోర్సుల్లో ప్రవేశాల కోసం జరిగే తెలంగాణ ఫిజికల్ ఎడ్యుకేషన్ (పీఈ) సెట్ హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. అభ్యర్థులు http://pecet.tgche.ac.in వెబ్‌సైట్ ద్వారా హాల్‌టికెట్లను పొందవచ్చు. ఈ ఏడాది ఈ పరీక్ష కోసం 3,300 మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ రాజేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 31 నుంచి జూన్ 3 వరకు ఫిజికల్, స్కిల్ టెస్ట్‌లను కరీంనగర్‌లోని శాతవాహన యూనివర్సిటీ మైదానంలో నిర్వహించనున్నారు.

THURSDAY 21 MAY 2026 | THE HANS INDIA | HYDERABAD



Governor Shiv Pratap Shukla convenes a high level meeting with Telangana Council of Higher Education Chairman V Balakista Reddy at Lok Bhavan on Wednesday to review ongoing academic reforms and chart a future roadmap for higher education.

# Telangana charts Vision 2047 roadmap for higher education

**Governor Shiv Pratap Shukla and Higher Education Council discuss reforms to build a globally competitive academic ecosystem**

HANS NEWS SERVICE
HYDERABAD

GOVERNOR Shiv Pratap Shukla convened a high level meeting with Telangana Council of Higher Education Chairman V Balakista Reddy at Lok Bhavan on Wednesday to review ongoing academic reforms and chart a future roadmap for higher education. During the meeting, the Governor examined key initiatives, including skill development programmes, employability enhancement measures, digital learning, curriculum modernisation, and industry linked innovation ecosystems.

The discussions centred on aligning these reforms with the long term goals of the Rising Telangana Vision 2047 and Viksit Bharat 2047, which aim to transform the state into a premier hub of academic excellence and innovation.

The Governor commended the proactive approach of the council and urged universities to strengthen academic standards, research productivity, governance reforms, and institutional accountability.

He emphasised the importance of fostering global collaborations and enhancing student employability to position Telangana as a leading destination for higher education in India. Directing the council to ensure administrative efficiency, the Chancellor requested a comprehensive report outlining key academic and administrative challenges faced by state universities. This document will serve as a basis for targeted policy level interventions.

The Governor also announced that a review meeting with Vice Chancellors of all state universities will be held shortly. This session will focus on critical areas including academic governance, infrastructure, faculty recruitment, examination reform, accreditation processes, research output, financial health, and student welfare. The primary objective is to ensure effective coordination and institutional strengthening across the entire higher education ecosystem. \

The council reaffirmed its commitment to work closely with the Chancellor and the state government to promote research, innovation, skill development, and inclusive academic excellence. Through these concerted efforts, the administration seeks to meet national aspirations while securing a bright and competitive future for every student across the state.

నవతెలంగాణ
గురువారం 21 మే 2026

# విద్యాప్రమాణాలు పెంచండి

## విశ్వవిద్యాలయాల సమీక్షలో గవర్నర్ శివప్రతాప్ శుక్లా

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో విద్యా ప్రమాణాలు, పరిశోధన సామర్థ్యం, ఆవిష్కరణలు, పరిపాలనా సంస్కరణలు, విద్యార్థుల ఉపాధి సామర్థ్యం, సంస్థాగత బాధ్యత, అంతర్జాతీయ భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేయాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. బుధవారంనాడిక్కడి లోక్ భవన్‌లో తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డితో కలిసి విశ్వవిద్యాలయాల్లో ప్రమాణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణ ఉన్నత విద్యామండలి, రాష్ట్ర విశ్వవిద్యాలయాలు అమలు చేస్తున్న విద్యా సంస్కరణలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ఉపాధి అవకాశాల పెంపు చర్యలు, డిజిటల్ లెర్నింగ్ కార్యక్రమాలు, పాఠ్య ప్రణాళికల ఆధునీకరణ, ఆవిష్కరణల ప్రోత్సాహం, పరిశ్రమల అనుసంధానిత కోర్సులు తదితర అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. "రైజింగ్ తెలంగాణ విజన్-2047" మరియు "వికసిత భారత్-2047" లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ ఉన్నత విద్యను అభివృద్ధి చేసే దిశగా చర్చలు చేపట్టాలని ఆదేశించారు. విశ్వవిద్యాలయాల ఛాన్సలర్ తక్షణ జోక్యం చేసుకోవాల్సిన అంశాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని కోరారు. విశ్వవిద్యాలయాల విద్యా, పరిపాలనా, మౌలిక వసతులు, అధ్యాపకుల నియామకాలు, పరీక్షల నిర్వహణ, గుర్తింపు (అక్రెడిటేషన్), పరిశోధన, ఆర్థిక వ్యవహారాలు, విద్యార్థి సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు.

మన తెలంగాణ
గురువారం 21, మే 2026

www.manatelangana.news

# ఉన్నత విద్యా సంస్కరణలపై గవర్నర్ సమీక్ష

- వర్సిటీల విసిలతో త్వరలో సమావేశం
- గవర్నర్‌ను కలిసిన ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి



మన తెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రాన్ని దేశంలోనే ప్రముఖ ఉన్నత విద్యా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలని రాష్ట్ర గవర్నర్, విశ్వ విద్యాలయాల ఛాన్సలర్ శివ ప్రతాప్ శుక్లా సూచించారు. బుధవారం లోక్ భవన్‌లో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి (టిజిసిహెచ్ఇ) చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డితో రాష్ట్ర ఉన్నత విద్యా రంగ బలోపేతంపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాలు, టిజిసిహెచ్ఇ అమలు చేస్తున్న విద్యా సంస్కరణలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ఉపాధి అవకాశాల పెంపు, డిజిటల్ లెర్నింగ్, పాఠ్య ప్రణాళికల ఆధునీకరణ, ఆవిష్కరణల ప్రోత్సాహం, పరిశ్రమల అనుసంధానిత కోర్సులపై గవర్నర్ సమీక్షించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ విద్యా ప్రమాణాలు, పరిశోధన సామర్థ్యం, ఆవిష్కరణలు, పరిపాలనా సంస్కరణలు, విద్యార్థుల ఉపాధి సామర్థ్యం, సంస్థాగత బాధ్యతాయుత, అంతర్జాతీయ భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. టిజిసిఇ చేపడుతున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు. వర్సిటీలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న విద్యా, పరిపాలనా సమస్యలపై గవర్నర్ విపులంగా ఆరాతీశారు. ఛాన్సలర్ తక్షణ జోక్యం అవసరమైన అంశాలపై సమగ్ర నివేదికను సిద్ధం చేసి సమర్పించాలని టిజిసిహెచ్ఇని ఆయన ఆదేశించారు. త్వరలో రాష్ట్ర విశ్వవిద్యాలయాల వైస్‌చాన్సలర్లు, టిజిసిఇ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు గవర్నర్ తెలిపారు. ఈ సమావేశంలో విశ్వవిద్యాలయాల వారీగా విద్యా, పరిపాలనా, మౌలిక వసతులు, అధ్యాపకుల నియామకాలు, పరీక్షల నిర్వహణ, అక్రెడిటేషన్, పరిశోధన, ఆర్థిక వ్యవహారాలు, విద్యార్థి సంక్షేమంపై సమీక్షించి అవసరమైన విధాన నిర్ణయాలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. కాగా, ఛాన్సలర్, ప్రభుత్వం, రాష్ట్ర విశ్వవిద్యాలయాలతో సమన్వయంగా పనిచేస్తూ తెలంగాణను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఉన్నత విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని టిజిసిహెచ్ఇ చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి తెలిపారు.

జనరల్ దిశ గురువారం, మే 21, 2026

# రాష్ట్రాన్ని ఉన్నత విద్యా కేంద్రంగా తీర్చిదిద్దాలి

- గవర్నర్ శివప్రతాప్ శుక్లా
- లోక్ భవన్‌లో గవర్నర్‌తో టీజీసీహెచ్ఈ చైర్మన్ ప్రొ. బాలకిష్టారెడ్డి భేటీ

**దిశ, తెలంగాణ బ్యూరో:**

రాష్ట్ర ఉన్నత విద్యారంగ బలోపేతానికి, భవిష్యత్ కార్యాచరణపై గవర్నర్, విశ్వవిద్యాలయాల చాన్స్‌లర్ శివప్రతాప్ శుక్లా విస్తృత సమీక్ష నిర్వహించారు. బుధవారం హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి గవర్నర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అమలవుతున్న విద్యా సంస్కరణలు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు చర్యలు, డిజిటల్ లెర్నింగ్, పాఠ్య ప్రణాళికల ఆధునీకరణ, పరిశ్రమల అనుసంధానిత కోర్సుల పురోగతిపై గవర్నర్ ఆరా తీశారు. రైజింగ్ తెలంగాణ విజన్-2047, వికసిత భారత్-2047 లక్ష్య సాధన దిశగా తెలంగాణ ఉన్నత విద్యను అభివృద్ధి చేయడంపై చర్చించారు. ఉన్నత విద్యామండలి చేపడుతున్న కార్యక్రమాలను అభినందించిన గవర్నర్.. రాష్ట్రంలోని వర్సిటీలు విద్యా ప్రమాణాలు, పరిశోధన సామర్థ్యం, ఆవిష్కరణలు, పరిపాలనా సంస్కరణలు, అంతర్జాతీయ భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రాన్ని దేశంలోనే ప్రముఖ ఉన్నత విద్యా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలన్నారు.

## త్వరలోనే వీసీలతో కీలక సమావేశం

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న విద్యా, పరిపాలనా సమస్యలపై గవర్నర్ విపులంగా చర్చించారు. చాన్స్‌లర్ తక్షణ జోక్యం అవసరమైన అంశాలపై సమగ్ర నివేదికను సిద్ధం చేసి సమర్పించాలని ఉన్నత విద్యామండలిని ఆదేశించారు. త్వరలోనే రాష్ట్ర విశ్వవిద్యాలయాల వీసీలు, ఉన్నత విద్యామండలి అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు గవర్నర్ వెల్లడించారు. ఈ సమావేశంలో వర్సిటీల వారీగా మౌలిక వసతులు, అధ్యాపకుల నియామకాలు, పరీక్షల నిర్వహణ, అక్రెడిటేషన్ (గుర్తింపు), ఆర్థిక వ్యవహారాలు, విద్యార్థి సంక్షేమంపై చర్చించి కీలక విధాన నిర్ణయాలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.


గవర్నర్‌కు బుక్ అందజేస్తున్న బాలకిష్టారెడ్డి

హైదరాబాద్, గురువారం 21 మే 2026

నమస్తే తెలంగాణ

## వర్సిటీలపై సమగ్ర నివేదిక ఇవ్వండి

### గవర్నర్ శివప్రతాప్ శుక్లా

హైదరాబాద్, మే 20 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లోని స్థితిగతులపై సమగ్ర నివేదికను సిద్ధం చేసి సమర్పించాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఉన్నత విద్యామండలి అధికారులను ఆదేశించారు. చాన్సలర్ హోదాలో తన తక్షణ జోక్యం అవసరమైన అంశాలపై నివేదిక సమర్పించాలని సూచించారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డిని గవర్నర్ లోక్‌భవన్‌కు పిలిపించుకుని పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ వర్సిటీలవారిగా విద్య, పాలన, మౌలిక వసతుల కల్పన, ప్రొఫెసర్ల నియామకాలు, పరీక్షల నిర్వహణ, అక్రెడిటేషన్, పరిశోధన, ఆర్థిక అంశాలపై విశ్వవిద్యాలయాలవారిగా సమీక్ష నిర్వహిస్తామని వెల్లడించారు.

నవతెలంగాణ
బుధవారం 20 మే 2026

# పీజీఈసెట్ పరీక్ష వాయిదా

## కన్వీనర్ డాక్టర్ కె.వెంకటేశ్వర రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టీజీ పీజీఈసెట్ -2026 పరీక్షల్లో భాగంగా 28 నాడు తలపెట్టిన పరీక్షలను జూన్ 1వ తేదీన నిర్వహించనున్నట్టు సెట్ కన్వీనర్ డాక్టర్ కె.వెంకటేశ్వర రావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బక్రీద్ పండుగ సందర్భంగా పరీక్షను వాయిదా వేసినట్టు ఆయన చెప్పారు. మిగిలిన పరీక్షలు ముందుగా ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ నెల 22న ఉదయం 11 గంటల నుంచి అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవచ్చు.

నమస్తే తెలంగాణ

హైదరాబాద్, బుధవారం 20 మే 2026

## పీజీఈసెట్ పరీక్షలపై బక్రీద్ ఎఫెక్ట్

హైదరాబాద్, మే 19(నమస్తే తెలంగాణ) : ఎంటెక్, ఎంఈ, ఎంఫార్మసీ కోర్సుల్లో ప్రవేశ పరీక్ష పీజీఈసెట్ షెడ్యూల్ మారింది. 28న బక్రీద్ ఉండగా, అదే రోజు నుంచి 31వరకు నాలుగు రోజుల పాటు పరీక్షలు నిర్వహించాల్సి ఉన్నది. పండుగ కారణంగా ఈ పరీక్షలు 29న ప్రారంభమై, జూన్1న ముగుస్తాయి. 2[illegible]న హాల్‌టికెట్లను విడుదల చేస్తామని కన్వీనర్ వెంకటేశ్వర్‌రావు తెలిపారు.

ఆంధ్రజ్యోతి
హైదరాబాద్ ● బుధవారం 20 మే 2026

# టీజీ పీజీఈసెట్ పరీక్షలు వాయిదా

## జూన్ 1కి రీషెడ్యూల్

హైదరాబాద్ సిటీ, మే 19 (ఆంధ్రజ్యోతి) పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(పీజీఈసెట్)-2026 మొదటి రోజు పరీక్షలు వాయిదా పడ్డాయి. ఈ నెల 28న బక్రీద్ సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించడంతో ఆ రోజు ఉదయం సెషన్‌లో జరగాల్సిన జియో ఇంజనీరింగ్, జియో ఇన్ఫర్మాటిక్స్, ఫార్మసీ పరీక్షలతో పాటు మధ్యాహ్నం సెషన్‌లో జరగాల్సిన సివిల్, ఎలక్ట్రికల్, ఫుడ్ టెక్నాలజీ, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ పరీక్షలను జూన్ 1వ తేదీకి రీషెడ్యూల్ చేశారు. ఈ మేరకు పీజీఈసెట్ కన్వీనర్ వెంకటేశ్వరరావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా 29, 30, 31వ తేదీల్లో జరగాల్సిన పరీక్షలు యథావిధిగా జరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

దిశ జనరల్ బుధవారం, మే 20, 2026

# దోస్త్ చేయడంలే!

- మొదటి విడతలో తగ్గిన డిగ్రీ అడ్మిషన్లు
- ఈ ఏడాది 56,147 మందికే సీట్ల కేటాయింపు
- కొత్త కోర్సులపై ఆసక్తి చూపని విద్యార్థులు

**దిశ, తెలంగాణ బ్యూరో:**

రాష్ట్రంలో డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం నిర్వహిస్తున్న దోస్త్ మొదటి విడత కేటాయించిన సీట్ల సంఖ్య తగ్గింది. గతేడాదితో పోలిస్తే ఈసారి విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంది. గతేడాది ఫస్ట్ ఫేజ్‌లో 60,436 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందగా.. ఈసారి వారి సంఖ్య 56,147కే పరిమితమైంది. గతేడాది మొదటి విడత కౌన్సెలింగ్‌లో ఒక్క విద్యార్థి కూడా ఆప్షన్ ఇవ్వని కాలేజీలు 74 ఉండగా ఈసారి మాత్రం 79కు చేరింది. ప్రైవేట్ కాలేజీల్లో మౌలిక వసతుల లేమి, ఉపాధి అవకాశాలు లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని తెలుస్తున్నది. డిమాండ్‌కు అనుగుణంగా ప్రవేశపెట్టిన కొత్త కోర్సుల్లో ప్రవేశాలు సైతం ఈసారి చాలా తక్కువగానే నమోదయ్యాయి. విద్యార్థులు పాత, సంప్రదాయ కోర్సుల వైపే మొగ్గు చూపడం లేదా ఇంజినీరింగ్ తదితర ఇతర ప్రొఫెషనల్ కోర్సుల వైపు వెళ్లడంతో కొత్త కోర్సుల్లో సీట్లు ఖాళీగా మిగిలిపోయే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. మార్కెట్‌లో కొత్త కోర్సుల ప్రాధాన్యం, తద్వారా లభించే ఉపాధి అవకాశాలపై ఇప్పటికే కాలేజీల డీన్‌లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించామని ఉన్నత విద్యామండలి అధికారులు పేర్కొంటున్నారు. వచ్చే ఫేజ్-2, ఫేజ్-3 కౌన్సెలింగ్ నాటికి అడ్మిషన్ల సంఖ్య పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# పీజీఈసెట్ షెడ్యూల్‌లో మార్పు

- మే 28న పరీక్ష జూన్ 1కి వాయిదా
- 22 నుంచి హాల్ టికెట్స్ డౌన్‌లోడ్

**దిశ, తెలంగాణ బ్యూరో:**

బక్రీద్ పండగను పురస్కరించుకుని ఈ నెల 28న జరగాల్సిన టీజీ పీజీఈసెట్-2026 ప్రవేశ పరీక్షను వాయిదా వేసినట్లు కన్వీనర్ ప్రొఫెసర్ కె.వెంకటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 28న జరగాల్సిన పరీక్షను జూన్ 1వ తేదీన నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే పరీక్ష సమయాల్లో ఎలాంటి మార్పు ఉండబోదని స్పష్టం చేశారు. మిగిలిన మే 29, 30, 31వ తేదీల్లో జరగాల్సిన పరీక్షలు మునుపటి షెడ్యూల్ ప్రకారమే యథాతథంగా కొనసాగుతాయని తెలిపారు.

## మే 22 నుంచి హాల్ టికెట్లు

పీజీఈసెట్ కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 22న ఉదయం 11 గంటల నుంచి అధికారిక వెబ్‌సైట్ www.pgecet.tgche.ac.in ద్వారా తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కన్వీనర్ కోరారు. సవరించిన షెడ్యూల్ ను వెబ్ సైట్ లో పొందుపరిచినట్లు పేర్కొన్నారు.

మన తెలంగాణ
బుధవారం 20, మే 2026

# సిఎస్ఇ సీటుకు యమక్రేజ్

- ఇంజినీరింగ్‌లో కంప్యూటర్ సైన్స్ కోర్సుకు ఫుల్ డిమాండ్
- తన ర్యాంకుకు కన్వీనర్ కోటా రాదనుకుంటే మేనేజ్‌మెంట్ కోటాకైనా సిద్ధపడుతున్న విద్యార్థులు
- అక్కడా దొరక్కపోతే పొరుగు రాష్ట్రాలకు రెడీ
- టాప్ కాలేజీల్లో కంప్యూటర్ సైన్స్ కోర్సుకు రూ.15లక్షల పైనే ఫీజు
- కోర్ బ్రాంచీలను కాపాడుకునేందుకు ప్రభుత్వం అపసోపాలు



మన తెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలో ఎప్‌సెట్ ఫలితాలు విడుదలయ్యాయి...విద్యార్థులకు వచ్చిన ర్యాంకు ఆధారంగా ఇంజనీరింగ్‌లో తమకు ఏ బ్రాంచీలో...ఏ కాలేజీలో సీటు లభిస్తుందో ఇప్పటికే ఒక అంచనా వచ్చారు. ప్రస్తుతం ఇంజనీరింగ్‌లో కంప్యూటర్ సైన్స్(సిఎస్ఇ), దాని అనుబంధ బ్రాంచీలకు ఎక్కువ డిమాండ్ ఉంది. కన్వీనర్ కోటాలో కంప్యూటర్ సైన్స్ సీటు రాదని అంచనాకు వచ్చిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మేనేజ్‌మెంట్‌లోనైనా సిఎస్ఇ సీటు పొందేందుకు తీవ్రంగా అన్వేషిస్తున్నారు. క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లోనే మంచి ప్యాకేజీతో ఉద్యోగం పొందడం, లేదంటే ఎంఎస్ చేసేందుకు విదేశాలకు వెళ్లాలనే దృక్పథంతో అందరూ ఈ బ్రాంచీపైనే ఆసక్తి చూపుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పుల కారణంగా సాఫ్ట్‌వేర్ రంగంలో నియామకాలు తగ్గుతున్నప్పటికీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మాత్రం సిఎస్ఇ సీట్ల కోసమే పోటీ పడుతున్నారు. ఈ బ్రాంచీలో రాష్ట్రంలో సీటు లభించకపోతే ఫీజు ఎక్కువైనా ప్రైవేట్ యూనివర్సిటీలలో చేరేందుకు లేదా ఇతర రాష్ట్రాలకు వెళ్లి తరువాయి 13లో

## సిఎస్ఇ సీటుకు యమక్రేజ్

మొదటిపేజీ తరువాయి

చదువుకునేందుకు కూ డా వెనుకాడటం లేదు. ప్రైవేటు కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోటా సీట్ల భర్తీకి ఇప్పటివరకు ప్రకటన విడుదల కాలేదు. అయినా టాప్ కాలేజీల్లో సిఎస్ఇ సీటు కోసం ఇప్పటి నుంచే ప్రయత్నాలు మొదలుపెట్టారు.

మంచి ర్యాంకు వచ్చిన విద్యార్థులకు కోరుకున్న కళాశాలలో కోరుకున్న కోర్సులో సీటు లభిస్తుంది. మధ్యస్థంగా ర్యాంకు ఉన్న విద్యార్థులకు కోరుకున్న కళాశాలగానీ లేదా కోరుకున్న కోర్సుగానీ ఏదో ఒకటే లభిస్తుంది. కన్వీనర్ కోటా కింద సీటు రాదని భావిస్తున్న విద్యార్థులు యాజమాన్య కోటాలో అధిక ఫీజు చెల్లించి అయినా సిఎస్ఇలో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు.

### రెండు కోటాలకు డిమాండ్

ఇంజనీరింగ్‌లో చేరాలనుకునే విద్యార్థులు కళాశాల కంటే కూడా బ్రాంచీకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ సీటుకు కన్వీనర్, మేనేజ్‌మెంట్ రెండు కోటాలలో అధిక డిమాండ్ ఉంది. యాజమాన్య కోటాతోపాటు కన్వీనర్ కోటాలోనూ ఈ బ్రాంచీకే విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. తాము కోరుకున్న కళాశాలలో తాము కోరుకున్న బ్రాంచీలో సీటు పొందడానికే విద్యార్థులు మొదటి ప్రాధాన్యం ఇస్తున్నప్పటికీ, కళాశాలల విషయంలో కొంత రాజీపడుతున్నట్లు తెలుస్తోంది. తమ ర్యాంకును బట్టి కన్వీనర్ కోటాలో తాము కోరుకున్న బ్రాంచీలో సీటు రాదని భావిస్తున్న విద్యార్థులు యాజమాన్య కోటాలో అయినా కంప్యూటర్ సైన్స్‌లోనే సీటు పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్రంలో టాప్ ఇంజినీరింగ్ కళాశాలలో మేనేజ్‌మెంట్ కోటా కంప్యూటర్ సైన్స్ సీటు రూ.15 లక్షలపైనే పలుకుతున్నట్లు సమాచారం. మధ్యస్థంగా ఉండే కళాశాలల్లో రూ.10 నుంచి రూ.12 లక్షల మధ్య వసూలు చేస్తున్నట్లు తెలిసింది. కంప్యూటర్ సైన్స్ అనుబంధ విభాగాల్లో కళాశాలను బట్టి సీట్లు రూ.7 నుంచి రూ. 10 లక్షలు పలుకుతున్నాయి.

### కోర్ బ్రాంచీలను కాపాడుకునేలా ప్రభుత్వం చర్యలు

గత కొన్నేళ్లుగా ఇంజినీరింగ్ అంటే కంప్యూటర్ సైన్స్ అన్నట్లుగా పరిస్థితి మారిపోయింది. ఎప్‌సెట్‌తో పాటు జెఇఇలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులతో పాటు ఈ పరీక్షలకు హాజరైన వారిలో 70 శాతం మందికిపైగా విద్యార్థులు కంప్యూటర్ సైన్స్, ఐటి, వాటి అనుబంధ కోర్సుల్లోనే చేరుతున్నారు.

దాంతో కోర్ బ్రాంచీలైన సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ తదితర బ్రాంచీలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. కోర్ బ్రాంచీలను కాపాడుకోకుంటే భవిష్యత్తులో సమతుల్యత దెబ్బతింటుందని భావిస్తున్న ప్రభుత్వం సీట్ల పెంపునకు, బ్రాంచీల విలీనానికి అనుమతి ఇవ్వడం లేదు.

నవతెలంగాణ మంగళవారం 19 మే 2026

## లాసెట్, పీజీఎల్ సెట్ కు 81.32 శాతం హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నిర్వహించిన లాసెట్, పీజీఎల్ సెట్ కు 81.32 శాతం హాజరయ్యారు. మొత్తం 66,864 మంది దరఖాస్తు చేసుకోగా అందులో 54,374 మంది పరీక్ష రాశారు. ఈ పరీక్షను 3 సెషన్లలో మొత్తం 71 సెంటర్లలో నిర్వహించారు. మే 23న ప్రిలిమినరీ కీని విడుదల చేస్తారు. మే 25 వరకు అభ్యంతరాలను నమోదు చేయొచ్చని సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బి.విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.

## టీజీ పీజీఈసెట్ -2026 షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టీజీ పీజీఈసెట్ -2026 పరీక్షల షెడ్యూల్ ను కన్వీనర్ డాక్టర్ బి.వెంకటేశ్వర రావు సోమవారం విడుదల చేశారు. ఈ నెల 28 నుంచి 31 వరకు ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు రెండు సెషన్లలో పరీక్షలను నిర్వహిస్తారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష రాసేందుకు అనుమతించరు.

దిశ జనరల్ మంగళవారం, మే 19, 2026

# 28నుంచి పీజీ ఈసెట్

- ఉన్నత విద్యామండలి షెడ్యూల్



**దిశ, తెలంగాణ బ్యూరో:**
పోస్టు గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టీజీ పీజీ ఈసెట్ -2026 ఆన్‌లైన్ పరీక్షల షెడ్యూల్‌ను జేఎన్‌టీయూ, తెలంగాణ ఉన్నత విద్యామండలి సోమవారం సంయుక్తంగా విడుదల చేశాయి. ఈనెల 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల పాటు పరీక్షలు జరగనున్నాయి. మొత్తం 19 సబ్జెక్టులకు 26,005 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అత్యధికంగా కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ ఫర్ మేషన్ టెక్నాలజీకి 10,006 మంది, ఫార్మసీకి 8,248 మంది దరఖాస్తు చేసుకోగా అత్యల్పంగా టెక్స్‌టైల్ టెక్నాలజీకి పదిమంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు.

## ఇదీ టైం టేబుల్

పరీక్షలు ప్రతిరోజూ రెండు సెషన్లలో జరగనున్నాయి. ఫస్ట్ సెషన్ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటలకు వరకు, సెకండ్ సెషన్ మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుంది. 28న ఉదయం సెషన్‌లో జియో ఇంజినీరింగ్ అండ్ జియో ఇన్ ఫర్ మెటిక్స్, ఫార్మసీ, మధ్యాహ్నం సివిల్ ఇంజినీరింగ్ ఎగ్జామ్స్ ఉండనున్నాయి. 29న ఉదయం ఈసీఈ, బయోటెక్నాలజీ, మెకానికల్ ఇంజినీరింగ్, మధ్యాహ్నం ఈఈఈ, ఫుడ్ టెక్నాలజీ, ఏరోస్పేస్ ఇంజినీరింగ్ ఎగ్జామ్స్ జరగనున్నాయి. 30న ఉదయం ఇన్‌స్ట్రుమెంటేషన్, కెమికల్, టెక్స్‌టైల్ టెక్నాలజీ, మధ్యాహ్నం ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్, బయోమెడికల్ ఇంజినీరింగ్ పరీక్షలు జరగనున్నాయి. 31న ఉదయం సెషన్‌లో మైనింగ్, ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్ మెంట్, మధ్యాహ్నం మెటలర్జికల్, నానోటెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ ఫర్మేషన్ టెక్నాలజీ ఎగ్జామ్స్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.



## ఓయూలో 27న పరీక్ష బంద్

**దిశ, సికింద్రాబాద్:**
బక్రీద్ (ఈద్ ఉల్ అజ్హా) సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీలో మే 27న పరీక్ష నిర్వహించడం లేదని అధికారులు స్పష్టం చేశారు. చంద్రదర్శనం ఆధారంగా పండగ తేదీలో మార్పులు చోటు చేసుకుంటే పరీక్షల షెడ్యూల్‌ను తిరిగి నిర్ణయిస్తామని రిజిస్ట్రార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాజా సమాచారం కోసం విద్యార్థులు https://www.osmania.ac.in వెబ్‌సైట్‌ను పరిశీలించాలని సూచించారు.

ఈనాడు మంగళవారం మే 19, 2026

# కంప్యూటర్ సైన్స్‌కు 10 వేలు.. టెక్స్‌టైల్‌కు 10 మంది పోటీ

## పీజీఈసెట్‌లో 11 సబ్జెక్టులకు స్వల్పంగా దరఖాస్తులు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంఆర్క్ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహిస్తున్న పీజీఈసెట్‌లో 11 సబ్జెక్టులకు ఒక్కో దానికి దరఖాస్తుల సంఖ్య వంద లోపే ఉంది. పలు సబ్జెక్టులకు సీట్ల కంటే తక్కువ మంది దరఖాస్తు చేస్తుండటం గమనార్హం. ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు 19 సబ్జెక్టులకు ప్రవేశ పరీక్షలు జరగనున్నాయి. మొత్తం 26,005 మంది దరఖాస్తు చేశారని పీజీఈసెట్ కన్వీనర్ ఆచార్య కె.వెంకటేశ్వరరావు తెలిపారు. అందులో కంప్యూటర్ సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి అత్యధికంగా 10,006 మంది, ఆ తర్వాత ఫార్మసీకి 8,248, ఈసీఈకి 2,703 మంది దరఖాస్తు చేశారు. అదే సమయంలో టెక్స్‌టైల్ టెక్నాలజీకి అతి తక్కువగా కేవలం 10 మందే పోటీపడుతున్నారు. గత కొన్నేళ్లుగా పలు సబ్జెక్టులకు అతి స్వల్పంగా దరఖాస్తులు వస్తున్నాయి. ప్రవేశ పరీక్ష లేకుండా సీట్లు కేటాయిద్దామంటే.. ప్రొఫెషనల్ కోర్సుల్లో సీట్లకు తప్పకుండా పరీక్ష జరపాలని జీవో ఉంది. దీంతో సీట్ల కంటే తక్కువ దరఖాస్తులు వచ్చినా.. పరీక్ష జరపాల్సి వస్తోందని పీజీఈసెట్ వర్గాలు చెబుతున్నాయి. జీవోను సవరించుకొని.. కొన్ని డిమాండ్ లేని కోర్సుల్లో బీటెక్ మార్కుల ఆధారంగా సీట్లు భర్తీ చేయాలని, సీట్ల కంటే దరఖాస్తుల సంఖ్య తక్కువగా వస్తే ప్రవేశపరీక్ష లేకుండా ప్రవేశాలు కల్పించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# లాసెట్, పీజీ లాసెట్‌లకు 81.32% మంది హాజరు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా సోమవారం జరిగిన లాసెట్, పీజీ లాసెట్‌లకు 81.32% మంది హాజరయ్యారు. లాసెట్ మూడేళ్లు, ఐదేళ్లతో పాటు పీజీ లాసెట్‌కు 66,864 మంది దరఖాస్తు చేసుకోగా... 54,374 మంది పరీక్ష రాశారు. ప్రాథమిక కీని ఈ నెల 23వ తేదీన విడుదల చేస్తామని కన్వీనర్ విజయలక్ష్మి తెలిపారు.

మంగళవారం | హైదరాబాద్
19.05.2026
www.v6velugu.com

ప్రభాత
వెలుగు



# 28 నుంచి పీజీఈసెట్

- నాలుగు రోజుల పాటు జరగనున్న ఎగ్జామ్స్

హైదరాబాద్, వెలుగు: రాష్ట్రంలోని ఇంజనీరింగ్, ఫార్మసీ తదితర పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ నెల 28 నుంచి టీజీ పీజీఈసెట్ ఎగ్జామ్స్ ప్రారంభం కానున్నాయి. ఈ నెల 31 వరకు నాలుగు రోజుల పాటు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఈ ఏడాది మొత్తం 26,005 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు కన్వీనర్ కె.వెంకటేశ్వరరావు వెల్లడించారు. మే 28న ఉదయం సెషన్‌లో జియో-ఇంజనీరింగ్, ఫార్మసీ అభ్యర్థులకు, మధ్యాహ్నం సెషన్‌లో సివిల్, ఎలక్ట్రికల్, ఫుడ్ టెక్నాలజీ, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ పరీక్షలు జరుగుతాయి. మే 29న ఉదయం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, బయో-టెక్నాలజీ, మెకానికల్, మధ్యాహ్నం కంప్యూటర్ సైన్స్ అండ్ ఐటీ పరీక్షలు ఉంటాయి. మే 30న ఉదయం ఇన్‌స్ట్రుమెంటేషన్, కెమికల్, టెక్స్‌టైల్, మైనింగ్, మధ్యాహ్నం ఆర్కిటెక్చర్, బయోమెడికల్, మెటలర్జికల్ ఇంజనీరింగ్ పరీక్షలు జరుగుతాయి. మే 31న చివరి రోజున ఎన్విరాన్మెంటల్ మేనేజ్‌మెంట్, నానో టెక్నాలజీ పరీక్షలు జరగనున్నాయి.

నమస్తే తెలంగాణ

హైదరాబాద్, మంగళవారం 19 మే 2026

## ఎంటెక్‌లోనూ కంప్యూటర్‌సైన్స్‌కే డిమాండ్

### నేడు పీజీఈసెట్ హాల్‌టికెట్ల విడుదల

హైదరాబాద్, మే 18 (నమస్తే తెలంగాణ) : బీటెక్‌లో కంప్యూటర్ సైన్స్ కోర్సు లపై ఆసక్తి పెంచుకుంటున్న విద్యార్థులు పోస్ట్ గ్రాడ్యుయేషన్(పీజీ) కోర్సుల్లోనూ ఇదే ఒరవడిని కొనసాగిస్తున్నారు. ఎంటెక్ కోర్సుల్లోనూ సీఎస్ఈ కోర్సుల పట్లే ఆక ర్షితులవుతున్నారు. ఈ ఏడాది పీజీఈసెట్‌కు 26,005 మంది దరఖాస్తు చేసుకోగా, దీంట్లో 10,006 దరఖాస్తులు(40%) ఒక్క కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కోర్సుకే వచ్చాయి. 19 సబ్జెక్టులకు పీజీఈసెట్ పరీక్ష నిర్వహించనున్నారు. ఈ నెల 28 నుంచి 31 వరకు నాలుగు రోజులపాటు పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4గంటల వరకు రెండో సెషన్‌లో పరీక్షలు నిర్వహిస్తారు. కొన్ని సబ్జెక్టులకు చాలా తక్కువ దరఖాస్తులొచ్చాయి. టెక్స్‌టైల్ టెక్నాలజీకి 10, నానో టెక్నాలజీకి 55, మెటలర్జికల్ ఇంజినీరింగ్‌కు 25, మైనింగ్ ఇంజినీరింగ్‌కు 75, జియో ఇంజినీరింగ్ అండ్ జియో ఇన్ఫర్మేటిక్స్‌కు 56, ఎయిరోస్పేస్ ఇంజినీ రింగ్‌కు 69, బయోమెడికల్ ఇంజినీరింగ్‌కు 47, బయోటెక్నాలజీకి 76, కెమికల్ ఇంజినీరింగ్‌కు 86 చొప్పున దరఖాస్తులొచ్చాయి. పీజీఈసెట్ హాల్‌టికెట్లను మంగ ళవారం విడుదల చేయనున్నట్టు కన్వీనర్ ప్రొఫెసర్ కే వెంకటేశ్వర్‌రావు తెలిపారు.

## ఎప్‌సెట్‌లో బీసీ గురుకుల విద్యార్థుల ప్రతిభ

హైదరాబాద్, మే 18 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఎప్‌సెట్ ఫలితాల్లో బీసీ గురుకుల సొసైటీ విద్యార్థులు ప్రతిభ చాటారు. సొసైటీ నుంచి ప్రవేశ పరీక్షలో 3,781మంది విద్యార్థులు అర్హత సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో 5వేల లోపు ర్యాంకులు 43మంది, 10వేల లోపు ర్యాంకులు 122 మంది, మొత్తంగా 1,626 మంది, ఇంజినీరింగ్ విభాగంలో 2,155 మంది విద్యార్థులు అర్హత సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో హర్షిణి(516వ ర్యాంక్), కల్పిత(1,315వ ర్యాంక్), శ్రవణ్‌కుమార్ (1,377వ ర్యాంక్), నవ్య(1,692వ ర్యాంక్) అత్యుత్తమ ర్యాంకులు సాధించగా, ఇంజినీరింగ్ విభా గంలో అనిరుధ్ (3,513వ ర్యాంక్), వినోద్‌కుమార్(3,568వ ర్యాంక్), రుషిక్ వర్మ (4,433వ ర్యాంక్) సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, శాఖ ముఖ్యకార్యదర్శి బాలమాయదేవి, గురుకుల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు అభినందించారు.

## 5న లాసెట్ ఫలితాలు

### ప్రవేశ పరీక్షకు హాజరైన ప్రముఖులు

హైదరాబాద్, మే 18 (నమస్తేతెలంగాణ) : లా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వ హించిన లాసెట్, పీజీ లాసెట్ ఫలితాలు జూన్ 5న విడుదల కానున్నాయి. లాసెట్, పీజీ లాసెట్ పరీక్షలను సోమవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు. ఈ నెల 23న ప్రాథమిక 'కీ' విడుదల చేస్తారు. 25 వరకు ప్రాథమిక 'కీ'పై అభ్యం తరాలు వ్యక్తంచేయవచ్చు. లాసెట్‌కు 66,864 మంది దరఖాస్తు చేసుకోగా, 54,374 మంది (81.32%) అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. మూడేండ్ల లా కోర్సుకు 80%, ఐదేండ్ల లా కోర్సుకు 83%, ఎల్ఎల్ఎం కోర్సులో ప్రవేశాలు కల్పించే పీజీ లాసెట్‌కు 83% చొప్పున అభ్యర్థులు హాజరైనట్టు లాసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బీ విజయలక్ష్మి తెలిపారు. రాష్ట్రంలోని పలువురు సినీ, రాజకీయ ప్రము ఖులు, వీఐపీలు లా కోర్సుల్లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, గాయని కల్పన, యాంకర్ కనకాల సుమ, బుల్లితెర నటుడు విజ య్‌రెడ్డి, బల్వీర్‌సింగ్(జబర్దస్త్ ఫేమ్)తో పాటు పలువురు యూట్యూబర్లు లాసె ట్‌కు దరఖాస్తు చేసుకున్నారు. యాంకర్ సుమ సోమవారం నిర్వహించిన పరీ క్షకు గైర్హాజరైనట్టు సమాచారం. మంత్రి సీతక్క ఎల్ఎల్ఎం కోర్సు ప్రవేశ పరీక్ష రాశారు. సీతక్క ఇప్పటికే ఎల్ఎల్ఎం కోర్సు పూర్తిచేయగా, మరోసారి పీజీ లాసెట్ పరీక్షకు హాజరయ్యారు. రిటైర్డ్ ఉద్యోగులు, డాక్టర్లు, రాజకీయ నాయ కులు లా కోర్సుల్లో చేరేందుకు ప్రవేశ పరీక్ష రాసి పోటీపడ్డారు.

మన తెలంగాణ
మంగళవారం 19, మే 2026

# 28 నుంచి టిజి పిజిఇసెట్ పరీక్షలు

## 31 వరకు రోజుకు రెండు సెషన్లలో పరీక్షల నిర్వహణ

**మనతెలంగాణ/హైదరాబాద్:** రాష్ట్రంలో ఎం.టెక్, ఎం.ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే పిజి ఇంజనీరింగ్ సెట్(టిజి పిజిఇసెట్) పరీక్షలు ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు సోమవారం టిజి పిజిఇసెట్ పరీక్షల షెడ్యూల్‌ను కన్వీనర్ కె.వెంకటేశ్వరరావు విడుదల చేశారు. ఈనెల 31 వరకు రోజుకు రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 28న ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు జియో ఇంజనీరింగ్ అండ్ జియో ఇన్ఫర్మెటిక్స్(జిజి), ఫార్మసీ(పివై) కోర్సులకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగిన సివిల్ ఇంజనీరింగ్(సిఇ), ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్(ఇఇ), ఫుడ్ టెక్నాలజీ(ఎఫ్‌టి), ఏరోస్పేస్ ఇంజనీరింగ్(ఎఎస్) కోర్సులకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. అలాగే ఈ నెల 29న ఉదయం సెషన్‌లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్(ఇసి), బయో టెక్నాలజీ(బిటి), మెకానికల్ ఇంజనీరింగ్(ఎంఇ) పరీక్షలు, మధ్యాహ్నం సెషన్‌లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(సిఎస్) పరీక్షలు జరుగనున్నాయి. ఈ నెల 30న ఉదయం సెషన్‌లో ఇన్‌స్ట్రుమెంటర్ ఇంజనీరింగ్(ఇఐ), కెమికల్ ఇంజనీరింగ్(సిహెచ్), టెక్స్‌టైల్ టెక్నాలజీ(టిఎక్స్), మైనింగ్ ఇంజనీరింగ్(ఎంఎన్) పరీక్షలు, మధ్యాహ్నం సెషన్‌లో ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్(ఎఆర్), బయోమెడికల్ ఇంజనీరింగ్(బిఎం), మెటలర్జికల్ ఇంజనీరింగ్(ఎంటి), ఈ నెల 31న ఉదయం సెషన్‌లో ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్(ఇఎం), మధ్యాహ్నం సెషన్‌లో నానోటెక్నాలజీ(ఎన్‌టి) పరీక్షలు నిర్వహించనున్నట్లు కన్వీనర్ తెలిపారు.

# లాసెట్‌కు 81.32 శాతం మంది హాజరు

## 23న ప్రిలిమినరీ కీ విడుదల

**మనతెలంగాణ/హైదరాబాద్:** రాష్ట్రంలో న్యాయవిద్యలో ప్రవేశాలకు సోమవారం నిర్వహించిన టిజి లాసెట్, పిజిఎల్‌సెట్‌కు 81.32 శాతం హాజరు నమోదైంది. ఈ పరీక్షకు మొత్తం 66,864 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 54,374 మంది(81.32 శాతం) హాజరయ్యారు. మొత్తం మూడు సెషన్లలో ఈ పరీక్షలను నిర్వహించారు. సెషన్ 1 మూడేళ్ల ఎల్‌ఎల్‌బికి 23,877 మంది దరఖాస్తు చేసుకోగా, 19,139 మంది(80.16 శాతం) హాజరు కాగా, సెషన్ 2కు 23,696 మందికిగానూ 19,122 మంది (80.70 శాతం) హాజరయ్యారు. అలాగే షెషన్ 3 ఐదేళ్ల ఎల్‌ఎల్‌బిలో ప్రవేశాలకు, ఎల్‌ఎల్‌ఎంలో ప్రవేశాలకు నిర్వహించిన పిజిఎల్‌సెట్‌కు 19,291 మందికిగానూ 16,113 మంది(83.53 శాతం) హాజరైనట్లు కన్వీనర్ బి.విజయ లక్ష్మి తెలిపారు. ఈ నెల 23వ తేదీన లాసెట్ ప్రిలిమినరీ కీ విడుదల చేస్తామని, కీ పై ఈ నెల 25 వరకు అభ్యర్థులు తమ అభ్యంతరాలు తెలియజేయవచ్చని పేర్కొన్నారు.

మంగళవారం । 19 । మే । 2026
హైదరాబాద్ । www.sakshi.com

## అక్టోబర్‌లో టీజీసెట్

ఉస్మానియా యూనివర్సిటీ: అసిస్టెంట్ ప్రొఫెసర్, లెక్చరర్ ఉద్యోగాల అర్హత పరీక్ష తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టీజీసెట్-2026) వచ్చే అక్టోబర్ నెలలో జరగనున్నట్లు ఓయూ అధికారులు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. పేపర్-1, 2 300 మార్కులకు ఉంటుంది. దరఖాస్తుల స్వీకరణకు త్వరలో ప్రకటన వెలువడనున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలకోసం తెలంగాణసెట్.ఓఆర్‌జీ వెబ్‌సైట్ చూడవచ్చు.

## లాసెట్‌కు 81.32 శాతం హాజరు

సాక్షి, హైదరాబాద్: న్యాయవాద కోర్సుల్లో ప్రవేశానికి రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నిర్వహించిన టీజీ లాసెట్‌కు మొత్తం 66,864 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, 54,374 (81.32 శాతం) మంది హాజరయ్యారని లాసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బి.విజయలక్ష్మి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మూడేళ్లు, ఐదేళ్ల లా కోర్సుతోపాటు పీజీ లాసెట్‌ను రాష్ట్రవ్యాప్తంగా పలు కేంద్రాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య నిర్వహించారు. సెట్‌కు సంబంధించిన ప్రాథమిక కీని ఈ నెల 23న విడుదల చేస్తున్నామని, అభ్యంతరాలను 25 వరకూ స్వీకరిస్తున్నట్టు సెట్ కన్వీనర్ తెలిపారు.

THE TIMES OF INDIA, HYDERABAD
TUESDAY, MAY 19, 2026

# TG PGECET 2026 to be held from May 28 to 31

**Hyderabad**: The Telangana Post Graduate Engineering Common Entrance Test (TG PGECET)-2026 is scheduled to be conducted from May 28 to May 31 in two sessions daily across Telangana.

The entrance examination, organised by Jawaharlal Nehru Technological University Hyderabad (JNTUH) on behalf of the Telangana Council for Higher Education (TGCHE), will cover various streams, including Computer Science (CS) and Information Technology (IT), Pharmacy, Civil Engineering, Electronics and Communication Engineering (ECE), Mechanical Engineering, and Architecture.

A total of 26,005 candidates have registered for the examination this year. CS and IT recorded the highest number of applications at 10,006, followed by Pharmacy with 8,248 registrations and ECE with 2,703 applications.

Authorities have instructed candidates to reach examination centres well in advance and carry hall tickets along with valid photo identity proof. Biometric verification, including thumb impressions and photograph capture, has been made mandatory at all centres. Electronic gadgets, calculators, and wristwatches have been strictly prohibited inside examination halls. TNN

# డిగ్రీతోనూ ఉద్యోగావకాశాలు

## కాలానుగుణంగా కొత్త కోర్సులు

**పలు కాలేజీల్లో సీట్లకు డిమాండ్**

**రెండో విడత వెబ్ ఆప్షన్లు ప్రారంభం**

హైదరాబాద్ సిటీ, మే18 (ఆంధ్రజ్యోతి): డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్-తెలంగాణ (దోస్త్) మొదటి విడత జాబితా వచ్చేసింది. డిగ్రీతోనే ఉద్యోగ అవకాశాలు పొందేలా కొత్త కోర్సులు అందుబాటులోకి వచ్చాయి. 2026-27 విద్యా సంవత్సరానికి డిగ్రీ అడ్మిషన్ల కోసం దోస్త్ నోటిఫికేషన్ గత నెల 13న విడుదలైంది. మొదటి విడత ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్, వెబ్‌ఆప్షన్ల ప్రక్రియ పూర్తవ్వడంతో సీట్ల అలాట్‌మెంట్ చేశారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 23 వరకు తమకు సీటు వచ్చిన కాలేజీలకు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో 436 డిగ్రీ కళాశాలలు ఉండగా, ప్రస్తుతం గ్రేటర్ పరిధిలో 280 వరకు డిగ్రీ కాలేజీలున్నాయి. ఓయూ అటనామస్ కాలేజీలైన సిటీ కాలేజీ, నిజాం కాలేజీ, సికింద్రాబాద్ పీజీ కాలేజీలున్నాయి. ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు 9 వరకు ఉండగా, మిగతావి ప్రైవేటు కాలేజీలున్నాయి. ఇంటర్‌లో వచ్చిన మార్కులు, రిజర్వేషన్ల ఆధారంగా ఎంపిక చేశారు. ఈసారి ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తూ సీట్ల కేటాయింపు చేశారు.

### పలు కాలేజీల్లో ఏఈడీపీ కోర్సులు

కొన్నేళ్లుగా డిగ్రీ రూపురేఖలు మారుతూ వచ్చాయి. చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ (సీబీసీఎస్)తో సెమిస్టర్ విధానం, నాలుగేళ్ల సబ్జెక్టులను ఎంచుకునే బకెట్ విధానం ప్రవేశపెట్టారు. మూడేళ్ల నుంచి చదువుకుంటూనే, పార్ట్‌టైం ఉద్యోగం చేస్తూ స్టైపండ్ పొందే అప్రెంటిస్షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్(ఏఈడీపీ) కోర్సులు కొన్ని కళాశాలల్లో అందుబాటులోకి వచ్చాయి. బీటెక్ మాదిరిగా డిగ్రీ కూడా నాలుగేళ్ల ఆనర్స్ కోర్సులు పెరుగుతున్నాయి. జేఎన్టీయూహెచ్ క్యాంపస్‌లో బీబీఏ కోర్సును తీసుకురాగా, చాలా మంది విద్యార్థులు ఆసక్తి చూపారు. నాలుగేళ్ల బీఎస్సీ బయో మెడికల్ కోర్సును కూడ ప్రవేశపెట్టారు.

### ఉపాధి అవకాశాలు పెంచేలా కోర్సులు

అప్రెంటిస్షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్ (ఏఈడీపీ) పేరిట కొత్త కోర్సులు కొన్ని ప్రముఖ కళాశాలల్లో అందుబాటులోకి వచ్చాయి. బీకాం (బీఎఫ్ఎస్ఐ), ఈ-కామర్స్ ఆపరేషన్స్, రిటైల్ ఆపరేషన్స్, టూరిజం అండ్ హాస్పిటాలజీ ఆపరేషన్స్, బీఎస్సీ డిజిటల్/ ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్, బీఎస్సీ మార్కెటింగ్ అండ్ సేల్స్, బీఎస్సీ ఇన్ ఫార్మాస్యూటికల్ మాన్యుఫాక్చరింగ్ అండ్ క్వాలిటీ, బీబీఏ ఇన్ కంటెంట్ అండ్ క్రియేటివ్ రైటింగ్ కోర్సులు అందుబాటులోకి వచ్చాయి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంపొందించడమే లక్ష్యంగా ఈ కోర్సులను తీర్చిదిద్దారు. ఈ కోర్సుల్లో చేరిన వారు సాయంత్రం వేళ, వారాంతాల్లో ఆ రంగాలకు సంబంధించిన స్టోర్లలో, కార్యాలయాల్లో పార్ట్ టైమ్ కొలువు చేయడం ద్వారా నెలకు కనీసం రూ.7వేలకు పైగా స్టైఫండ్ రూపేణా విద్యార్థులకు అందుతోంది.

**ఫేజ్-1 పూర్తయ్యింది | కౌన్సెలింగ్ ప్రక్రియలో..**

| | |
|---|---|
| **ఫేజ్-2** | |
| రిజిస్ట్రేషన్ | : 15-05-2026 నుంచి 25-05-2026 |
| వెబ్ ఆప్షన్లు | : 15-05-2026 నుంచి 26-05-2026 |
| సీట్ అలాట్‌మెంట్ | : 30-05-2026 |
| ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ | : 31-05-2026 నుంచి 05-06-2026 |
| **ఫేజ్-3** | |
| రిజిస్ట్రేషన్ | : 31-05-2026 నుంచి 15-06-2026 |
| వెబ్ ఆప్షన్లు | : 31-05-2026 నుంచి 16-06-2026 |
| సీట్ అలాట్‌మెంట్ | : 20-06-2026 |
| ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ | : 20-06-2026 నుంచి 25-06-2026 |

(ఫేజ్-1,ఫేజ్-2, ఫేజ్-3లలో కాలేజీల్లో సీటు రాగా, ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేసిన విద్యార్థులు.. ఆయా కాలేజీల్లో 20-06-2026 నుంచి 27-06-2026 వరకు రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది)

### కోర్సులు

ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో బీఏ, బీకాం, బీఎస్సీ, బీఎస్సీ డేటా సైన్స్, బీబీఏ, బీబీఎం, బీసీఏ, బ్యాచిలర్ ఆఫ్ ఒకేషనల్ (బీవోక్), బ్యాచిలర్ ఆఫ్ సోషల్ వర్క్ (బీఎస్‌డబ్ల్యూ). అదే విధంగా రాష్ట్ర సాంకేతిక విద్య శిక్షణ మండలి ఆధ్వర్యంలో నడిచే పాలిటెక్నిక్ కాలేజీల్లోని డీ ఫార్మసీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలజీ మేనేజ్మెంట్ (నిథిమ్)లో నాలుగేళ్ల బీబీఏ (టూరిజం అండ్ హాస్పిటల్ మేనేజ్మెంట్) కోర్సుల్లో సీట్లను కూడా దోస్త్ ద్వారానే భర్తీ చేస్తున్నారు.

సందేహాలు [illegible]

# 'ప్రవేశ పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలి'

బర్కత్‌పుర, మే 18 (ఆంధ్రజ్యోతి): ప్రవేశ పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలని యునైటెడ్ ఓటర్స్ సోషల్ ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ దిలీప్‌రావ్ అన్నారు. సోమవారం తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నీట్ పేపర్ లీకవడం వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందడంతోపాటు మానసిక ఒత్తిడికి గురయ్యారన్నారు. ప్రవేశ పరీక్షల నిర్వహణలో అత్యున్నత ప్రమాణాలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి విజయ నాథన్, కార్యదర్శి సాయి తదితరులు పాల్గొన్నారు.



ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న దిలీప్‌రావు తదితరులు

# ఎప్‌సెట్ పరీక్ష పూర్తికాగానే ఫోన్‌లో మార్కులు!

• వచ్చే ఏడాది నుంచి అమలుకు అధికారుల యోచన

హైదరాబాద్ సిటీ, మే 18 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఏటా సుమారు 3లక్షల మందికి పైగా అభ్యర్థులు హాజరయ్యే ఎప్‌సెట్ పరీక్షలో మరిన్ని సంస్కరణలు తేవాలని సెట్ నిర్వాహకులు భావిస్తున్నారు. గతంలో కంటే భిన్నంగా ఈ ఏడాది పరీక్ష పూర్తికాగానే అభ్యర్థులు తమ మార్కులను కంప్యూటర్ స్క్రీన్‌పై చూసుకునే వెసులుబాటు కల్పించారు. అయితే కంప్యూటర్‌పై ప్రత్యక్షమైన మార్కులను చూసుకున్న అభ్యర్థులు... ఫలితాలు వెల్లడయ్యాక ర్యాంకు కార్డులో వచ్చిన మార్కులను చూసి భారీ వ్యత్యాసం ఉన్నట్లు ఆరోపిస్తున్నారు. ఈ గందరగోళానికి చెక్ పెట్టేందుకు పరీక్ష ముగిసిన వెంటనే కంప్యూటర్ స్క్రీన్‌పై అభ్యర్థులు తమ మార్కులను చూసుకోగలగడంతోపాటు, తల్లిదండ్రుల మొబైల్ నెంబర్లకు ఎస్ఎంఎస్ రూపంలో మార్కులు పంపిస్తే మేలని అధికారులు భావిస్తున్నారు. వచ్చే ఏడాది నుంచి ఈ విధానాన్ని అమలు చేసేందుకు చర్యలు చేపడతామని చెబుతున్నారు. ప్రస్తుతం ఫలితాలు వెల్లడి కాగానే తల్లిదండ్రుల మొబైల్‌కు సెట్ సర్వర్ నుంచి ర్యాంకుల సమాచారం వెళ్తుండగా, వచ్చే ఏడాది నుంచి పరీక్ష కేంద్రం నుంచే నేరుగా తల్లిదండ్రుల మొబైల్‌కు మార్కుల సమాచారం చేరనుంది.

# ఇంజినీరింగ్ టాపర్‌గా రుషి

- అగ్రికల్చర్ అండ్ ఫార్మసీలో ముఖర్రం అహ్మద్
- టీజీ ఎప్‌సెట్ ఫలితాల విడుదల
- ఇంజినీరింగ్‌లో 73.36 శాతం అగ్రికల్చర్ అండ్ ఫార్మసీలో 86.27% ఉత్తీర్ణత
- ఫలితాల్లో అమ్మాయిలు.. టాపర్లలో అబ్బాయిలు
- ఇంజినీరింగ్‌లో స్వల్పంగా పెరిగి, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీలో 1.5 శాతం తగ్గిన ఉత్తీర్ణత

హైదరాబాద్, మే 17 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించేందుకు ఇటీవల నిర్వహించిన టీజీఎప్‌సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. ఆదివారం కూకట్‌పల్లిలోని జేఎన్టీయూహెచ్‌లో ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కే కేశవరావు, విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి కలిసి ఈ ఫలితాలను విడుదల చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా చిలుకానగర్ (ఉప్పల్)కు చెందిన ఎం రుషి 160కి 156 మార్కులతో ఇంజినీరింగ్ విభాగంలో స్టేట్ టాపర్‌గా నిలిచారు. హైదరాబాద్ జిల్లా ఆసిఫ్‌నగర్‌కు చెందిన విద్యార్థి ముఖ్రమ్ అహ్మద్ 160కి 150 మార్కులు సాధించి అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగం స్టేట్ టాపర్‌గా నిలిచారు. ఈ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను కేశవరావు, యోగితా రాణా ఈ సందర్భంగా అభినందించారు. ఈసారి ఇంజినీరింగ్‌లో 73.36%, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీలో 86.27% విద్యార్థులు క్వాలిఫై అయ్యారు. వారంలో ప్రవేశాల షెడ్యూల్ విడుదల చేస్తామని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి వెల్లడించారు. కార్యక్రమంలో జేఎన్టీయూ వీసీ ప్రొఫెసర్ టీకేకే రెడ్డి, ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్లు ప్రొఫెసర్ ఎస్కే మహమూద్, ప్రొఫెసర్ పురుషోత్తం, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, జేఎన్టీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కే వెంకటేశ్వరరావు, ఎప్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్‌రెడ్డి, కో కన్వీనర్ ప్రొఫెసర్ బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ఇంజినీరింగ్ టాప్ 10 ర్యాంకర్లు

| ర్యాంకు | పేరు | మార్కులు | జిల్లా |
|---|---|---|---|
| 1 | ఎం రుషి | 156 | మేడ్చల్ మల్కాజిగిరి |
| 2 | బెజగాము అన్మల్ | 148 | మేడ్చల్ మల్కాజిగిరి |
| 3 | ఎం వంశీధర్‌రెడ్డి | 147 | కడప (ఏపీ) |
| 4 | జే రోషన్ మణిదీప్‌రెడ్డి | 144 | గుంటూరు |
| 5 | ఏ సాయి నికేత్ | 143 | మహబూబ్‌నగర్ |
| 6 | మల్లవరపు ఆస్మా | 143 | మేడ్చల్ మల్కాజిగిరి |
| 7 | వివాన్ శరద్ మహేశ్వరి | 142 | హైదరాబాద్ |
| 8 | టీ శ్రేయాస్‌రెడ్డి | 140 | రంగారెడ్డి |
| 9 | జీ సమీరాజ్‌రెడ్డి | 139 | రంగారెడ్డి |
| 10 | ఆర్‌డీ రాజశేఖర్ | 139 | మేడ్చల్ మల్కాజిగిరి |

### అగ్రికల్చర్ అండ్ ఫార్మసీలో టాప్ 10 ర్యాంకర్లు

| ర్యాంకు | పేరు | మార్కులు | జిల్లా |
|---|---|---|---|
| 1 | ముఖర్రం అహ్మద్ | 150 | హైదరాబాద్ |
| 2 | టీ నివృత్ సాయికిరణ్ | 143 | హైదరాబాద్ |
| 3 | జీ సాహితీ గీతిక | 142 | రంగారెడ్డి |
| 4 | ఎం జయసింహ | 139 | హైదరాబాద్ |
| 5 | అమీర్ అన్వాస్ | 137 | హైదరాబాద్ |
| 6 | ఎన్ ఎస్ జెరూష | 137 | ఆంధ్రప్రదేశ్ |
| 7 | పీ అనురాగ్ | 136 | ఆంధ్రప్రదేశ్ |
| 8 | జీ సాయిశరణ్ | 135 | సూర్యాపేట |
| 9 | ఎం సత్యశ్రీకర్ | 134 | తూర్పుగోదావరి |
| 10 | రుతింజిక మహంతి | 134 | మేడ్చల్ మల్కాజిగిరి |


ముఖర్రం అహ్మద్


టీ నివృత్ సాయి

### ఇంజినీరింగ్ ఫలితాలు

| విషయం | అమ్మాయిలు | అబ్బాయిలు | మొత్తం |
|---|---|---|---|
| దరఖాస్తు చేసినవారు | 90,670 | 1,20,096 | 2,10,766 |
| పరీక్షకు హాజరైన వారు | 84,495 | 1,12,747 | 1,97,242 |
| క్వాలిఫై అయిన వారు | 62,291 | 84,413 | 1,44,704 |
| క్వాలిఫై శాతం | 73.72 | 73.10 | 73.36 |

### అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ ఫలితాలు

| విషయం | అమ్మాయిలు | అబ్బాయిలు | మొత్తం |
|---|---|---|---|
| దరఖాస్తు చేసినవారు | 69,349 | 21,627 | 90,977 |
| పరీక్షకు హాజరైన వారు | 64,913 | 20,040 | 84,954 |
| క్వాలిఫై అయిన వారు | 56,320 | 16,973 | 73,294 |
| క్వాలిఫై శాతం | 86.76 | 84.70 | 86.27 |

(NOTE – ఒక ట్రాన్స్‌జెండర్ పరీక్షకు దరఖాస్తు చేసుకొని పరీక్ష రాసి క్వాలిఫై అయ్యారు)

### మూడేండ్ల ఉత్తీర్ణతా శాతం




#### ఫలితాల్లో అమ్మాయిలు.. టాప్ ర్యాంకర్లలో అబ్బాయిలు

ఫలితాల్లో ఈసారి బాలికలే పైచేయి సాధించారు. ఇంజినీరింగ్ విభాగంలో అమ్మాయిలు 73.72%, అబ్బాయిలు 73.10% చొప్పున క్వాలిఫై అయ్యారు. అబ్బాయిలతో పోల్చితే అమ్మాయిలు 0.62% అధికంగా క్వాలిఫై అయ్యారు. అగ్రికల్చర్ అండ్ ఫార్మసీలో అమ్మాయిలు 86.76%, అబ్బాయిలు 84.70% చొప్పున ఉత్తీర్ణత సాధించారు. ఈ విభాగంలో అబ్బాయిలతో పోల్చితే అమ్మాయిలు 2.06% అధికంగా క్వాలిఫై అయ్యారు. అయితే ర్యాంకర్లలో మాత్రం బాలుర హవా సాగింది. ఇంజినీరింగ్ విభాగంలో టాప్-10 ర్యాంకర్లలో 8 మంది అబ్బాయిలు ఉండగా, ఇద్దరు అమ్మాయిలున్నారు. అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగంలో టాప్ 10లో ఏడుగురు అబ్బాయిలుండగా, ముగ్గురు అమ్మాయిలున్నారు. టాపర్లల్లో అత్యధికులు గ్రేటర్ హైదరాబాద్‌కు చెందిన వారే కావడం గమనార్హం. ఇంజినీరింగ్‌లో ఏడుగురు, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీలో ఆరుగురు గ్రేటర్ హైదరాబాద్ విద్యార్థులుండటం విశేషం. అయితే కొందరు ఏపీ విద్యార్థులు ఎప్‌సెట్‌లో సత్తాచాటారు. టాప్ -10 ర్యాంకులను కైవసం చేసుకున్నారు. అయితే, వీరికి అడ్మిషన్లు ఇవ్వబోమని అధికారులు ప్రకటించారు.

#### ఈ మార్కుల్లోపు వారికే.. పదివేల లోపు ర్యాంకు

ఈసారి ఎప్‌సెట్ ప్రశ్నలు అత్యంత కఠినంగా వచ్చినట్టు స్పష్టమవుతున్నది. ఏ ఒక్క విభాగంలోనూ 160కి నూట అరవై మార్కులు రాకపోవడం గమనార్హం. ఇంజినీరింగ్‌లో 10వేల లోపు ర్యాంకు 62 మార్కులకే కటాఫ్ కావడం గమనార్హం. అగ్రికల్చర్ అండ్ ఫార్మసీలో 66 మార్కులకు 10లోపు ర్యాంకు వచ్చింది. అంటే 90కి పైగా ప్రశ్నలను విద్యార్థులు ఛేదించలేకపోయారు. ఎప్‌సెట్‌లో పదివేల లోపు ర్యాంకు వచ్చిన వారికి రెండు లక్షల లోపు వార్షిక ఆదాయం ఉంటే రిజర్వేషన్ క్యాటగిరీతో నిమిత్తం లేకుండా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ వస్తుంది. ఇంజినీరింగ్ విభాగంలో గత మూడేండ్లతో పోల్చుకుంటే ఉత్తీర్ణతా శాతం ఈ ఏడాది స్వల్పంగా పెరిగింది. 2025తో పోల్చితే 0.1% ఉత్తీర్ణతా శాతం మాత్రమే పెరిగింది. అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగంలో 1.55% ఉత్తీర్ణత తగ్గింది.

# నాలుగోవంతు మంది తప్పారు!

ఈనాడు, హైదరాబాద్: ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగంలో ఏకంగా 26.64% మంది అర్హత సాధించలేకపోయారు. ఓసీ, బీసీ, మైనారిటీ కేటగిరీలకు చెందిన విద్యార్థులు మొత్తం 160 మార్కులకుగాను 40(25%) సాధిస్తే ఉత్తీర్ణులవుతారు. వారే కౌన్సెలింగ్ ద్వారా కన్వీనర్ కోటాలో సీటు కోసం పోటీపడొచ్చు. అయితే పరీక్ష రాసినవారిలో నాలుగోవంతు మంది ఆ మార్కులు కూడా తెచ్చుకోలేకపోయారు. మొత్తం 160 ప్రశ్నలకు 180 నిమిషాల సమయం మాత్రమే ఉంటుంది.. అత్యంత వేగంగా సమాధానాలు గుర్తిస్తే తప్ప అన్ని ప్రశ్నలకు జవాబులు గుర్తించలేని పరిస్థితి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఒక నిమిషంలో చేయగలిగే ప్రశ్నలు నాలుగోవంతు కూడా ఉండటం లేదని, గణితంలో అయితే 10% కూడా లేవని వారు వ్యాఖ్యానిస్తున్నారు. జేఈఈ మెయిన్‌కు ఏమాత్రం తీసిపోని స్థాయిలోనే ప్రశ్నలు ఉంటున్నాయని చెబుతున్నారు. మరోవైపు అగ్రికల్చర్ విభాగంలో మాత్రం అనుత్తీర్ణులు ఈసారి 14 శాతమే ఉన్నారు. ప్రశ్నపత్రం కఠిన స్థాయిని బట్టి ఈ శాతాల్లో తగ్గుదల, పెరుగుదల ఉంటుందని ఎప్‌సెట్ అధికారులు చెబుతున్నారు. గత మూడేళ్లుగా అటూఇటుగా ప్రశ్నపత్రాల స్థాయి సమానంగానే ఉందని ఎప్‌సెట్ కన్వీనర్ ఆచార్య విజయకుమార్‌రెడ్డి తెలిపారు. 'సిలబస్ గత పదేళ్లుగా మారలేదు. దానికితోడు ఆన్‌లైన్ పరీక్ష.. ప్రశ్నలు పునరావృతం అయితే పాతవి ఇచ్చారని అంటారు. అందువల్లే నేరుగా కాకుండా విద్యార్థుల నిజమైన జ్ఞానాన్ని వెలికితీసేలా ప్రశ్నలు ఇవ్వడం జరుగుతోంది'' అని ఆయన తెలిపారు.

### అన్ని ప్రశ్నలకు ఒకటే ఆప్షన్ పెడితే..

అన్ని ప్రశ్నలకు 'ఏ, బి, సి, డి' అనే ఆప్షన్లలో ఏదో ఒకటి పెడితే, కనీస మార్కులు 40 వస్తాయన్న ప్రచారం ఉంది. మైనస్ మార్కులు లేకపోవడంతో ఆ భావనలో కొందరు విద్యార్థులున్నారు. ఈ ప్రచారం నేపథ్యంలో తాము దానిపై కూడా సాఫ్ట్‌వేర్ ద్వారా పరిశీలించామని, గరిష్ఠంగా 36 మార్కులు మాత్రమే వచ్చాయని కన్వీనర్ తెలిపారు. మైనస్ మార్కులు ప్రవేశపెడితే అలాంటి ప్రచారానికి వీలుండదు కదా.. అన్న ప్రశ్నకు 'ప్రభుత్వం దానిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది' అని సమాధానమిచ్చారు. 'జీరో మార్కులు ఎవరికైనా వచ్చాయా' అన్న ప్రశ్నకు ఒకవేళ అన్ని ప్రశ్నలకు సమాధానాలు తప్పులైనా జీరో మార్కులు రావని చెప్పారు. నార్మలైజేషన్ విధానంలో పాయింట్లలో మార్కులు వస్తాయని తెలిపారు.

# 50% పైగా మార్కులు 2,174 మందికే..

ఈనాడు, హైదరాబాద్: ఎప్‌సెట్-2026 ఇంజినీరింగ్ విభాగంలో 160కి 80 (50%) ఆపై మార్కులు సాధించినవారు.. అంటే సగం మార్కులు దక్కించుకున్నది కేవలం 2,174 మంది అభ్యర్థులే. అగ్రికల్చర్-ఫార్మసీ విభాగంలో ఆ సంఖ్య 2,879. ఈసారి ఇంజినీరింగ్‌కు 1,97,242 మంది హాజరయ్యారు. అంటే 1.10 శాతం మంది మాత్రమే సగం మార్కులు సాధించారు. ప్రతి 100 మందిలో ఒకరికి మాత్రమే వచ్చాయి. ఎప్‌సెట్‌లో మైనస్ మార్కులు లేకపోయినా తక్కువ మంది మాత్రమే 50 శాతానికిపైగా మార్కులు తెచ్చుకుంటుండటం గమనార్హం. గతఏడాది ఇంజినీరింగ్‌లో 2.07 లక్షల మంది పరీక్ష రాస్తే 2,613 మంది (1.26%), అగ్రికల్చర్-ఫార్మసీలో 81 వేల మందిలో 2,726 మంది(3.35%)కి మాత్రమే 80 మార్కులు దాటాయి.

### వారంలో కౌన్సెలింగ్ షెడ్యూల్..

ప్రభుత్వంతో సంప్రదించి మరో వారం రోజుల్లో ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ షెడ్యూల్ జారీచేస్తామని ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి తెలిపారు. జేఎన్‌టీయూ హెచ్ ఆయా కళాశాలలను తనిఖీ చేయడం పూర్తయిందని చెప్పారు. తనిఖీల్లో లోపాలున్న కళాశాలలకు త్వరలో నోటీసులు జారీచేస్తామని, వారినుంచి వివరణ వచ్చిన తర్వాత అప్పిలేట్ కమిటీ పరిశీలించిన అనంతరం అనుబంధ గుర్తింపు జారీచేస్తామని జేఎన్‌టీయూహెచ్ అధికారులు తెలిపారు.

### ఎప్‌సెట్ అధికారులకు ప్రశంసలు..

ఓ వైపు జేఈఈ మెయిన్ ప్రశ్నపత్రాల్లో తప్పులు, ప్రాథమిక కీలో పలు మార్పులు చేస్తుండటం.. మరోవైపు నీట్ ప్రశ్నపత్రం లీకు కావడంతో ఎన్‌టీఏపై తీవ్ర విమర్శలు వస్తుండగా ఎలాంటి ఆరోపణలు లేకుండా సాఫీగా ఎప్‌సెట్ నిర్వహించడంపై ప్రశంసలు వస్తున్నాయి. ప్రాథమిక 'కీ'కి సంబంధించి కూడా కేవలం 16 ప్రశ్నలపైనే 22 మంది అభ్యంతరాలు తెలిపారు. ఒక్క గణితంలో ప్రాథమిక కీలో ఇచ్చిన ఒక సమాధానాన్ని మార్పు చేశారు. దానికితోడు పరీక్ష పూర్తయిన ఆరో రోజే ఫలితాలు వెల్లడించారు. ఈక్రమంలోనే ఫలితాల విడుదలకు హాజరైన ప్రభుత్వ సలహాదారు కేశవరావు జేఎన్‌టీయూహెచ్ అధికారులను అభినందించారు. కన్వీనర్ విజయకుమార్‌రెడ్డిని హీరోగా అభివర్ణించారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా సైతం ఎప్‌సెట్ అధికారులను ప్రశంసించారు. లోక్‌సత్తా వ్యవస్థాపకుడు జయప్రకాశ్ నారాయణ తన బృందాన్ని పంపి ఎప్‌సెట్ నిర్వహణ తీరును తెలుసుకున్నారు. తప్పుల్లేకుండా (ఎర్రర్ ఫ్రీగా) పరీక్షను నిర్వహిస్తుండటం, పరీక్ష ముగిసిన వెంటనే కంప్యూటర్‌పై మార్కులు కనిపించడం తదితర అంశాలపై కేంద్ర ప్రభుత్వానికి పలు సూచనలతో నివేదిక ఇవ్వనున్నారు. ఎప్‌సెట్ అధికారుల కృషిని ఆయన ఫోన్‌లో అభినందించారు.

# జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో భౌతికశాస్త్రం ప్రశ్నలు కఠినం!

## 25న ప్రాథమిక కీ.. జూన్ 1న ఫలితాలు

ఈనాడు, హైదరాబాద్: జేఈఈ అడ్వాన్స్‌డ్ పేపర్-1, 2లలో భౌతికశాస్త్రం ప్రశ్నలు కఠినంగా ఉన్నాయని విద్యార్థులు, నిపుణులు తెలిపారు. ఐఐటీలలో బీటెక్ ప్రవేశాలకు ఐఐటీ రూర్కీ దేశవ్యాప్తంగా ఆదివారం అడ్వాన్స్‌డ్ పరీక్ష నిర్వహించింది. పేపర్-1తో పోలిస్తే పేపర్-2 కాస్తంత కఠినంగా ఉందన్నారు. మొత్తం మీద గణితం మధ్యస్తం నుంచి కాస్త కఠినం, రసాయనశాస్త్రం మధ్యస్తంగా, భౌతికశాస్త్రం కొంత క్లిష్టంగా ఉన్నట్లు ఎక్కువ మంది విద్యార్థులు అభిప్రాయపడ్డారు. పేపర్-2లో రెండు సెక్షన్లలో నెగిటివ్ మార్కులు లేకపోవడం విశేషం.

- 'గత సంవత్సరం 90% మార్కులు దాటిన వారికి 10 లోపు ర్యాంకు వచ్చింది. ఈసారి కూడా ఇంచుమించు అలాగే ఉండొచ్చు. గతేడాది ఓపెన్ కేటగిరీ కటాఫ్ 74 మార్కులు. ఈసారి కూడా కొంచెం అటుఇటుగా అంతే (20-25%లోపే) ఉండొచ్చు' అని శ్రీచైతన్య విద్యా సంస్థల ఐఐటీ జాతీయ కోఆర్డినేటర్ ఉమాశంకర్ అభిప్రాయపడ్డారు. పేపర్-1లో సెక్షన్ ఎ, సిలో ఎక్కువ స్కోర్ తెచ్చుకునేలా ప్రశ్నలున్నాయని, సెక్షన్ బి, డిలో కొన్ని ప్రశ్నలు కాస్తంత సమయం తీసుకునే విధంగా ఉండి.. ర్యాంకును నిర్ణయించడంలో కీలకంగా మారతాయని తెలిపారు. గణితం, భౌతికశాస్త్రం ప్రశ్నలు ఎక్కువ సమయం తీసుకునేలా ఉన్నాయని విజయవాడకు చెందిన శారదా విద్యా సంస్థల జనరల్ మేనేజర్ విఘ్నేశ్వర్‌రావు చెప్పారు. భౌతికశాస్త్రంలో ఎక్కువ ప్రశ్నలు రెండు మూడు కాన్సెప్ట్‌లు ఉపయోగించి జవాబు గుర్తించేలా ఉన్నాయని తెలిపారు.
- ఈ నెల 25న ప్రాథమిక కీ, ఫలితాలను జూన్ 1న ఉదయం 10 గంటలకు వెల్లడిస్తామని ఐఐటీ రూర్కీ ప్రకటించింది. ఎంతమంది పరీక్ష రాశారో వెల్లడించలేదు.

# Hyderabad girl emerges engg. topper in EAPCET

**M. Rushi secures top rank in engineering stream among 1.97 lakh candidates; officials attribute quick declaration of results to a streamlined evaluation process, computer-based exam system**




The results of TG EAPCET-2026 being released in Hyderabad on Sunday. SIDDHANT THAKUR

**The Hindu Bureau**
HYDERABAD

The Telangana Engineering, Agriculture and Pharmacy Common Entrance Test (TG EAPCET) 2026 results were announced on Sunday. M. Rushi from Hyderabad's Uppal secured the first rank in Engineering stream by scoring 156.64 marks out of 160.

Ansh[illegible] from Moosapet secured the second rank with 148.70 marks, while M. Vamsidhar Reddy from Pulivendula, in Kadapa in neighbouring Andhra Pradesh, stood third with 147.05 marks. J. Roshan Manideep Reddy from Guntur and A. Sai Nikith from Mahabubnagar secured the fourth and fifth ranks respectively.

The results were released at JNTU Hyderabad by Advisor (Public Affairs) K. Keshavarao, Secretary (Education) Yogita Rana, Commissioner Technical Education and Collegiate Education A. Sridevasena, Chairman Telangana Council of Higher Education V. Balakista Reddy, and others.

The results with marks and rank list are available on eapcet.tgche.ac.in for candidates to check. Officials said the quick declaration of results within just six days after the completion of the examinations remains a highlight this year. They attributed this achievement to the streamlined evaluation process and the newly introduced computer-based system that allowed candidates to view their marks immediately after completing the examination through the preliminary answer key.

The 2026 test saw 1,97,241 students appear for the Engineering stream examination, while 84,954 students took the Agriculture and Pharmacy stream test across Telangana.

నవతెలంగాణ
సోమవారం 18 మే 2026

# ఇంజినీరింగ్ 73.36 శాతం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీలతోపాటు అగ్రికల్చర్, ఫార్మసీ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన ఎప్ సెట్-2026 ఫలితాలను హైదరాబాద్ లోని జేఎన్టీయూ క్యాంపస్‌లో ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు విడుదల చేశారు. ఇంజినీరింగ్ లో 73.36 శాతం మంది, అగ్రికల్చర్, ఫార్మసీలో 86.27 శాతం మంది విద్యార్థులు అర్హత సాధించారు. ఎప్ సెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను వారం రోజుల్లో ప్రకటించనున్నట్టు తెలిపారు. ఎప్ సెట్ ఫలితాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ కార్యదర్శి ఎం యోగిత రాణా, కళాశాల విద్య కమిషనర్ శ్రీదేవసేన, ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, జేఎన్టీయూ వీసీ ప్రొఫెసర్ కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్, ఎప్‌సెట్-2026 కన్వీనర్ ప్రొఫెసర్ విజయకుమార్ రెడ్డి, ఉన్నత విద్యా మండలి సెక్రెటరీ ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వరరావు, ఎప్ సెట్ కో కన్వీనర్ ప్రొఫెసర్ బాలు నాయక్ పాల్గొన్నారు.




ఎప్ సెట్-2026 పరీక్షల్లో భాగంగా ఈ నెల 4, 5 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను, ఈ నెల 9 నుంచి 11 వరకు ఇంజనీరింగ్ పరీక్షలను నిర్వహించిన సంగతి తెలిసిందే. పరీక్షలను నిర్వహించిన కేవలం ఐదు రోజుల్లోనే ఫలితాలను విడుదల చేశారు. ఇంజనీరింగ్ విభాగంలో 2,10,766 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 1,97,242 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. వారిలో 1,44,704 మంది అర్హత సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీమ్‌లో 90,977 మంది దరఖాస్తు చేసుకోగా, వారిలో 84,954 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. అందులో 73,294 మంది అర్హత సాధించారు. అర్హత సాధించిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. వారం రోజుల్లో కౌన్సెలింగ్ తేదీలను ప్రకటించనున్నట్టు తెలిపారు.

ఇంజనీరింగ్ విభాగంలో టాప్-10 మంది ర్యాంకర్ల వివరాలను యోగితా రాణా విడుదల చేశారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో టాప్-10 ర్యాంకర్ల వివరాలను శ్రీదేవసేన విడుదల చేశారు. ఇంజనీరింగ్‌లో బాలిక ఎం రుషి 156.63 మార్కులతో మొదటి ర్యాంక్ సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీలో ఎం.అహ్మద్ 150.17 మార్కులతో మొదటి ర్యాంక్ సాధించాడు.

### ఇంజనీరింగ్ విభాగంలో టాప్-5 ర్యాంకర్లు

1. ఎం.రుషి.. 156.63 మార్కులు, (ఉప్పల్, మేడ్చల్) ఫస్ట్ ర్యాంక్,
2. బి.అన్మోల్ 148.70 మార్కులు (మూసాపేట్, మేడ్చల్ మల్కాజిగిరి) రెండో ర్యాంక్,
3. ఎం.వంశీధర్ రెడ్డి 147.05 మార్కులు (పులివెందుల,కడప) మూడో ర్యాంక్,
4. జొన్నలగడ్డ రోషన్ మణిదీప్‌రెడ్డి 144.44 మార్కులు (గుంటూరు) నాలుగో ర్యాంక్,
5. ఆదుల సాయి నిఖిత్ 143.30 మార్కులు (మహబూబ్‌నగర్) ఐదో ర్యాంక్ సాధించారు.

### అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో..

1. ఎం.అహ్మద్ 150.17 మార్కులు (హుమాయున్ నగర్, హైదరాబాద్) మొదటి ర్యాంక్,
2. టి.నివృత్ సాయి వెంకట్ 143.43 మార్కులు (ఎర్రమంజిల్, హైదరాబాద్) రెండో ర్యాంక్,
3. జి.సాహితి గీతిక142.35 మార్కులు (అల్మాస్ గూడ, రంగారెడ్డి) మూడో ర్యాంక్,
4. ఎం.జయసింహ 139.78 మార్కులు (బాగ్ అంబర్ పేట్, హైదరాబాద్) నాలుగో ర్యాంక్,
5. ఆమేర్ అనస్ 137.40 మార్కులు (హుమాయున్ నగర్, హైదరాబాద్) ఐదో ర్యాంక్ సాధించారు.




ఎప్‌సెట్ ఫలితాలను విడుదల చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేకే

# టాపర్లు అబ్బాయిలు

## ఎప్‌సెట్ టాప్ ర్యాంకర్లలో ఎక్కువ మంది బాలురే

**ఇంజనీరింగ్‌లో మొదటి 10లో 8, అగ్రికల్చర్‌లో 7 ర్యాంకులు వారివే**

**మొత్తం ఫలితాలపరంగా చూస్తే మాత్రం అమ్మాయిలదే ఆధిపత్యం**

**ఇంజనీరింగ్, అగ్రి టాప్-10లో ఐదుగురు ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు**

**అగ్రికల్చర్‌లో 86.27 శాతం, ఇంజనీరింగ్‌లో 73.36% అర్హత**

**ఫలితాలను విడుదల చేసిన ప్రభుత్వ సలహాదారు కేశవరావు**

హైదరాబాద్ సిటీ, మే 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎప్‌సెట్-2026 ఫలితాల్లో టాపర్లలో ఎక్కువ మంది అబ్బాయిలు ఉండగా, మొత్తంగా ఫలితాల్లో అమ్మాయిలు పైచేయి సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో మొదటి 10 ర్యాంకుల్లో 8, అగ్రికల్చర్, ఫార్మసీలో మొదటి 10 ర్యాంకుల్లో 7 అబ్బాయిలకే దక్కాయి. మొత్తంగా చూస్తే ఇంజనీరింగ్ విభాగంలో అమ్మాయిలు 73.72 శాతం అర్హత సాధించగా, అబ్బాయిలు 73.10 శాతం అర్హత సాధించారు. అగ్రికల్చర్ ఫార్మసీ విభాగంలో అమ్మాయిలు 86.76 శాతం, అబ్బాయిలు 84.70 శాతం అర్హత సాధించారు. మొత్తంగా ఇంజనీరింగ్ విభాగంలో 73.36 శాతం, అగ్రికల్చర్‌లో 86.27 శాతం అర్హత సాధించారు. ఎప్‌సెట్ ఫలితాలను ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రభుత్వ సలహాదారు కంచర్ల కేశవ రావు విడుదల చేశారు. ఈ నెల 4, 5 తేదీల్లో నిర్వహించిన అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షకు 84,954 మంది హాజరు కాగా, 73,294 మంది అర్హత సాధించారు. ఇంజనీరింగ్ విభాగం పరీక్షను 1,97,242 మంది

మిగతా 13వ పేజీలో

మన తెలంగాణ
ఆదివారం 17, మే 2026

# నేడు ఎప్‌సెట్ ఫలితాలు

## ఉ.11 గంటలకు విడుదల

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో ఇంజనీరింగ్, ఫార్మా, అగ్రికల్చర్ విభాగాల్లో ప్రవేశాలకు నిర్వహించిన టిజిఇఎపి సెట్ 2026 (ఎప్‌సెట్) ఆదివారం ఉదయం 11 గంటలకు విడుదల కానున్నాయి. ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు ఎప్‌సెట్ ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈ మేరకు టిజిఇఎపిసెట్ కన్వీనర్ కె.విజయకుమార్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్య కమిషనర్ శ్రీదేవసేన, ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి, జెఎన్‌టియుహెచ్ వైస్ ఛాన్సలర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ నెల 4,5 తేదీలలో అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి జరుగగా, ఇంజనీరింగ్ విభాగానికి ఈ నెల 9,10,11 తేదీలలో పరీక్షలు నిర్వహించారు. ఎప్‌సెట్ పరీక్షలకు ఈసారి మొత్తం 3,01,743 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 2,82,195 మంది హాజరయ్యారు. 93.52 శాతం హాజరు నమోదైంది. అందులో అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి మొత్తం 90,977 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 84,954 మంది(93.38 శాతం) హాజరుకాగా, ఇంజనీరింగ్ విభాగానికి 2,10,766 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 1,97,241 మంది (93.58 శాతం) హాజరయ్యారు.

నమస్తే తెలంగాణ

హైదరాబాద్, ఆదివారం 17 మే 2026

## నేడు ఎప్‌సెట్ ఫలితాలు

### ఇంజినీరింగ్‌లో 16 ప్రశ్నలపై అభ్యంతరాలు

హైదరాబాద్, మే 16 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించేందుకు నిర్వహించిన టీజీ ఎప్‌సెట్ ఫలితాలు ఆదివారం విడుదలకానున్నాయి. ఉదయం 11గంటలకు ఈ ఫలితాలను ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు విడుదల చేయనున్నారు. ఎప్‌సెట్ అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం ప్రశ్నలు, సమాధానాలపై ఒక్క అభ్యంతరం రాకపోవడం గమనార్హం. ఆరు సెషన్లలో నిర్వహించిన ఇంజినీరింగ్ విభాగం పరీక్షకు మాత్రం 16 అభ్యంతరాలు వ్యక్తం కాగా, వీటిని నిపుణుల కమిటీ తోసిపుచ్చింది. ఆయా అభ్యంతరాలను కొట్టిపారేసింది. శుక్రవారం నిర్వహించిన సెట్ కమిటీ సమావేశంలో ఎప్‌సెట్ ఫైనల్ కీని ఖరారు చేశారు. ఈ నెల 4, 5 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు, 9,10,11 తేదీల్లో ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు ముగిసిన 5 రోజుల్లోనే ఫలితాలు విడుదల చేయడం గమనార్హం.

## రేపు లాసెట్

### 71 సెంటర్ల ఏర్పాటు : లా సెట్ కన్వీనర్

హైదరాబాద్, మే 16 (నమస్తే తెలంగాణ): లా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే లాసెట్ ఎగ్జామ్ సోమవారం నిర్వహించనున్నామని లాసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ టీ విజయలక్ష్మి తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పరీక్షను మూడు సెషన్లలో నిర్వహించేందుకు 71 సెంటర్లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈసారి 66,864 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకాబోతున్నట్టు వెల్లడించారు. మూడేండ్ల లా కోర్సుకు 47,573, ఐదేండ్ల లా కోర్సుకు 14,077, ఎల్‌ఎల్‌ఎం కోర్సులో ప్రవేశాలకు 5,214 మంది దరఖాస్తు చేసుకున్నట్టు పేర్కొన్నారు. అభ్యర్థులు https://lawcet.tgche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

ప్రభాత
వెలుగు
ఆదివారం | హైదరాబాద్
17.05.2026
www.v6velugu.com

# నేడు టీజీ ఎప్ సెట్ ఫలితాలు

- ఉదయం 11 గంటలకు జేఎన్‌టీయూలో విడుదల
- ఫలితాలను ప్రకటించనున్న కేశవరావు, యోగితా రాణా
- కీ అబ్జెక్షన్లన్నీ తిరస్కరణ.. పాత ఆన్సర్లే కరెక్ట్



**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో టీజీ ఎప్‌సెట్ ఫలితాలు ఆదివారం విడుదల కానున్నాయి. శుక్రవారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్ కూకట్‌పల్లిలోని జేఎన్‌టీయూ గోల్డెన్ జూబ్లీ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా, టీజీసీహెచ్‌ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డి ఈ ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈ ఏడాది ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీమ్‌లలో కలిపి మొత్తం 2,82,195 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ స్ట్రీమ్ స్టూడెంట్లకు మే 4, 5 తేదీల్లో జరిగిన ఈ పరీక్షలకు 90,977 మందికి గాను 84,954 మంది హాజరయ్యారు. ఇంజినీరింగ్ విభాగం విద్యార్థులకు మే 9 నుంచి 11 వరకు జరిగిన ఈ పరీక్షలకు 2,10,766 మంది దరఖాస్తు చేసుకోగా.. 1,97,241మంది హాజరయ్యారు. ఫలితాలను వెబ్‌సైట్ https://eapcet.tgche.ac.in లో పెట్టామని, అభ్యర్థులు తమ హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేసి ర్యాంకు కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఎప్ సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ విజయకుమార్ రెడ్డి చెప్పారు.

**అబ్జెక్షన్లు తిరస్కరణ**

ప్రిలిమినరీ కీపై వచ్చిన అభ్యంతరాలను నిపుణుల కమిటీ క్షుణ్ణంగా పరిశీలించిందని ఎప్ సెట్ కన్వీనర్ విజయకుమార్ రెడ్డి తెలిపారు. అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ పేపర్లకు ఒక్క అబ్జెక్షన్ కూడా రాకపోవడం విశేషం. ఇక ఇంజినీరింగ్ స్ట్రీమ్‌లో 16 ప్రశ్నలపై 22 మంది అభ్యంతరాలు వ్యక్తం చేయగా, నిపుణుల కమిటీ వాటిని పరిశీలించి ప్రాథమిక కీలో ఇచ్చిన ఆన్సర్లే సరైనవని తేల్చింది. దీంతో కీలో ఎలాంటి మార్పులు లేకుండానే ఫలితాలను విడుదల చేస్తున్నారు. గతేడాది 48 అబ్జెక్షన్లు రాగా, ఈసారి ఆ సంఖ్య 16కే పరిమితం కావడం గమనార్హం.

ఆదివారం । 17 । మే । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# నేడు ఈఏపీసెట్-2026 ఫలితాల విడుదల

## జేఎన్‌టీయూలో ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్న కేకే

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో బీటెక్, బీఫార్మసీ, బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన టీజీఈఏపీసెట్-2026 ఫలితాలు ఆదివారం విడుదల కానున్నాయి. ఉదయం 11గంటలకు కూకట్‌పల్లిలోని జేఎన్‌టీయూహెచ్ క్యాంపస్‌లోని గోల్డెన్ జూబ్లీహాల్‌లో ఫలితాలను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు అధికారికంగా ప్రకటించనున్నారు. ఈ నెల 4 నుంచి 11 వరకు ఈఏపీసెట్ పరీక్షలు జరిగాయి. ఈ నెల 4, 5 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీమ్ పరీక్షలు జరగ్గా ఈ నెల 9 నుంచి 11 వరకు ఇంజనీరింగ్ స్ట్రీమ్ పరీక్షలు జరిగాయి. పరీక్షలకు దాదాపు 3 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆదివారం విడుదల చేసే ఫలితాల్లో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మ[illegible] విభాగాల అభ్యర్థుల మార్కులు, ర్యాంకులు కూడా ఇస్తారు. అభ్యర్థి పేరు, హాల్‌టికెట్ నంబర్, సబ్జెక్ట్‌వారీ నార్మలైజ్డ్ మార్కులు, మొత్తం మార్కులు, అర్హత స్థితిని వెల్లడిస్తారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్య, కాలేజియేట్ విద్య కమిషనర్ శ్రీదేవసేన, రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, జేఎన్‌టీయూహెచ్ వైస్ చాన్స్‌లర్, టీజీ ఈఏపీసెట్-2026 చైర్మన్ ప్రొఫెసర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొననున్నారు.

ఈనాడు
ఆదివారం మే 17, 2026

# ఫీజుల నియంత్రణ ముసాయిదా బిల్లు వెబ్‌సైట్‌లో పెట్టేదెన్నడు?

- చట్టం చేసే ముందు.. ప్రజల అభిప్రాయాలను స్వీకరించాలన్న సీఎం
- ఆదేశించి రెండున్నర నెలలవుతున్నా దృష్టిపెట్టని విద్యాశాఖ

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలల ఫీజుల నియంత్రణకు చట్టం చేయాలని.. ముసాయిదా బిల్లును వెబ్‌సైట్‌లో పెట్టి అన్ని వర్గాల సలహాలు స్వీకరించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించి రెండున్నర నెలలవుతోన్నా కార్యరూపం దాల్చలేదు. అంతేకాదు.. ప్రస్తుతం ఆయా పాఠశాలలు వసూలు చేస్తున్న రుసుముల వివరాలను సేకరించాలన్న ఆదేశాలూ అమలుకు నోచుకోలేదు. మళ్లీ స్వయంగా ముఖ్యమంత్రే అడిగితే తప్ప ఇందులో చలనం వచ్చే పరిస్థితి కనిపించడం లేదన్న విమర్శలు వస్తున్నాయి.

ప్రైవేటు పాఠశాలల రుసుములను నియంత్రించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఏడాదిన్నర క్రితమే మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. విద్యా కమిషన్ సైతం 2025 జనవరిలో కొన్ని సిఫార్సులతో ముసాయిదా బిల్లును ప్రభుత్వానికి అందజేసింది. ఆ నివేదికపై పాఠశాల విద్యాశాఖ అధికారులు పలుమార్లు ఉన్నతాధికారులతో సమావేశమై ముసాయిదా బిల్లును పూర్తిస్థాయిలో సిద్ధంచేశారు. దీనిపై ఫిబ్రవరి 26న సీఎం సమక్షంలో జరిగిన సమావేశంలో చర్చించారు. ముసాయిదాను వెబ్‌సైట్‌లో పెట్టి ప్రజల అభిప్రాయాలను స్వీకరించాలని సీఎం ఆదేశించినా ఇప్పటివరకు అది నెరవేరకపోవడం గమనార్హం. ఆ తర్వాత మంత్రివర్గ సమావేశంలో చర్చించి.. అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాలన్నది సీఎం ఆలోచన. కానీ, శాఖల మధ్య సమన్వయ లేమి, విద్యాశాఖ అధికారుల ఉదాసీనత కారణంగా ఫీజులపై తుది నిర్ణయం తీసుకోవడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని తల్లిదండ్రుల సంఘాల ప్రతినిధులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

## చొరవ చూపని విద్యాశాఖ?

ముసాయిదా బిల్లును వెబ్‌సైట్‌లో ఉంచాలని సీఎం ఆదేశించిన నేపథ్యంలో.. విద్యాశాఖ అధికారులు దాన్ని అడ్వొకేట్ జనరల్ పరిశీలనకు పంపారు. ఆ తర్వాత న్యాయశాఖ పరిశీలనకు పంపినట్లు సమాచారం. ఆ శాఖ పచ్చజెండా ఊపితే వెబ్‌సైట్‌లో ఉంచాలని భావించినట్లు తెలిసింది. అయితే, ఆ శాఖ అధికారులు కొన్ని కొర్రీలు లేవనెత్తుతుండటంతో ముసాయిదా బిల్లు రెండు శాఖల మధ్య తిరుగుతోంది. ఈ క్రమంలో విద్యాశాఖలో కూడా తీవ్ర జాప్యం జరుగుతున్నట్లు విమర్శలున్నాయి. త్వరగా ప్రక్రియ పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవడం లేదని తెలుస్తోంది. గత దశాబ్దకాలంగా తల్లిదండ్రులు ఎదురుచూస్తున్న ఫీజుల నియంత్రణ విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఫలితంగా ముసాయిదా బిల్లు ఇప్పటికీ వెబ్‌సైట్‌లో పెట్టలేదు. ఫీజుల నియంత్రణ ముసాయిదా బిల్లును రూపొందించిన విద్యా శాఖ.. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి 8 శాతం వరకు పెంచుకునేలా ప్రతిపాదించింది. అంత వరకు పెంపు ఉంటే ఫీజు నియంత్రణ కమిటీ అనుమతి అవసరం లేదు. ఒకవేళ ఆ మేరకు పెంచడానికి కూడా తల్లిదండ్రుల నుంచి అభ్యంతరం వ్యక్తమైతే మళ్లీ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి ఆధ్వర్యంలోని కమిటీకి దరఖాస్తు చేసుకోవాల్సిందేనని ప్రతిపాదనలు తయారు చేసినట్లు తెలిసింది.

# ఎప్‌సెట్ ఫలితాలు నేడు

**ఉదయం 11 గంటలకు విడుదల**

ఈనాడు, హైదరాబాద్: ఎప్‌సెట్ (ఇంజినీరింగ్, అగ్రికల్చర్-ఫార్మసీ) ఫలితాలు ఆదివారం విడుదల కానున్నాయి. జేఎన్‌టీయూ-హెచ్‌లో ఉదయం 11 గంటలకు ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, జేఎన్‌టీయూ-హెచ్ వీసీ టి.కిషన్‌కుమార్‌రెడ్డి విడుదల చేయనున్నారని కన్వీనర్ ఆచార్య కె.విజయకుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలు పూర్తయిన ఆరో రోజే ఫలితాలను విడుదల చేస్తుండటం గమనార్హం. ఈసారి పరీక్ష ముగియగానే ప్రాథమిక కీ ఆధారంగా కంప్యూటర్ స్క్రీన్‌పై మార్కులు ప్రత్యక్షమయ్యేలా కొత్త విధానాన్ని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే.
www.eapcet.tgche.ac.in,
www.eenadu.net,
www.eenadupratibha.net వెబ్‌సైట్ల ద్వారా ఫలితాలు తెలుసుకోవచ్చు.

Telangana Today

Sunday
May 17, 2026
HYDERABAD

# TG EAPCET results today

CITY BUREAU
Hyderabad

The Telangana Engineering, Agriculture, and Pharmacy Common Entrance Test (TG EAPCET) 2026 results will be declared on May 17.

Advisor to Government K Keshava Rao, along with TGCHE Chairman Prof V Balakista Reddy, JNTU-Hyderabad Vice Chancellor Prof T Kishen Kumar Reddy and TG EAPCET 2026 convener Prof K Vijaya Kumar Reddy, will release the results at JNTU-Hyderabad around 11 am. After the announcement, the results can be viewed on the website https://eapcet.tgche.ac.in/.

[illegible] of 90,977 students [illegible] and 84,954 appeared for the A&P stream test conducted on May 4 and 5. Similarly, 2,10,766 applied and 1,97,241 took the engineering stream entrance test held on May 9, 10 and 11.

నమస్తే తెలంగాణ

హైదరాబాద్, శనివారం 16 మే 2026

## ఈ-సెట్‌కు 17,870 మంది హాజరు

### వారంలో ఫలితాల వెల్లడి : చంద్రశేఖర్

హైదరాబాద్, మే 15 (నమస్తే తెలంగాణ) : బీటెక్ సెకండియర్‌లో ప్రవేశాలు కల్పించేందుకు నిర్వహించే టీజీ ఈసెట్ పరీక్షను శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించిన పరీక్షకు 95.94శాతం విద్యార్థులు హాజరైనట్టు కన్వీనర్ ప్రొఫెసర్ పీ చంద్రశేఖర్ తెలిపారు. 18,626 మంది దరఖాస్తు చేసుకోగా, 17,870 మంది పరీక్షకు హాజరైనట్టు వెల్లడించారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి, ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం కుమార్ పరీక్షను పర్యవేక్షించారు. వారం రోజుల్లో ఫలితాలు విడుదల చేస్తామని చంద్రశేఖర్ తెలిపారు.

## ఎల్‌పీ-సెట్‌కు 93% హాజరు

హైదరాబాద్, మే 15 (నమస్తే తెలంగాణ) : ఐటీఐ కోర్సులు పూర్తిచేసిన వారికి పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించేందుకు నిర్వహించే ల్యాటరల్ ఎంట్రీ పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(ఎల్‌పీ సెట్) పరీక్షకు 93.90శాతం విద్యార్థులు హాజరయ్యారు. బాలురు 93.87, బాలికలు 97.74శాతం చొప్పున పరీక్షకు హాజరైనట్టు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన తెలిపారు. 522 మంది అభ్యర్థులకు 508 మంది పరీక్షకు హాజరైనట్టు వెల్లడించారు.

మన తెలంగాణ
శనివారం 16, మే 2026

# టిజిఇసెట్‌కు 95.94 శాతం హాజరు

మనతెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలో పా లిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులకు లాటరల్ ఎంట్రీ ద్వారా బి.టెక్‌లో ప్రవేశాల కోసం శు క్రవారం (మే 15) నిర్వహించిన టిజిఇసెట్ 2026 పరీక్షకు 95.94 శాతం హాజరు న మోదైంది.

ఈ పరీక్షకు మొత్తం 18,626 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా, 17,870 మంది హాజరయ్యారని కన్వీనర్ పి.చంద్రశేఖర్ తెలిపారు.

హైదరాబాద్
శనివారం
16 మే
2026

నవతెలంగాణ

# జూన్ 21న నీట్ యూజీ రీ ఎగ్జామ్

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా లక్షలాది మంది వైద్య విద్యార్థులు ఎదురుచూస్తున్న నీట్ యూజీ రీ-ఎగ్జామ్ తేదీని కేంద్రం ప్రకటించింది. జూన్ 21న నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ) అధికారికంగా వెల్లడించింది. మే 3న జరిగిన పరీక్షా ప్రశ్నపత్రం లీక్ అవ్వడంతో ఆ పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహిస్తామని పేర్కొంది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో కొత్త తేదీలను ఎన్టీఏ వెల్లడించింది. పారదర్శకమైన రీతిలో జూన్ 21న పరీక్ష నిర్వహిస్తామని తెలిపింది. అడ్మిట్ కార్డులు, పరీక్షా కేంద్రాల వివరాలను త్వరలోనే అధికారిక వెబ్‌సైట్‌లో పెడతామని పేర్కొంది. పునఃపరీక్ష రాసే విద్యార్థులు ఎలాంటి అదనపు ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. రీఎగ్జామ్‌కు సంబంధించి అధికారిక మార్గాల్లో వచ్చే సమాచారాన్నే విశ్వసించాలని విద్యార్థులను ఎన్టీఏ కోరింది.




**వచ్చే ఏడాది నుంచి ఆన్‌లైన్‌లో నీట్ పరీక్ష: కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్**

వచ్చే ఏడాది నుంచి ఆన్‌లైన్‌లో నీట్ పరీక్ష నిర్వహిస్తామని కేంద్రమంత్రి ధరేంద్ర ప్రధాన్ వెల్లడించారు. వచ్చే ఏడాది నీట్ పరీక్షను సీబీటీ విధానంలో నిర్వహిస్తామని, మళ్లీ మాల్‌ప్రాక్టీస్ జరగకుండా చూడటమే మా ధ్యేయమని చెప్పారు. జూన్ 21 నుంచి నీట్ రీ-ఎగ్జామ్ నిర్వహిస్తామన్న కేంద్రమంత్రి, జూన్ 14 నుంచి అడ్మిట్‌కార్డులు విడుదల చేస్తామని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి నష్టం కలగకుండా ఈ సారి చర్యలు తీసుకుంటున్నాం. విద్యార్థులు ఎవరూ నష్టపోకూడదనే పరీక్ష రద్దుచేసి మళ్లీ నిర్వహిస్తున్నాం. పరీక్ష పారదర్శకంగా నిర్వహించడమే మా ప్రధాన కర్తవ్యం. విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలనేది మా మొదటి ప్రాధాన్యం. పేపర్ లీక్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. నిబంధనలు ఉల్లంఘించిన వారిని ఉపేక్షించబోము. పేపర్ ఎలా లీక్ అయింది? ఎవరి నుంచి ఎక్కడికి వెళ్లిందనేది పూర్తి వివరాలు బహిర్గతమవుతాయి. సీబీఐ దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. సామాజిక మాధ్యమాల్లో వచ్చిన వార్తలు చూసి భయపడొద్దు. అడ్మిట్‌కు సంబంధించి ఇంకా మెరుగుపడాల్సిన అవసరం ఉంది. పరీక్ష ఫీజు లేకుండా విద్యార్థులకు ప్రయోజనం కల్పిస్తున్నాం. ప్రశ్నపత్రం లీక్ చేసిన వారిని వదిలిపెట్టేది లేదు సీబీఐ అదే పనిలో ఉంది. మరోసారి ఇలాంటివి పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నాం. వ్యవస్థ బలోపేతానికి మరిన్ని చర్యలు తీసుకుంటాం." అని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వివరించారు.

**రీఎగ్జామ్ కు ఫీజు చెల్లించాల్సిన అవసరంలేదు ..ఎన్టీఏ**

దేశవ్యాప్తంగా ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న 23 లక్షల మంది మళ్లీ పరీక్ష రాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాగా రీఎగ్జామినేషన్‌కు మరోసారి దరఖాస్తు చేసుకోనక్కర్లేదని, ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని ఎన్టీఏ క్లారిటీ ఇచ్చింది.

ఇదిలాఉండగా నీట్ పేపర్ లీక్‌పై సీబీఐ ముమ్మర దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటికే పలువురు కీలక నిందితులను అరెస్ట్ చేసి అధికారులు విచారిస్తున్నారు. రాజస్థాన్‌లోని సికార్‌లో ఈ లీకేజీ వ్యవహారం బయటపడింది. సుమారు 410 ప్రశ్నలతో ఒక గెస్ పేపర్ పరీక్షకు ముందే విద్యార్థులకు అందగా, అందులోని 120 కెమిస్ట్రీ ప్రశ్నలు పరీక్షలో వచ్చాయనే ఆరోపణలు వచ్చాయి. ప్రశ్నల క్రమంతో పాటు ఆప్షన్లు కూడా ఒకే వరుసలో ఉండటంతో లీక్ జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధరించారు. మహారాష్ట్రలోని నాసిక్ నుంచి కూడా ప్రశ్నపత్నం లీక్ అయి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. అక్కడి నుంచి రాజస్థాన్, హరియాణా, జమ్మూకశ్మీర్, కేరళ సహా పలు రాష్ట్రాలకు చేరినట్లు దర్యాప్తులో బయటపడింది. ఈ పేపర్ కోసం విద్యార్థుల నుంచి రూ.5 లక్షల వరకు వసూలు చేసినట్లు తెలుస్తోంది.

**నీట్ పై ప్రధాని మోదీకి స్టాలిన్ లేఖ**

2026- 2027 విద్యాసంవత్సరానికి నీట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇచ్చేలా ఎన్ఎంసీ చట్టం, 2019లోని సెక్షన్ 14ను సవరిస్తూ తక్షణమే ఆర్డినెన్స్‌ను తీసుకురావాలని ప్రధానికి లేఖ రాశారు డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్. అర్హత పరీక్షల్లో అంటే ఇంటర్మీడియట్ వచ్చిన మార్కుల ఆధారంగానే విద్యార్థులకు ప్రవేశాలు కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వాలకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్తంగా భారీగా ప్రశ్నాపత్రం లీక్ కావడంతో నీట్-యూజీ 2026 పరీక్షను రద్దు చేయడంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ పరీక్షల నిర్వహణ తీరుపై ప్రజల్లో నమ్మకం పోతోందని లేఖలో పేర్కొన్నారు.

# జూన్ 21న మళ్లీ నీట్

- రీఎగ్జామినేషన్ షెడ్యూల్ ఖరారు
- 14వ తేదీ నాటికి అడ్మిట్ కార్డులు
- కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడి



న్యూఢిల్లీ/చెన్నై, మే 15: ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణల నేపథ్యంలో రద్దయిన వైద్య విద్య ప్రవేశపరీక్ష నీట్-యూజీని మళ్లీ నిర్వహించేందుకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) షెడ్యూల్ ఖరారు చేసింది. దీనికి సంబంధించి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శుక్రవారం కీలక ప్రకటన చేశారు. జూన్ 21న రీఎగ్జామినేషన్ ఉంటుందని వెల్లడించారు. అదేవిధంగా మెడికల్ ఎంట్రన్స్ పరీక్షను వచ్చే ఏడాది నుంచి ఆన్‌లైన్‌లో (కంప్యూటర్ ఆధారిత సీబీటీ విధానం) నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నీట్ యూజీ పరీక్షకు సంబంధించి అక్రమాల ఆరోపణల నేపథ్యంలో సంస్కరణల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షను తిరిగి నిర్వహించడంపై గురువారం సాయంత్రం ధర్మేంద్ర ప్రధాన్ నివాసంలో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఆ తర్వాత పరీక్ష నిర్వహణ కొత్త తేదీని శుక్రవారం ప్రకటించారు. ధర్మేంద్ర ప్రధాన్ మీడియాతో మాట్లాడుతూ.. రీఎగ్జామినేషన్‌లో అభ్యర్థులకు 15 నిమిషాల అదనపు సమయం ఇవ్వనున్నట్లు తెలిపారు. జూన్ 21న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు ఆఫ్‌లైన్ (పేపర్ పెన్సిల్) విధానంలో పరీక్ష ఉంటుందని తెలిపారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలను మరోసారి ఎంపిక చేసుకొనేందుకు అవకాశం ఉంటుందన్నారు. జూన్ 14వ తేదీ నాటికి అడ్మిట్ కార్డులు విడుదల చేస్తామని వివరించారు. అభ్యర్థులకు వారి పరీక్షా ఫీజును పూర్తిగా రీఫండ్ చేస్తామని, వచ్చే నెల జరిగే రీటెస్టును ఉచితంగా నిర్వహిస్తామని వెల్లడించారు. దేశవ్యాప్తంగా వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర కోర్సుల్లో ప్రవేశాల కోసం తొలుత ఈ నెల 3న నీట్ నిర్వహించిన విషయం తెలిసిందే. అయితే ప్రశ్నపత్రాలు లీకయ్యాయన్న ఆరోపణల నేపథ్యంలో ఆ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ఎన్టీఏ మంగళవారం ప్రకటించింది.

## మరోసారి అలా జరగబోదు..

విద్యార్థుల భవిష్యత్తే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతగా ఉంటుందని, నీట్-యూజీ నిర్వహణలో ఎలాంటి అక్రమాలను సహించేది లేదని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని ధరేంద్ర ప్రదాన్ మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. ఎలాంటి భయం లేకుండా విద్యార్థులంతా తిరిగి పరీక్ష రాయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అభ్యర్థులకు అండగా ఉంటుందని, ఈసారి అక్రమాలు జరగనివ్వబోమని పేర్కొన్నారు. ఏ మాఫియా గానీ, ధన బలం కానీ మీ సీటును లాక్కోకుండా చూసుకుంటామని భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. జరిగిన దానికి చింతిస్తున్నామన్నారు. గెస్ పేపర్ల వ్యవహారం ఎన్టీఏ గ్రీవెన్స్ సిస్టమ్‌కు వచ్చిన అభ్యంతరాల తర్వాత వెలుగులోకి వచ్చిందని కేంద్ర మంత్రి వివరించారు. ఆ వెంటనే ప్రాథమిక దర్యాప్తును ప్రారంభించామని తెలిపారు. నాలుగైదు రోజుల తర్వాత అక్రమాల వ్యవహారంపై ఒక స్పష్టత వచ్చిందని, గెస్ పేపర్ల పేరుతో ప్రశ్నపత్రం లీక్ అయిందనే నిర్ధారణకు వచ్చి, ఆ వెంటనే విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా మే 3 నాటి పరీక్షను రద్దు చేశామని తెలిపారు. ఈ వ్యవహారంలో ఎన్టీఏలోని వారైనా, బయటి వారైనా.. ఎవరి పాత్ర ఉన్నా వదిలిపెట్టేది లేదని ప్రధాన్ స్పష్టం చేశారు.

## ఈ ఏడాది నీట్ మినహాయించాలి: స్టాలిన్

2026-27 విద్యా సంవత్సరానికి నీట్ నుంచి మినహాయింపు కల్పించాలని కోరుతూ తమిళనాడు మాజీ సీఎం, డీఎంకే అధినేత స్టాలిన్ శుక్రవారం ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఈ మేరకు ఎన్ఎంసీ చట్టం-2019లోని సెక్షన్ 14ను సవరించేలా ఒక ఆర్డినెన్స్ జారీ చేయాలన్నారు. అర్హత పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులకు వైద్య విద్య అడ్మిషన్లు ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వాలకు అనుమతివ్వాలని అభ్యర్థించారు.

ప్రభాత
వెలుగు
శుక్రవారం | హైదరాబాద్
15.05.2026
www.v6velugu.com

# డిగ్రీ ప్రవేశాల్లో కామర్స్ జోరు

## దోస్త్ ఫస్ట్ ఫేజ్‌లో 56,147 మందికి సీట్లు.. దీంట్లో 65 శాతం మంది అమ్మాయిలే

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన దోస్త్ ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు ప్రక్రియ పూర్తయింది. మొత్తం 56,147 మంది విద్యార్థులకు వివిధ కోర్సుల్లో సీట్లు అలాట్ అయ్యాయి. గురువారం తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్(టీజీసీహెచ్ఈ) ఆఫీసులో కౌన్సిల్ వైస్ చైర్మన్ ఎస్‌కే మహమూద్, సెక్రటరీ శ్రీరామ్ వెంకటేశ్‌తో కలిసి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి వివరాలను వెల్లడించారు. దోస్త్ ఫస్ట్ ఫేజ్‌కు మొత్తం 84,610 మంది రిజిస్టర్ చేసుకున్నారు. వీరిలో 61,543 మంది వెబ్ ఆప్షన్లు ఇవ్వగా, వారిలో 56,147 మందికి సీట్లు పొందారు. మరో 5396 మంది తక్కువ ఆప్షన్లు ఇవ్వడంతో సీట్లు అలాట్ కాలేదు. అయితే, సీట్లు పొందిన వారిలో ఫస్ట్ ప్రయార్టీ ఆప్షన్ లోనే 36,634 మందికి, సెకండ్ ప్రయార్టీ ఆప్షన్ లో 19,513 మందికి సీట్లు లభించాయి. ఈ అడ్మిషన్లలో అబ్బాయిల కంటే అమ్మాయిలే అత్యధికంగా సీట్లు దక్కించుకుని తమ హవా చాటారు. మొత్తం సీట్లు పొందిన వారిలో 36,302 (65%) మంది అమ్మాయిలు ఉండగా, 19,845 మంది అబ్బాయిలు ఉన్నారు. మొత్తం పది కాలేజీల్లో వందశాతం సీట్లు నిండగా, 79 కాలేజీల్లో ఒక్క విద్యార్థి చేరలేదు.

- 97 శాతం మంది ఇంగ్లీష్ మీడియానికే జై.. తెలుగులో 1.131 మందే
- వివరాలు వెల్లడించిన టీజీసీహెచ్ఈ చైర్మన్
- నేటి నుంచి రెండో విడత రిజిస్ట్రేషన్లు ప్రారంభం




### ఫస్ట్ ఫేజ్‌లో మేనేజ్‌మెంట్లవారీగా కేటాయింపులు

| మేనేజ్‌మెంట్ రకం | కాలేజీలు | మొత్తం సీట్లు | కేటాయించినవి |
|---|---|---|---|
| గవర్నమెంట్ | 152 | 95,940 | 27,853 |
| ప్రైవేట్ | 582 | 2,44,730 | 17,986 |
| ఎయిడెడ్ | 29 | 12,750 | 4,096 |
| యూనివర్సిటీ కాలేజీలు | 13 | 7,100 | 6,042 |
| రైల్వే కాలేజీ | 01 | 189 | 170 |
| మొత్తం | 777 | 3,60,709 | 56,147 |

**కామర్స్ వైపే మొగ్గు..**

విద్యార్థులు ఎక్కువగా కామర్స్ వైపే మొగ్గుచూపారు. మొత్తం 23,214 మంది కామర్స్ విభాగంలో సీట్లు పొందారు. దీనిలో బీకామ్ లోనే 19,015 మంది చేరారు. ఆ తర్వాత ఫిజికల్ సైన్స్ లో 14,394 మంది, లైఫ్ సైన్సెస్ లో 9,815 మంది, ఆర్ట్స్ (బీఏ)లో 6,587 మంది సీట్లు దక్కించుకున్నారు. మీడియం వారీగా చూస్తే.. ఇంగ్లీష్ మీడియం క్రేజ్ స్పష్టంగా కనిపిస్తోంది. సీట్లు పొందిన వారిలో 54,608 మంది (97%) ఇంగ్లీష్ ఎంచుకోగా, తెలుగు మీడియంలో కేవలం 1,131 మంది మాత్రమే సీట్లు పొందారు. ఉర్దూ మీడియంలో 396 మంది, హిందీ మీడియంలో ఏడుగురు, అరబిక్ మీడియంలో ఐదుగురికి సీట్లు లభించాయి. సీట్లు పొందిన విద్యార్థులు ఈనెల15 నుంచి 23 వరకు ఆన్‌లైన్ లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. విద్యార్థులు తమ లాగిన్ ఐడీ ద్వారా కోర్సును బట్టి రూ.500 లేదా రూ.వెయ్యి చెల్లించి సీటును కన్ఫర్మ్ చేసుకోవాలి. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హులైన వారు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, కేవలం రిపోర్ట్ చేస్తే సరిపోతుందని అధికారులు స్పష్టం చేశారు.

**నేటి నుంచే రెండో విడత..**

తొలి విడతలో సీటు రాని వారు, మెరుగైన కాలేజీ కోరుకునే వారి కోసం రెండో విడత ప్రక్రియ ఈ నెల 15 నుంచే ప్రారంభం కానుంది. ఫేజ్ 2 రిజిస్ట్రేషన్లు మే 15 నుంచి మే 26 వరకు ఉంటాయని, వెబ్ ఆప్షన్లు మే 27 వరకు ఇవ్వాల్సి ఉంటుంది. సీట్ల కేటాయింపు మే 30న చేస్తారు.

# CITY

DECCAN CHRONICLE | HYDERABAD | FRIDAY | 15 MAY 2026

# DOST: 56K students get UG admissions

**Hyderabad, May 14:** More than 56,000 students secured undergraduate admissions in the first phase of Degree Online Services, Telangana (DOST) seat allotments for the 2026-27, with a majority getting seats in their top preferences.

DOST 2026 includes 777 colleges, 409 courses and a total intake of 3.6 lakh seats. Students allotted seats must complete online self-reporting between May 15 and May 23 to confirm admissions. Phase-II registrations and web options will continue till May 26, while the next seat allotment is scheduled for May 30.

Commerce courses recorded the highest number of allotments at 23,214, followed by Physical Sciences with 14,394 and Life Sciences with 9,815 seats. Female candidates accounted for 36,302 allotments, compared to 19,845 male candidates. English medium seats dominated admissions with 54,608 allotments.

According to Telangana Council of Higher Education (TGCHE) and Commissioner of Collegiate Education (CCE) officials, 56,147 candidates were allotted seats out of 61,543 students who exercised web options in Phase-I. Another 5,396 candidates could not secure allotments because of limited web options.

A total of 84,610 candidates registered for admissions through Aadhaar OTP, DOST app and MeeSeva biometric authentication systems.

## దోస్త్ తొలి విడతలో 56,147 మందికి సీట్లు

హైదరాబాద్, మే 14 (ఆంధ్రజ్యోతి): డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలకు సంబంధించి దోస్త్ తొలి విడత జాబితా విడుదలైంది. మొదటి విడతలో మొత్తం 84,610 మంది రిజిస్టర్ చేసుకోగా 61,543 మంది వెబ్ఆప్షన్లు ఇచ్చారు. 56,147 మందికి సీట్లు కేటాయించారు. 36,634 మంది మొదటి ప్రాధాన్యత (ఫస్ట్ ప్రియారిటీ)లో సీటు దక్కించుకోగా, 19,513 మంది రెండో ప్రాధాన్య (సెకండ్ ప్రియారిటీ)లో సీటు సాధించారు. ఈసారి కూడా కామర్స్ కోర్సుల్లోనే ఎక్కువ సీట్లు భర్తీ అయ్యాయి. 23,214 మంది కామర్స్ కోర్సుల్లో సీటు సాధించగా, 14,394 మంది ఫిజికల్ సైన్స్, 9,815 మంది లైఫ్ సైన్స్, 8,415 మంది ఆర్ట్స్, 309 మంది ఇతర కోర్సుల్లో సీట్లు పొందారు. మొదటి విడతలో సీట్లు పొందిన వారిలో అబ్బాయిలతో పోలిస్తే అమ్మాయిల సంఖ్య ఎక్కువగా ఉంది. సీట్లు పొందిన వారిలో 36,302 (65%) మంది అమ్మాయిలు ఉండగా, 19,845 (35%) మంది అబ్బాయిలు ఉన్నారు. దోస్త్‌లో మొత్తం 777 కాలేజీలు ఉండగా 409 కోర్సుల్లో, 3,60,709 సీట్లున్నాయి. మొదటివిడతలో 79 కాలేజీల్లో ఒక్క సీటు కూడా భర్తీ కాలేదు. మొదటి విడతలో సీటు ఖరారైన విద్యార్థులు ఈనెల 23లోపు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ ద్వారా తమ ప్రవేశాన్ని ఖరారు చేసుకోవాలని దోస్త్ కన్వీనర్ బాలకిష్టారెడ్డి కోరారు.

## పీజీఈసెట్‌కు 24,550 దరఖాస్తులు

- 28 నుంచి పరీక్షలు,
  19 నుంచి హాల్‌టికెట్ల డౌన్‌లోడ్

హైదరాబాద్ సిటీ, మే 14 (ఆంధ్రజ్యోతి): ఎంటెక్, ఎంఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఇంజనీరింగ్ పీజీ ఉమ్మడి ప్రవేశ పరీక్ష (పీజీఈసెట్)- 2026కు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 24,550 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు కన్వీనర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈనెల 28 నుంచి 31 వరకు మొత్తం ఆరు సెషన్లలో 19 సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 19 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కన్వీనర్ వెల్లడించారు.

# ఇంటర్ ఫస్టియర్‌లోనూ ప్రాక్టికల్స్

### మ్యాథమెటిక్స్, హ్యుమానిటీస్, లాంగ్వేజెస్‌లో కూడా



- క్రియాశీల అభ్యాసన విధానానికి (ఏబీఎల్‌కు) 20శాతం మార్కులు
- వార్షిక రాతపరీక్షకు 80% మార్కులు

హైదరాబాద్, మే 14 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ విద్యలో సంస్కరణలకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. విద్యా విధానం, పరీక్షల్లో మార్పులకు సంబంధించి గతంలో ఇంటర్ బోర్డు చేసిన ప్రతిపాదనలకు గురువారం ఆమోదం తెలిపింది. ఇప్పటివరకు ప్రయోగ విద్య (ప్రాక్టికల్స్) ద్వితీయ సంవత్సరం (సెకండియర్) ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు మాత్రమే ఉండగా.. ఇకపై ప్రథమ సంవత్సరం (ఫస్టియర్) విద్యార్థులకు కూడా తప్పనిసరి చేసింది. అంతేకాదు ఇకపై మ్యాథమెటిక్స్‌తోపాటు అన్ని సబ్జెక్టులు, లాంగ్వేజెస్‌లోనూ ప్రాక్టికల్స్ ఉంటాయి. ఈ విద్యా సంవత్సరం నుంచే ఈ మార్పులు అమల్లోకి రానున్నాయి. ఆ వివరాలివీ..

- ఇప్పటివరకు ఇంటర్ సెకండియర్‌లో భౌతిక, రసాయన, వృక్ష, జంతు శాస్త్రాల్లోనే ప్రాక్టికల్స్ ఉన్నాయి. ఇకపై ఫస్టియర్ వారికీ ప్రాక్టికల్స్ ఉంటాయి. ప్రథమ సంవత్సరంలో 15, ద్వితీయ సంవత్సరంలో 15 మార్కులకు ప్రాక్టికల్స్ ఉంటాయి. వార్షిక రాతపరీక్ష 60 మార్కులకు ఉంటుంది.
- ఇక నుంచి ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరాలు రెండింటిలోనూ కొత్తగా ప్రాక్టికల్స్ విధానాన్ని అమలు చేయనున్నారు. ఇప్పటివరకు మొత్తం 75మార్కులకు రాతపరీక్ష ఉండేది. కొత్త విధానంలో 15 మార్కులను ఏబీఎల్ (యాక్టివ్ బేస్డ్ లెర్నింగ్ - క్రియాశీల అభ్యాసన విధానం)కు కేటాయించారు. రాతపరీక్ష 60 మార్కులకు ఉంటుంది.
- ఫస్టియర్, సెకండియర్ రెండింటిలోనూ.. కామర్స్, ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, అకౌంటెన్సీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ వంటి సబ్జెక్టులు, తెలుగు, ఇంగ్లిషు, హిందీ, ఉర్దూ లాంగ్వేజెస్‌లోనూ 20శాతం మార్కులను ఏబీఎల్‌కు కేటాయించారు. వీటిలో ఇప్పటివరకు మొత్తం 100 మార్కులకు రాతపరీక్ష ఉండగా.. ఇకపై 80 మార్కులకు నిర్వహిస్తారు. ఏబీఎల్‌కు 20 మార్కులు ఉంటాయి.
- ఈ విద్యా సంవత్సరంలో కొత్తగా ప్రారంభిస్తున్న ఏసీఈ (అకౌంటెన్సీ, కామర్స్, ఎకనామిక్స్)లోనూ ప్రతి సబ్జెక్టులో 20 మార్కులు ఏబీఎల్‌కు, 80 మార్కులు రాతపరీక్షకు ఉంటాయి.
- ఇంటర్ ఫస్టియర్ కోసం ఈ ఏడాది కొత్త పాఠ్యాంశాలతో పుస్తకాలను సిద్ధం చేశారు. ఇంకా ప్రభుత్వ ఆమోదం రాలేదు. ప్రత్యేకంగా నిపుణుల కమిటీలను ఏర్పాటు చేసి.. సవరించిన కొత్త పాఠ్య పుస్తకాలను ప్రచురించనున్నారు.

## ఇంటర్ కొత్త పాఠ్య పుస్తకాలపై అనిశ్చితి!

- కొత్త సిలబస్‌తో ఫస్టియర్ పుస్తకాల ముద్రణ ఇప్పటికే పూర్తి
- ఆవిష్కరణ ఎప్పుడు? త్వరలోనే కొత్త విద్యాసంవత్సరం
- విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన



హైదరాబాద్, మే 14(ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ కొత్త విద్యా సంవత్సరం త్వరలో ప్రారంభంకానున్న నేపథ్యంలో కొత్త పుస్తకాలు, ఇతర అంశాల పరంగా నిర్ణయాలను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించకపోవడం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కళాశాల యాజమాన్యాలను తీవ్ర గందరగోళంలో పడేసింది. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో అన్ని గ్రూపులకు సంబంధించిన సిలబస్ మారింది. ఈ మేరకు 2026-27 విద్యా సంవత్సరం నుంచి ఫస్ట్ ఇయర్‌లో కొత్త పాఠ్యాంశాలు ఉండాలన్న ప్రతిపాదనకు సీఎం రేవంత్ నిరుడు అక్టోబరులోనే అనుమతించారు. అనంతరం అన్ని సబ్జెక్టుల పాఠ్యాంశాల మార్పులపై సంబంధిత విషయనిపుణుల సలహాలు, సూచనలతో సవరణ ప్రక్రియ ప్రారంభించారు. ఆ మేరకు సవరించిన సిలబస్ ఆధారంగా కొత్త పాఠ్య పుస్తకాల ముద్రణ కూడా పూర్తయింది. కొత్త సిలబస్‌తో కూడిన పుస్తకాలను ఇంటర్ ఫలితాల రోజు ముఖ్యమంత్రి చేతుల మీదుగా విడుదల చేయాలని తొలుత అధికారులు భావించారు. సీఎం కార్యక్రమం రద్దవడంతో ఫలితాలను కేశవరావు విడుదల చేశారు. అయితే ఆ రోజు కొత్త సిలబస్‌పై ప్రభుత్వం ఎలాంటి ప్రకటనా చేయలేదు. పుస్తకాల ముద్రణ పూర్తయ్యాక ప్రభుత్వం పలు అంశాలపై ఇంటర్ బోర్డును వివరణ కోరింది. పాఠ్యాంశాల రూపకల్పనలో జాతీయ విద్యావిధానం మార్గదర్శకాల అమలు, టెండరు వివరాలు తెలపాలని కోరగా బోర్డు సమాధానమిచ్చింది. ఆ తర్వాత కూడా కొత్త పుస్తకాల విడుదలపై ప్రభుత్వం నుంచి స్పష్టత రాలేదు.

# Govt streamlines degree admissions through DOST

## Over 84,000 register, 56,147 get seats in DOST Phase I counselling

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana Council of Higher Education and the Commissioner of Collegiate Education announced the results of Phase I seat allotment under Degree Online Services Telangana for the academic year 2026–27. Chairman of TGCHE and DOST Convener Balakista Reddy, alongside Vice Chairmen Purushotham and Mahamood, released the details of the allocations on Thursday. A total of 84,610 candidates registered through various digital modes. Of these, 61,543 submitted web options, and 56,147 candidates successfully secured seats in undergraduate courses.

Around 5,396 candidates who exercised options were unable to be allotted seats due to limited choices. Faculty-wise allotments show Commerce leading with 23,214 seats, followed by Physical Sciences with 14,394, Life Sciences with 9,815, and Arts with 8,415.




Medium-wise distribution indicates English medium dominance with 54,608 seats, while Telugu, Urdu, Hindi, and Arabic media accounted for the remaining allocations. Gender-wise, 36,302 female candidates and 19,845 male candidates secured seats.

Candidates allotted seats will receive SMS notifications and can check their details on the DOST website or via WhatsApp. All selected candidates must complete online self-reporting between May 15 and May 23 by paying Rs 500 or Rs 1,000, depending on their category. Those allotted seats in government or university colleges and eligible for ePASS fee reimbursement need not pay the reservation fee. Failure to self-report will result in the immediate cancellation of the seat. Candidates wishing for better options may slide into Phase II after completing the self-reporting process.

Phase II registrations and web options will be open from May 15 to May 26, with allotments scheduled for May 30. Final reporting to colleges must be completed between June 20 and June 27 after Phase III allotments.

With 777 colleges and 3,60,709 seats available, officials emphasised that the initiative continues to streamline admissions and ensure transparency. The DOST team congratulated all successful candidates and urged them to complete self-reporting promptly to secure their futures in higher education. Ensuring every student follows the digital protocol is vital for maintaining the merit-based integrity of the 2026 admission cycle.

## DOST 2026 toppers secure seats in prestigious colleges

HANS NEWS SERVICE

HYDERABAD: The Telangana Council of Higher Education released the list of faculty-wise toppers for Phase I admissions under Degree Online Services Telangana 2026. This announcement highlights outstanding performances across Physical Sciences, Life Sciences, Commerce, and Arts streams, with several students securing top ranks.

In the Physical Sciences stream, five students scored an impressive 99.50 per cent. Pabba Srujana, Bandi Shashikumar, Shaik Sameera, U Karthik, and Balletti Srivalli emerged as toppers, securing ranks across the top ten. Their allotments include prestigious institutions such as Nizam College and Veeranari Chakali Ilamma Women's University. The Life Sciences stream saw Aqsa Tarannum leading with 99.50 per cent, allotted to Acharya Degree College, Zaheerabad. Other top scorers include Zobia Fatima, Syeda Sara Tahoor, M Geethanjali, and Allutla Navodhaya, each achieving 99.40 per cent with admissions spanning colleges in Kamareddy and Hyderabad.

In Commerce and Management, Bodapothula Kiran Goud and M Pallavi both secured 99.50 per cent, earning top ranks with allotments to Nizam College. Other notable toppers include Brahmaadandi Vinuthna and Jala Vamshi.

The Arts faculty featured Gomas Sri Teja and Mandagiri Akshaya as leading scorers with 99.40 per cent, securing ranks nine and ten. They were allotted to Nizam College and Government Degree College, Malkajgiri. Akula Deerga and K Vaishali followed closely with 99.30 per cent.

These allocations reflect the high competitive standards of the current academic year, as students transition into higher education across diverse disciplines. The council congratulated the toppers for their exceptional intermediate results and successful placement through the digital portal.

ఈనాడు

శుక్రవారం మే 15, 2026

# ఇంటర్ ఫస్టియర్ నుంచే ప్రయోగ పరీక్షలు

## ఎంపీసీ, బైపీసీల్లో 15 మార్కులకు ప్రాక్టికల్స్

ఈనాడు, హైదరాబాద్: ఇంటర్ విద్యలో బోర్డు కీలక మార్పులు చేసింది. కొత్త విద్యాసంవత్సరం (2026-27)లో ఫస్టియర్ నుంచే ప్రయోగపరీక్షలు నిర్వహిస్తామని పేర్కొంది. ఫస్టియర్‌లో 15 మార్కులు, సెకండియర్‌లో 15 మార్కులు ప్రాక్టికల్స్‌కు కేటాయించనున్నట్లు తెలిపింది. ఈ ఏడాదికి ఫస్టియర్‌కు మాత్రమే సంస్కరణలు వర్తిస్తాయంది. 2027-28 నుంచి ద్వితీయ సంవత్సరానికీ ఇవి అమలవుతాయి. విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, తెలుగు అకాడమీ ఇన్‌ఛార్జి డైరెక్టర్ శ్రీదేవసేన, ఇంటర్ బోర్డు కార్యదర్శి అభిలాష అభినవ్ గురువారం ఇంటర్ విద్యపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఇంటర్ బోర్డు ప్రకటన విడుదల చేసింది.

■ ఇప్పటివరకు ఎంపీసీ, బైపీసీలో సెకండియర్‌లోనే సబ్జెక్టుకు 30 మార్కులకు ప్రాక్టికల్స్ ఉండేవి. ఈసారి ఫస్టియర్‌లో 15, సెకండియర్‌లో 15 మార్కులకు ప్రాక్టికల్స్ నిర్వహిస్తారు. అంటే ఎంపీసీ గ్రూపులో భౌతిక, రసాయన శాస్త్రాలకు 15 మార్కుల చొప్పున ఫస్టియర్‌లో 30 మార్కులకు ప్రయోగ పరీక్షలుంటాయి.

■ గణితంలో ఇప్పటివరకు 75 మార్కులకు రాత పరీక్ష ఉండగా... ఈసారి నుంచి 60 మార్కులకు నిర్వహిస్తారు. అంటే 15 మార్కులకు యాక్టివిటీ ఆధారిత అభ్యసనానికి (ఏబీఎల్) కేటాయిస్తారు. గణితంలో రెండు పేపర్లు ఉన్నందున తొలి ఏడాది ఏబీఎల్‌కు 30 మార్కులు ఉంటాయి.

■ ఇక ఇతర గ్రూపుల్లోని కామర్స్, ఎకౌంటెన్సీ, రాజనీతిశాస్త్రం, చరిత్ర, జాగ్రఫీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌కు 80 మార్కులకు రాతపరీక్ష 20 మార్కులకు ఇంటర్నల్ పరీక్షలుంటాయి.

...మిగతా 13లో

## ఇంటర్ ఫస్టియర్ నుంచే ప్రయోగ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

◆ భాషా సబ్జెక్టులైన తెలుగు, సంస్కృతం, ఆంగ్లం తదితరాలకు 80 మార్కులకు రాత పరీక్ష, మరో 20 మార్కులకు అంతర్గత పరీక్షలుంటాయి.

◆ ఈసారి కొత్త ఎకౌంటెన్సీ, కామర్స్, ఎకనామిక్స్ (ఏసీఈ) గ్రూపును ప్రారంభిస్తున్నారు.

◆ రాష్ట్రంలోని ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు కొత్త సిలబస్‌తో కూడిన పాఠ్య పుస్తకాలను జూన్ 1 నాటికి పంపిణీ చేస్తామని ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది. 'ఇంటర్ కొత్త పాఠ్యపుస్తకాలెక్కడ?' శీర్షికన గురువారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి బోర్డు స్పందించింది. రెండు మూడు రోజుల్లో పంపిణీ ప్రారంభిస్తామని, విక్రయ పుస్తకాలను అందుబాటులో తెస్తామని బుధవారం తెలుగు అకాడమీ ఇన్‌ఛార్జి డైరెక్టర్ శ్రీదేవసేన చెప్పగా.. గురువారం నాటి ప్రకటనలో జూన్ 1 నాటికి పంపిణీ చేస్తామని ప్రకటించడం గమనార్హం. అయితే, అవి ఉచిత పాఠ్య పుస్తకాలా? విక్రయ పుస్తకాలా? అన్నది స్పష్టత లేదు.

# అమ్మాయిలే అధికం.. కామర్స్‌కే ప్రాధాన్యం

- తొలి 20 మంది టాపర్లలో 16 మంది వారే
- 'దోస్త్' తొలి విడత సీట్ల కేటాయింపు
- అప్రెంటిస్‌షిప్ కోర్సుల్లో చేరింది 12 శాతమే

ఈనాడు, హైదరాబాద్: డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్-తెలంగాణ (దోస్త్) మొదటి విడతలో 56,147 మంది డిగ్రీ సీట్లు పొందారు. వారిలో అత్యధికంగా 23,214 మంది (36%) బీకాంలో చేరారు. తొలి విడత సీట్లను గురువారం కేటాయించారు. సీట్లు పొందిన వారిలో 64.65%...., 20 మంది టాపర్లలో 16 మంది అమ్మాయిలే కావడం విశేషం. ఉన్నత విద్యామండలి ఛైర్మన్, దోస్త్ కన్వీనర్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సీట్లు పొందిన వారిలో అమ్మాయిలు 36,302 మంది, అబ్బాయిలు 19,845 మంది ఉన్నారని చెప్పారు. తొలిసారిగా ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ (డిగ్రీ, పీజీ కలిపి) కోర్సులను దోస్త్ పరిధిలోకి తెచ్చామని, 290 సీట్లకు 263 భర్తీ అయ్యాయని తెలిపారు. 98 ప్రభుత్వ కళాశాలల్లో అప్రెంటిస్‌షిప్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, వాటిల్లో 11,580 సీట్లకు 1,379 (11.91%) మాత్రమే భర్తీ అయ్యాయని చెప్పారు. 44 ప్రైవేట్ కళాశాలల్లో 2,610 సీట్లకు కేవలం 208 మందే ప్రవేశాలు పొందారన్నారు. ఇంటర్ టాపర్లు 20 మందిలో 9 మంది నిజాం కళాశాలలో, ముగ్గురు వీరనారి చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీలో ప్రవేశాలు పొందారు. ఐదుగురు మాత్రమే ప్రైవేట్ కళాశాలల్లో చేరటం గమనార్హం. రెండో విడతలో కొత్త కోర్సులను చేరుస్తామని ఛైర్మన్ తెలిపారు. సమావేశంలో విద్యామండలి ఉపాధ్యక్షుడు మహమూద్, కార్యదర్శి ఆచార్య శ్రీరాం వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



వివరాలు విడుదల చేస్తున్న ఆచార్య శ్రీరాం వెంకటేశ్, దోస్త్ కన్వీనర్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, విద్యామండలి ఉపాధ్యక్షుడు మహమూద్

### టాపర్లలో తొలి ఐదుగురు...

టాపర్లలో పబ్బా సృజన (99.50% మార్కులు) నిజాం కళాశాలలో ఫిజికల్ సైన్స్‌లో, బోడపోతుల కిరణ్‌గౌడ్ (99.50% మార్కులు) నిజాం కళాశాలలోనే కామర్స్‌లో, బండి శశికుమార్ (99.50%) నిజాం కళాశాలలో ఫిజికల్ సైన్స్, షేక్ సమీర (99.50% మార్కులు) మహిళా వర్సిటీలో ఫిజికల్ సైన్స్‌లో, తరన్నుమ్ (99.50% మార్కులు) జహీరాబాద్‌లోని ఆచార్య డిగ్రీ కళాశాలలో లైఫ్ సైన్స్‌లో చేరారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి విడత సీట్ల కేటాయింపు నాటికి 79 కళాశాలల్లో ఒక్కరూ చేరలేదు. వాటిల్లో రెండు ప్రభుత్వ కళాశాలలున్నాయి. సీట్లు పొందిన వారు ఈ నెల 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేసి సీటు రిజర్వ్ చేసుకోవాలని ఛైర్మన్ సూచించారు. సెల్ఫ్ రిపోర్టింగ్ చేయకుంటే సీటుతోపాటు రిజిస్ట్రేషన్ కూడా రద్దవుతుందని తెలిపారు. రెండో విడత రిజిస్ట్రేషన్లు, వెబ్ ఆప్షన్లు ఈ నెల 15 నుంచి 26వ తేదీ వరకు కొనసాగుతాయి.

### తొలి విడత వివరాలు

| | |
|---|---|
| ✦ మొత్తం కళాశాలలు: | 777 |
| ✦ మొత్తం సీట్లు: | 3,60,709 |
| ✦ సీట్లు పొందిన వారు: | 56,147 |
| ✦ ఐచ్ఛికాలు ఇవ్వక సీట్లు పొందని వారు: | 5,396 |

### కోర్సుల వారీగా..

| కోర్సు | చేరిన వారు |
|---|---|
| బీకాం | 19,015 |
| ఫిజికల్ సైన్సెస్ | 14,394 |
| లైఫ్ సైన్సెస్ | 9,815 |
| బీఏ | 6,587 |
| బీబీఏ | 4,186 |
| బీసీఏ | 1,828 |
| ఇంటిగ్రేటెడ్ | 263 |
| ఇతర | 59 |
| మొత్తం | 56,147 |

ఈనాడు
శుక్రవారం మే 15, 2026

# అర్థమయ్యే భాషలో బోధనతోనే మేధో వికాసం

- పరిచయం లేని భాషలో చెబితే విషయాన్ని అర్థం చేసుకోవడానికి అడ్డంకి
- మాతృభాషలో విద్యాబోధన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే
- ఓ కేసులో సుప్రీంకోర్టు కీలక తీర్పు
- 'రాజస్థానీ'ని పాఠశాలల్లో ప్రవేశపెట్టాలని రాజస్థాన్ ప్రభుత్వానికి ఆదేశం



ఒక వ్యక్తి తన సొంత భాషలో విషయాన్ని అర్థం చేసుకోవడం, ఇతరులకు అర్థమయ్యేలా చెప్పడమనేది సౌకర్యం మాత్రమే కాదు. అది మనిషి మనుగడకు సంబంధించిన హక్కు. విషయంపై అవగాహన పెంచుకోవడానికి, భావవ్యక్తీకరణకు, ఆలోచనలకు ఒక రూపం కల్పించడానికి భాష చాలా ముఖ్యం. కాబట్టే అర్థమయ్యే భాషను సమాజంలో అందరికీ అందుబాటులో ఉంచాలి. - సుప్రీంకోర్టు




మాతృ భాషలో విద్యా బోధన ఆవశ్యకత, ప్రభుత్వాల బాధ్యతను గుర్తు చేస్తూ సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. పిల్లలకు సులభంగా అర్థమయ్యే భాషలో విద్యా బోధన ఉండాలంటూ రాజ్యాంగం, చట్టాలు, విధానపరమైన నిర్ణయాలు, జాతీయ విద్యా విధానం, కేంద్ర ప్రభుత్వం నిర్దేశిస్తున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని స్పష్టం చేసింది. బాధ్యతల నిర్వహణలో వైఫల్యాన్ని సహించబోమని హెచ్చరించింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ నెల 12న ఈ మేరకు తీర్పు ఇచ్చింది. రాజస్థాన్‌లో గ్రేడ్-3, లెవల్ 1, 2 టీచర్ పోస్టుల నియామక పరీక్షల సిలబస్‌లో రాజస్థానీ భాషను చేర్చాలని, పిల్లలకు ఆ భాషలోనే బోధించేలా ఆదేశించాలంటూ పదమ్ మెహతా అనే వ్యక్తి అక్కడి హైకోర్టులో పిల్ వేశారు. హైకోర్టు కొట్టేయడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన సుప్రీంకోర్టు రాజస్థాన్ ప్రభుత్వ తీరును తప్పుపట్టింది. మాతృ భాషలో విద్యను అందించేందుకు సమగ్ర విధానాన్ని రూపొందించాలని, 'రాజస్థానీ'ని స్థానిక భాషగా గుర్తించి, అన్ని పాఠశాలలో ప్రవేశపెట్టాలని ఆదేశించింది.

## రాజ్యాంగం ప్రసాదించిన హక్కు

'రాజ్యాంగం ప్రసాదించిన వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటన స్వేచ్ఛ హక్కులో మాతృ భాషలో చదువుకోవడం అనేది అంతర్భాగం. దీనికి అధికరణ 19(1)(ఎ) ప్రాతిపదికగా నిలుస్తోంది. విద్యా బోధన పిల్లలకు అత్యంత సులువుగా అర్థమయ్యే భాషలో ఉండాలి. మాతృ భాష (లేదా) విద్యార్థి కోరుకున్న భాషలో బోధన వల్ల వారికి స్పష్టమైన అవగాహన, లోతైన మేధో వికాసం ఏర్పడుతుంది. బోధన మాధ్యమం అనేది పిల్లల మాతృ భాషలో ఉండాలని విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 29(2)(ఎఫ్) స్పష్టం చేస్తోంది. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) ప్రకారం పాఠశాల విద్య మాతృ భాష, స్థానిక భాషలో ఉండాలి. పరిచయం లేని భాషలో బోధన.. విషయాన్ని అర్థం చేసుకోవడానికి అడ్డంకిగా మారుతుంది. ప్రాథమిక స్థాయి నుంచే ఆ విద్యార్థుల ఎదుగుదలను దెబ్బతీస్తుంది. విద్య కేవలం జ్ఞానసముపార్జనకే కాదు.. సాధికారత సాధనకు, సామాజిక అసమానతలను అధిగమించి, పేదరికాన్ని జయించడానికి, సమాజానికి తన వంతు సహకారం అందించడానికి సహాయపడుతుంది. విచక్షణతో నిర్ణయాలను తీసుకునే శక్తిని ఇస్తుంది. అందువల్ల విద్య అనేది సులభంగా అర్థమయ్యేలా ఉండాలని రాజ్యాంగంలో శాసనకర్తలు పొందుపరిచారు. భాషాపరమైన అడ్డంకులతో విద్యార్థికి బోధన అర్థం కానప్పుడు దాన్ని నాణ్యమైన విద్య అనలేం. ఈ విషయమై తగిన చర్యలు తీసుకోవాల్సిన తప్పనిసరి బాధ్యతను రాజ్యాంగం ప్రభుత్వాలపై ఉంచింది' అని సుప్రీంకోర్టు తీర్పులో స్పష్టం చేసింది.

- ఈనాడు, అమరావతి

దిశ జనరల్ శుక్రవారం, మే 15, 2026



# దోస్త్ @ 56,147

- మొదటి విడతలో సీట్ల కేటాయింపు
- కామర్స్ వైపు మొగ్గుచూపిన విద్యార్థులు
- నేటి నుంచి దోస్త్ రెండో విడత రిజిస్ట్రేషన్లు
- 23లోపు ఆన్ లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్

**దిశ, తెలంగాణ బ్యూరో:**

డిగ్రీ ఆన్ లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్) మొదటి విడతలో 56.147 మందికి డిగ్రీ సీట్లు దక్కాయి. అత్యధికంగా 23,214 మంది కామర్స్ లో సీట్లు పొందారు. తర్వాత స్థానం ఫిజికల్ సైన్స్ లో 14,394 మంది సీట్లు సాధించారు. గురువారం తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్, దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, దోస్త్ బృందంతో కలిసి మొదటి విడత సీట్ల కేటాయింపు వివరాలతో పాటు రెండో విడత షెడ్యూల్‌ను వెల్లడించారు. మొత్తం సీట్లు పొందిన వారిలో అమ్మాయిలు 36.302 మంది, అబ్బాయిలు 19.845 మంది ఉన్నారు. రాష్ట్రంలోని 777 ప్రభుత్వ, యూనివర్సిటీ కాలేజీల్లో 3,60.709 సీట్లు ఉండగా, అందులో 56,147 సీట్లు భర్తీఅయ్యాయి. 116 ప్రభుత్వ కాలేజీల్లో 50,760 సీట్లకు గానూ 8,079మందికి సీట్లు లభించాయి. 36 ప్రభుత్వ అటానమస్ కాలేజీల్లో అత్యధికంగా 19,774 మంది విద్యార్థులు సీట్లు పొందారు. ప్రైవేట్ అన్ ఎయిడెడ్ కాలేజీల్లో అత్యధికంగా 577 కళాశాలలు ఉన్నప్పటికీ, కేవలం 16,633 మంది విద్యార్థులు మాత్రమే ఇక్కడ సీట్లు పొందడం గమనార్హం. యూనివర్సిటీ అనుబంధ కాలేజీల్లోని 3,950 సీట్లకు గానూ 3,495 సీట్లు భర్తీఅయ్యాయి.

## ఒక్కరూ చేరని కాలేజీలు

రాష్ట్రవ్యాప్తంగా 79 కాలేజీల్లో విద్యార్థులు ఏ ఒక్కరూ చేరలేదన్నారు. అత్యధికంగా 99.50 శాతం మార్కులతో దోస్త్ లో మొదటి ర్యాంకు సాధించిన పబ్బ సృజన ఫిజికల్ సైన్స్ కోర్సు ఎంచుకుని నిజాం కాలేజీలో సీటు పొందింది. రెండవ ర్యాంక్ బోడపోతుల కిరణ్ గౌడ్ 99.50 శాతం మార్కులతో కామర్స్ అండ్ మేనేజ్ మెంట్ కోర్సులో నిజాం కాలేజీలో సీటుపొందాడు. థర్డ్ ర్యాంకు ఫిజికల్ సైన్స్ లో బండి శశికుమార్ 99.50 శాతం మార్కులు, 4వ ర్యాంకు ఫిజికల్ సైన్స్ లో చాకలి ఐలమ్మ యూనివర్సిటీ నుంచి షేక్ సమీరా 99.50 శాతం మార్కులతో 4వ ర్యాంకు సాధించింది. 99.50 శాతం మార్కులతో అక్సా తరణం జహీరాబాద్ లోని ఆచార్య డిగ్రీ కాలేజీలో లైఫ్ సైన్స్ విభాగంలో సీటు పొందింది. టాప్ ర్యాంకర్లలో కొందరు ఇంజినీరింగ్ తదితర కోర్సుల్లో ప్రవేశం పొందే అవకాశం ఉంది.

## సెకండ్ ఫేజ్ రిజిస్ట్రేషన్లు ప్రారంభం

సెకండ్ ఫేజ్ రిజిస్ట్రేషన్లు, వెబ్ సెలక్షన్స్ ఈ నెల 15 నుంచి 26 వరకు కొనసాగుతాయని, మే 30న సెకండ్ ఫేజ్ సీట్లు కేటాయింపు ఉంటుందని దోస్త్ కన్వీనర్ బాలకిష్టారెడ్డి తెలిపారు. ఈనెల 23లోపు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చేసి విద్యార్థులు సీటు రిజర్వ్ చేసుకోవాలని సూచించారు. లేనిపక్షంలో సీటు రద్దవుతుందన్నారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు, యూనివర్సిటీ కాలేజీల్లో సీట్లు పొందిన విద్యార్థులు ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఫస్ట్, సెకండ్, థర్డ్ ఫేజ్ లో ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ ద్వారా పొందిన సీట్లను, సంబంధిత కాలేజీలకు జూన్ 20 నుంచి జూన్ 27 వరకు వెళ్లి రిపోర్ట్ చేయాలని, కాలేజీలకు హాజరుకాని అభ్యర్థుల సీటు రద్దవుతుందని స్పష్టం చేశారు.

మన తెలంగాణ
శుక్రవారం 15, మే 2026




# దోస్త్ మొదటి విడతలో 56,147 సీట్లు కేటాయింపు

- డిగ్రీలో కామర్స్ కోర్సుల వైపే విద్యార్థుల మొగ్గు
- 23,214 కామర్స్ సీట్ల కేటాయింపు
- దోస్త్ మొదటి విడతలో సీట్ల కేటాయింపు పూర్తి

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్, తెలంగాణ(దోస్త్) మొదటి విడత సీట్ల కేటాయింపు పూర్తయింది. మొదటి విడతలో 56,147 మంది విద్యార్థులు డిగ్రీలో సీట్లు పొందారు. దోస్త్ తొలి విడత సీట్ల కేటాయింపులో గతేడాది మాదిరిగానే ఈసారి కూడా ఎక్కువ మంది విద్యార్థులు కామర్స్‌వైపే మొగ్గు చూపారు. తొలి విడతలో కామర్స్‌లో అత్యధికంగా 23,214 మంది సీట్లు సాధించగా.. లైఫ్ సైన్సెస్‌లో 9,815 మంది విద్యార్థులు సీట్లు పొందారు.అలాగే ఫిజికల్ సైన్సెస్‌లో 14,394 మంది, ఆర్ట్స్‌లో 8,415 మంది సీట్లు పొందారు. దోస్త్ 2026లో భాగంగా మొత్తం 777 కళాశాలల్లో 409 కోర్సులు, 3,60,709 సీట్లు ఉన్నాయి. అయితే, వీటిలో ఒక్క సీటు కూడా నిండని కాలేజీలు 79 ఉండటం గమనార్హం. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్, దోస్త్ కన్వీనర్ వి.బాలకిష్టారెడ్డి గురువారం దోస్త్ డిగ్రీ సీట్ల కేటాయింపు వివరాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్ ఎస్‌కె మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ, దోస్త్ తొలి విడతలో 84,610 మంది విద్యార్థులు రిజిష్టర్ చేసుకోగా..61,543 మంది వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. మొదటి విడతలో 5,396 విద్యార్థులు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకున్నప్పటికీ పరిమితంగా వెబ్ ఆప్షన్లను ఎంపిక చేసుకోవడం సీట్లు పొందలేకపోయారని అన్నారు.

శుక్రవారం । 15 । మే । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# టీజీ ఐసెట్‌కు 91 మంది హాజరు

నల్లగొండ టూటౌన్: ఎంబీఏ, ఎంసీఏలో ప్రవేశాల కోసం రాష్ట్ర వ్యాప్తంగా గురువారం రెండో రోజు నిర్వహించిన టీజీ ఐసెట్ ప్రశాంతంగా ముగిసింది. 69 కేంద్రాలలో నిర్వహించిన పరీక్షలకు 56,206 మందికిగాను 51,146 మంది హాజరయ్యారు. రెండో రోజు 91 శాతం మంది పరీక్షలు రాశారు. నల్లగొండలోని మహాత్మాగాంధీ వర్సిటీ నుంచి ఈ ప[రీ]క్షలను ఐసెట్ చైర్మన్, వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, కన్వీనర్ అలువాల రవి పర్యవేక్షించారు. ఎ లాంటి ఘటనలు జరగకుండా గట్టి భద్రతా చర్యలు తీసుకొని టీజీ ఐసెట్‌ను విజయవంతంగా నిర్వహించినట్లు కన్వీనర్ రవి తెలిపా రు.

Telangana Today
Friday
May 15, 2026
HYDERABAD

# Girls secure majority degree seats in DOST

## More than 56,000 seats allotted in first phase across 777 colleges

CITY BUREAU
HYDERABAD

Girls dominated the rankings, securing a majority of seats in the first-phase Degree Online Services Telangana (DOST) 2026 seat allotment. While overall 56,147 seats were allotted, 36,302 seats (65 per cent) were secured by girls.

As per the first-phase seat allotment released on Thursday, 16 out of 20 faculty-wise toppers were girls. Except for commerce and management-wise faculty, girls have topped in their respective streams.

As many as 3,60,709 seats in 409 courses offered by 777 colleges were up for grabs in the first phase. For these seats, 84,610 students sought admission, 61,543 exercised web options and 56,147 candidates were allotted.

Telangana Council of Higher Education Chairman Prof V Balakista Reddy said 36,634 students received their seat allotment against the first priority, and 19,513 candidates got their allotment against the second and other priorities. As many as 5,396 students failed to get seat allotment as they could not exercise the required number of web options.

Students' registration and seat allotment have come down in the first phase of admission compared to last year, when 89,572 candidates registered and 60,436 were assigned seats. Candidates who have secured a seat have to self-report online between May 15 and 23, and pay Rs 500 or Rs1,000 via DOST candidate login. Failure to reserve a seat will result in forfeiture of the seat and cancellation of registration on DOST.

Second-phase registrations and web options are scheduled from May 15 to 25, with seat allotment scheduled for May 30. Students were advised to report at respective colleges after third phase allotments. Failure to report at the college between June 20 and 27 will result in the forfeiture of the allotted or self-reported seat.




> **36,634 students received their seat allotment against the first priority, and 19,513 candidates got their allotment against the second and other priorities**
>
> — PROF V BALAKISTA REDDY, Telangana Council of Higher Education Chairman

### Commerce emerges most preferred stream

**HYDERABAD:** The commerce stream continues to be top pick fo[r] students in undergraduate education. As per the Degree Online Serv[ices] Telangana (DOST) 2026 first phase seat allotment details, commerce faculty attracted 23,214 st[u]dents, the highest among the different facilities. Commerce was followed by physical science, whi[ch] was opted for by 14,394 students. Similarly, 9,815 students were assigned seats in the life sciences a[nd] another 8,415 in the arts faculty. [As] for medium-wise allotments, 54,608 students chose to join En[g]lish medium, 1,131 Telugu mediu[m], 396 Urdu medium, seven Hindi medium and five Arabic medium.

## Nizam College becomes top choic[e]

**HYDERABAD:** University and government colleges have emerged as the first choice for the intermediate toppers for their undergraduate education in the State.According to DOST 2026 first phase seat allotment details, majority of the intermediate toppers chose to join Nizam College. For instance, Pabba Srujana, who secured 99.50 per cent and DOST first ranker opted for physical science faculty in Nizam College. Similarly, DOST second ranker Bodapothula Kiran Goud and Bandi Shashikumar choose to join commerce and management and physical science faculties, respectively, at Nizam College. Shaik Sameera, who secured fourth rank, secured a seat in physical science faculty at Veeranari Chakali Ilamma Women's University.


**Pabba Srujana,** DOST Rank – 1


**Bodapothula Kiran G[oud]** DOST Rank – 2


**Bandi Shashikumar,** DOST Rank – 3


**Shaik Sameera,** DOST Rank – 4

నవతెలంగాణ గురువారం 14 మే 2026

# సీపీగెట్-2026 నోటిఫికేషన్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో వివిధ కోర్సుల్లో ప్రవేశానికి టీజీ సీపీగెట్ - 2026 నోటిఫికేషన్ విడుదలైంది. బుధవారం హైదరాబాద్ లో తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మెన్ ప్రొఫెసర్ బాలకిస్టారెడ్డి, వివిధ విశ్వ విద్యాలయాల వైస్ ఛాన్సలర్లతో కలిసి నోటిఫికేషన్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కుమార్, ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్, ప్రొఫెసర్ జీ.ఎస్.శ్రీనివాస్, ప్రొఫెసర్ సూర్య ధనుంజయ్, మండలి వైస్ ఛైర్మెన్లు ప్రొఫెసర్ పురుషోత్తం, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది టీజీ సీపీగెట్ పరీక్ష నిర్వహణ బాధ్యతలను కాకతీయ విశ్వవిద్యాలయం చేపట్టినట్టు తెలిపారు. సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ రాజేందర్ కట్ల మాట్లాడుతూ టీజీ సీపీగెట్--2026 దరఖాస్తుల స్వీకరణ మే 15 నుంచి ప్రారంభమవుతుందనీ, చివరి తేదీ జూన్ 18 అని వెల్లడించారు.

దిశ జనరల్ గురువారం, మే 14, 2026

# రేపటి నుంచే సీపీగెట్ అప్లికేషన్లు

- ఈ ఏడాది పీజీలో కొత్త కోర్సులు
- కేయూ షెడ్యూల్ విడుదల

**దిశ, తెలంగాణ బ్యూరో/హనుమకొండ టౌన్:**

రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఉమ్మడి పీజీ ప్రవేశ పరీక్ష(టీజీ సీపీగెట్) -2026 షెడ్యూల్‌ను బుధవారం ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి. వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఈ.పురుషోత్తం ఆయా యూనివర్సిటీల వీసీలు బుధవారం విడుదల చేశారు. గతేడాది ఓయూ సీపీగెట్ పరీక్ష నిర్వహించగా.. ఈ ఏడాది ఆ బాధ్యతలను కాకతీయ యూనివర్సిటీకి అప్పగించారు. ఈ సందర్భంగా బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. ఈ ఏడాది పీజీలో కొత్త కోర్సులు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ఆగస్టు మొదటివారంలో పీజీ క్లాసులు ప్రారంభిస్తామన్నారు. ఓయూ వీసీ కుమార్ మాట్లాడుతూ.. ఓయూలో రూ.75 కోట్లతో రీసెర్చ్ ప్రాజెక్టులు. 650 పీహెచ్డీ అడ్మిషన్లు చేపట్టినట్లు తెలిపారు. ఓయూకు సంబంధించి పరిశోధనలకు క్యూ1. 2. 2 జర్నల్స్ లో పబ్లిష్ చేస్తున్నట్లు తెలిపారు. కేయూ వీసీ ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కేయూలో ఫెలోషిప్స్ పై ఆరోపణలు రావడం అవాస్తవమన్నారు. జులై మొదటి వారంలో పరీక్షలను నిర్వహించనున్నట్లు సీపీగెట్ కన్వీనర్ ప్రొఫెసర్ వి.రాజేందర్ కట్ల తెలిపారు. ఓసీ, బీసీ అభ్యర్థులకు దరఖాస్తు రుసుము రూ.800, కాగా. ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులకు రూ.600గా నిర్ణయించారు. అదనపు సబ్జెక్టు రాసే వారు ఒక్కో పేపర్‌కు రూ.450 చెల్లించాల్సి ఉంటుందన్నారు. పరీక్ష అనంతరం జులై 17న ప్రాథమిక 'కీ' విడుదల చేస్తారు. దీనిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే జులై 19 వరకు సమర్పించవచ్చు. ఒక్కో అభ్యంతరానికి రూ.200 చెల్లించాలి. ప్రవేశ పరీక్ష ఫలితాల తేదీని త్వరలోనే ప్రకటించనున్నట్లు కన్వీనర్ తెలిపారు.

# ప్రశాంతంగా ఐసెట్

- 66 కేంద్రాల్లో 90.3 శాతం హాజరు

**దిశ, తెలంగాణ బ్యూరో:**

రాష్ట్రంలోని ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టీజీ ఐసెట్ - 2026 మొదటి రోజు బుధవారం పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మొత్తం 66 పరీక్ష కేంద్రాల్లో ఈ పరీక్షలను విజయవంతంగా నిర్వహించారు. తొలిరోజు రెండు సెషన్లలో కలిపి నిర్వహించిన మొదటి సెషన్ కు 18,783 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా, 16,965 మంది(90.3 శాతం) పరీక్షకు హాజరయ్యారు. 1,818 మంది గైర్హాజరయ్యారు. రెండవ సెషన్ 18,712 మంది నమోదు చేసుకోగా, 17,122 మంది(91.5 శాతం) హాజరయ్యారు. 1,590 మంది గైర్హాజరయ్యారు.

# రేపటి నుంచి సీపీగెట్‌కు దరఖాస్తులు

## జూలై మొదటి వారంలో ప్రవేశ పరీక్ష: ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

హైదరాబాద్, మే 13 (నమస్తే తెలంగాణ): పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ టెస్ట్ (సీపీగెట్)-2026 షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి కార్యాలయంలో మండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2026-27 విద్యాసంవత్సరంలో అడ్మిషన్లకు ఈనెల 15న నోటిఫికేషన్ విడుదల చేస్తామని పేర్కొన్నారు. అదేరోజు నుంచి అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించవచ్చని సూచించారు. ఈ ప్రవేశ పరీక్ష ద్వారా ఉస్మానియా, కాకతీయ, శాతవాహన, తెలంగాణ, మహాత్మాగాంధీ, పాలమూరు, జేఎన్టీయూహెచ్, మహిళా వర్సిటీ, ఎర్త్‌సైన్స్ వర్సిటీల్లోని పీజీ కోర్సుల్లోని సీట్లను భర్తీ చేస్తామని వెల్లడించారు. ఈ ఏడాది మొత్తం 40 సబ్జెక్టులకు పరీక్షలను నిర్వహించనున్నామని, అయితే బయోటెక్నాలజీ, మైక్రోబయాలజీ, ఫోరెన్సిక్ సైన్స్, జెనెటిక్స్, ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్, న్యూట్రిషన్ అండ్ డైటిటిక్స్ సబ్జెక్టులకు ఒకే పరీక్షను ఉంటుందని తెలిపారు. ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ పీజీ కోర్సులను సీపీగెట్ నుంచి ఉపసంహరించి, దోస్త్‌లో చేర్చినట్టు పేర్కొన్నారు. జూలై మొదటి వారంలో పరీక్షలను నిర్వహించి, ఆగస్టులో పీజీ ఫస్టియర్ క్లాసులను ప్రారంభిస్తామని బాలకిష్టారెడ్డి తెలిపారు.

**సీపీగెట్ షెడ్యూల్ ఇలా**

| | |
|---|---|
| నోటిఫికేషన్ | 15-05-26 |
| ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ | 15-05-26 |
| రిజిస్ట్రేషన్‌కు గడువు | 10-06-26 |
| 500 అలస్య రుసుముతో దరఖాస్తు గడువు | 14-06-26 |
| 2వేల అలస్య రుసుముతో దరఖాస్తు గడువు | 18-06-26 |
| దరఖాస్తుల ఎడిటింగ్ | 2026 జూన్ 16 నుంచి 19 వరకు |
| హాల్‌టికెట్ల విడుదల | 28-06-26 |
| పరీక్షలు | 2026 జూలై మొదటి వారంలో |
| ప్రాథమిక కీ విడుదల | 17-07-25 |
| అభ్యంతరాలకు గడువు | 19-07-26 |

### పీజీ కోర్సులకు తగ్గిన డిమాండ్

2025-26లో 45.3శాతం సీట్లు మాత్రమే నిండినట్టు ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం కుమార్ తెలిపారు. 62,821మంది సీపీగెట్‌కు రిజిస్ట్రేషన్ చేసుకుంటే, 51,587మంది అర్హత సాధించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 264 పీజీ కాలేజీలుండగా 43,344 సీట్లకు 19,641 సీట్లు (45.3 శాతం) సీట్లు భర్తీ అయినట్టు వివరించారు. ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, పలు వర్సిటీల వీసీలు ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి, ప్రొఫెసర్ సూర్యా ధనుంజయ్, ప్రొఫెసర్ శ్రీనివాస్, ప్రొఫెసర్ ఉమేశ్, కాకతీయ వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం పాల్గొన్నారు.

## 25న ఎప్‌సెట్ ఫలితాలు!

హైదరాబాద్, మే 13 (నమస్తే తెలంగాణ): ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించేందుకు నిర్వహించిన టీజీ ఎప్‌సెట్ ఫలితాలు ఈనెల 25న విడుదలకానున్నాయి. పరీక్షలు ముగియడంతో ఫలితాల విడుదల చేయడంపై జేఎన్టీయూ అధికారులు ప్రత్యేక దృష్టిసారించారు. ఇప్పటికే ప్రాథమిక కీ విడుదల కాగా, తుదిగా ఖరారుచేసిన ఫలితాలను ప్రాసెస్ చేస్తారు. ఒకవేళ 25న వీలు కాకుంటే ఒక రోజు తర్వాత ఫలితాలను విడుదల చేసే ఆలోచన చేస్తున్నట్టు జేఎన్టీయూ వర్గాలు వెల్లడించాయి.

## మరో వెయ్యి బడుల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్

హైదరాబాద్, మే 13 (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ 1200 యూనిట్లు ఉన్నాయని, 30వేలకుపైగా విద్యార్థులు స్కౌటింగ్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నట్టు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ చీఫ్ కమిషనర్ దానకిషోర్, సెక్రటరీ, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్‌లు తెలిపారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌పై బుధవారం లోక్‌భవన్‌లో ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 2025-26లో వెయ్యి స్కూళ్లల్లో ఈ యూనిట్లను ఏర్పాటు చేశామని, వచ్చే విద్యాసంవత్సరంలో మరో వెయ్యి బడుల్లో యూనిట్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## నేడు దోస్త్ సీట్ల కేటాయింపు

హైదరాబాద్, మే 13 (నమస్తే తెలంగాణ): డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) మొదటి విడత సీట్లను గురువారం కేటాయిస్తామని దోస్త్ కన్వీనర్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సీట్ల కేటాయింపు తర్వాత రెండో విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

## 30న టీజీ ఎడ్‌సెట్ ఫలితాలు

హైదరాబాద్, మే 13 (నమస్తే తెలంగాణ): రెండేండ్ల బీఈడీ కోర్సులో ప్రవేశాలు కల్పించేందుకు నిర్వహించిన టీజీ ఎడ్‌సెట్ పరీక్షా ఫలితాలు ఈనెల 30న విడుదల కానున్నాయని ఎడ్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ వెంకట్రామిరెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ పరీక్షను ఈనెల మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించినట్టు పేర్కొన్నారు. ఈనెల 15న ప్రాథమిక కీ విడుదల చేస్తా మని, 17వరకు అభ్యంతరాలు తెలువవచ్చని సూచించారు. ఫైనల్ కీని ఖరారు చేసి, 30న ఫలితాలను విడుదల చేస్తామని వెల్లడించారు.

## సీబీఎస్ఈలో 92.24శాతం ఉత్తీర్ణత

హైదరాబాద్, మే 13 (నమస్తే తెలంగాణ): సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) 12వ తరగతి ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. ఈ పరీక్షల్లో 92.24శాతం తెలంగాణ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అబ్బాయిలు 89.51శాతం, అమ్మాయిలు 95.16శాతం ఉత్తీర్ణులయ్యారు. యాజమాన్యాల వారీగా తీసుకుంటే ఏకలవ్య మోడల్ స్కూల్స్‌లో 89.93, జవహర్ నవోదయల్లో 99.08, కేవీల్లో 98.66శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. జాతీయంగా ఈ ఏడాది 85.20శాతం మంది విద్యార్థులు పాసయ్యారు. 2025లో 88.39 శాతం విద్యార్థులు పాస్‌కాగా, నిరుడుతో పోల్చితే ఈ ఏడాది 3.19శాతం ఉత్తీర్ణత తగ్గడం గమనార్హం.

## రేపు టీజీ-ఈసెట్

హైదరాబాద్, మే 13 (నమస్తే తెలంగాణ): డిప్లొమా, బీఎస్సీ గణితం కోర్సుల్లో ప్రవేశాలు కల్పించేందుకు నిర్వహించే టీజీ-ఈసెట్ పరీక్ష శుక్రవారం జరుగనున్నదని ఈసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ పీ చంద్రశేఖర్ తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఆన్‌లైన్‌లో ఈ పరీక్షను నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 76 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ ఏడాది 18,626 మంది ఈసెట్‌కు దరఖాస్తు చేసుకున్నట్టు వెల్లడించారు.

మన తెలంగాణ
హైదరాబాద్
గురువారం 14, మే 2026
www.manatelangana.news

# సిపిగెట్ షెడ్యూల్ విడుదల

- 15 నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం
- జూన్ 10 వరకు ఆలస్య రుసుం లేకుండా దరఖాస్తులు
- ఆగస్టు మొదటి వారంలో పరీక్షలు

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, శాతవాహన, తెలంగాణ, మహాత్మా గాంధీ, పాలమూరు, జెఎన్‌టియుహెచ్, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంతో పాటు డాక్టర్ మన్మోహన్ సింగ్ యూనివర్సిటీల్లో సంప్రదాయ పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఉమ్మడి పిజి ప్రవేశ పరీక్ష (సిపిగెట్ 2026) షెడ్యూల్ విడుదలైంది. ఈ నెల 15 నుంచి సిపిగెట్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానుంది. జూన్ 10వ తేదీ వరకు ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా దరఖాస్తులు సమర్పించవచ్చు. రూ .500 ఆలస్య రుసుంతో జూన్ 14 వరకు, రూ .2 వేల ఆలస్య రుసుంతో జూన్ 18 వరకు తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చు. ఆగస్టు మొదటి వారంలో సిపిగెట్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ విసి కుమార్ మొలుగరం, కాకతీయ యూనివర్సిటీ విసి ప్రతాప్ రెడ్డి, సిపిగెట్ కన్వీనర్ రాజేందర్ లతో కలిసి ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టా రెడ్డి బుధవారం సిపిగెట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ పురుషోత్తం, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలలో పిజి ప్రవేశాలకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించడం విద్యార్థులకు ఎంతో ప్రయోజకరమని వ్యాఖ్యానించారు. సిపిగెట్ ద్వారా రాష్ట్రంలోని యూనివర్సిటీలలో 46 పిజి కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఉస్మానియా, కాకతీయ, శాతవాహన, తెలంగాణ, మహాత్మాగాంధీ, పాలమూరు, జెఎన్‌టియుహెచ్, తెలంగాణ మహిళా యూనివర్సిటీలతో పాటు డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ యూనివర్సిటీ లో పిజి కోర్సుల్లో ప్రవేశాలను సిపిగెట్ ద్వారా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. మారుతున్న పరిస్థితుల కు అనుగుణంగా పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో కొత్త కోర్సులు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వెల్లడించారు.

గురువారం । 14 । మే । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# 'నీట్'గా నిర్వహించగలరా!

- నీట్ యూజీ–2026 తిరిగి నిర్వహించేందుకు 2 నెలలు పట్టే అవకాశం
- ప్రశ్నపత్రం తయారీ.. 22.79 లక్షల మందికి కేంద్రాల కేటాయింపు.. ఇతర ఏర్పాట్లకు సవాళ్లు
- విద్యార్థుల్లో ఉత్కంఠ

సాక్షి, అమరావతి: ప్రశ్నపత్రం లీక్ కావడంతో జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్ యూజీ–2026ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) రద్దు చేసింది. పరీక్ష తిరిగి నిర్వహిస్తామని ప్రకటించింది. దీంతో పరీక్ష ఎప్పుడు ఉండవచ్చనే దానిపై నీట్ రాసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉత్కంఠతో ఉన్నారు. జాతీయ స్థాయి పరీక్షల నిర్వహణలో గత అనుభవాలను పరిశీలిస్తే.. తిరిగి నీట్ యూజీ నిర్వహించడానికి నెలన్నర నుంచి 2నెలల సమయం పట్టే అవకాశం ఉందని స్పష్టమవుతోంది. విద్యారంగ నిపుణులు సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**తప్పని సవాళ్లు :** జాతీయ స్థాయిలో 22.79 లక్షల మంది విద్యార్థులు నీట్ రాశారు. దేశంలో 551, దేశం వెలుపల 14 నగరాల్లో 5,432 కేంద్రాల్లో ఆఫ్‌లైన్‌లో పరీక్ష నిర్వహించారు. ఇప్పటికే పేపర్ లీకేజీపై తీవ్ర దుమారం రేగుతున్న తరుణంలో తిరిగి పకడ్బందీగా పరీక్ష నిర్వహించడమనేది సవాళ్లతో కూడుకున్న విషయమే. ప్రశ్నపత్రం లీకైన దృష్ట్యా ఇప్పటికే ఎన్టీఏ తయారు చేసిన ఇతర పేపర్లను పరిగణనలోకి తీసుకోరని.. కొత్తగా ప్రశ్నపత్రం తయారు చేయాల్సి వస్తుందని సమాచారం. పూర్తిగా కొత్త ప్రశ్నపత్రాల రూపకల్పనకు రెండు వారాల సమయం పడుతుందని రాష్ట్ర స్థాయిలో వివిధ సెట్‌ల నిర్వహణలో అనుభవం ఉన్న జేఎన్టీయూ, ఏయూ ఇతర విశ్వవిద్యాలయాల నిపుణులు చెబుతున్నారు. తయారు చేసిన పత్రాలను లక్షల సంఖ్యలో ముద్రించాల్సి ఉంటుంది. అనంతరం పటిష్ఠ భద్రత నడుమ దేశవ్యాప్తంగా స్ట్రాంగ్ రూమ్‌లకు చేరవేయాలి. ముద్రించిన ప్రశ్నపత్రాల రవాణాకు కనీసం వారం రోజుల సమయం పడుతుందని తెలుస్తోంది. మరోవైపు తిరిగి నిర్వహించే పరీక్ష తేదీ ఖరారు చేశాక, కొత్త అడ్మిట్ కార్డుల జారీ చేయడానికి, విద్యార్థులు ప్రయాణ ఏర్పాట్లు చేసుకోవడానికి 10–15 రోజుల ముందస్తు నోటీసు ఇవ్వాల్సి అవసరం ఉంది. కంప్యూటర్ ఆధారిత ఆన్‌లైన్ పరీక్ష అయితే ప్రశ్నాపత్రాల ముద్రణ, రవాణా అవసరం ఉండదు. అందువల్ల నెల రోజుల్లో నిర్వహించడానికి ఆస్కారముంది. నీట్ యూజీ ఆఫ్‌లైన్ పరీక్ష కావడంతో ఆన్‌లైన్ పరీక్షలతో పోలిస్తే ఏర్పాట్లకు ఎక్కువ సమయం పట్టనుందని తెలుస్తోంది.

**గత అనుభవాలివీ..**

జేఈఈ, నీట్, ఇతర అర్హత పరీక్షలు వాయిదా పడినప్పుడు.. రద్దయినప్పుడు వాటిని తిరిగి నిర్వహించడానికి రెండు, అంతకంటే ఎక్కువ నెలల సమయం తీసుకున్న అనుభవాలు దేశంలో ఉన్నాయి.

- 2024లో నీట్ యూజీ, యూజీసీ–నెట్ పరీక్షల్లో అక్రమాలు, లీక్‌పై దేశంలో తీవ్ర దుమారం రేగింది. దీంతో నీట్ పీజీ–2024ను పకడ్బందీగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం అప్పట్లో నిర్ణయించింది. ఆ ఏడాది జూన్ 23న నిర్వహించాల్సిన నీట్ పీజీని కొన్ని గంటల ముందు రద్దు చేసింది. ఈ పరీక్షను తిరిగి నిర్వహించేందుకు నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్(ఎన్‌బీఈ) దాదాపు 50 రోజుల సమయం తీసుకుంది. తిరిగి ఆగస్టు 11న పరీక్ష నిర్వహించింది.
- 2024లో యూజీసీ–నెట్ పరీక్షను జూన్ 18న నిర్వహించారు. ప్రధాన పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్టు ఆరోపణలు రావడంతో మరుసటి రోజే పరీక్షను కేంద్ర విద్యా శాఖ రద్దు చేసింది. రెండు నెలల అనంతరం ఆగస్టు 21న పరీక్ష ప్రారంభించారు.
- 2024లోనే ఎస్సీఈటీ జూన్ 12న నిర్వహించారు. సాంకేతిక కారణాలతో కొన్ని సెంటర్లలో సకాలంలో పరీక్ష ప్రారంభం కాలేదు. దీంతో తిరిగి జూలై 10న పరీక్ష నిర్వహించారు.

## టీజీ ఐసెట్‌కు 90.09 శాతం మంది హాజరు

నల్లగొండ టూటౌన్: ఎంబీఏ, ఎంసీఏలో ప్రవేశాల కోసం మహాత్మాగాంధీ యూనివర్సిటీ నిర్వహించిన టీజీ ఐసెట్ –2026కు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. మహాత్మాగాంధీ యూనివర్సిటీలో ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి ప్రశ్నపత్రం కోడ్‌ను విడుదల చేశారు. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా 69 పరీక్ష కేంద్రాలలో జరిగిన పరీక్షలకు 90.09 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ఉదయం జరిగిన పరీక్షలకు 18,783 మంది విద్యార్థులకు 16,965 (90.3%) మంది, మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 18,712 మంది విద్యార్థులకు 17,122 మంది (91.5%) హాజరయ్యారు. ఉదయం పరీక్షకు 1,818 మంది, మధ్యాహ్నం పరీక్షకు 1,590 మంది గైర్హాజరైనట్లు టీజీ ఐసెట్ కన్వీనర్ అల్వాల రవి తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గట్టి భద్రత మధ్య తొలిరోజు పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు.

## టీజీ సీపీజీఈటీ-2026 షెడ్యూల్ విడుదల

**15 నుంచి దరఖాస్తుల స్వీకరణ**

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో పీజీ కోర్సుల్లో ఈ విద్యాసంవత్సరానికి (2026–2027) ప్రవేశ పరీక్ష షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు సీపీజీఈటీ కన్వీనర్, కాకతీయ యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రొఫెసర్ కె.రాజేందర్ తెలిపారు. టీజీసీపీజీఈటీ (కంప్యూటర్ బేస్డ్ టెస్టు ఆన్‌లైన్)కు ఈనెల 15న నోటిఫికేషన్‌ను ఇవ్వనున్నారు. అదేరోజు నుంచి దరఖాస్తులను స్వీకరిస్తారు. ఓసీ, బీసీలకు రూ.800, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.600 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తుల రిజిస్ట్రేషన్‌కు చివరి గడువు జూన్ 10వ తేదీగా నిర్ణయించారు. రూ.500 అపరాధ రుసుముతో జూన్ 14 వరకు, రూ.2 వేల అపరాధ రుసుముతో జూన్ 18 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని కన్వీనర్ రాజేందర్ తెలిపారు. ఏమైనా కరెక్షన్ చేసుకునేందుకు జూన్ 16 నుంచి 19వ తేదీ వరకు అవకాశం కల్పించారు. జూన్ 24న పరీక్షకేంద్రాల ఫైనలైజేషన్ చేస్తారు. సంబంధిత వెబ్‌సైట్‌లో జూన్ 28 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించారు. సీపీజీఈటీ కంప్యూటర్ బేస్డ్ టెస్టులు జూలై మొదటివారంలో ఉంటాయి. జూలై 17న ప్రాథమిక 'కీ' విడుదల చేస్తారు. జూలై 19న అభ్యంతరాలు స్వీకరిస్తారు. ఫలితాలను ఎప్పుడు విడుదల చేస్తారనేది తర్వాత ప్రకటిస్తామని రాజేందర్ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి, కేయూ వీసీ కె.ప్రతాప్‌రెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్, ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ పురుషోత్తమ్, సెక్రటరీ ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, కేయూ రిజిస్ట్రార్ వి.రామచంద్రం, ఓఎస్‌డీ బి.వెంకట్రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఈనాడు                                                  గురువారం మే 14, 2026

# రేపటి నుంచి సీపీగెట్ దరఖాస్తుల స్వీకరణ

- జులై మొదటి వారంలో ఆన్‌లైన్ పరీక్షలు
- ఈసారి దోస్త్ ద్వారా ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ సీట్ల భర్తీ



షెడ్యూల్‌ను విడుదల చేస్తున్న బాలకిష్టారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చిత్రంలో శ్రీనివాస్, పాండురంగారెడ్డి, వెంకటేష్, ఉమేష్‌కుమార్, పురుషోత్తం, కుమార్, సూర్య ధనుంజయ్, రాజేందర్, రామచంద్రం, వెంకట్ రామ్‌రెడ్డి

ఈనాడు, హైదరాబాద్: ఉమ్మడి పీజీ ప్రవేశపరీక్ష (సీపీగెట్)కు దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 15 నుంచి ప్రారంభం కానుంది. రాష్ట్రంలోని 7 సంప్రదాయ విశ్వవిద్యాలయాలతోపాటు జేఎన్‌టీయూహెచ్, కొత్తగూడెం ఎర్త్‌సైన్సెస్ వర్సిటీల్లో పీజీ సైన్స్ కోర్సుల్లో సీట్ల భర్తీకి నిర్వహించనున్న సీపీగెట్ షెడ్యూల్‌ను రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, వర్సిటీల వైస్ ఛాన్సలర్లు(వీసీలు), కన్వీనర్ తదితరులు బుధవారం సాయంత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. తొలిసారి సీపీగెట్‌ను తమ వర్సిటీ నిర్వహిస్తోందన్నారు. ఈసారి ఇంటర్ విద్యార్హతతో ప్రవేశాలు పొందే ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో సీట్ల భర్తీ సీపీగెట్ ద్వారా ఉండదని, వాటిని దోస్త్‌లో చేర్చినట్లు తెలిపారు. కన్వీనర్ ఆచార్య రాజేందర్ మాట్లాడుతూ మొత్తం 45 సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో విద్యామండలి ఉపాధ్యక్షుడు ఆచార్య ఇటిక్యాల పురుషోత్తం, కార్యదర్శి శ్రీరాం వెంకటేష్, వీసీలు ఎం.కుమార్(ఓయూ), ఉమేష్‌కుమార్ (శాతవాహన), శ్రీనివాస్ (పాలమూరు), సూర్య ధనుంజయ్ (చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీ), కేయూ రిజిస్ట్రార్ రామచంద్రం, సీపీగెట్ మాజీ కన్వీనర్ పాండురంగారెడ్డి, ప్రత్యేక అధికారి బి.వెంకట్ రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

### ఖాళీలపై స్పష్టత ఇస్తేనే..

విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఆచార్యుల పోస్టుల భర్తీకి మార్గదర్శకాలతో 2025 ఏప్రిల్‌లో ప్రభుత్వం జీవో జారీచేసినా.. ఇంకా ఏ వర్సిటీ ఎన్ని ఖాళీలను భర్తీ చేసుకోవాలన్నది స్పష్టత ఇవ్వలేదని ప్రతాప్‌రెడ్డి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తగినంత మంది ఆచార్యులు లేకపోవడం వల్ల పరిశోధన కొంత తగ్గిందన్నారు. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ నియామకాల్లో కొంత ఆలస్యమైన విషయం వాస్తవమేనని, ప్రభుత్వంతో సంప్రదిస్తున్నామని తెలిపారు. ఓయూ వీసీ కుమార్ మాట్లాడుతూ సీఎం పీహెచ్‌డీ ఫెలోషిప్‌ల పేరిట 200 మందికి నెలకు రూ.5 వేల చొప్పున ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఆచార్యుల విదేశీ పర్యటనలకు రూ.10 కోట్లు కేటాయించామన్నారు.

★ ఆలస్య రుసుం లేకుండా జూన్ 10 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రూ.2 వేల ఆలస్య రుసుంతో 18 వరకు అవకాశం ఉంటుంది. జులై తొలివారంలో ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహిస్తారు. ఆగస్టు మొదటివారంలో తరగతుల ప్రారంభం.

# ఐదారు రోజుల్లో ఎప్‌సెట్-26 ఫలితాలు

ఈనాడు, హైదరాబాద్, కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అధికారులు.. ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ ప్రవేశ పరీక్ష(ఎప్‌సెట్-2026) ఫలితాలను ఐదారు రోజుల్లో విడుదల చేయనున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీ, ఇంజినీరింగ్‌లో ప్రవేశాల కోసం జేఎన్‌టీయూ పరీక్షలు నిర్వహించగా.. ఈ నెల 4, 5 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు జరిగాయి. ఈ నెల 9 నుంచి 11 వరకు ఇంజినీరింగ్ పరీక్షలు కొనసాగాయి. 2.10లక్షల విద్యార్థులు ఇంజినీరింగ్ రాశారు. సమాధాన పత్రాలను ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సాయంతో విశ్లేషించి మార్కులు వేయనున్నారు. అనంతరం రెండురోజుల పాటు అభ్యర్థుల పేర్లు, మార్కులు, ర్యాంకులను పరిశీలించాక సోమవారం లేదా మంగళవారం ఫలితాలను విడుదల చేస్తారు.

**తుది కీ విడుదల సమయానికంతా...** ఇంజినీరింగ్ పరీక్షల ఫలితాల విడుదలకు ముందు తుది కీని జేఎన్‌టీయూ అధికారులు మంగళవారం వెబ్‌సైట్‌లో ఉంచారు. కీ విడుదల చేసేటప్పటికే ఫలితాలను సిద్ధంగా ఉంచారు. తుది కీలో అభ్యంతరాలు, ఫలితాల్లో తప్పులు దొర్లితే ఇబ్బందులొస్తాయన్న భావనతో సాఫ్ట్‌వేర్‌లోనే ఫలితాలు ఉంచారు. గురువారం సాయంత్రానికి విద్యార్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలు పరిష్కరించనున్నారు. వాటిని పరిష్కరించాక అప్పుడు మరోసారి ఫలితాలను సరిచూసుకుని విడుదలకు సన్నాహాలు చేయనున్నారు. గతేడాది వారంరోజుల్లో ఫలితాలను వెల్లడించామని ఎప్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ విజయ కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ సారి కూడా వారం రోజుల్లోనే ఇంజినీరింగ్ ఫలితాలు విడుదల చేసేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన వివరించారు.

# ఐసెట్ ప్రవేశ పరీక్ష ప్రారంభం

నల్గొండ టౌన్, న్యూస్‌టుడే: ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్ ప్రవేశ పరీక్ష బుధవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైంది. ప్రశ్నపత్రాల సెట్‌ను నల్గొండ మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్, ఎంజీయూ వీసీ అల్తాఫ్ హుస్సేన్, ఐసెట్ కన్వీనర్ అల్వాల రవి, రిజిస్ట్రార్ కె.అంజిరెడ్డిలు విడుదల చేశారు. తొలి రోజు 16 రీజినల్ సెంటర్లలోని 69 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన మొదటి సెషన్ పరీక్షకు 16,965 (90.3)శాతం మంది, రెండో సెషన్ పరీక్షకు 17,122 (91.5) శాతం మంది హాజరయ్యారు.

# టీజీ ఈసెట్‌కి 18,626 మంది

ఉస్మానియా యూనివర్సిటీ, న్యూస్‌టుడే: ఈ నెల 15న నిర్వహించనున్న టీజీ ఈసెట్-2026 సంబంధించిన కీలక సూచనలను కన్వీనర్ ఆచార్య పి.చంద్రశేఖర్ బుధవారం విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 76 పరీక్ష కేంద్రాల్లో ఆన్‌లైన్ విధానంలో పరీక్ష జరగనుంది. పరీక్షకు 18,626 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు. అభ్యర్థులు ఉదయం 7.30 గంటలకల్లా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. హాల్ టికెట్‌తో పాటు ఆధార్, పాన్, ఓటర్ ఐడీ లేదా డ్రైవింగ్ లైసెన్స్ వంటి ఏదైనా ఒరిజినల్ ఫొటో గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. మొబైల్ ఫోన్లు, డిజిటల్ వాచీలు, కాలిక్యులేటర్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురావొద్దన్నారు. వ్యక్తిగత వస్తువుల భద్రతకు కేంద్ర నిర్వాహకులు బాధ్యత వహించరని తెలిపారు.

ప్రభాత వెలుగు
గురువారం | హైదరాబాద్
14.05.2026
www.v6velugu.com

# ఇంటర్ సిలబస్‌లో మార్పు ఉన్నట్టా లేనట్టా?



- సంస్కరణలపై సస్పెన్స్.. సిలబస్ మార్పుపై విద్యాశాఖ సైలెన్స్
- 80:20 విధానం, కొత్త బుక్స్‌పై వీడని అనిశ్చితి
- సీఎం ఓకే చెప్పినా ముందుకు కదలని ఫైల్
- జూన్ 1 నుంచి క్లాసులు.. అయోమయంలో స్టూడెంట్లు

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థలో సంస్కరణల అమలుపై సస్పెన్స్ కొనసాగుతున్నది. మరో రెండు వారాల్లో కొత్త అకడమిక్ ఇయర్ ప్రారంభమవుతున్నా.. విద్యాశాఖ మాత్రం మౌనం వీడడం లేదు. సిలబస్ తగ్గింపు, పరీక్షల విధానంలో మార్పులపై విద్యాశాఖ ఇప్పటికీ స్పష్టత ఇవ్వడం లేదు. వచ్చే నెల జూన్ ఫస్ట్ నుంచి క్లాసులు ప్రారంభం కావాల్సి ఉన్నా.. అసలు ఏ సిలబస్ బోధించాలో తెలియక అటు లెక్చరర్లు, విద్యాసంస్థలు తలలు పట్టుకున్నాయి. ఇప్పటికే కార్పొరేట్ కాలేజీల్లో క్లాసులు మొదలు కాగా.. పాత సిలబస్ పాఠాలే చెప్తుండటం గమనార్హం. ఇంటర్ సైన్స్ సబ్జెక్టుల్లో 2012లో, ఆర్ట్స్ సబ్జెక్టులకు 2015లో సిలబస్ ను చివరిసారిగా సవరించారు. జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు అనుగుణంగా సీబీఎస్ఈ సిలబస్‌ను అమలు చేయాలని ఇంటర్ బోర్డు భావించింది. దీనిలో భాగంగానే పరీక్షల్లోనూ 80:20 విధానాన్ని (80 మార్కులు థియరీ, 20 మార్కులు ఇంటర్నల్స్/ప్రాక్టికల్స్) ప్రతిపాదించింది. ఈ కీలక ఫైలుకు ముఖ్యమంత్రి గతేడాది అక్టోబర్‌లోనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సబ్జెక్ట్ కమిటీలు కూడా కసరత్తు పూర్తి చేసి రిపోర్ట్ ఇచ్చాయి. కానీ, అమలు దగ్గరకు వచ్చేసరికి కథ మళ్లీ మొదటికి వచ్చింది. కొత్త సిలబస్ ప్రకారం పుస్తకాలు ముద్రించాలని తెలుగు అకాడమీకి బాధ్యతలు అప్పగించినా.. విద్యాశాఖలోని ఓ ఉన్నతాధికారి కొర్రీలు పెడుతున్నట్లు తెలిసింది. ఎడ్యుకేషన్ పాలసీ కమిటీ ఆమోదం ఉందా.. టెండర్ ప్రక్రియ ఎలా జరిగింది.. వంటి ప్రశ్నలతో ఫైళ్లను వెనక్కి పంపుతున్నట్లు సమాచారం. అధికారులు అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చినా, తుది ఆమోదం మాత్రం లభించడం లేదు. దీంతో కొత్త పుస్తకాల ముద్రణపైన స్పష్టత కరువైంది.

**ప్రైవేట్ కాలేజీల పాత సిలబస్ తోనే..**

విద్యాశాఖ నుంచి స్పష్టత లేకపోవడంతో పలు కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కాలేజీలు ఇప్పటికే పాత సిలబస్‌తోనే తరగతులు ప్రారంభించేశాయి. ఒకవేళ ప్రభుత్వం ఇప్పుడు కొత్త సిలబస్ అంటే.. ఇప్పటివరకు చదివిన చదువంతా వృథా అవుతుందని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే మార్కెట్లోకి కొత్త పుస్తకాలు రావాల్సి ఉన్నా.. ఇప్పటికీ విద్యాశాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్యంతో అది ఆమోదానికి నోచుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకవేళ ఇప్పుడు వద్దంటే.. ఇప్పటికే తెలుగు అకాడమీ ప్రింట్ చేసిన పుస్తకాల పరిస్థితి ఏంటనే ప్రశ్న మొదలైంది. మరో 15 రోజుల్లో క్లాసులు ప్రారంభం కావాల్సి ఉంది. ఉన్నతాధికారులు ఓకే చెప్తే తప్పా.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని కాలేజీలకు వీటిని పంపించరు. దీనిపై త్వరగా నిర్ణయం తీసుకోకపోతే.. పుస్తకాల పంపిణీ ఆలస్యమయ్యే అవకాశం ఉందని అధికారులు చెప్తున్నారు.

**ఇంటర్నల్స్ ఉన్నట్టా లేనట్టా?**

ఇంటర్ లో వచ్చే విద్యాసంవత్సరం నుంచి 80:20 విధానంపై క్లారిటీ కరువైంది. ప్రస్తుతం ఇంగ్లిష్ సబ్జెక్టులో మాత్రమే ఇంటర్నల్ మార్కుల విధానం అమల్లో ఉంది. ఇందులో 80 మార్కులకు థియరీ కాగా, 20 మార్కులు ఇంటర్నల్‌కు కేటాయించారు. ఇకపై అన్ని సబ్జెక్టుల్లోనూ ఇదే విధానం కొనసాగించాలని ఇప్పటికే సర్కారు నిర్ణయం తీసుకున్నది. దీనికి అనుగుణంగానే సిలబస్ లో మార్పులు చేశారు. అయితే, సిలబస్ మార్పుపైనే క్లారిటీ లేకపోవడంతో.. ఈ కొత్త విధానంపైనా అయోమయం నెలకొన్నది.

## సంస్కరణలపై సెక్రటరీ మోకాలడ్డు సరికాదు

ఇంటర్మీడియట్ లో సీఎం ఆమోదంతో జరుగుతున్న సంస్కరణపై విద్యాశాఖ సెక్రటరీ యోగితారాణా అడ్డుకోవడం సరికాదు. ఇప్పటికే తెలుగు అకాడమీ పుస్తకాలను ప్రింట్ చేసింది. అవన్నీ కాలేజీలకు పంపించాల్సి ఉంది. ఆలస్యం చేస్తే పుస్తకాలు సకాలంలో పిల్లలకు చేరడం కష్టం. కొత్త సిలబస్ పై క్లారిటీ ఇవ్వకపోవడంతో వివిధ కారణాలతో ఆపడం సరికాదు. ఇప్పటికైనా వెంటనే నిర్ణయం తీసుకోవాలి.

**- మధుసూదన్ రెడ్డి, ఇంటర్ విద్యా జేఏసీ చైర్మన్**

# అడ్మిషన్ల టైమ్‌లో నోటరీ అఫిడవిట్ వద్దు

- కేవలం డిక్లరేషన్ ఇస్తే చాలు: ఇంటర్ బోర్డు

**హైదరాబాద్, వెలుగు:** ఇంటర్మీడియట్ అడ్మిషన్ల సమయంలో విద్యార్థులు సమర్పించాల్సిన 'యాంటీ డ్రగ్ డిక్లరేషన్' విషయంలో ఇంటర్ బోర్డు స్పష్టతనిచ్చింది. ఈ నిబంధన కోసం విద్యార్థులు, తల్లిదండ్రులు నోటరీ చేయించిన అఫిడవిట్‌లు సమర్పించాల్సిన అవసరం లేదని ఇంటర్ బోర్డు కార్యదర్శి బుధవారం ఉత్తర్వులిచ్చారు. అడ్మిషన్ల సమయంలో నోటరీ అఫిడవిట్ కావాలంటూ కొన్ని ప్రైవేట్ కాలేజీలు విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నాయని బోర్డు దృష్టికి రావడంతో ఈ మేరకు స్పందించింది. సాధారణ డిక్లరేషన్ ఫామ్ ఇస్తే సరిపోతుందని స్పష్టం చేసింది. డ్రగ్స్ నియంత్రణపై అవగాహన కల్పించేందుకు ఈ డిక్లరేషన్‌ను తీసుకోవాలని సూచించింది. డిక్లరేషన్ ఫామ్‌లను బోర్డు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని చెప్పింది. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కాలేజీ ప్రిన్సిపాళ్లను, డీఐఈవో బోర్డు ఆదేశించింది. నిబంధనలు అతిక్రమించి, అఫిడవిట్ పేరుతో విద్యార్థులను వేధించే యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని బోర్డు హెచ్చరించింది.

# జులై ఫస్ట్ వీక్‌లో పీజీ ఎంట్రెన్స్ టెస్టులు

- రేపు 'సీపీగెట్-2026' నోటిఫికేషన్ విడుదల
- ఈ నెల 15 నుంచి జూన్ 18 వరకు దరఖాస్తులకు అవకాశం

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టీజీ సీపీగెట్-2026 షెడ్యూల్ విడుదలైంది. జూలై ఫస్ట్ వీక్‌లో ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్టు హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ (టీజీసీహెచ్ఈ) చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి ప్రకటించారు. శుక్రవారం సీపీగెట్ నోటిఫికేషన్ రిలీజ్ చేయనున్నట్టు వెల్లడించారు. బుధవారం హైదరాబాద్‌లోని టీజీసీహెచ్ఈ ఆఫీసులో వివిధ వర్సిటీల వీసీలు, అధికారులతో కలిసి సీపీగెట్ షెడ్యూల్‌ను బాలకిష్టారెడ్డి రిలీజ్ చేశారు. ఈ ఏడాది సీపీగెట్ నిర్వహణ బాధ్యతలను కాకతీయ యూనివర్సిటీకి అప్పగించినట్టు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 264 పీజీ కాలేజీలు ఉండగా, వాటిలో 43వేలకు పైగా సీట్లున్నాయని వివరించారు. గతేడాది కేవలం 45శాతమే సీట్లు నిండాయని వించారు. సీపీగెట్ ద్వారా మొత్తం 45 కోర్సుల్లో అడ్మిషన్లు చేపడుతామని, దీంట్లో 40 కోర్సులకే ఎంట్రెన్స్ ఎగ్జామ్స్ పెడుతున్నట్లు వివరించారు. ఈ ఏడాది నుంచి ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సులకు దోస్త్ ద్వారా అడ్మిషన్లు ఇస్తున్నట్టు చెప్పారు.

**రేపటి నుంచే దరఖాస్తులు..**

సీపీగెట్ నోటిఫికేషన్ మే 15న విడుదల కానుంది. అదే రోజు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమవుతుంది. అభ్యర్థులు జూన్ 10 వరకు ఆలస్య రుసుము లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చు. రూ.500 లేట్ ఫీజుతో జూన్ 14 వరకు, రూ.2 వేల ఫైన్‌తో జూన్ 18 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. అప్లికేషన్లలో ఏవైనా తప్పులుంటే జూన్16 నుంచి 19 వరకు సరిచేసుకోవచ్చు. జూన్ 28న హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సీపీగెట్ కన్వీనర్ ప్రొఫెసర్ రాజేందర్ కొట్ల తెలిపారు. ఈసారి 45 రకాల పీజీ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం సీపీగెట్ నిర్వహించనున్నారు. ఓసీ, బీసీ అభ్యర్థులకు దరఖాస్తు ఫీజు రూ.800, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులకు రూ.600గా నిర్ణయించారు. అదనంగా ఏదైనా సబ్జెక్ట్ రాయాలనుకుంటే ప్రతి సబ్జెక్టుకు రూ.450 అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. జులై మొదటి వారంలో ఈ ఎగ్జామ్స్ జరగనున్నాయి.

నమస్తే తెలంగాణ

హైదరాబాద్, బుధవారం 13 మే 2026

## నేడు సీపీగెట్ నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్, మే 12 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) కోర్సుల్లో ప్రవేశాలు కల్పించే కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ టెస్ట్ (సీపీగెట్)-2026 నోటిఫికేషన్ బుధవారం సాయంత్రం విడుదల కానున్నది. సీపీగెట్ నిర్వహణ బాధ్యతలను ఈసారి కాకతీయ యూనివర్సిటీకి అప్పగించగా, సీపీగెట్ కన్వీనర్‌గా ప్రొఫెసర్ రాజేందర్ కట్లను నియమించారు.

## విద్యాశాఖలో టీశాట్ విలీనం

హైదరాబాద్, మే 12 (నమస్తే తెలంగాణ): టీశాట్ సంస్థను ప్రభుత్వం విద్యాశాఖలో విలీనం చేసింది. ఈ మేరకు మంగళవారం జీవో -79ని జారీ చేసింది. టీశాట్ ప్రస్తుతం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్ డిపార్ట్‌మెంట్ పరిధిలో ఉన్నది. ఈ సంస్థను విద్యాశాఖలో విలీనం చేసేందుకు ఇటీవల మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

# TG EdCET sees 82% attendance across state

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana State Education Common Entrance Test 2026 for admission into B.Ed courses for the 2026-27 academic year was successfully conducted across the state on Tuesday.

The online examination concluded peacefully in two sessions without disruptions, according to Convener Venkatarama Reddy.

A total of 35,600 candidates applied, of which 29,342 appeared, marking an attendance rate of 82 per cent. The process was conducted across multiple centres statewide and confirmed to be smooth and well-coordinated. To ensure credibility, the TGCHE Chairman, the Kakatiya University Vice-Chancellor, and the Convener personally visited several centres in Hyderabad to monitor the arrangements.

This high turnout reflects a continued interest in professional teaching qualifications within the state. The successful administration of the computer-based test marks a significant milestone for the upcoming academic session and ensures a fair selection process for all aspiring educators in Telangana.

మన తెలంగాణ
బుధవారం 13, మే 2026

## నేడు, రేపు ఐసెట్ పరీక్ష

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో ఎంబిఎ, ఎంసిఎ కోర్సులలో ప్రవేశాల కోసం నిర్వహించే టిజి ఐసెట్ 2026 పరీక్షలు రాష్ట్రవ్యాప్తంగా బుధ, గురువారాలు (మే 13, 14) నిర్వహించనున్నారు. దీనికోసం 16 రీజినల్ సెంటర్లలో 69 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఐసెట్ పరీక్షకు మొత్తం 56,223 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ఐసెట్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఐసెట్ కన్వీనర్ అల్వాల రవి తెలిపారు.

## ఎడ్‌సెట్‌కు 29,342 మంది హాజరు



మనతెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలో బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్(బి.ఇడి) కోర్సులో ప్రవేశాలకు నిర్వహించిన టిజిఎడ్‌సెట్ 2026 పరీక్షలు ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం రెండు సెషన్‌లలో ఆన్‌లైన్ విధానంలో ఎడ్‌సెట్ పరీక్ష నిర్వహించినట్లు కన్వీనర్ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ వి. బాలకిష్టారెడ్డి, కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్ కె. ప్రతాప్‌రెడ్డితో కలిసి ప్రశ్నాపత్రం (సెట్)ను ఎంపిక చేశారు. మొత్తం 35,600 మంది అభ్యర్థులు పరీక్షకు దరఖాస్తు చేసుకోగా, వారిలో 29,342 మంది(82 శాతం) హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను చైర్మన్, విసితో పాటు ఉన్నత విద్యామండలి కార్యదర్శి శ్రీరాం వెంకటేష్ తనిఖీ చేశారు.

# 'నీట్'కు ఆన్‌లైన్ పరీక్షే పరిష్కారం!

ఈనాడు, హైదరాబాద్: నీట్ ప్రశ్నపత్రాలు లీక్‌లు లేకుండా.. పరీక్ష సాఫీగా జరగాలంటే జేఈఈ మెయిన్ తరహాలోనే నీట్‌నూ ఆన్‌లైన్ విధానంలో నిర్వహించక తప్పదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఒకటే పరీక్ష. అదీ దేశవ్యాప్తంగా నిర్వహణ. ఎక్కడ లీకైనా లక్షల మంది విద్యార్థులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఎంబీబీఎస్ సీట్లు తక్కువ.. లక్షల మంది మధ్య పోటీ. ఒక్క మార్కు తేడా వచ్చినా ర్యాంకు లక్షల్లో మారిపోతుంది. ఈ పరిస్థితుల్లో ఇతర జాతీయ స్థాయి పరీక్షల మాదిరిగా కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) విధానంలో జరపడం మంచిదని. అంతకంటే మరోమార్గం లేదని నిపుణులు తేల్చిచెబుతున్నారు.

**కమిటీ సిఫార్సు చేసినా.. కేంద్రం కసరత్తు చేసినా..**

కేంద్ర ప్రభుత్వం 2024లో నీట్ రద్దు నేపథ్యంలో ఇస్రో మాజీ ఛైర్మన్ కస్తూరిరంగన్ ఛైర్మన్‌గా నిపుణుల కమిటీని నియమించింది. ఆ కమిటీ సైతం నీట్‌ను ఆన్‌లైన్ విధానంలో జరపాలని సిఫార్సు చేసింది. దీంతో ఆన్‌లైన్ పరీక్షల కోసం ఏ రాష్ట్రంలో ఎన్ని పరీక్ష కేంద్రాలున్నాయి? సీటింగ్ సామర్థ్యంపై 2024 డిసెంబరులో రాష్ట్రాల ఉన్నత విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ కూడా నిర్వహించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోని పరీక్ష కేంద్రాలను ఎక్కువగా ఏర్పాటు చేయాలని భావించారు. కమిటీ సిఫార్సుపై కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా కసరత్తు చేసినా చివరికి ఏమైందో తెలియదుగానీ.. గతంలో మాదిరిగానే ఆఫ్‌లైన్‌లోనే జరిపారు. ఫలితం మళ్లీ నీట్ ప్రశ్నపత్రం లీకై.. పరీక్ష రద్దు చేయాల్సి వచ్చింది.

## ఆ విధానానికి మారక తప్పదు



ఎంబీబీఎస్ సీట్లకు డిమాండ్ ఉండటంతో ప్రశ్నపత్రాల కోసం ఏదో ఒకచోట అక్రమార్కులు ప్రయత్నిస్తూనే ఉంటారు. తరచూ లీకుల వల్ల విద్యార్థులకు మానసిక వేదన తప్పడం లేదు. కౌన్సెలింగ్ కూడా గందరగోళంగా మారుతోంది. విద్యాసంవత్సరం గాడి తప్పుతోంది. అందుకే ఆన్‌లైన్ విధానంలోకి మారక తప్పదు.

–ఆచార్య కె.రమేశ్‌రెడ్డి, వైస్ ఛాన్సలర్, కాళోజీ విశ్వవిద్యాలయం

## ఆన్‌లైన్‌లో ఒకేసారి నిర్వహించడం మంచిది



తరచూ లీక్‌లు కాకుండా ఇప్పుడున్న పరిష్కార మార్గం ఆన్‌లైన్. కాకపోతే దాన్ని ఒకేసారి నిర్వహించడం మంచిది. పలు షిఫ్టుల్లో జరిపితే ప్రశ్నపత్రాల కఠినత్వం మధ్య కొంత వ్యత్యాసం ఉండొచ్చు. ప్రతి విద్యార్థి తాను రాయని షిఫ్ట్ సులభంగా ఉందని భావిస్తారు. దేశంలో 1.25 లక్షల ఎంబీబీఎస్ సీట్లు ఉంటే.. 22 లక్షల మంది పోటీపడుతున్నారు. వచ్చే రెండేళ్లలో ఆన్‌లైన్ పరీక్షల సీటింగ్ సామర్థ్యం పెంచుకొని, ఒకేసారి పరీక్ష జరపాలి. జేఈఈ మెయిన్ తరహాలో రెండుసార్లు పరీక్ష నిర్వహించడాన్ని కూడా పరిశీలించాలి.

–వి.కుమార్, నీట్ జాతీయ కోఆర్డినేటర్, శ్రీచైతన్య విద్యాసంస్థలు

## ఆఫ్‌లైన్‌తో లీకయ్యే అవకాశాలు ఎక్కువ



ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆన్‌లైన్ విధానంలోకి మారక తప్పదు. లేకుంటే ఎక్కడోచోట ప్రశ్నపత్రాల లీకుల వల్ల లక్షల మంది సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. దేశవ్యాప్తంగా ఉన్న పరీక్ష కేంద్రాలకు ప్రశ్నపత్రాలు పంపాల్సి ఉండటంతో లీకయ్యే అవకాశం ఎక్కువ. ఆ సమస్య ఆన్‌లైన్‌కు ఉండదు. షిఫ్టులు పెరిగి(ప్రశ్నపత్రాలు)తే నార్మలైజేషన్ విధానం అమలు చేయాల్సిందే. అది అంతర్జాతీయంగా ఎన్నో ఏళ్ల నుంచి అమల్లో ఉంది. ఆఫ్‌లైన్‌లో నాలుగైదు ప్రశ్నపత్రాలు(సిరీస్) ఇస్తున్నారు. అదే ఆన్‌లైన్‌లో ఎన్ని ప్రశ్నపత్రాలైనా రూపొందించుకోవచ్చు. ఎప్‌సెట్‌లో ప్రశ్నపత్రాన్ని కఠినం, మధ్యస్థం, సులభం అనే మూడురకాల ప్రశ్నలిస్తున్నాం. కాపీయింగ్‌కు అవకాశం లేకుండా ప్రశ్నలతో పాటు ఐచ్ఛికాల వరుస కూడా జంబ్లింగ్ చేసే వెసులుబాటు ఆన్‌లైన్‌లో ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో 40 వేల మంది ఒకేసారి పరీక్ష రాయొచ్చు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి పెడితే.. ప్రభుత్వ విద్యాసంస్థల్లో పరీక్షల సీటింగ్ సామర్థ్యాన్ని పెంచుకుంటే ఒకటి రెండు విడతల్లో కూడా పూర్తి చేయొచ్చు.

–కె.విజయకుమార్‌రెడ్డి, కన్వీనర్, ఎప్‌సెట్

# టీజీ ఎడ్‌సెట్‌కు 29,342 మంది హాజరు

భీమారం, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా టీజీ ఎడ్‌సెట్-2026 ప్రవేశ పరీక్ష మంగళవారం ప్రశాంతంగా ముగిసినట్లు సెట్ కన్వీనర్ ఆచార్య వెంకట్రాంరెడ్డి తెలిపారు. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, కాకతీయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య ప్రతాప్‌రెడ్డి ప్రశ్నపత్రం సెట్‌ను ఎంపిక చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 35,600 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 29,342 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు.

సాక్షి హైదరాబాద్ | బుధవారం | మే | 13 | 2026 |

# మే 28న టీజీఈఏపీసెట్ ఫలితాలు!

- కసరత్తు ముమ్మరం చేసిన ఉన్నత విద్యామండలి, జేఎన్టీయూ
- రెండు వారాల్లో ప్రక్రియ పూర్తి చేస్తామంటున్న అధికారులు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ యూజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన టీజీఈఏపీసెట్-2026 ఫలితాలు ఈ నెల 28న వెలువడే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించి తెలంగాణ ఉన్నత విద్యామండలి, జేఎన్టీయూ కసరత్తు ముమ్మరం చేసింది. ఈ నెల 4 నుంచి 11 వరకు ఈఏపీసెట్ పరీక్షలు జరిగాయి. ఈ నెల 4, 5 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీమ్ పరీక్షలు జరగ్గా ఈ నెల 9 నుంచి 11 వరకు ఇంజనీరింగ్ స్ట్రీమ్ పరీక్షలు జరిగాయి. ప్రతీరోజు రెండు సెషన్లలో జరిగిన ఈ పరీక్షలకు దాదాపు 3 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈసారి విద్యార్థులకు పరీక్ష పూర్తయిన వెంటనే వారి ప్రాథమిక స్కోర్‌ను డిస్‌ప్లే చేశారు. ఇప్పటికే పరీక్ష ప్రాథమిక 'కీ'తోపాటు రెస్పాన్స్ షీట్‌ను విడుదల చేసిన అధికారులు.. అభ్యంతరాలను స్వీకరిస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తి చేశాక నార్మలైజేషన్ పద్ధతిలో మార్కులు ఖరారు చేసి ఫలితాలు విడుదల చేస్తారు. ఈ ప్రక్రియను మరో రెండు వారాల్లో పూర్తి చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. దీంతో ఈ నెల 28న ఫలితాలు వెలువడే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

# నేడు సీపీజీఈటీ- 2026 నోటిఫికేషన్

## కన్వీనర్ ఆచార్య రాజేందర్ వెల్లడి

కేయూ క్యాంపస్: తెలంగాణలోని యూనివర్సిటీల్లో వివిధ పీజీ కోర్సుల్లో ఈ విద్యాసంవత్సరం 2026–2027లో ప్రవేశాలకుగాను ప్రవేశ పరీక్ష (కామన్ పోస్టు గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్టు) సీపీజీఈటీ–2026కు బుధవారం నోటిఫికేషన్ విడుదల చేయాలని నిర్ణయించినట్లు సీపీజీఈటీ కన్వీనర్, కేయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రొఫెసర్ కె.రాజేందర్ తెలిపారు. ఈసారి సీపీజీఈటీని కాకతీయ వర్సిటీ నిర్వహిస్తోంది. ఈ మేరకు మంగళవారం కాకతీయ వర్సిటీలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి, వీసీ కె.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ రామచంద్రం ఈవిద్యాసంవత్సరంలో పీజీ కోర్సుల ప్రవేశపరీక్ష (సీపీజీఈటీ) నిర్వహణపై సమీక్షించారు. పీజీ కోర్సుల సిలబస్, అర్హత నిబంధనలు, పరీక్షల నిర్వహణ, విధివిధానాలపై చర్చించారు. ఈ ప్రవేశపరీక్షను కంప్యూటర్ బేస్డ్ ఆన్‌లైన్ విధానంలోనే నిర్వహిస్తారు. హైదరాబాద్‌లో రాష్ట్ర ఉన్నతవిద్యామండలి కార్యాలయంలో సీపీజీఈటీ నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నట్లు రాజేందర్ వెల్లడించారు. సమావేశంలో టీసీహెచ్ఈ వైస్ చైర్మన్ పురుషోత్తం, సెక్రటరీ శ్రీరాంవెంకటేశ్, ఓఎస్డీ బి.వెంకట్రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

# విద్యా శాఖ పరిధిలోకి 'టీ-శాట్'

## ఐటీ శాఖ నుంచి బదిలీ చేస్తూ ఉత్తర్వులు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం విద్యా విభాగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇంతవరకు సమాచార సాంకేతిక, కమ్యూనికేషన్ల శాఖ (ఐటీఅండ్‌సీ) అధీనంలోని ప్రముఖ ఉపగ్రహ విద్యా చానల్ 'టీ-శాట్'ను విద్యాశాఖకు బదిలీ చేస్తూ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు వెలువరించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు జీవో ఎంఎస్ నంబర్–79 ద్వారా ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ బదిలీ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని స్పష్టం చేశారు. ఈ మార్పునకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వ బిజినెస్ రూల్స్‌కు అవసరమైన సవరణలు చేయాల్సిందిగా జనరల్ అడ్మినిస్ట్రేషన్ (కేబినెట్) శాఖను, తదుపరి చర్యలు చేపట్టాలని విద్యాశాఖను ప్రభుత్వం ఆదేశించింది. విద్యా రంగంలో డిజిటల్ బోధనను, పాఠశాల, ఉన్నత విద్యా వ్యాప్తిని మరింత సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# నేడు, రేపు టీజీ ఐసెట్

నల్లగొండ టూటౌన్: మహాత్మాగాంధీ యూనివర్సిటీ నిర్వహించనున్న టీజీ ఐసెట్ బుధ, గురువారాల్లో నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు టీజీ ఐసెట్ కన్వీనర్ అల్వాల రవి తెలిపారు. ఎంజీ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన తెలంగాణ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి టీజీ ఐసెట్ ఏర్పాట్లను కన్వీనర్ రవి మంగళవారం పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన పరీక్ష సెంటర్లను కమాండ్ కంట్రోల్ ద్వారా పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలిచ్చారు. 13న ఉదయం ఉన్నతాధికారులు ఎంజీ యూనివర్సిటీలో ప్రశ్న పత్రాలను విడుదల చేయనున్నట్లు రవి తెలిపారు.

నవతెలంగాణ

మంగళవారం 12 మే 2026

# టీజీ ఈఏపీసెట్ పరీక్షలకు భారీ స్పందన

- రెండు సెషన్లలో 93 శాతానికి పైగా హాజరు నమోదు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

టీజీ ఈఏపీసెట్-2026 ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలు విజయవంతంగా జరిగినట్టు జేఎన్‌టీయూ సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. సోమవారం (మే 11) నిర్వహించిన ఇంజినీరింగ్ స్ట్రీమ్ పరీక్షలకు విద్యార్థులు భారీగా హాజరయ్యారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన తొలి సెషన్‌లో 35,230 మంది అభ్యర్థులకుగాను 33,314 మంది పరీక్ష రాయడంతో 94.56 శాతం హాజరు నమోదైంది. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించిన రెండో సెషన్‌లో 35,295 మంది అభ్యర్థులకుగాను 33,099 మంది హాజరుకావడంతో 93.78 శాతం హాజరు నమోదైంది. ఈ పరీక్షల ఏర్పాట్లను తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, జేఎన్‌టీయూహెచ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ టి.కిషన్ కుమార్‌రెడ్డి, కన్వీనర్ ప్రొఫెసర్ కె.విజయ్ కుమార్‌రెడ్డి తదితర ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. జోన్ వారీ హాజరు వివరాల్లో నల్లగొండ జోన్‌లో అత్యధికంగా 97.5 శాతం హాజరు నమోదు కాగా, కరీంనగర్, సిద్దిపేట, వరంగల్, ఖమ్మం జోన్లలో కూడా 95 శాతానికిపైగా హాజరు నమోదైంది. హైదరాబాద్‌లోని నాలుగు జోన్లలో విద్యార్థులు పెద్దఎత్తున పరీక్షలకు హాజరయ్యారు. ఇప్పటివరకు జరిగిన అగ్రికల్చర్, ఫార్మసీ, ఇంజినీరింగ్ స్ట్రీమ్ పరీక్షలన్నింటిలో కలిపి 92 నుంచి 94 శాతం మధ్య హాజరు నమోదు కావడం గమనార్హం. పరీక్షా కేంద్రాల వద్ద అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడంతో పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగినట్టు అధికారులు పేర్కొన్నారు.

మన తెలంగాణ
మంగళవారం 12, మే 2026

# ముగిసిన ఎప్‌సెట్ పరీక్షలు

- 93.52 శాతం మంది హాజరు
- వెబ్‌సైట్‌లో అగ్రి, ఫార్మా ప్రాథమిక కీ, రెస్పాన్స్ షీట్లు
- నేడు ఇంజినీరింగ్ విభాగం కీ విడుదల



మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహిస్తున్న టిజి ఇఎపిసెట్ పరీక్షలు సోమవారంతో ముగిసాయి. ఈ నెల 4,5 తేదీలలో అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి జరుగగా, ఇంజినీరింగ్ విభాగానికి ఈ నెల 9,10,11 తేదీలలో పరీక్షలు నిర్వహించారు. ఎప్‌సెట్ పరీక్షలకు ఈసారి మొత్తం 3,01,743 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 2,82,195 మంది హాజరయ్యారు. 93.52 శాతం హాజరు నమోదైంది. అందులో అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి మొత్తం 90,977 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 84,954 మంది (93.38 శాతం) హాజరుకాగా, ఇంజినీరింగ్ విభాగానికి 2,10,766 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 1,97,241 మంది (93.58 శాతం) హాజరయ్యారు.

## వెబ్‌సైట్‌లో ప్రాథమిక కీ, రెస్పాన్స్ షీట్లు

టిజి ఎప్‌సెట్‌లో భాగంగా అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలకు సంబంధించిన ప్రాథమిక కీ, రెస్పాన్స్ షీట్లను సోమవారం ఉదయం 11.30 గంటలకు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు కన్వీనర్ కె.విజయకుమార్‌రెడ్డి వెల్లడించారు. ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించిన ప్రాథమిక కీ, రెస్పాన్స్ షీట్లను మంగళవారం ఉదయం 11.30 గంటలకు విడుదల చేయనున్నట్లు తెలిపారు. ప్రాథమిక కీ లపై 48 గంటలలోగా అభ్యంతరాలు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను నిపుణుల కమిటీ పరిశీలించి తుది కీ లను ఖరారు చేసి ఫలితాలను ప్రకటిస్తారు. ఎప్‌సెట్ ప్రవేశ పరీక్షలలో ప్రాథమిక కీ లపై విద్యార్థులు అభ్యంతరాలు తెలిపేందుకు రూ.500 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఇది పూర్తిగా రీఫండబుల్ ఫీజు. విద్యార్థి ఒక ప్రశ్నపై అభ్యంతరం సమర్పించిన అనంతరం ప్రాథమిక కీలో వెల్లడించిన సమాధానం తప్పు అని తేలితే ఫలితాలు వెలువడిన ఏడు రోజులలోపు విద్యార్థి చెల్లించిన ఫీజు మొత్తాన్ని తిరిగి ఇచ్చేస్తారు.

## పరీక్ష పూర్తయిన వెంటనే మార్కులు డిస్‌ప్లే

ఎప్‌సెట్‌లో ఈసారి నూతన విధానం ప్రవేశపెట్టారు. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సిబిటి) విధానంలో నిర్వహించే ఈ ప్రవేశ పరీక్షలో పరీక్ష పూర్తయిన వెంటనే విద్యార్థుల మార్కులు తెలుసుకునే విధానం అమలు చేశారు. పరీక్ష పూర్తయిన వెంటనే అప్పటికప్పుడే తాత్కాలిక ర్యాంకులు వెల్లడయ్యాయి. ఈ విధానం వల్ల ప్రశ్నలకు ప్రాథమిక కీ ఆధారంగా సబ్జెక్టుల వారీగా విద్యార్థులు తమ మార్కులు తెలుసుకుని తమ ర్యాంకుపై ఓ అంచనాకు వచ్చారు. తర్వాత ప్రాథమిక కీ పై అభ్యంతరాలు స్వీకరించి తుది కీ ఖరారు చేసిన అనంతరం వాస్తవ మార్కులు ఇస్తారు.

ఈనాడు
మంగళవారం మే 12, 2026

# ముగిసిన ఎప్‌సెట్ ఇంజినీరింగ్ పరీక్షలు

**అగ్రికల్చర్ విభాగం ప్రాథమిక కీ విడుదల ● నేడు ఇంజినీరింగ్ విభాగం కీ వెల్లడి**

ఈనాడు, హైదరాబాద్: గత మూడ్రోజులుగా జరుగుతున్న ఎప్‌సెట్ ఇంజినీరింగ్ పరీక్షలు సోమవారం ముగిశాయి. మొత్తం ఆరు షిఫ్టుల్లో 2,10,766 మందికిగాను 1,97,241 మంది రాశారని పరీక్ష కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. అగ్రికల్చర్ విభాగం ప్రాథమిక కీతోపాటు రెస్పాన్స్‌షీట్లు, ప్రశ్నపత్రాలను సోమవారం ఎప్‌సెట్ వెబ్‌సైట్‌లో ఉంచామని చెప్పారు. ప్రాథమిక కీపై అభ్యంతరాలుంటే 13న ఉదయం 11.30 గంటల వరకు ఆన్‌లైన్ ద్వారా పంపవచ్చన్నారు. ఇంజినీరింగ్ పరీక్షలకు సంబంధించిన ప్రాథమిక కీని మంగళవారం ఉదయం 11 గంటలకు వెబ్‌సైట్‌లో ఉంచుతామని, అభ్యంతరాలను 14న ఉదయం 11గంటల వరకు పంపవచ్చన్నారు. తుది ఫలితాలు మరో 10 రోజుల్లో వెల్లడి కానున్నట్లు సమాచారం.

# రేపటి నుంచి ఐసెట్

నల్గొండ టౌన్, న్యూస్‌టుడే: ఎంబీఏ, ఎంసీఏ కోర్సులలో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్-2026ను రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 13, 14 తేదీల్లో నిర్వహించనున్నారు. దీనికోసం 16 రీజినల్ సెంటర్లలో 69 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. దీనికి మొత్తం 56,223 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ఉదయం 10 గంటల నుంచి పరీక్షలు ప్రారంభమవుతాయి. నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఐసెట్ కన్వీనర్ అల్వాల రవి తెలిపారు.

మంగళవారం । 12 । మే । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# రేపు, ఎల్లుండి టీజీ ఐసెట్

## హాజరుకానున్న 56,223 మంది విద్యార్థులు

నల్లగొండ టూటౌన్: ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం టీజీ ఐసెట్–2026 రెండవ పర్యాయం నిర్వహిస్తున్న పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈనెల 13, 14 తేదీలలో నిర్వహించే టీజీ ఐసెట్‌కు 56,223 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఆయా తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు రోజులు పరీక్షలు నిర్వహించనున్నారు. దివ్యాంగులకు, ఉర్దూ మీడియం విద్యార్థులకు 13న రెండవ సెషన్‌లో పరీక్ష ఉంటుంది. ఈ పరీక్షల కోసం 16 రీజినల్ సెంటర్లలో 69 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. మహాత్మాగాంధీ వర్సిటీ నిర్వహించనున్న ఈ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.100 మంది పరిశీలకులు పరీక్షలను పర్యవేక్షించనున్నారు. మొదటి సెషన్ విద్యార్థులను ఉదయం 8.30 గంటలకు, రెండో సెషన్ కోసం మధ్యాహ్నం 1.45 గంటలకు పరీక్ష హాల్‌లోకి అనుమతిస్తారు.

మంగళవారం ● 12 మే 2026
ఆంధ్రజ్యోతి

## 13, 14 తేదీల్లో టీజీ ఐ-సెట్

నల్లగొండ, మే 11(ఆంధ్రజ్యోతి): ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం ఈ నెల 13, 14 తేదీల్లో టీజీ ఐసెట్-2026 నిర్వహించనున్నట్లు కన్వీనర్ అల్వాల రవి తెలిపారు. మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఐ-సెట్‌కు 56,223మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. 13వ తేదీన మొదటి విడతలో ఉదయం 10నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, రెండో విడత మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకు. 14వ తేదీన మొదటి విడత ఉదయం 10నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నారు. దివ్యాంగులు, ఉర్దూ విద్యార్థులకు 13వ తేదీ మధ్యాహ్నం రెండో సెషన్‌లో పరీక్ష నిర్వహిస్తారు. మొదటి విడతలో పరీక్ష రాసే విద్యార్థులను ఉదయం 8.30నుంచి, రెండో విడతలో విద్యార్థులను 1.30 గంటల నుంచి పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. మొదటి విడత పరీక్ష రాసే విద్యార్థులను 9.45గంటల తర్వాత, రెండో విడత విద్యార్థులను 1.45గంటల తర్వాత పరీక్షాకేంద్రం లోనికి అనుమతించేది లేదని ఐ-సెట్ కన్వీనర్ స్పష్టం చేశారు.

## ప్రశాంతంగా ఎప్‌సెట్

### అగ్రికల్చర్‌కు 93.34%, ఇంజనీరింగ్‌కు 93.58% హాజరు

హైదరాబాద్ సిటీ, మే 11 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్-2026(ఎప్‌సెట్) ప్రశాంతంగా ముగిసింది. ఈ నెల 4, 5 తేదీల్లో అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ పరీక్షలు మూడు సెషన్లలో జరగ్గా, 9, 10, 11 తేదీల్లో ఇంజనీరింగ్ పరీక్షలను ఆరు సెషన్లలో నిర్వహించారు. అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ పరీక్షలకు 90,977మంది దరఖాస్తు చేసుకోగా, 84,954మంది హాజరయ్యారు. అలాగే, ఇంజనీరింగ్ పరీక్షల కోసం 2,10,766మంది దరఖాస్తు చేసుకోగా, 1,97,241మంది పరీక్షలు రాశారు. ఆధార్ కార్డు తేలేదని అరగంట పాటు అభ్యర్థులను గేటువద్ద నిలిపేయడం, పరీక్ష ప్రారంభమయ్యాక లేటుగా వచ్చిన అభ్యర్థులను లోనికి అనుమతించపోవడం వంటి ఘటనలు మినహా పరీక్షలు సజావుగా జరిగాయి. కాగా, ఇంజనీరింగ్ విభాగంలో మ్యాథమెటిక్స్ ప్రశ్నలు కాస్త కఠినంగా ఉండడంతో సమయం సరిపోలేదని పలువురు అభ్యర్థులు వాపోయారు. ఎప్‌సెట్ పరీక్షా పత్రాలకు సంబంధించిన ప్రాథమిక కీ ని మంగళవారం ఉదయం 11.30గంటలకు వెబ్‌సైట్‌లో ఉంచనున్నట్లు సెట్ కన్వీనర్ కె.విజయకుమార్ రెడ్డి ప్రకటించారు. అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ పరీక్షల కీని ఇప్పటికే వెబ్‌సైట్‌లో పొందుపరిచామని, ఆయా కీ లపై అభ్యంతరాలను 14వరకు స్వీకరిస్తామన్నారు. తుది కీతో పాటు ఫలితాలను ఈ నెల 20లోగా ప్రకటిస్తామని పేర్కొన్నారు. గతంలో కంటే భిన్నంగా పరీక్ష ముగిసిన వెంటనే కంప్యూటర్ స్క్రీన్‌పై మార్కులు ప్రత్యక్షం కావడం గమనార్హం.

## నేడు టీఎస్ ఎడ్‌సెట్

కేయూ క్యాంపస్, మే 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా బీఈడీ కళాశాలల్లో అడ్మిషన్ల కోసం మంగళవారం టీఎస్ ఎడ్‌సెట్-26 పరీక్ష నిర్వహించనున్నారు. కాకతీయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పరీక్షకు 35,600 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 59 ఆన్‌లైన్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని ఎడ్‌సెట్ కన్వీనర్, బి. వెంకట్రామిరెడ్డి వెల్లడించారు. మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెండో సెషన్ పరీక్షలుంటాయని వెల్లడించారు. అభ్యర్థులు నిర్ణీత సమయం కంటే రెండు గంటలు ముందుగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. నిమిషం ఆలస్యమైనా పరీక్షలకు అనుమతించబోమని స్పష్టం చేశారు.

నమస్తే తెలంగాణ

హైదరాబాద్, మంగళవారం 12 మే 2026

# ముగిసిన ఎప్‌సెట్ పరీక్షలు

TGEAPCET

- 93శాతం మంది విద్యార్థుల హాజరు
- పది రోజుల్లో వెల్లడికానున్న ఫలితాలు

హైదరాబాద్, మే 11 (నమస్తే తెలంగాణ) : ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ, బీఎస్సీ నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఎప్‌ఎట్ పరీక్షలు సోమవారం ముగిశాయి. ఫలితాలను పది రోజుల్లో విడుదల చేయాలని జేఎన్టీయూ అధికారులు భావిస్తున్నారు. అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి 93.38శాతం, ఇంజినీరింగ్ విభాగానికి 93. 58శాతం విద్యార్థులు హాజరయ్యారు. రెండింటికి కలిపి దాదాపు 20వేల మంది విద్యార్థులు డుమ్మా కొట్టడం గమనార్హం. ఎప్‌సెట్ పరీక్షలు ఈ నెల 4న ప్రారంభమైన విషయం తెలిసిందే.

**ప్రాథమిక కీ, రెస్పాన్స్ షీట్లు విడుదల..**

ఎప్‌సెట్ పరీక్షలు ముగిసిన నేపథ్యంలో తదుపరి ప్రక్రియపై అధికారులు దృష్టిసారించారు. అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగం ప్రాథమిక కీ, రెస్పాన్స్ షీట్లు, మాస్టర్ ప్రశ్నపత్రాలను జేఎన్టీయూ అధికారులు సోమవారం విడుదల చేశారు. ఈ నెల 4, 5 తేదీల్లో నిర్వహించిన పరీక్షల ప్రాథమిక కీని వెబ్‌సైట్‌లో పెట్టారు. విద్యార్థులు ఈ నెల 13న ఉదయం 11:30 గంటల్లోపు అభ్యంతరాలు తెలుపవచ్చు. ఇక ఇంజినీరింగ్ విభాగం ప్రాథమిక కీ, రెస్పాన్స్ షీట్లు, మాస్టర్ ప్రశ్నపత్రాలను మంగళవారం విడుదల చేస్తారు. ఈ నెల 14న ఉదయం 11 గంటల వరకు అభ్యంతరాలు తెలుపవచ్చు.

**హాజరు వివరాలిలా..**

| | ఇంజినీరింగ్ | అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ |
|---|---|---|
| దరఖాస్తు చేసుకున్నవారు | 90,977మంది | 2,10,766 మంది |
| పరీక్షకు హాజరైనవారు | 84,954 | 1,97,241 |
| గైర్హాజరైనవారు | 6,023 | 13,525 |
| హాజరు శాతం | 93.38% | 93.58% |

# రేపటినుంచి 'టీజీ ఐసెట్'

రామగిరి, మే 11: తెలంగాణ వ్యాప్తంగా ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే 'టీజీఐసెట్-2026'ను నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఈ నెల 13, 14 తేదీల్లో నిర్వహిస్తున్నట్టు టీజీఐసెట్ కన్వీనర్ అల్వాల రవి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 రీజియన్స్ పరిధిలో 69 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా 56,223 మంది అభ్యర్థులు హాజరు కానున్నట్టు చెప్పారు. మూడు షిఫ్టుల్లో కంప్యూటర్ బేస్డ్ టెస్టు(సీబీటీ) విధానంలో జరిగే ఈ పరీక్షలకు ఎంజీయూతోపాటు పలు యూనివర్సిటీలకు చెందిన సీనియర్ ప్రొఫెసర్లను ప్రత్యేక పరిశీలకులుగా నియమించినట్టు వెల్లడించారు. తొలి రోజు రెండు షిఫ్టులు, రెండో రోజు ఉదయం షిఫ్టులో పరీక్ష ఉంటుందన్నారు. ప్రతి రోజూ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాని గంట ముందుగానే చేరుకోవాలని, నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోనికి అనుమతించరని వెల్లడించారు. ఉర్దూ మీడియం, దివ్యాంగ అభ్యర్థులకు తొలిరోజు మధ్యాహ్నం పరీక్ష ఉంటుందని తెలిపారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సులువుగా చేరుకునేలా హాల్‌టికెట్లపై ఆయా పరీక్ష కేంద్రాలకు సంబంధించిన రూట్‌మ్యాప్‌తో పాటు బార్‌కోడ్ స్కానర్ ఉంటుందని పేర్కొన్నారు.

# 'సీపీగెట్' దోస్త్‌కు మార్పు

హనుమకొండ చౌరస్తా, మే 11 : సీపీగెట్-2026 ద్వారా అందించే ఐదు సంవత్సరాల సమగ్ర కోర్సుల ప్రవేశ ప్రక్రియను డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)కు మార్చినట్టు టీజీసీపీగెట్-2026 కన్వీనర్, కాకతీయ యూనివర్సిటీ కంట్రోలర్ ప్రొఫెసర్ కట్ల రాజేందర్ సోమవారం తెలిపారు. ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ/ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ, ఎంఏ ఎకనామిక్స్, ఎంబీఏ ఐదు సంవత్సరాల సమగ్ర కోర్సును దోస్త్‌కు మార్చినట్టు చెప్పారు. ఈ కోర్సుల్లో ప్రవేశాల కోసం అభ్యర్థులు దోస్త్ పోర్టల్ ద్వారా, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి(టీఎస్‌సీహెచ్‌ఈ) విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కోర్సుల ప్రవేశాలు ఇకపై సీపీగెట్-2026 కౌన్సెలింగ్ ద్వారా నిర్వహించరని, అభ్యర్థులు దోస్త్ ద్వారా విడుదల చేసిన మార్గదర్శకాలు, వెబ్ ఆప్షన్లు, సీట్ల కేటాయింపు విధానాలను జాగ్రత్తగా అనుసరించాల్సి ఉంటుందని వెల్లడించారు. ఇతర వివరాల కోసం అభ్యర్థులు https://dost.cgg.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలన్నారు.

సోమవారం । 11 । మే । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# ఇంటర్ అడ్మిషన్లు పాత పద్ధతిలోనే..

**పాఠశాల విద్యలో ఇంటర్‌బోర్డు విలీనంపై నిర్ణయం వాయిదా**

- సమయం లేకపోవడం.. సంస్కరణలకు మరింత సమయం అవసరం
- దీంతో ఈ ఏడాది పాత పద్ధతిలోనే అడ్మిషన్లు చేపట్టాలని సీఎం నిర్ణయం
- పాఠశాల విద్యాశాఖ అధికారుల సమీక్షలో రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ



సాక్షి, హైదరాబాద్: ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలు 2026–27 విద్యా సంవత్సరానికి పాత పద్ధతిలోనే చేపట్టాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ప్రవేశాలకు సమయం తక్కువగా ఉందని, ఇంటర్మీడియట్‌ను పాఠశాల విద్యలో విలీనం చేసే ప్రక్రియకు పలు సాంకేతిక సమస్యలు అడ్డుగా ఉండటంతో విద్యార్థుల ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా వెంటనే ప్రవేశాల ప్రక్రియను

మిగతా 5వ పేజీలో ▶

## ఇంటర్ అడ్మిషన్లు పాత పద్ధతిలోనే

▶ మొదటి పేజీ తరువాయి

చేపట్టాలని స్పష్టం చేశారు. ఇంటర్మీడియట్‌ను రద్దు చేసి సీబీఎస్‌ఈలో తరహాలో 11, 12 తరగతులను పాఠశాల విద్యలోనే కొనసాగించాలని, ఫలితంగా డ్రాపౌట్స్ సంఖ్య గణనీయంగా తగ్గుతుందని తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి వరకు చదివిన విద్యార్థుల్లో అత్యధికులు ఆ తర్వాత ఇంటర్మీడియట్‌కు వేరుగా ఉన్న కళాశాలల్లో చేరడం లేదు. అక్కడితోనే చదువు ఆపేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్‌ను వేరుగా కాకుండా 11, 12 తరగతులుగా కొనసాగించాలని ముఖ్యమంత్రి గతంలో అధికారులకు సూచించారు. ఇదే అంశాన్ని తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ కూడా తన నివేదికలో పేర్కొంది. ఇటీవల ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలు నిలిపివేస్తూ అధికారులు ప్రకటన విడుదల చేయడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. జూనియర్ కాలేజీల యాజమాన్యాలు కూడా ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ క్రమంలో సీఎం, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శి వి.వి.శేషాద్రి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్, విద్యాశాఖ కమిషనర్ యోగితా రాణాలతో ఆదివారం సమీక్షించారు. ఇంటర్మీడియట్ విద్యను పాఠశాల విద్యలో విలీనం చేయడంతో ముడిపడిన పలు సాంకేతిక సమస్యలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాల్సి ఉన్నందున ఈ ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేయాలని నిర్ణయించారు. విలీన ప్రక్రియకు సంబంధించి భాగస్వాములతో విస్తృతంగా సంప్రదింపులు నిర్వహించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీపై నియమించిన కమిటీ అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని సూచించారు. అనంతరం శాసనసభలో చర్చించి తుది నిర్ణయం తీసుకుందామని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. సీఎం తాజా ఆదేశాలతో అతి త్వరలో ప్రవేశాలకు సంబంధించిన షెడ్యూల్‌ను ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసే అవకాశం ఉంది.

## విద్యాశాఖ 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'

**ఈనెల 11 నుంచి 17 వరకు విద్యా వారోత్సవాలు**

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన 'ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మే 11 నుంచి 17 వరకు 'విద్యా వారోత్సవాలను విద్యాశాఖ నిర్వహించనుంది. ఈ కార్యక్రమం సోమవారం సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో జరగనుంది. ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభివృద్ధి పనులకు శంకుస్థాపన/ప్రారంభోత్సవం చేస్తారు. ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర ప్రముఖులు కూడా సభలో ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యా సంస్కరణలు, మౌలిక వసతుల బలోపేతంపై ప్రభుత్వ దిశానిర్దేశం చేస్తారు. ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు ప్రదానం చేయనున్నారు. కేజీబీవీ యంగ్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేయనున్నారు.

## రేపు టీజీ ఎడ్‌సెట్

- నిమిషం ఆలస్యమైనా నోఎంట్రీ

కేయూ క్యాంపస్: బీఈడీ కళాశాలల్లో ఈ విద్యాసంవత్సరం ప్రవేశాలకు నిర్వహించనున్న టీజీ ఎడ్‌సెట్ (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ఆన్‌లైన్)ను ఈనెల 12న నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు టీజీ ఎడ్‌సెట్ కన్వీనర్, కాకతీయ యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగం అధిపతి బి.వెంకట్రాంరెడ్డి ఆదివారం తెలిపారు. మొత్తం 35,600 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఇందులో మహిళలు 29,441 మంది, పురుషులు 6,155 మంది, నలుగురు ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. వీరి కోసం 59 పరీక్ష కేంద్రాలు ఏర్పాటుచేశారు. 16 జోనల్ టెస్టు సెంటర్లు ఉన్నాయి. 86 మంది అబ్జర్వర్లు, ఫ్లయింగ్ స్పెషల్ అబ్జర్వర్ల రెండు బృందాలను నియమించారు. ఉదయం 10 గంటల నుంచి 12 వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెండో సెషన్ నిర్వహిస్తారు. ఉదయం సెషన్‌కు ఉదయం 8:30 నుంచి పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారు. 10 గంటల తర్వాత ఒక నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించరు. రెండో సెషన్‌కు మధ్యాహ్నం 12:30 గంటల నుంచి పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారు. రెండు గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించరు. అభ్యర్థులు హాల్‌టికెట్, బ్లూ లేదా బ్లాక్ పాయింట్ పెన్, ఐడీ ప్రూఫ్ తీసుకొని రావాలని వెంకట్రాంరెడ్డి సూచించారు.

ప్రభాత వెలుగు
సోమవారం | హైదరాబాద్
11.05.2026
www.v6velugu.com

## ఈ నెల 18న టీజీ లాసెట్

### పెనాల్టీతో మే 15 వరకు దరఖాస్తుకు చాన్స్

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో లా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టీజీ లాసెట్, పీజీఎల్ సెట్-2026 పరీక్షను ఈనెల 18న మూడు సెషన్లలో నిర్వహించనున్నట్లు కన్వీనర్ ప్రొఫెసర్ బి.విజయలక్ష్మి తెలిపారు. ఇప్పటివరకు 66,620 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని వెల్లడించారు. మూడేండ్ల ఎల్ఎల్బీ కోర్సు కోసం రెండు సెషన్లలో, ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సు, పీజీ కోర్సులకు కలిపి మూడో సెషన్‌లో పరీక్ష నిర్వహించనున్నట్లు వివరించారు. అభ్యర్థులు తమ హాల్‌టికెట్లను మే 12 నుంచి వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. ఇంకా దరఖాస్తు చేసుకోని వారికి ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. రూ.4 వేల ఫైన్‌తో మే 13 వరకు, రూ.10 వేల పెనాల్టీతో మే 15 వరకు ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవచ్చని తెలిపారు. కాగా, మూడేండ్ల కోర్సుకు 47,400 మంది, ఐదేండ్ల కోర్సుకు 14,020 మంది, పీజీ కోర్సులకు 5,200 మంది దరఖాస్తు చేసుకున్నట్లు వివరించారు.

## ఎప్‌సెట్‌కు 93 శాతం మంది హాజరు

**హైదరాబాద్, వెలుగు:** తెలంగాణలో నిర్వహిస్తున్న టీజీ ఈఏపీసెట్ 2026 ఇంజినీరింగ్ స్ట్రీమ్ పరీక్షలు రెండో రోజు ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిశాయి. ఈ పరీక్షలకు విద్యార్థుల నుంచి భారీ స్పందన లభించింది. రెండు సెషన్లలో కలిపి సగటున 93 శాతానికి పైగా అభ్యర్థులు హాజరయ్యారని కన్వీనర్ ప్రొఫెసర్ కె. విజయకుమార్ రెడ్డి వెల్లడించారు. ఉదయం సెషన్‌లో 35,092 మంది విద్యార్థులకు గానూ 32,673 మంది (93.11%) పరీక్ష రాయగా, మధ్యాహ్నం సెషన్‌లో 35,518 మందికి గానూ 33,225 మంది (93.54%) హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా జోన్ల వారీగా చూస్తే నిజామాబాద్, సిద్దిపేట, నల్గొండ ప్రాంతాల్లో అత్యధికంగా 98 శాతం హాజరు నమోదు కాగా, ఆదిలాబాద్ జోన్‌లో అత్యల్పంగా 88 శాతం నమోదైందని చెప్పారు. పరీక్షల నిర్వహణ తీరును ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి మహబూబ్‌నగర్‌లోని ఒక కేంద్రాన్ని సందర్శించి స్వయంగా పరిశీలించారు. జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ వీసీ కిషన్ కుమార్ రెడ్డి, కన్వీనర్ విజయకుమార్ రెడ్డి ఇతర అధికారులతో కలిసి ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద బయోమెట్రిక్ విధానంలో అభ్యర్థుల వివరాలను సేకరించడంతో పాటు, నిఘాను కట్టుదిట్టం చేసి పరీక్షలను విజయవంతంగా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

## రేపే టీజీ ఎడ్‌సెట్

కేయూ క్యాంపస్, వెలుగు: కాకతీయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టీజీ ఎడ్‌సెట్-2026 మంగళవారం జరగనుంది. ఉదయం10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఒక సెషన్, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెండో సెషన్‌గా ఈ పరీక్షను నిర్వహించనున్నారు. ఈ ఎగ్జామ్‌కు అధికారులు నిమిషం నిబంధన అమలు చేస్తున్నారు. అభ్యర్థులు ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా ఎగ్జామ్ హాలులోకి అనుమతించబోమని అధికారులు స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా 35,600 మంది అభ్యర్థులు టీజీ ఎడ్‌సెట్‌కు రిజిస్టర్ చేసుకోగా.. అందులో 29,441 మంది అమ్మాయిలు, 6,155 మంది అబ్బాయిలు, నలుగురు ట్రాన్స్ జెండర్లు ఉన్నారు. ఆన్‌లైన్‌లో టెస్ట్ నిర్వహించనుండగా రాష్ట్రవ్యాప్తంగా 16 జోనల్ టెస్ట్ సెంటర్లతో పాటు 59 సెంటర్లు ఏర్పాటు చేశారు.

ప్రభాత వెలుగు
సోమవారం | హైదరాబాద్
11.05.2026
www.v6velugu.com

# పాత పద్ధతిలోనే ఇంటర్ అడ్మిషన్లు

## స్కూల్ ఎడ్యుకేషన్‌లో విలీనం ప్రస్తుతానికి వాయిదా

### హడావుడిగా చేస్తే విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుంది

### అసెంబ్లీలో చర్చించాకే విలీనంపై తుది నిర్ణయం

### అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ అడ్మిషన్లపై నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. ఈ విద్యాసంవత్సరం (2026-27) యథావిధిగా పాత పద్ధతిలోనే ఇంటర్ అడ్మిషన్లు చేపట్టాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇంటర్మీడియెట్‌ను స్కూల్ ఎడ్యుకేషన్‌లో విలీనం చేసే ప్రక్రియను ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. అడ్మిషన్లకు సమయం తక్కువగా ఉండటం, విలీన ప్రక్రియలో అనేక టెక్నికల్ ఇష్యూస్ ఎదురవుతుండటంతో విద్యార్థులు నష్టపోకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, సీఎం సెక్రటరీ అజిత్ రెడ్డి, విద్యా శాఖ సెక్రటరీ యోగితా రాణా తదితరులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఇంటర్ అడ్మిషన్లు, విలీనంపై చర్చించారు. విలీనానికి సంబంధించి ఎదురయ్యే సాంకేతిక, పరిపాలనా పరమైన సమస్యలపై డిస్కషన్ చేశారు. హడావుడిగా నిర్ణయం తీసుకుంటే విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందని భావించిన సీఎం.. ఈ ఏడాది పాత పద్ధతిలోనే ప్రవేశాలు నిర్వహించాలని ఆదేశించారు.

మిగతా 3లో

# నేటి నుంచే విద్యావారోత్సవాలు

## ఎల్బీ స్టేడియంలో ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, వెలుగు:** సర్కారు బడులను బలోపేతం చేసి, విద్యా ప్రమాణాలను మెరుగుపర్చడమే లక్ష్యంగా విద్యాశాఖ విద్యావారోత్సవాలకు శ్రీకారం చుట్టింది. 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా నిర్వహిస్తున్న ఈ వారోత్సవాలను సోమవారం సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈనెల 17 వరకు వారం రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాలు కొనసాగనున్నాయి. ప్రభుత్వ బడుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, మౌలిక సదుపాయాల కల్పనపై అవగాహన కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశమని స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ తెలిపారు. మే 11 నుంచి 17 వరకు జరిగే ఈ వారోత్సవాల్లో విద్యార్థులు, టీచర్లు, పేరెంట్స్, నాయకులను భాగస్వామ్యం చేయనున్నట్లు వెల్లడించారు.

# పాత పద్ధతిలోనే ఇంటర్ అడ్మిషన్లు

(మొదటి పేజీ తరువాయి)

సీబీఎస్ఈ తరహాలోనే రాష్ట్రంలో కూడా 11, 12 తరగతులను స్కూల్ ఎడ్యుకేషన్‌లో భాగంగానే నిర్వహించాలని గతంలో ప్రభుత్వానికి తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సూచించింది. పదో తరగతి తర్వాత ఇంటర్ కాలేజీలు విడిగా ఉండటంతో.. సర్కారు స్కూళ్లలో చదివే మెజారిటీ విద్యార్థులు పైచదువులకు వెళ్లడం లేదని, దీంతో డ్రాపౌట్స్ పెరుగుతున్నాయని కమిషన్ పేర్కొంది. మెజారిటీ రాష్ట్రాల్లో కూడా ఇదే విధానం అమలులో ఉండటంతో, మన దగ్గర మార్పులు చేయాలని సీఎం భావించారు. అయితే, ఇటీవల అడ్మిషన్లను నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటన చేయడంతో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన మొదలైంది. ఈ నేపథ్యంలో అధికారులతో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి.. ఇంటర్ విలీనంపై ఇప్పుడే తొందర పడొద్దని, స్టేక్ హోల్డర్స్ అందరితో మాట్లాడాలని సూచించారు. తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీపై నియమించిన కమిటీ అధ్యయనం చేసి దీనిపై నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. విద్యా విధానంపై వేసిన కమిటీ నివేదిక ఇచ్చాక, దానిపై అసెంబ్లీలో సమగ్రంగా చర్చించాలని, ఆ తర్వాతే విలీనంపై తుది నిర్ణయం తీసుకుందామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



**సీఎం నిర్ణయంపై ఇంటర్ జేఏసీ హర్షం..**

ఇంటర్ అడ్మిషన్లను ఈ ఏడాది యథావిధిగా కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయంపై ఇంటర్ విద్యా జేఏసీ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు జేఏసీ చైర్మన్ పి.మధుసూదన్ రెడ్డి, ఇంటర్ బోర్డు ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జగదీశ్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, జేఏసీ నేతలు కళింగ కృష్ణకుమార్, బలరాం జాదవ్, కనకచంద్రం తదితరులు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంటర్ విద్యా వ్యవస్థ రద్దు, పాఠశాల విద్యలో విలీనం వంటి అంశాలపై తొందరపడకుండా, స్టేక్ హోల్డర్స్ అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని సీఎం భరోసా ఇవ్వడాన్ని స్వాగతించారు. వివిధ రాష్ట్రాల్లోని విద్యావిధానాలు, మన ఇంటర్ విద్యా విధానం గొప్పతనాన్ని జేఏసీ ప్రతినిధులు ప్రభుత్వానికి వివరించగా, సానుకూలంగా స్పందించిన సీఎం.. వ్యవస్థ ఉన్నతికి అండగా ఉంటానని హామీ ఇచ్చారని పి.మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ విషయంలో సహకరించిన కె.కేశవరావు, వేం నరేందర్ రెడ్డికి కూడా ధన్యవాదాలు తెలిపారు.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, సోమవారం 11 మే 2026

## రేపు ఎడ్‌సెట్

### దరఖాస్తుల్లో 82% మహిళలే

హైదరాబాద్, మే 10 (నమస్తే తెలంగాణ): రెండేండ్ల బీఈడీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించేందుకు ఎడ్‌సెట్-2026ను మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెండో సెషన్ పరీక్షలు జరుగనున్నాయి. పరీక్షల నిర్వహణ కోసం 59 సెంటర్లు ఏర్పాటుచేసినట్టు, నిమిషం ఆలస్యమైనా ఎట్టి పరిస్థితుల్లో పరీక్షలకు అనుమతించబోమని ఎడ్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బీ వెంకట్రామ్‌రెడ్డి తెలిపారు. ఈ ఏడాది ఎడ్‌సెట్‌కు అత్యధికంగా మహిళలే దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. ఏకంగా 82శాతం మహిళలు ఎడ్‌సెట్‌కు పోటీపడుతున్నారు. మొత్తం 35,600 మంది దరఖాస్తు చేయగా, ఇందులో 29,441 మంది మహిళలే ఉన్నారు. ఇక పురుషులు 6,155 మంది, ట్రాన్స్‌జెండర్లు నలుగురు ఎడ్‌సెట్ రాయనున్నారు.

## కఠినంగా ఎప్‌సెట్ గణితం ప్రశ్నలు!

### సమయం సరిపోలేదన్న విద్యార్థులు

హైదరాబాద్, మే 10 (నమస్తే తెలంగాణ) : ఎప్‌సెట్ ఇంజినీరింగ్ పరీక్షలు కొనసాగుతున్నాయి. రెండోరోజు ఆదివారం జరిగిన పరీక్షల్లో అడిగిన కొన్ని ప్రశ్నలు విద్యార్థులను ఇబ్బందిపెట్టాయి. ముఖ్యంగా గణితం ప్రశ్నలు జేఈఈ స్థాయిలో ఉన్నట్టు విద్యార్థులు తెలిపారు. ప్రశ్నలు సుదీర్ఘంగా ఉండటంతో సమయం సరిపోలేదని పేర్కొన్నారు. ఫిజిక్స్ సైతం కాస్త కఠినంగానే ఉన్నట్టు కొందరు విద్యార్థులు చెప్పారు. కెమిస్ట్రీ మధ్యంగా ఉన్నట్టు, ఎలక్ట్రో కెమిస్ట్రీ, కెమికల్ కైనటిక్స్ పాఠ్యాంశాల నుంచి అధిక ప్రశ్నలిచ్చినట్టు వెల్లడించారు. గణితం ప్రశ్నలు కాస్త కఠినంగా ఇవ్వగా, కెమిస్ట్రీ సులభంగా ఉన్నట్టు శ్రీచైతన్య ఐఐటీ ఆలిండియా కో ఆర్డినేటర్ ఉమాశంకర్ విశ్లేషించారు.

**93 శాతం హాజరు..**

ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగం పరీక్షలకు ఆదివారం 93 శాతం విద్యార్థులు హాజరైనట్టు ఎప్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఉదయం సెషన్‌లో 35,092 మంది విద్యార్థులకు 32,673 (93.11శాతం), మధ్యాహ్నం సెషన్‌లో 35,518 మందికి 33,225 (93.54 శాతం) విద్యార్థులు హాజరైనట్టు వెల్లడించారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి, జేఎన్టీయూ వీసీ ప్రొఫెసర్ టీకేకే రెడ్డి పరీక్షల నిర్వహణను పర్యవేక్షించారు.

## లాసెట్‌కు భారీగా దరఖాస్తులు

హైదరాబాద్, మే 10 (నమస్తే తెలంగాణ): లా కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే టీజీ లాసెట్‌కు రికార్డుస్థాయిలో దరఖాస్తులు వచ్చాయి. ఈ ఏడాది ఏకంగా 66,620 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు దరఖాస్తు చేసుకున్నారు. మూడేండ్ల లా కోర్సుకు 47,400, ఐదేండ్ల లా కోర్సుకు 14,020, ఎల్‌ఎల్‌ఎం కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే పీజీ లాసెట్‌కు 5,200 చొప్పున దరఖాస్తు చేసుకున్నారు. నిరుడు లాసెట్‌కు 57,700 దరఖాస్తులు రాగా, ఈ ఏడాది 9వేల మంది అధికంగా దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 12 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని లాసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బీ విజయలక్ష్మి తెలిపారు. ఈ నెల 13వరకు రూ.4వేలు, 15వరకు రూ.10వేల ఆలస్య రుసుముతో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## నేటితో ఇంటర్ ఫీజు గడువు ముగింపు

హైదరాబాద్, మే 10 (నమస్తే తెలంగాణ): ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫీజు చెల్లింపునకు ఇంటర్‌బోర్డు మరో అవకాశమిచ్చింది. రూ.7వేల ఆలస్య రుసుముతో సోమవారం వరకు ఫీజు చెల్లించే చాన్స్ ఇచ్చింది. ఇప్పటి వరకు ఫీజు చెల్లించని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇంటర్‌బోర్డు కార్యదర్శి అభిలాష అభినవ్ తెలిపారు.

# నేటి నుంచి విద్యా వారోత్సవాలు

హైదరాబాద్, మే 10 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం నుంచి ఈ నెల 17 వరకు విద్యా వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ వారోత్సవాలు ప్రభుత్వ టీచర్లకు తలనొప్పులు తెచ్చిపెట్టాయి. సోమవారం ఎల్బీ స్టేడియంలో నిర్వహించే సభకు విద్యార్థులను సమీకరించడం ఉపాధ్యాయులకు సమస్యగా మారింది. ఈ సభకు 20 వేల మంది విద్యార్థులను సమీకరించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల నుంచి విద్యార్థులను తరలించాలని సూచించింది. ఒక్కో జిల్లా నుంచి 4వేలకు తగ్గకుండా చూడాలని తెలిపింది.

- **20వేల మంది విద్యార్థుల సమీకరణకు విద్యాశాఖ ఆదేశం**
- **వేసవితో విద్యార్థులను తరలించేందుకు టీచర్ల తిప్పలు**
- **ఎండాకాలంలో వారోత్సవాలేంటి అని తల్లిదండ్రుల విస్మయం**

రాష్ట్రంలో విద్యాసంవత్సరం ముగియగా బడులు, కాలేజీలకు వేసవి సెలవులు వచ్చాయి. ఈ సెలవుల్లోనే విద్యాశాఖ వారోత్సవాలను తలపెట్టింది. సెలవులు కావడంతో విద్యార్థులను తరలించేది ఎలా? అని టీచర్లు తలలు పట్టుకున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులను తరలించాలని అధికారులు బలవంతం చేస్తున్నారని, జూమ్ మీటింగ్‌లు పెట్టి ఒత్తిడి తెస్తున్నారని టీచర్లు వాపోతున్నారు. ఎండలు తీవ్రంగా ఉండగా, వారోత్సవాలు ఏంటి? అని తల్లిదండ్రులు విస్మయం వ్యక్తంచేస్తున్నారు.

**ఇదీ పరిస్థితి..**

- సభకు ఆహ్వానించేందుకు ఓ హెచ్‌ఎం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులకు ఫోన్ చేస్తే ఎండలో ఏం మీటింగ్. పనికిపోతే రూ.250 వస్తాయి. మేం రాం అని తెగేసి చెప్పారట.
- సభకు రావాలని కొందరు విద్యార్థులను సంప్రదిస్తే మేం బంధువుల ఇండ్లకు, ఫంక్షన్లకు పోయామని, రాలేమని చెప్పారట.
- వికారాబాద్ జిల్లాలో మండలానికి రెండు బస్సులు ఏర్పాటు చేస్తున్నారట. పరిస్థితి చూస్తుంటే ఒక్క బస్సు కూడా నిండేట్టు లేదని టీచర్లు చెప్తున్నారు.
- సోమవారం నుంచే జన గణన ఎన్యుమరేషన్ ప్రారంభం కానున్నది. టీచర్లంతా ఈ విధుల్లోనే ఉండనున్నారు. జన గణనకు ప్రాధాన్యమివ్వాలా లేక వారోత్సవాలు నిర్వహించాలా? అని టీచర్లు ప్రశ్నిస్తున్నారు.
- కొందరు విద్యార్థులకు సన్మానం ఉంటుందని చెప్తే, ఎవరికో సన్మానం చేస్తే మేమెందుకొస్తామంటూ పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు అభిప్రాయపడ్డట్టు ఓ టీచర్ తెలిపాడు.

ఆదివారం | హైదరాబాద్
10.05.2026
www.v6velugu.com

ప్రభాత
వెలుగు

# రేపటి నుంచి విద్యా వారోత్సవాలు

- జిల్లా కలెక్టర్లతో సీఎస్ రామకృష్ణారావు వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన '99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఈ నెల 11వ తేదీ నుంచి నిర్వహించనున్న విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని సీఎస్ కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన విద్యా వారోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. ఈ నెల 11న ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించనున్న విద్యావారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి అన్ని జిల్లాల నుంచి విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరయ్యేలా కలెక్టర్లు చొరవ తీసుకోవాలన్నారు. వారోత్సవాల్లో భాగంగా చేపట్టబోయే రోజువారీ కార్యక్రమాల వివరాలు, విద్యాశాఖ రూపొందించిన యాక్షన్ ప్లాన్‌ను ఉన్నతాధికారులు కలెక్టర్లకు వివరించారు. అందులో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న 'ఫార్మర్ రిజిస్ట్రీ' ప్రక్రియ పురోగతి, ధాన్యం కొనుగోలు ప్రక్రియ, ప్రస్తుత పరిస్థితి, స్వీయ జన గణనకు సంబంధించిన అంశాలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సీఎస్ జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, కళాశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎప్‌సెట్

- ఇంజనీరింగ్ పరీక్షకు తొలిరోజు 64,390 మంది హాజరు
- కఠినంగా గణితం.. ఆధార్ లేని విద్యార్థులకు తప్పని అవస్థలు


హైదరాబాద్ స్టాన్లీ కాలేజీలో పరీక్షకు హాజరైన విద్యార్థినులు

హైదరాబాద్ సిటీ, మే9 (ఆంధ్రజ్యోతి): ఎప్‌సెట్ ఇంజనీరింగ్ విభాగం పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు మొత్తం 125 పరీక్ష కేంద్రాల్లో రెండు సెషన్లలో (ఉదయం/మధ్యాహ్నం) పరీక్షలు జరగ్గా, రిజిస్ట్రేషన్ చేసుకున్న 69,631మందికి గాను 64,930 మంది (93.24శాతం) అభ్యర్థులు హాజరయ్యారు. 4,701 మంది గైర్హాజరయ్యారు. అత్యధికంగా భద్రాద్రి కొత్తగూడెం జోన్‌లో 98.9శాతం, అత్యల్పంగా హైదరాబాద్-1, సత్తుపల్లి జోన్లలో 88శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. వరంగల్ జోన్‌లో 96.4 శాతం, సిద్దిపేటలో 98.7, సంగారెడ్డిలో 94.8, నల్గొండ 98.20, ఖమ్మం 96.20, కోదాడ 91, మహబూబ్‌నగర్ 94.7, ఆదిలాబాద్ జోన్‌లో 89శాతం మంది అభ్యర్థులు హాజరైనట్లు అధికారులు వెల్లడించారు.

## ఆధార్ లేదని అరగంట ఆపేశారు!

అభ్యర్థుల్లో కొందరు ఆధార్ కార్డు తెచ్చుకోకపోవడంతో సిబ్బంది పరీక్ష కేంద్రంలోకి అనుమతించలేదు. అప్పటికప్పుడు వారు ఫోన్లు చేసి ఇంటి నుంచి ఆధార్ కార్డులు తెప్పించుకున్నారు. అప్పటివరకు అరగంట పైగా పరీక్షాకేంద్రం బయటే వేచి ఉండాల్సి వచ్చింది. నిబంధనల ప్రకారం అభ్యర్థులు హాల్‌టికెట్‌తో పాటు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు తెచ్చుకోవాలని అధికారులు సూచించారు. అయితే హాల్ టికెట్‌పై అభ్యర్థి ఫొటో, పేరు, చిరునామా, పుట్టిన తేదీ తదితర వివరాలు స్పష్టంగా ఉన్నా మరో గుర్తింపు కార్డు తెచ్చుకోవాలన్న నిబంధనను పలువురు ఆక్షేపిస్తున్నారు.

## చుక్కలు చూపిన లెక్కలు!

ఎప్‌సెట్ ఇంజనీరింగ్ అభ్యర్థులకు గణితం ప్రశ్నలు చుక్కలు చూపించాయి. నిన్నటి మొన్నటివరకు జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్ పరీక్షలకు తయారైన అభ్యర్థులు సైతం ఎప్‌సెట్ ప్రశ్నపత్రం చూసి కంగుతిన్నారు. ప్రశ్నలు జేఈఈ కంటే కఠినంగా ఉండడంతో సమయం సరిపోలేదని వాపోయారు. జేఈఈ మెయిన్స్‌లో 75 ప్రశ్నలు ఇస్తుండగా, ఎప్‌సెట్‌లో 160 ఇవ్వడం సమంజసంగా లేదంటున్నారు. వీటికి కేవలం 150 నిమిషాలే సమయం ఇవ్వడంతో ఒక్కో ప్రశ్నకు నిమిషం కంటే తక్కువ సమయంలోనే జవాబు కనుక్కోవాల్సి వస్తోందని తెలిపారు. ఫిజిక్స్ ప్రశ్నలు ఓ మోస్తరు కఠినంగా, కెమిస్ట్రీ ప్రశ్నలు సులువుగా ఉన్నట్లు పలువురు చెప్పారు. దీనిపై శ్రీచైతన్య కళాశాల డీన్ తిరుమలేశ్వర్ రెడ్డి స్పందిస్తూ ఎప్‌సెట్‌లో కూడా ప్రశ్నలను 75కు కుదించాలని సూచించారు.

### నిమిషం ఆలస్యమైందని..

కీసర: కీసరలోని అయాన్ డిజిటల్ ఎప్‌సెట్ పరీక్ష కేంద్రం వద్ద ఒక నిమిషం ఆలస్యం కావడంతో ఇద్దరు విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించలేదు. వారితో పాటు తల్లిదండ్రులు గేటు వద్ద సిబ్బందిని ఎంత ప్రాధేయపడినా ఫలితం లేకుండా పోయిం ది. దాంతో ఆ ఇద్దరు విద్యార్థులు గేటు దూకి పరీక్ష కేంద్రంలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.దాంతో ఆ విద్యార్థులు చేసేది లేక వెళ్లిపోయారు.

మన తెలంగాణ
ఆదివారం 10, మే 2026

# ఈసారి పాత పద్ధతిలోనే మేనేజ్‌మెంట్ కోటా భర్తీ

- పారదర్శకంగా సీట్ల భర్తీకి ప్రభుత్వానికి ఉన్నత విద్యామండలి ప్రతిపాదనలు
- ఇప్పటికీ వెలువడని ప్రభుత్వ నిర్ణయం
- ఈసారి పాత పద్ధతిలోనే సీట్లు భర్తీ చేసే అవకాశం

**మన తెలంగాణ/హైదరాబాద్ :** రాష్ట్రంలో ఇంజనీరింగ్ మేనేజ్‌మెంట్ కోటా(బి కేటగిరీ)లో కోటా సీట్ల భర్తీకి ఆన్‌లైన్ విధానంలో లేనట్లుగానే తెలుస్తోంది. ఇంజనీరింగ్‌లో మేనేజ్‌మెంట్ కోటా సీట్ల భర్తీకి ఈసారి ఆన్‌లైన్ విధానం అమలులోకి తీసుకురావాలని భావించినప్పటికీ ఇప్పటివరకు విద్యాశాఖ నుంచి ఎలాంటి అధికారిక ఉత్తర్వులు వెలువడ లేదు. ఏటా బీ కేటగిరీ సీట్ల భర్తీ విషయంలో అనేక ఫిర్యాదు అందుతున్న నేపథ్యంలో దీనికి ఉన్నత విద్యామండలి శాశ్వత విధానాన్ని రూపొందించింది. ఈ మేరకు యాజమాన్య కోటా సీట్లను ఆన్‌లైన్‌లో విధానంలో భర్తీకి సంబంధించిన విధివిధానాల ప్రతిపాదనలు రూపొందించి ఉన్నత విద్యామండలి ప్రభుత్వానికి అందజేసింది. ఆ ప్రతిపాదలు ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. ఈ ఏడాది ఇప్పటికే ఎప్‌సెట్ పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో ఈసారి కూడా పాత విధానంలోనే ఇంజనీరింగ్ యాజమాన్య కోటా సీట్లు భర్తీ చేసే అవకాశం కనిపిస్తోంది. ఎంబిబిఎస్ తరహాలో ఎ,బి,సి కేటగిరీలుగా విభజించి, ప్రభుత్వమే ఫీజు నిర్ణయించి అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టే అంశాన్ని ఉన్నత విద్యామండలి ప్రతిపాదనల్లో పొందుపరిచినట్లు తెలిసింది. దేశవ్యాప్తంగా ఎంబిబిఎస్‌లో బి, సి కేటగిరీ సీట్లకు ఫీజును నిర్ణయించి కౌన్సెలింగ్ ద్వారానే భర్తీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇంజనీరింగ్ బి కేటగిరీ సీట్ల కూడా ఎంబిబిఎస్ తరహాలోనే భర్తీ చేయాలని ప్రతిపాదించింది.

## 30 శాతం సీట్ల భర్తీలో నిబంధనలు బేఖాతరు

రాష్ట్రంలోని అన్ని ఇంజనీరింగ్ కళాశాలల్లో 70 శాతం కన్వీనర్ కోటా ఇంజనీరింగ్ సీట్లను మెరిట్, రిజర్వేషన్ ఆధారంగా కౌన్సెలింగ్ విధానంలో ప్రభుత్వం భర్తీ చేస్తుండగా, మిగిలిన 30 శాతం సీట్లలో 15 శాతం బి కేటగిరీ కింద భర్తీ చేస్తున్నారు. అందులో 15 శాతం సీట్లను ఎన్‌ఆర్‌ఐ కోటా కింద నింపుతున్నారు. నిబంధనల ప్రకారం ఈ విభాగం సీట్లను జెఇఇ మెయిన్ లేదా ఎప్‌సెట్ ర్యాంకు లేదా ఇంటర్ మార్కుల మెరిట్ ఆధారంగా భర్తీ చేయాల్సి ఉంటుంది. వాటికి కూడా ప్రభుత్వం నిర్దేశించిన కన్వీనర్ కోటా ఫీజును మాత్రమే వసూలు చేయాలి. కానీ అందుకు భిన్నంగా మెరిట్‌ను పట్టించుకోకుండా, ఎక్కువ చెల్లించేందుకు ఎవరు ముందుకొస్తే వారికే యాజమాన్యాలు అమ్ముకుంటున్నట్టుగా ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళనను యాజమాన్యాలు, కన్సల్టెన్సీలు సొమ్ము చేసుకుంటున్నాయి. తాము మాట్లాడుకున్న ఫీజు వివరాలు బయటకి చెబితే సీటు పోతుందేమో అని తల్లిదండ్రులు కూడా మేనేజ్‌మెంట్ కోటా ఫీజు విషయాల గురించి ఎవరితో మాట్లాడటం లేదు. వారికి పరిచయం ఉన్న కన్సల్టెన్సీలు, యాజమాన్యాలతో నేరుగా బేరసారాలు జరిపి సీటు ఖరారు చేసుకుంటున్నట్లు సమాచారం. కొన్ని కాలేజీ యాజమాన్యాలైతే కన్సల్టెన్సీలతో ఒప్పందం కుదుర్చుకుని, కమీషన్ ప్రాతిపదికన సీట్లు అమ్ముకుంటున్నట్లు తెలిసింది.

## ఏటా రూ.కోట్ల రూపాయల వసూళ్ల దందా

రాష్ట్రంలో 1.10 లక్షల ఇంజనీరింగ్ సీట్లు ఉండగా, అందులో 20 వేలకుపైగా సీట్లు మేనేజ్‌మెంట్ కోటా కింద భర్తీ అవుతున్నాయి. ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంజనీరింగ్, దాని అనుబంధ కోర్సులకు భారీగా డిమాండ్ ఉంటుంది. ఈ బ్రాంచీల్లో ఒక్కో సీటును రూ.8 లక్షల నుంచి రూ.16 లక్షల వరకు అమ్ముకుంటున్నట్టుగా ప్రభుత్వ వర్గాలు వద్ద సమాచారం ఉన్నట్లు తెలిసింది. ఎన్‌ఆర్‌ఐ కోటా సీటుకు గరిష్ఠంగా ఏడాదికి 5 వేల డాలర్లు వసూలు చేసుకునే వెసులుబాటు ఉండగా అంతకు రెట్టింపు తీసుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. సగటున ఒక్కో సీటు రూ.5 లక్షలకు అమ్ముకున్నా యాజమాన్యాలు కోట్లలో దండుకుంటున్నాయని అంచనా. మరోవైపు సీట్ల అమ్మకం వ్యవహారంపై విద్యార్థి, ప్రజా సంఘాలు ఏటా ఉన్నత విద్యామండలి అధికారులకు ఫిర్యాదులు చేయడంతోపాటు ఉన్నత విద్యామండలి కార్యాలయం వద్ద ఆందోళనలు నిర్వహిస్తూ వస్తున్నాయి. కొన్నిసార్లు పోలీసు బందోబస్తు కూడా నిర్వహించాల్సిన పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. తమకు తక్కువ మొత్తానికి సీట్లు ఇప్పించాలంటూ ప్రజాప్రతినిధులు తమపై ఒత్తిడి తెస్తున్నారని, ఆఫీసుల్లో తిష్ట వేస్తున్నారని ఉన్నతాధికారులే చెబుతున్నారు. దీనిని అరికట్టేందుకు పారదర్శకంగా ఆన్‌లైన్ విధానంలో ఇంజనీరింగ్ బి కేటగిరీ సీట్లు భర్తీ చేసుకునే విధానం అందుబాటులోకి తీసుకురావాలని ఉన్నత విద్యామండలి ప్రతిపాదించినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

# ఎప్‌సెట్ ఇంజనీరింగ్ పరీక్షలు ప్రారంభం

### తొలిరోజు 93 శాతం హాజరు



**మనతెలంగాణ/హైదరాబాద్ :** రాష్ట్రంలో ఇఎపిసెట్ ఇంజనీరింగ్ ఆన్‌లైన్ పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. రెండు సెషన్లలో పరీక్షలు జరుగగా, ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు ఒక సెషన్, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 వరకు మరో సెషన్ నిర్వహించారు. మొదటి సెషన్‌కు 34,823 మంది విద్యార్థులకు గాను 32,540 మంది(93.44 శాతం) హాజరు కాగా, రెండో సెషన్‌కు 34,808 మందికిగాను 32,309 మంది విద్యార్థులు(93.05 శాతం) హాజరయ్యారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి, కార్యదర్శి శ్రీరాం వెంకటేష్ పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి తనిఖీ చేశారు. ఆయా కేంద్రాలలో వసతులను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు.

# విద్యావారోత్సవాల్లో శంకుస్థాపనలు.. ప్రారంభోత్సవాలు

- రాష్ట్రవ్యాప్తంగా వర్సిటీల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం
- తొలిరోజు భారీగా కార్యక్రమాలు
- ఇంటర్న్‌షిప్, ప్రాంగణ నియామకాలకు పరిశ్రమలతో ఎంఓయూలు
- క్యూర్ పరిధిలో రూ.వేయికోట్ల విలువైన ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు శంకుస్థాపన
- 11న ముఖ్యమంత్రితో సభ నిర్వహణకు సన్నాహాలు

ఈనాడు, హైదరాబాద్: ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈనెల 11 నుంచి 17వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న విద్యా వారోత్సవాల్లో భాగంగా విశ్వవిద్యాలయాలు, విద్యాశాఖ ఆధ్వర్యంలో పెద్దఎత్తున అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేపట్టనున్నారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యాయి. విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, ప్రాంగణ నియామకాలు కల్పించడం, కొత్త కోర్సులు రూపొందించడం, పరిశోధనలు చేపట్టడానికి పదుల సంఖ్యలో పరిశ్రమలు, వివిధ సంస్థలతో విశ్వవిద్యాలయాలు అవగాహన ఒప్పందం కుదుర్చుకోనున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఈనెల 11వ తేదీన ఎల్బీ స్టేడియంలో భారీ కార్యక్రమం నిర్వహించేందుకు పాఠశాల విద్యాశాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఆ సభలో పదో తరగతి, ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించిన ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులకు బహుమతులు అందించనున్నారు. ఆ రోజు క్యూర్ పరిధిలో(ఓఆర్ఆర్ లోపల) ప్రీప్రైమరీ నుంచి




ఇంటర్ వరకు విద్య అందించేలా రూ.వేయి కోట్ల విలువైన 28 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలతో పాటు ఇతర పాఠశాలల్లో 501 తరగతి గదుల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేయనున్నారు. వారంపాటు ప్రతిరోజూ కార్యక్రమాలు నిర్వహించేలా వర్సిటీలు, కళాశాలలు, పాఠశాలలు ప్రణాళికలు రూపొందించుకున్నాయి.

## వర్సిటీల్లో ప్రారంభోత్సవాలివీ..

**జేఎన్‌టీయూహెచ్:** సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ల్యాబ్, టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్ సెంటర్; **కాకతీయ వర్సిటీ:** ఎగ్జామినేషన్ బ్రాంచ్ డిజిటలైజేషన్, సెంటర్ ఫర్ డ్రగ్ రీసెర్చ్ ల్యాబొరేటరీ; **అంబేడ్కర్ వర్సిటీ:** యూనివర్సిటీ క్రీడా మైదానం, వర్సిటీ పార్క్, ఆచార్య జి.రామిరెడ్డి విగ్రహం; **శాతవాహన వర్సిటీ:** ఆడిటోరియం, బాసర ఆర్‌జీయూకేటీ: డిజిటల్ రికార్డింగ్ రూమ్స్; **కొత్తగూడెం ఎర్త్‌సైన్స్ వర్సిటీ:** ఆడిటోరియం; **మహాత్మాగాంధీ వర్సిటీ:** ఇంజినీరింగ్ ల్యాబ్

## విశ్వవిద్యాలయాల్లో శంకుస్థాపనలివీ..

**కాకతీయ వర్సిటీ:** 500 పడకల బాలుర హాస్టల్, ప్రహరీ, సెంటర్ ఫర్ టీచింగ్ అండ్ రీసెర్చ్ ఇన్ లైఫ్ సైన్సెస్ అండ్ అలైడ్ సైన్సెస్; **తెలుగు వర్సిటీ:** పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ భవనం, లైబ్రరీ భవనం, ఆడియో విజువల్ స్టూడియో; **తెలంగాణ వర్సిటీ:** సెంట్రల్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఫెసిలిటీ సెంటర్, ఇంజినీరింగ్ కళాశాలపై కొత్త భవనం, వర్సిటీ రోడ్ల వెంట ఫుట్‌పాత్‌ల నిర్మాణం

## ఎంఓయూలివీ..

**ఓయూ:** ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, యుబోన్ రచథాని వర్సిటీ(థాయ్‌లాండ్), ఎస్‌బీఐ, షిజయ్ ప్రాజెక్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తదితర ఆరు ఎంఓయూలు; **జేఎన్‌టీయూహెచ్:** బీహెచ్ఈఎల్, అరబిందో ఫార్మా; **పాలమూరు వర్సిటీ:** ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా(ఐసీఎస్ఐ), నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌సీఆర్ఐ), టెలికమ్యూనికేషన్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్, యశోద ఫౌండేషన్ తదితర ఏడు సంస్థలు; **శాతవాహన వర్సిటీ:** తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ(టీఎస్‌కాస్ట్), ఎన్ఐటీ వరంగల్, అకాడమీ ఆఫ్ ఎంబెడెడ్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్; **ఆర్కిటెక్చర్ వర్సిటీ:** తెలంగాణ క్రాఫ్ట్ కౌన్సిల్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియర్ డిజైన్, యోగి వేమన వర్సిటీ, కెనాన్ ఇండియా లిమిటెడ్; **అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం:** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్(ఐఐఎంఆర్), రైతు నేస్తం, సైయెంట్ ఫౌండేషన్, టాటా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్కిల్స్(ముంబయి) తదితర ఐదు ఎంఓయూలు; **చాకలి ఐలమ్మ మహిళా వర్సిటీ:** రోటరీ క్లబ్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్, బోధ్య కలెక్టివ్, టీఎస్ఎస్ ఇండియా.

# ఎప్‌సెట్ ఇంజినీరింగ్‌కు 93.24% హాజరు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగం ఆన్‌లైన్ పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు 69,631 మంది కిగాను 64,930 మంది (93.24 శాతం) హాజరయ్యారు. గత ఏడాది కంటే ఈసారి హాజరు శాతం స్వల్పంగా తగ్గిందని ఎప్‌సెట్ కన్వీనర్ ఆచార్య కె. విజయకుమార్‌రెడ్డి తెలిపారు. ఉన్నత విద్యామండలి కార్యదర్శి ఆచార్య శ్రీరాం వెంకటేష్ ఖమ్మంలో ఐదు పరీక్షా కేంద్రాలను సందర్శించారు. ఉదయం విడత (షిఫ్ట్-1) పరీక్షలో గణితం ప్రశ్నలు కొంత కఠినంగా ఉన్నాయని శ్రీ చైతన్య విద్యాసంస్థల ఐఐటీ జాతీయ సమన్వయకర్త ఎం. ఉమాశంకర్, మాడ్యులస్ జూనియర్ కళాశాల డైరెక్టర్ మణికంఠ కుమార్ తెలిపారు. రసాయనశాస్త్రం ప్రశ్నలు కొంత సులభంగానే ఉన్నాయన్నారు.



## ఎప్‌సెట్‌కు కేరాఫ్

# హైదరాబాద్!

**నగరంలోని టెస్ట్ సెంటర్లను ఎంచుకున్న 1.33 లక్షల మంది అభ్యర్థులు**

**నేటినుంచి మూడురోజుల పాటు పరీక్షలు**

**ప్రధాని పర్యటన నేపథ్యంలో త్వరగా కేంద్రాలకు చేరుకోవాలంటున్న అధికారులు**

హైదరాబాద్ సిటీ, మే8 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో అండర్ గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ ప్రవేశాలు కోరుకునే అభ్యర్థులకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ప్రత్యేకించి ఎప్‌సెట్-2026 ప్రవేశ పరీక్ష రాసేందుకు దరఖాస్తు చేసుకున్న వారిలో 63శాతం అభ్యర్థులు నగరంలోని పరీక్షా కేంద్రాలను ఎంచుకోవడమే ఇందుకు నిదర్శనం. ఈ ఏడాది కూడా ఎప్‌సెట్ నిర్వహణ బాధ్యతలను చేపట్టిన జేఎన్‌టీయూ, నేటినుంచి 11వ తేదీవరకు ప్రతిరోజూ రెండు (ఉదయం, మధ్యాహ్నం) సెషన్లలో పరీక్షలు నిర్వహించనుంది. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 125 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా, అందులో 63 నగర పరిసరాల్లోనివే కావడం గమనార్హం. అలాగే, రాష్ట్ర వ్యాప్తంగా ఎప్‌సెట్ ఇంజనీరింగ్ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకున్న 2,10,766 మందిలో, 1,33,401మంది అభ్యర్థులు

## ఎప్‌సెట్‌కు కేరాఫ్ హైదరాబాద్ !

(3వ పేజీ తరువాయి)

హైదరాబాద్ పరిసరాల్లోని టెస్ట్ సెంటర్లలోనే పరీక్షలకు హాజరుకాబోతున్నారు. సెషన్‌కు సుమారు 35 వేలమంది చొప్పున ప్రతిరోజూ 70వేల మంది విద్యార్థులు, వారికి తోడుగా తల్లిదండ్రులు నగరంలోని వివిధ పరీక్షాకేంద్రాలకు రానున్నారు. వేసవి నేపథ్యంలో అభ్యర్థుల వెంట వచ్చిన తల్లిదండ్రులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆయా కేంద్రాల వద్ద కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని అయాన్ డిజిటల్ జోన్ల నిర్వాహకులకు, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేశారు.

శనివారం । 9 । మే । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# నైపుణ్య శిక్షణాభివృద్ధికి ప్రత్యేక డిగ్రీ కళాశాలలు

- మెరుగైన ఫలితాలు సాధించిన మైనారిటీ విద్యార్థులకు ప్రోత్సాహకాలు
- మూసీ అభివృద్ధిలో గుడి, మసీద్, చర్చి, గురుద్వారాల నిర్మాణం
- మైనారిటీ సంక్షేమశాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్: మైనారిటీ విద్యార్థుల నైపుణ్య శిక్షణాభివృద్ధి కోసం ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నైపుణ్యాభివృద్ధి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ శిక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. సాంప్రదాయ కోర్సులు కాకుండా జీవనోపాధికి ఉపయోగపడే శిక్షణ ఇప్పించాలన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ కార్యక్రమాలపై సీఎం శుక్రవారం సచివాలయంలో సమీక్షించారు. ప్రతిభావంతులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఇస్తున్నట్లే మైనారిటీ విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించాలని, ఇందుకోసం ప్రత్యేకంగా ఒక కార్యక్రమం ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. గ్రూప్–1, గ్రూప్–2, గ్రూప్–3కి ఎంపికైన మైనారిటీ అభ్యర్థుల్లో ఆసక్తి ఉన్న వారిని ఎంపిక చేసి మైనారిటీ సంక్షేమశాఖలో బాధ్యతలు అప్పగిస్తామన్నారు. ఆ శాఖ పరిధిలో చేపట్టే అన్ని కార్యక్రమాలపై పూర్తి అవగాహన కలిగించేలా వారిని తీర్చిదిద్దాలని సీఎం ఆదేశించారు. విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించే కార్యక్రమానికి గ్రూప్స్‌కు ఎంపికైన వారిని, క్రీడాకారులను ఆహ్వానించి విద్య, క్రీడల ప్రాధాన్యతను వారికి తెలియజేయాలని చెప్పారు. ఇమామ్, మౌజమ్‌లకు ఇచ్చే గౌరవ పారితోషికాలను క్రమం తప్పకుండా విడుదల చేయాలన్నారు. మైనారిటీ పాఠశాలల్లో బోధనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు ప్రాధాన్యమివ్వాలన్నారు. భూలభ్యత ఉన్న చోట ఖబరస్తాన్‌లకు స్థలాలను కేటాయిస్తామని చెప్పారు. డీజిల్, పెట్రోల్ ఆటోలను ఎలక్ట్రిక్ ఇంజిన్లతో రెట్రో ఫిట్టింగ్ చేయడం ద్వారా ఆటోడ్రైవర్లకు ఇంధన ఖర్చులు లేకుండా చేసి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో ఒక ప్రణాళిక రూపొందిస్తున్నామని సీఎం తెలిపారు. ఈ సమీక్షలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

శనివారం | హైదరాబాద్
09.05.2026
www.v6velugu.com
ప్రభాత
వెలుగు

# నేటి నుంచి ఎప్ సెట్ ఇంజినీరింగ్ పరీక్షలు

- **హాజరుకానున్న 2.10 లక్షల మంది విద్యార్థులు**
- **125 సెంటర్లలో ఏర్పాట్లు పూర్తి చేసిన ఆఫీసర్లు**

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రవ్యాప్తంగా శనివారం నుంచి టీజీ ఎప్ సెట్ ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రవేశ పరీక్షలకు మొత్తం 2,10,766 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు ఎప్ సెట్ కన్వీనర్ డాక్టర్ కె. విజయకుమార్ రెడ్డి తెలిపారు. ఇందుకోసం తెలంగాణ, ఏపీలో కలిపి మొత్తం 125 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రతి రోజూ రెండు సెషన్లలో పరీక్షలు జరగనున్నాయి. ఉదయం సెషన్ 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్ 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉంటుంది. తొలిరోజు మే 9న 69,631 మంది, మే 10న 70,610 మంది, మే 11న 70,525 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. విద్యార్థులు తమ హాల్ టికెట్‌తో పాటు కనీసం ఒక ఒరిజినల్ ఫొటో గుర్తింపు కార్డు (ఆధార్, ఓటర్ ఐడీ లేదా ఇతర గుర్తింపు కార్డు) తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలి. క్యాలిక్యులేటర్లు, స్మార్ట్ వాచీలు, సెల్ ఫోన్లు, లాగ్ టేబుల్స్ వంటి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లను పరీక్షా హాల్‌లోకి అనుమతించబోరు.

**నిమిషం లేటైనా నో ఎంట్రీ**

పరీక్షా నిబంధనలను అధికారులు అత్యంత కఠినంగా అమలు చేస్తున్నారు. ఉదయం సెషన్ పరీక్షకు 7:30 గంటల నుంచి, మధ్యాహ్నం సెషన్ పరీక్షకు 1:30 గంటల నుంచే విద్యార్థులను లోపలికి అనుమతిస్తారు. పరీక్ష ప్రారంభ సమయం ఉదయం 9 గంటలు / మధ్యాహ్నం 3 గంటలు దాటిన తర్వాత ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా సెంటర్‌లోకి అనుమతించే ప్రసక్తే లేదని కన్వీనర్ విజయకుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే పరీక్ష ముగిసే వరకు విద్యార్థులను బయటకు పంపబోరని వెల్లడించారు.

**స్క్రీన్‌పైనే ప్రాథమిక మార్కులు..**

కంప్యూటర్ ఆధారిత పద్ధతిలో జరిగే ఈ పరీక్ష ముగియగానే, విద్యార్థులు సాధించిన మార్కులు వారి కంప్యూటర్ స్క్రీన్‌పైనే కనిపిస్తాయి. కానీ తుది ర్యాంకులను మాత్రం నార్మలైజేషన్ పద్ధతిలో నిర్ణయిస్తామని అధికారులు వెల్లడించారు. పరీక్ష సమయంలో కంప్యూటర్ వ్యవస్థలో ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే, ఆ సమయాన్ని అదనంగా కేటాయించి విద్యార్థులకు న్యాయం చేస్తామని అధికారులు భరోసా ఇచ్చారు. విద్యార్థులు గందరగోళానికి గురి కాకుండా తమ సెంటర్లను ముందే చూసుకోవాలని సూచించారు.

నమస్తే తెలంగాణ

హైదరాబాద్, శనివారం 9 మే 2026

# ఆన్‌లైన్‌లో ఎప్‌సెట్ కటాఫ్ ర్యాంకులు

హైదరాబాద్, మే 8 (నమస్తే తెలంగాణ) : టీజీ ఎప్‌సెట్ -25 కటాఫ్ ర్యాంకుల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచినట్టు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన వెల్లడించారు. మొదటి, రెండో, తుది విడుత కటాఫ్ ర్యాంకులను https://tgeapcet.nic.in వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు తెలిపారు. కాలేజీ, బ్రాంచి, క్యాటగిరీ, జెండర్ వారీగా ర్యాంకులను పొందుపరిచినట్టు చెప్పారు. ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు శని, ఆది, సోమవారాల్లో నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రెండో సెషన్ పరీక్షలు జరుగుతాయి. ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతించబోమని ఎప్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ కే విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

శుక్రవారం । 8 । మే । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# విద్యాసంస్థల యాజమాన్యాలను బాధ్యుల్ని చేస్తాం

- క్యాంపస్‌లో విద్యార్థులు డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడితే యాజమాన్యంపైనా కేసులు
- ఈగల్ ఫోర్స్ నమోదు చేసిన కేసులు, ఆపరేషన్స్‌పై సమీక్షలో డీజీపీ సీవీ ఆనంద్



సాక్షి, హైదరాబాద్ : రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి వినియోగంపై ఉక్కుపాదం మోపుతామని డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. మత్తు పదార్థాలు తీసుకుంటూ విద్యార్థులు పట్టుబడితే ఆయా విద్యాసంస్థలు, కాలేజీల యాజమాన్యాలను ఇకపై బాధ్యులను చేస్తామని పేర్కొన్నారు. కాలేజీలు, యూనివర్సిటీల్లో మాదక ద్రవ్యాలు దొరికితే యాజమాన్యాలపైనా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. విద్యా సంస్థల్లో డ్రగ్స్, ర్యాగింగ్, సైబర్ నేరాలు, మహిళల భద్రత, రోడ్‌సేఫ్టీ రూల్స్ వంటి అంశాలన్నింటిపై అవగాహన కల్పించేలా సమగ్ర కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు నిబంధనలు తెచ్చేలా ప్రతిపాదనలు త్వరలోనే ప్రభుత్వానికి ఇస్తామని తెలిపారు. డీజీపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో గురువారం ఈగల్ ఫోర్స్ పనితీరుపై సమీక్షించారు. ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా సహా ఎస్పీల నుంచి వివరాలు సేకరించారు. రాష్ట్రంలో ఈగల్ పనితీరు, గోవా, ముంబయి సహా ఈగల్ ఇంటర్ స్టేట్ ఆపరేషన్ల గురించి సందీప్ శాండిల్యా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సమీక్ష అనంతరం డీజీపీ సీవీ ఆనంద్ మీడియాతో మాట్లాడారు. 'రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని కట్టడి చేయడం మా మొదటి ప్రాధాన్యం. మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కార్యాచరణ రూపొందించాం. ఈగల్ ఫోర్స్‌కు అవసరమైన సిబ్బందిపై పెంపు, జిల్లాల్లోని సీపీలు, ఎస్పీలతో కలిసి మత్తు పదార్థాలపై స్పెషల్ డ్రైవ్‌ల నిర్వహణ తదితర అంశాలపై సమీక్షలో చర్చించాం' అని చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుతం 14 డీ అడిక్షన్ సెంటర్లు ఉన్నాయని, వీటి సంఖ్య మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు.

# టీజీఎడ్‌సెట్‌కు 35,482 దరఖాస్తులు

## 12న రెండు సెషన్‌లలో పరీక్ష

కేయూ క్యాంపస్: తెలంగాణలో బీఈడీ కళాశాలల్లో 2026–2027 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకుగాను టీజీఎడ్‌సెట్–2026ను ఈనెల 12న నిర్వహించనున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించగా ఈనెల 7వ తేదీ వరకు 35,482 దరఖాస్తులు వచ్చినట్లు సెట్ కన్వీనర్, కాకతీయ యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగం ప్రొఫెసర్ బి.వెంకట్రామ్‌రెడ్డి గురువారం తెలిపారు. అభ్యర్థులు అపరాధ రుసుము రూ.5వేలతో కూడా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ఈనెల 8, 9వ తేదీల్లో చివరి అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. 9న ఉదయం 10 గంటల నుంచి అభ్యర్థులు తమ హాల్‌టికెట్లను సంబంధిత వెబ్‌సైట్ హెచ్‌టీటీపీఎస్//ఎడ్‌సెట్.టీజీసీహెచ్ఈ.ఏసీ.ఇన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. టీజీఎడ్‌సెట్ కోసం రాష్ట్రంలోని 16 ప్రాంతీయ కేంద్రాల్లో 59 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్‌గా ఆన్‌లైన్ విధానంలో రెండు సెషన్‌లలో పరీక్ష ఉంటుందని వివరించారు. మొదటి సెషన్ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

# 'పది'.. ఆధార్‌లో పేరు సరిపోలాలి

- లేదంటే దరఖాస్తు ముందుకెళ్లదు
- ఫీజుల చెల్లింపు కొత్త విధానంలో సంస్కరణ
- దాదాపు 20-శాతం మంది ఆధార్‌లో మార్పులు చేసుకోవాల్సిందే

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ఫీజురీయింబర్స్‌మెంట్ కొత్త విధానం దరఖాస్తు ప్రక్రియలో కీలక సంస్కరణ తీసుకువచ్చింది. ఇక నుంచి బోధన ఫీజులు, ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసే విద్యార్థి పదోతరగతి మెమోలో ఉన్న పేరు.. ఆధార్‌లోని పేరు, ఇంటిపేరు ఒకేలా ఉండాలి. ఇవి సరిపోలకుంటే బోధన ఫీజుల దరఖాస్తు ముందుకు వెళ్లదు. రాష్ట్రంలో బోధన ఫీజులకు ఏటా 12 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటున్నారు. వీరికి చెల్లించాల్సిన ఫీజు రూ.2400 కోట్ల వరకు ఉంటోంది. గతంలో ఆధార్ ధ్రువీకరణ చేస్తే బోధన ఫీజులు మంజూరయ్యేవి. జాతీయ ఉపకార వేతనాల విధానానికి లోబడి.. రాష్ట్రంలో ఎస్సీ విద్యార్థులకు చెల్లిస్తున్నట్లుగా... ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగ విద్యార్థులకు వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లోనే నేరుగా బోధన ఫీజులు, ఉపకారవేతనాలు జమచేయాలని ప్రభుత్వం కొత్త విధానంలో నిర్ణయించింది. దీని కింద దరఖాస్తు చేసుకోవాలంటే దాదాపు 20 శాతం మంది విద్యార్థులు ఆధార్‌లో పేరు సవరించుకోవాల్సిన అవసరం ఉంటుందని సంక్షేమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఆధార్‌లో పేర్కొన్న పేరు, ఇంటిపేరులో ఏమైనా తప్పులు ఉంటే వేసవి సెలవుల్లోగా విద్యార్థులు సవరించుకుని 2026-27 ప్రవేశాలు ప్రారంభమయ్యే నాటికి దరఖాస్తుకు సిద్ధంగా ఉండాలని పేర్కొంటున్నాయి. ఆధార్‌కు మొబైల్ నంబరు అనుసంధానం తప్పనిసరి. ఆధార్ అనుసంధాన వ్యక్తిగత బ్యాంకుఖాతా తప్పనిసరి ఉండాలి. బ్యాంకు ఖాతాలోని విద్యార్థిపేరు, ఆధార్ నంబరును సంక్షేమశాఖలు సాంకేతిక విధానంలో తనిఖీ చేసిన తర్వాతే విద్యార్థికి ఉపకార వేతనం, బోధన ఫీజులు మంజూరవుతాయి.



### దరఖాస్తు ప్రక్రియ ఇలా..

- పదోతరగతి హాల్‌టికెట్ నంబరు, పుట్టినతేదీ, పదోతరగతి పూర్తిచేసిన ఏడాది వివరాలతో దరఖాస్తు చేసుకోవాలి.
- ఈ వివరాలు సరిపోలితే దరఖాస్తు తెరుచుకుంటుంది. ఆ తర్వాత లింగం, కులం, ఉపకులం, ఆధార్ నంబరు, విద్యార్థి మొబైల్ నంబరు, యూనివర్సిటీ, జిల్లా, మండలం, కళాశాల పేరు నమోదు చేయాలి.
- ఆధార్‌లో పేరు, పదోతరగతి మెమోలో పేరు సరిపోలితేనే దరఖాస్తు ఇక్కడి నుంచి ముందుకు వెళ్తుంది. వెంటనే దరఖాస్తు ఐడీ వస్తుంది. దీంతో ఉపకార వేతన దరఖాస్తు తొలివిడత పూర్తవుతుంది.
- రెన్యువల్ విద్యార్థులకూ ఆధార్, పదోతరగతి పేరు సరిపోలాల్సిందే.
- తొలివిడత దరఖాస్తు పూర్తయ్యాక మీసేవ కేంద్రాల్లో ఆధార్ అథెంటికేషన్ పూర్తిచేయాలి. ఆ తర్వాత దరఖాస్తులో వివరాలు పూర్తిచేసి, ఆన్‌లైన్లో సమర్పించాలి.

# పాఠశాల విద్యలోకి ఇంటర్!

- పదికి, ఇంటర్‌కు ఇక ఒకటే బోర్డు
- నేడో రేపో ఆర్డినెన్స్

ఈనాడు, హైదరాబాద్: పాఠశాల విద్యలో ఇంటర్మీడియట్ విద్యను విలీనం చేసేందుకు రంగం సిద్ధమైంది. పాఠశాల, ఇంటర్ విద్యకు ఇక ఒకటే పరీక్షల బోర్డు ఉండనుంది. కొత్త విద్యా సంవత్సరం (2026-27) మరో 25 రోజుల్లో ప్రారంభం కానుండటంతో ఈ విలీనంపై ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. రెండు శాఖలకు వేర్వేరు చట్టాలున్నందున వాటిని సవరించేందుకు ఆర్డినెన్స్ జారీ చేయాలని నిర్ణయించింది. ఇటీవల ఇంటర్ ప్రవేశాల ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేసిన నేపథ్యంలో నేడో రేపో ఆర్డినెన్స్ జారీ కానుంది. దీనిపై విద్యాశాఖ ఇన్‌ఛార్జి కార్యదర్శి శ్రీదేవసేన సమక్షంలో పాఠశాల, ఇంటర్ విద్యాశాఖ అధికారులు గురువారం సమావేశమై సుదీర్ఘంగా చర్చించారు. ఉమ్మడి బోర్డుకు తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ బోర్డు (టీజీఎస్ఈబీ)గా నామకరణం చేస్తామని డిసెంబరులో విడుదల చేసిన రైజింగ్ తెలంగాణ దార్శనిక పత్రంలో ప్రభుత్వం స్పష్టంచేసింది.



### ఇంటర్ విద్యా చట్టం రద్దు

పాఠశాల విద్యలో ఇంటర్‌విద్యను విలీనం చేయాలంటే ఆ రెండు చట్టాలను కలిపి ఒకదాన్ని రూపొందించాలి. అందుకు పాఠశాల విద్యకు సంబంధించి తెలంగాణ విద్యా చట్టాన్ని (1982) సవరించాలని, తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా చట్టాన్ని (1971) రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతమున్న ప్రభుత్వ పరీక్షల విభాగం (ఎస్ఎస్‌సీ బోర్డు), ఇంటర్మీడియట్ విద్యామండలి (ఇంటర్‌బోర్డు)ని కలిపి ఒకే ఉమ్మడి బోర్డును ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర విద్యాశాఖ సైతం ప్రతి రాష్ట్రంలో పది, ఇంటర్‌కు ఒకే బోర్డు ఉండాలని గత జూన్‌లో సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే. ఉమ్మడి బోర్డుగా మారితే జూనియర్ కళాశాలలు సైతం పాఠశాల విద్య పరిధిలోకి వస్తాయి.

### సర్కారు చెబుతున్న ప్రయోజనాలివీ...

- పదో తరగతిలో ఏటా 5 లక్షల మంది విద్యార్థులు పాసవుతున్నారు. వీరంతా ఇంటర్, తత్సమాన విద్యలో చేరటం లేదు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారు. పాఠశాల విద్యలోకి ఇంటర్ వస్తే డ్రాపౌట్లు తగ్గుతాయని ప్రభుత్వం భావిస్తోంది.
- పాఠశాల విద్యలోకి ఇంటర్‌ను తీసుకొస్తే సమగ్ర శిక్షా, పీఎం శ్రీ తదితర పథకాల కింద నిధులు పొందొచ్చు. మౌలిక సదుపాయాలు పెంచుకోవచ్చు.
- పాఠశాలల్లోనూ పూర్తిస్థాయి ల్యాబ్‌లు ఉండాలని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. జూనియర్ కళాశాలల్లో సైన్స్ ల్యాబ్‌లున్నాయి. పాఠశాలలు, జూనియర్ కళాశాలలు వేర్వేరుగా ఉండటం వల్ల వేర్వేరు ల్యాబ్‌ల అవసరం ఉండదు. గ్రంథాలయాలను, ఇతర సౌకర్యాలను సమర్థంగా వాడుకోవచ్చు.
- పాఠశాల, ఇంటర్‌కు ఒకే టీచర్లు ఉండటం వల్ల వారి బోధనకు విద్యార్థులు అలవాటుపడతారు. ఏ విద్యార్థి విద్యా సామగ... టీచర్లకు ఇట్టే అర్థమవుతుంది. ఇప్పుడు ... లేదు.

ఈనాడు                                                    శుక్రవారం మే 8, 2026

# రేపటి నుంచి ఎప్‌సెట్ ఇంజినీరింగ్ పరీక్షలు

## హాజరుకానున్న 2,10,766 మంది అభ్యర్థులు

ఈనాడు, హైదరాబాద్: ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగం ఆన్‌లైన్ పరీక్షలు ఈ నెల 9 నుంచి ప్రారంభంకానున్నాయి. మొత్తం 2,10,766 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 11 వరకు మూడు రోజుల పాటు రోజూ ఉదయం, మధ్యాహ్నం షిఫ్టుల్లో పరీక్షలు నిర్వహిస్తారు. ఒక్కో విడతకు సుమారు 35 వేల మంది చొప్పున పరీక్షలు రాసేలా అభ్యర్థులను విభజించారు. రాష్ట్రాన్ని 16 జోన్లుగా విభజించి మొత్తం 125 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎప్‌సెట్ కన్వీనర్ ఆచార్య కె.విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని నాలుగు జోన్లుగా విభజించగా.. మొత్తం విద్యార్థుల్లో 1,43,401 మంది వీటిల్లో పరీక్ష రాయనున్నారు. ఈసారి సిద్దిపేటను జోన్‌గా మార్చి పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. బయోమెట్రిక్ హాజరు తీసుకోవాల్సి ఉంటుందని, ఒక పరికరానికి 30 మందిని కేటాయిస్తామని, విద్యార్థులు ముందుగా సెంటర్ల వద్దకు చేరుకోవాలని కన్వీనర్ సూచించారు. హైదరాబాద్ నగరంలో ఒకే రకమైన పేరుతో ఇంజినీరింగ్ కళాశాలలున్నందున గందరగోళానికి గురికాకుండా పరీక్ష కేంద్రాలను ఒకరోజు ముందుగా వెళ్లి పరిశీలించుకోవాలని కన్వీనర్ సూచించారు. హాల్‌టికెట్‌పై క్యూఆర్ కోడ్ ముద్రించామని, దాన్ని వినియోగించుకుంటే ఇబ్బంది ఉండదని పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి
హైదరాబాద్ • శుక్రవారం 8 మే 2026

# రేపటి నుంచి ఇంజనీరింగ్ ఎప్‌సెట్!

- 125 పరీక్షాకేంద్రాలు.. 2,10,766 మంది అభ్యర్థులు
- నిమిషం లేటైనా అనుమతి లేదు

హైదరాబాద్ సిటీ, మే 7 (ఆంధ్రజ్యోతి) : అండర్ గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు జేఎన్టీయూ నిర్వహిస్తున్న ఎప్‌సెట్ పరీక్షలు శనివారం ప్రారంభం కానున్నాయి. ఈ నెల 11 వరకు మూడు రోజుల పాటు మొత్తం ఆరు సెషన్లలో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 16 జోన్లలో ఏర్పాటు చేసిన 125 కేంద్రాల్లో 2,10,766 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నట్టు సెట్ అధికారులు వెల్లడించారు. ఉదయం సెషన్‌లో 9 గంటల నుంచి 12 వరకు, మధ్యాహ్నం సెషన్‌లో 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) విధానంలో పరీక్షలు జరగనున్నాయి. ప్రతి సెషన్‌లోనూ పరీక్ష ప్రారంభం కంటే గంటన్నర ముందుగానే పరీక్షాకేంద్రంలోకి అనుమతిస్తామని, ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా అనుమతించే ప్రసక్తే లేదని సెట్ అధికారులు స్పష్టం చేశారు.


ఎప్‌సెట్ కన్వీనర్ కె.విజయకుమార్‌రెడ్డి

**ఏర్పాట్లు పూర్తి : కె.విజయకుమార్ రెడ్డి, కన్వీనర్**

9 నుంచి 11 వరకు జరగనున్న ఇంజనీరింగ్ స్ట్రీమ్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశాం. ప్రత్యేకించి ఈ ఏడాది రవాణా సదుపాయం అందుబాటులో ఉండే పరీక్షాకేంద్రాలకు ఎక్కువ మంది మహిళా అభ్యర్థులను కేటాయించాం. అభ్యర్థులు వారికి కేటాయించిన పరీక్షాకేంద్రాన్ని ఒకరోజు ముందుగా చూసుకుంటే మేలు. ఇలా చేస్తే చివరి నిమిషంలో హైరానా ఉండదు. పరీక్షాకేంద్రం లొకేషన్‌కు సంబంధించిన క్యూఆర్ కోడ్‌ను హాల్‌టికెట్‌పై ముద్రించారు. తమవెంట హాల్‌టికెట్‌తో పాటు బాల్‌పాయింట్ పెన్, ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు(ఆధార్/రేషన్.. తదితర) కార్డు(ఒరిజినల్) ఒకటి తప్పనిసరిగా తెచ్చుకోవాలి. జిరాక్సు/స్కాన్డ్ కాపీలను, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లను అనుమతించరు. అభ్యర్థులు తమకు కేటాయించిన కంప్యూటర్‌లో సమస్యలు తలెత్తితే వెంటనే ఇన్విజిలేటర్‌కు తెలియజేయాలి. మరొక కంప్యూటర్‌ను కేటాయించి, కోల్పోయిన సమయాన్ని కూడా అందిస్తారు. పరీక్ష ముగిసిన వెంటనే అభ్యర్థులు తాము సాధించిన మార్కులను స్క్రీన్‌పై చూసుకోవచ్చు. ఆ మార్కులతో ఏ స్థాయి ర్యాంకు రావచ్చనేది.. ఎప్‌సెట్ వెబ్‌సైట్‌లో ఉంచిన గతేడాది మార్కులు-ర్యాంకుల డేటా ఆధారంగా అంచనా వేసుకోవచ్చు

ఆంధ్రజ్యోతి

హైదరాబాద్ • శుక్రవారం 8 మే 2026

# విద్యా సంస్థల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యాలదే బాధ్యత

- డ్రగ్స్ కేసుల్లో తరచూ పట్టుబడే వారిపై పీడీ చట్టం
- జిల్లాల్లో ఎస్పీలు, కమిషనర్లు నియంత్రణపై దృష్టి పెట్టాలి
- ఈగల్ బృందాలతో డీజీపీ ఆనంద్ సుదీర్ఘ సమీక్ష



హైదరాబాద్,మే7(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ సరఫరా, వినియోగంపై ఉక్కుపాదం మోపుతున్నామని, మత్తుమందులను సరఫరా చేస్తున్న వారి ఆస్తులను సీజ్ చేస్తున్నామని డీజీపీ ఆనంద్ పేర్కొన్నారు. డ్రగ్స్ కేసుల్లో తరచు పట్టుబడుతున్న వారిపై పీడీ చట్టాన్ని ప్రయోగిస్తామన్నారు. ఈగల్ ఫోర్స్‌తో గురువారం సుదీర్ఘ సమీక్ష నిర్వహించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. విద్యార్థులు డ్రగ్స్ బారిన పడితే తమకు సంబంధం లేదంటూ విద్యా సంస్థలు చేతులు దులుపుకొంటున్నాయని, ఇకపై వాటి ప్రాంగణాల్లో డ్రగ్స్ తదితర కార్యకలాపాలు జరిగితే వెంటనే అధికారులకు తెలపాలని.. ఈగల్ ఫోర్స్ గుర్తిస్తే మాత్రం వాటి యాజమాన్యాలను బాధ్యులను చేస్తామని హెచ్చరించారు. ఈ సంస్థల్లో 4,500 యాంటీ డ్రగ్ కమిటీలు ఉన్నప్పటికీ లక్ష్యాన్ని సాధించలేక పోతున్నాయని అన్నారు. ఇకపై అడ్మిషన్ సమయంలోనే తాను డ్రగ్స్ వాడనంటూ విద్యార్థుల నుంచి డిక్లరేషన్ తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు డీజీపీ తెలిపారు. ఈగల్ ఫోర్స్‌లో సిబ్బంది కొరత తీర్చేందుకు గ్రేహౌండ్స్ నుంచి సర్దుబాటు చేస్తామని, ఇతర సివిల్ విభాగాల నుంచి మరికొందరిని డిప్యుటేషన్‌పై పంపుతామని పేర్కొన్నారు. త్వరలో పోలీసుశాఖలోని 35 ఇతర విభాగాలతోనూ సమీక్షలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కాగా అంతకుముందు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మూడుగంటల పాటు ఈగల్ బృందాలతో డీజీపీ సమావేశమయ్యారు. సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక మూలాల అన్వేషణ, విదేశీ సిండికేట్ల అణచివేతే లక్ష్యంగా ఈగల్ బృందాల పనితీరు ఉండాలని దిశానిర్దేశం చేశారు. కొన్నేళ్లుగా రాష్ట్రంలో డ్రగ్స్ కేసుల నమోదు పెరిగిందని, 2023లో 1464 కేసులు నమోదు కాగా, 2025కి ఆ సంఖ్య 2,734కి చేరిందని.. 2023లో 3,157మంది, గతేడాది 5,703మంది అరెస్టు అయ్యారని ఈగల్ డైరక్టర్ సందీప్ శాండిల్య డీజీపీకి తెలిపారు. జిల్లా స్థాయిలో పోలీసు కమిషనర్లు, ఎస్పీలు సైతం మత్తుమందుల మూలాల కట్టడిలో కీలకపాత్ర పోషించాలని డీజీపీ ఆదేశించారు.

వెలుగు
శుక్రవారం | హైదరాబాద్
08.05.2026
www.v6velugu.com

స్టూడెంట్ల వద్ద డ్రగ్స్ దొరికితే

# యాజమాన్యంపైనా కేసులు పెడ్తం

**కాలేజీలు, యూనివర్సిటీలకు డీజీపీ సీవీ ఆనంద్ వార్నింగ్**

- విద్యా సంస్థల్లో కొత్తగా యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేస్తం
- డ్రగ్స్ కట్టడికి కమిషనర్లు, ఎస్పీలు ఈగల్ ఫోర్స్‌తో కలిసి పని చేయాలి
- ఏఆర్, సివిల్ పోలీసులతో ఈగల్ ఫోర్స్‌ను మరింత బలోపేతం చేస్తమని వెల్లడి
- డ్రగ్స్ కంట్రోల్‌పై అధికారులతో సమీక్ష సమావేశం



**హైదరాబాద్, వెలుగు:** కాలేజీలు, యూనివర్సిటీ విద్యార్థుల దగ్గర డ్రగ్స్ దొరికితే ఇకపై స్టూడెంట్లతో పాటు యాజమాన్యాలపైనా కేసులు నమోదు చేస్తామని డీజీపీ సీవీ ఆనంద్ హెచ్చరించారు. గురువారం ఆయన బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో డ్రగ్స్‌కంట్రోల్‌పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. మిగతా 4లో

# ..యాజమాన్యంపైనా కేసులు పెడ్తం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా రాష్ట్రంలో ఈగల్ పనితీరు, గోవా, ముంబై సహా ఈగల్ ఇంటర్ స్టేట్ ఆపరేషన్ల గురించి సందీప్ శాండిల్యా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈగల్ ఫోర్స్ సిబ్బంది పెంపు, జిల్లాల్లోని సీపీలు, ఎస్పీలతో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించేందుకు యాక్షన్‌ప్లాన్ రూపొందించారు. సమీక్ష అనంతరం డీజీపీ సీవీ ఆనంద్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని కట్టడి చేయడమే తమ మొదటి ప్రాధాన్యత అని పేర్కొన్నారు.

**కాలేజీలు, యూనివర్సిటీల్లో కొత్త కమిటీలు**

డ్రగ్స్ కేసుల్లో రిపీటెడ్‌గా పట్టుబడుతున్నవారిపై పీడీ యాక్ట్ తరహాలో ఎన్‌డీపీఎస్ చట్టంలోని పీఐటీ యాక్ట్ చర్యలు తీసుకుంటామని డీజీపీ తెలిపారు. విద్యాసంస్థల్లో ఏర్పాటు చేసిన ప్రహరీ క్లబ్‌లు, యాంటీ డ్రగ్స్ కమిటీలు ఆశించిన స్థాయిలో ఫలితాలు ఇవ్వడం లేదని, వీటి స్థానంలో కొత్త కమిటీలను ఏర్పాటు



ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య, ఇతర అధికారులతో డీజీపీ సీవీ ఆనంద్

చేస్తామని చెప్పారు. డ్రగ్స్, గంజాయి సహా ఎలాంటి మత్తుపదార్థాల జాడ తెలిసినా కమిటీ సభ్యులు ఈగల్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో ఇప్పటికే 14 డీఅడిక్షన్ సెంటర్లు ఉండగా.. కేంద్ర ప్రభుత్వ నిధులతో మరికొన్నింటి ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నామని వెల్లడించారు.

**అలసత్వం పనికిరాదు**

రాష్ట్రాన్ని ఎలాగైతే మావోయిస్టు రహితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేశామో అదే తరహాలో డ్రగ్స్‌ను అరికట్టేందుకు కృషి చేయాలని సిబ్బందికి డీజీపీ పిలుపునిచ్చారు. జిల్లాల్లో కమిషనర్లు, ఎస్పీలు కూడా డ్రగ్స్ కట్టడిలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ కేసుల దర్యాప్తులో కొందరు పోలీస్ అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని, ఇది సరికాదన్నారు. డ్రగ్స్ కేసుల నమోదు, దర్యాప్తుపై శిక్షణ ఇవ్వడం ద్వారా రాష్ట్రంలోని ఐదు నార్కోటిక్ పోలీస్ స్టేషన్‌లను బలోపేతం చేస్తామన్నారు. ఈగల్ ఫోర్స్‌లో సిబ్బంది కొరత ఉన్నప్పటికీ ఇతర రాష్ట్రాలు, దేశాల్లో కూడా ఆపరేషన్స్ నిర్వహించి.. డ్రగ్స్ సరఫరాకు చెందిన ఎన్నో లింకులను ఛేదించిందని ప్రశంసించారు. కేసులు నమోదు చేయడంతో పాటు డ్రగ్స్ పెడ్లర్లను కట్టడి చేసేందుకు ఏఆర్, సివిల్ పోలీసులను ఈగల్ ఫోర్స్‌లో నియమిస్తామని డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ
హైదరాబాద్, శుక్రవారం 8 మే 2026

# రేపటి నుంచి ఎప్‌సెట్

## మూడు రోజులు.. ఆరు సెషన్లు : విజయ్‌కుమార్

హైదరాబాద్, మే 7 (నమస్తే తెలంగాణ): ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు ఈనెల 9 నుంచి ప్రారంభం కానున్నాయని ఎప్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ కే విజయ్‌కుమార్ తెలిపారు. 9,10,11 తేదీల్లో ఈ పరీక్షలు జరుగనున్నాయని వెల్లడించారు. మూడ్రోజులపాటు ఆరు సెషన్లల్లో ఈ పరీక్షలను నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఈ పరీక్షల నిర్వహణకు రాష్ట్రవ్యాప్తంగా 125 సెంటర్లను ఏర్పాటు చేశామని వెల్లడించారు. మూడ్రోజుల్లో 2,10,766 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఒక్కో సెషన్‌లో 35వేల మంది పరీక్షలు రాస్తారని, ఇప్పటికే హాల్‌టికెట్లు జారీచేశామని వివరించారు. విద్యార్థులు ముందుగానే సెంటర్లకు చేరుకోవడం ఉత్తమమని సూచించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం పరీక్షలు ఈనెల 4,5 తేదీల్లో నిర్వహించిన విషయం తెలిసిందే.

### హాజరయ్యే విద్యార్థుల వివరాలు

| తేదీ (సెషన్) | సమయం | హాజరయ్యే విద్యార్థులు |
|---|---|---|
| 9-5-26 (ఉదయం) | 9గంటల నుంచి 12 గంటలు | 34,823 |
| 9-5-26 (మధ్యాహ్నం) | 3గంటల నుంచి 6గంటలు | 34,808 |
| 10-5-26 (ఉదయం) | 9గంటల నుంచి 12 గంటలు | 35,092 |
| 10-5-26 (మధ్యాహ్నం) | 3గంటల నుంచి 6గంటలు | 35,518 |
| 11-5-26 (ఉదయం) | 9గంటల నుంచి 12 గంటలు | 35,230 |
| 11-5-26 (మధ్యాహ్నం) | 3గంటల నుంచి 6గంటలు | 35,29 |

# 12న ఎడ్‌సెట్

## 59 పరీక్ష కేంద్రాలు.. 35842 మంది అభ్యర్థులు : వెంకట్రామిరెడ్డి

హైదరాబాద్, మే 7 (నమస్తే తెలంగాణ): రెండేండ్ల బీఈడీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఎడ్‌సెట్-2026 ను ఈనెల 12న ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నట్టు టీజీ ఎడ్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ టీ వెంకట్రామ్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. https://edcet. tgche. ac.in వెబ్‌సైట్‌లో ఈ నెల 9న ఉదయం 10గంటల నుంచి హాల్ టికెట్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రూ.5వేల ఆలస్య రుసుముతో ఈనెల 8,9 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని వివరించారు. గురువారం సాయంత్రం 4గంటల వరకు 35,842 మంది అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్టు వెల్లడించారు. పరీక్షల నిర్వహణకు రాష్ట్రవ్యాప్తంగా 16 రీజినల్ సెంటర్లు ఏర్పాటు చేశామని, 59 పరీక్ష కేంద్రాల్లో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్టు తెలిపారు. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో (ఉదయం 10 నుంచి 12గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 4గంటల వరకు) రెండు సెషన్‌ల్లో నిర్వహిస్తామని తెలిపారు.

# రేపు ఈసెట్ హాల్ టికెట్లు విడుదల

హైదరాబాద్, మే 7 (నమస్తే తెలంగాణ): డిప్లొమా, బీఎస్సీ గణితం కోర్సులు పూర్తిచేసిన వారికి బీటెక్ సెకండియర్‌లో ప్రవేశాలు కల్పించేందుకు నిర్వహించే టీజీఈసెట్ హాల్‌టికెట్లను ఈ నెల 9న విడుదల చేయనున్నట్టు కన్వీనర్ ప్రొఫెసర్ చంద్రశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 11గంటలకు హాల్‌టికెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తామని పేర్కొన్నారు. ఈసెట్‌కు ఇప్పటివరకు 18,687 మంది దరఖాస్తు చేసుకున్నట్టు వెల్లడించారు. ఈ నెల 15న ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 16 ప్రాంతీయ కేంద్రాల్లో 80 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలను జరుగుతాయని వెల్లడించారు. రూ.5 వేల ఆలస్య రుసుముతో ఈ నెల 9,10 తేదీల్లో, రూ.10 వేల ఆలస్య రుసుముతో ఈ నెల 11, 12 తేదీల్లో ఈసెట్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

మన తెలంగాణ
శుక్రవారం 8, మే 2026

# రేపటి నుంచి ఎప్‌సెట్ ఇంజనీరింగ్ పరీక్షలు

**• 125 పరీక్షా కేంద్రాల ఏర్పాటు • రోజుకు రెండు సెషన్లలో పరీక్షలు • నిమిషం నిబంధనలు అమలు**

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో ఎప్‌సెట్ ఇంజనీరింగ్ పరీక్షలు శనివారం(మే 9) నుంచి ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి పరీక్షలు ముగియగా, ఈనెల 9, 10, 11 తేదీల్లో జరుగనున్న ఇంజనీరింగ్ విభాగానికి ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు జరుగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 వరకు రోజుకు రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించనున్నారు. ఇంజనీరింగ్ విభాగానికి జరుగనున్న ఇఎపిసెట్ పరీక్షలకు 125 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలకు మొత్తం 2,10,766 మంది దరఖాస్తు చేసుకున్నట్లు టిజిఇఎపిసెట్ కన్వీనర్ కె.విజయకుమార్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 9 ఉదయం సెషన్‌కు 34,823 మంది విద్యార్థులు హాజరుకానుండగా, మధ్యాహ్నం సెషన్‌ఎకు 34,808 మంది హాజరు కానున్నారు. అలాగే ఈనెల 10న జరిగే ఉదయం సెషన్‌కు 35,092 మంది విద్యార్థులు హాజరు కానుండగా, మధ్యాహ్నం సెషన్‌కు 35,518 మంది, ఈ నెల 11న ఉదయం సెషన్‌కు 35,230 మంది, మధ్యాహ్నం సెషన్‌కు 35,295 మంది కన్వీనర్ కె.విజయకుమార్‌రెడ్డి వెల్లడించారు.

గురువారం । 7 । మే । 2026
హైదరాబాద్ । www.sakshi.com

# కొత్త డిగ్రీ కోర్సులపై అవగాహన కార్యక్రమం

సాక్షి, హైదరాబాద్: ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రవేశపెట్టనున్న కొత్త డిగ్రీ కోర్సులపై ఉన్నత విద్యా మండలి (టీజీసీహెచ్ఈ) చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి ఆధ్వర్యంలో ఆన్‌లైన్ వేదికగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థలకు చెందిన 500 మందికి పైగా ప్రిన్సిపాళ్లు, డిగ్రీ లెక్చరర్లు పాల్గొన్నారు. ప్రస్తుత విద్య, పరిశ్రమ మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమను తాము నవీకరించుకోకపోతే వారు కాలానుగుణంగా వెనుకబడే ప్రమాదం ఉందని బాలకిష్టారెడ్డి హెచ్చరించారు. కొత్త కోర్సులు విద్యార్థుల ఉపాధి అవకాశాలు, సామాజిక ప్రాముఖ్యతను పెంపొందించేలా రూపొందాయని తెలిపారు. ఇందుకు ఆరు వర్సిటీల వీసీలు, పరిశ్రమ నిపుణులు, ఇతర భాగస్వాములతో విస్తృతంగా చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు.

ఈనాడు
గురువారం మే 7, 2026

## ఇక నుంచి సకాలంలో బోధన రుసుముల చెల్లింపులు..!

ఈనాడు, హైదరాబాద్: బోధన ఫీజులు, ఉపకార వేతనాలకు ముందుగా దరఖాస్తు చేసిన విద్యార్థులకే నిధుల విడుదలలో తొలి ప్రాధాన్యం కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే ఇక నుంచి ఏ ఏడాదికి ఆ విద్యాసంవత్సరంలోనే ఫీజుల చెల్లింపులు పూర్తి చేయాలని ఆలోచన చేస్తోంది. 2026-27 విద్యాసంవత్సరంలో కొత్త రీయింబర్స్‌మెంట్ విధానం అమల్లో భాగంగా.. ఫీజుల చెల్లింపు విధానాలపై సంక్షేమ శాఖల నోడల్ విభాగమైన ఎస్సీ సంక్షేమ శాఖ పలు ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. విద్యార్థుల నుంచి ఫీజులు అడగవద్దన్న నిబంధనపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల నేపథ్యంలో ప్రవేశాలు ప్రారంభమయ్యేలోగా స్పష్టత ఇవ్వాలని భావిస్తోంది.

**ఇవీ ప్రతిపాదనలు..**

◆ బోధన ఫీజుల చెల్లింపులో ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం, ప్రస్తుత విద్యాసంవత్సరానికి సంబంధించిన ఫీజులను మరుసటి ఏడాదికి చెల్లించే ఆనవాయితీ కొనసాగుతోంది. ఇక నుంచి ఏ విద్యాసంవత్సరానికి ఆ ఏడాదిలోనే ఫీజులు చెల్లించాలి.

◆ ఏటా బోధన ఫీజుల డిమాండ్ రూ.2300 కోట్ల నుంచి రూ.2400 కోట్ల వరకు ఉంటోంది. ఈ నిధులు ఒకేసారి విడుదల చేయాలా? లేదా ఏడాదిలో విడతల వారీగా ఇవ్వాలా? అన్న ప్రతిపాదనలు ఉన్నాయి.

◆ విద్యార్థుల ఫీజులకు ప్రత్యేక టైమ్ షెడ్యూలు ఖరారు చేసి ఆ మేరకు చెల్లించాలి.

## తెలుగు అకాడమీ ఛైర్మన్‌గా వెంకట నారాయణ

● ఇప్పటి వరకు విద్యాశాఖ మంత్రే ఛైర్మన్



ఈనాడు, హైదరాబాద్: రాష్ట్ర తెలుగు అకాడమీ ఛైర్మన్‌గా కాకతీయ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యుడు కూరపాటి వెంకట నారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజుపల్లికి చెందిన ఆయన కేయూలో అర్థశాస్త్రం ఆచార్యుడిగా పనిచేసి 13 సంవత్సరాల క్రితం పదవీ విరమణ పొందారు. ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రే అకాడమీకి ఛైర్మన్‌గా ఉండేవారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీ ప్రభుత్వం నిబంధనలను మార్చి విద్యావేత్తలను ఛైర్మన్‌గా నియమిస్తోంది. అదే తరహాలో ఇక్కడా తొలిసారిగా విద్యావేత్తను ఛైర్మన్‌గా నియమించారు. వెంకట నారాయణ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేశారు. గత కొన్నేళ్లుగా అకాడమీ కేవలం ఇంటర్ పాఠ్య పుస్తకాల ముద్రణకే పరిమితమై నిస్తేజంగా మారింది. కొత్త ఛైర్మన్ రాకతో అకాడమీ కార్యకలాపాలు కొంత ఊపందుకోవచ్చని భావిస్తున్నారు. మరోవైపు కళాశాల, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన నాలుగున్నరేళ్లుగా అకాడమీ ఇన్‌ఛార్జి డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. ఛైర్మన్ నియామకం నేపథ్యంలో శాశ్వత డైరెక్టర్‌ను నియమిస్తారా? ఇన్‌ఛార్జిని కొనసాగిస్తారా? అన్న చర్చ సాగుతోంది.

## విద్యార్థులకు ఉచిత ఐసెట్ మాడ్యూల్

ఈనాడు, హైదరాబాద్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతూ ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశం కోసం ఐసెట్ రాయాలనుకునే వారికి ఉచితంగా ఐసెట్ కోచింగ్ మాడ్యూల్‌ను కళాశాల విద్యాశాఖ అందుబాటులోకి తెచ్చింది. ఈ డిజిటల్ వేదికలో అపరిమిత ప్రాక్టీస్ కోసం ప్రశ్నపత్రాలు, పూర్తిస్థాయి గ్రాండ్ టెస్టులుంటాయి. www.ccets.info వెబ్‌సైట్‌లో ఈ మాడ్యూల్ ఉందని, దాన్ని విద్యార్థులు వినియోగించుకునేలా కళాశాలల అధ్యాపకులు అవగాహన కల్పించాలని కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన తెలిపారు.

ప్రభాత
వెలుగు
గురువారం | హైదరాబాద్
07.05.2026
www.v6velugu.com

# స్కిల్ డెవలప్‌మెంట్‌పై ఫోకస్ పెట్టాలి

## ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, వెలుగు:** వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి కొత్తగా ప్రవేశ పెడుతున్న డిగ్రీ కోర్సులు ఉపాధి అవకాశాలు పెంచే విధంగా ఉన్నాయని ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి అన్నారు. ఆయా కోర్సులను ఆరు యూనివర్సిటీలు, వివిధ రంగాల నిపుణులతో విస్తృతంగా చర్చించి రూపొందించినట్టు చెప్పారు. బుధవారం మాసబ్ ట్యాంక్ డీఎస్ ఎస్ భవన్ లో బీసీ, ఎస్సీ, ఎస్టీ గురుకుల ప్రిన్సిపల్స్ కు కొత్త డిగ్రీ కోర్సులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత విద్యా విధానంలో మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు నిరంతరం స్కిల్స్ పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డిగ్రీలో కొత్త కోర్సులు విద్యార్థుల ఉపాధి అవకాశాలు పెంచేలా ఉన్నాయని, వాటిని జాగ్రత్తగా బోధించాలన్నారు. కాలేజీలకు పాఠ్యపుస్తకాలు, నిపుణుల సేవలు, అలాగే ఇంటర్న్‌షిప్‌ల కోసం కంపెనీలతో ఒప్పందాలు (ఎంవోయూలు) కుదుర్చుకునేందుకు జాబితా అందిస్తామని చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ కోర్సుల రూపకల్పనలో టెక్నాలజీ, ఎంటర్‌ప్రెన్యూర్షిప్, న్యాయ అంశాలు, పరిశోధన/ఇంటర్న్‌షిప్ అనే నాలుగు ముఖ్య భాగాలను సమన్వయం చేసినట్లు వివరించారు. మారిటైం వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని, విద్యార్థులను ఆ దిశగా సిద్ధం చేయడం ప్రిన్సిపల్స్ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. రెసిడెన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ లో ఇటువంటి కార్యక్రమాలు మరింత ప్రభావవంతంగా ఉంటాయని తెలిపారు. ఇంటరాక్టివ్ సెషన్‌లో ప్రిన్సిపల్స్, లెక్చరర్ల సందేహాలకు మండలి చైర్మన్ సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమంలో బీసీ గురుకులాల అకడమిక్ కో ఆర్డినేటర్ సుచిత్ర, ఎస్సీ గురుకుల జాయింట్ సెక్రటరీ శర్మ, మూడు గురుకులాల నుంచి లెక్చరర్లు, ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.



- ఉపాధి అవకాశాలకు అనుగుణంగా కొత్త డిగ్రీ కోర్సులు
- యూనివర్సిటీల వీసీలతో చర్చించి రూపొందించినట్టు వెల్లడి
- కొత్త కోర్సులపై గురుకుల ప్రిన్సిపాల్స్, లెక్చరర్లకు ట్రైనింగ్

# ప్రభుత్వ డిగ్రీ స్టూడెంట్లకు ఐసెట్ ఫ్రీ కోచింగ్

- ప్రారంభించిన కమిషనర్ శ్రీదేవసేన

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని సర్కారు డిగ్రీ కాలేజీలలో చదివే విద్యార్థులకు ఉన్నత విద్యను చేరువ చేసేందుకు కళాశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకున్నది. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే టీజీ ఐసెట్ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థుల కోసం ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ మాడ్యూల్ ను అందుబాటులోకి తెచ్చింది. బుధవారం కమిషనరేట్ ఆఫీసులో కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ శ్రీదేవసేన డిజిటల్ మాడ్యూల్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఎలాంటి ఖర్చు లేకుండా నాణ్యమైన శిక్షణ అందించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. ఈ ఉచిత శిక్షణ గురించి సర్కారు డిగ్రీ కళాశాలల్లోని విద్యార్థులందరికీ తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. డిజిటల్ మాడ్యూల్‌ను ఎలా వాడాలో వారికి వివరించాలని కోరారు. ఆర్థిక ఇబ్బందులతో ప్రైవేట్ కోచింగ్ సెంటర్లకు వెళ్లలేని పేద విద్యార్థులకు ఇది గొప్ప అవకాశమని వెల్లడించారు. కాగా, ఈ డిజిటల్ మాడ్యూల్ ద్వారా విద్యార్థులు ఇంటి వద్ద నుంచే పరీక్షకు ప్రిపేర్ అయ్యే వెసులుబాటు కల్పించారు. ఇందులో అపరిమితమైన ప్రాక్టీస్ సెషన్లు, పూర్తి స్థాయి గ్రాండ్ టెస్టులు, గత టీజీఐసెట్ ప్రశ్నపత్రాలను పొందుపరిచారు. విద్యార్థులు తమ సబ్జెక్టు నాలెడ్జ్ పెంచుకోవడంతో పాటు, టైమ్ మేనేజ్‌మెంట్ అలవాటు చేసుకునేలా మాడ్యూల్‌ను రూపొందించారు. ఐసెట్ రాయబోయే విద్యార్థులందరూ https://ccets.info వెబ్‌సైట్ ద్వారా ఈ సేవలను ఉచితంగా పొందవచ్చు.



దిశ
గురువారం, మే 07, 2026

# కొత్త కోర్సులతో ఉపాధి

- ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

**దిశ, తెలంగాణ బ్యూరో:**



కొత్త కోర్సులను విద్యార్థుల ఉపాధి అవకాశాలు, సామాజిక ప్రాముఖ్యతను పెంపొందించేలా రూపొందించారని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరంలో ప్రవేశపెట్టనున్న కొత్త డిగ్రీ కోర్సులపై బాలకిష్టారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఆన్‌లైన్ ఇంటరాక్టివ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంజేపీటీబీసీడబ్ల్యూ, ఆర్‌ఈఐఎస్, టీజీఎస్‌డబ్ల్యూ ఆర్‌ఈఐఎస్, టీటీడబ్ల్యూఆర్‌ఈఐఎస్ సంస్థలకు చెందిన 500 మందికి పైగా ప్రిన్సిపాళ్లు, డిగ్రీ లెక్చరర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. కాలేజీలకు పాఠ్యపుస్తకాలు, నిపుణుల సేవలు, ఇంటర్న్‌షిప్‌ల కోసం కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకునేందుకు జాబితా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కోర్సుల నిర్మాణంలో టెక్నాలజీ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, న్యాయ అంశాలు, పరిశోధన/ఇంటర్న్‌షిప్ అనే 4 ముఖ్య భాగాలను సమన్వయం చేసినట్లుగా వివరించారు. మారిటైం రంగం వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని, ఈ కోర్సులను అమలు చేసే సంస్థలకు మండలి పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు.